# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము , మార్చి 21, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV నంబరు --5

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 30

**FRIDAY, THE 21st MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 5**

30 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**శుక్రవారము, మార్చి 21, 2003**
**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్

5. సభా సమక్షంలో ఉంచిన పత్రము

6. సభా కార్యక్రమము

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   1. రాష్ట్రంలో ఎస్.సిలు, ఎస్.టి.లకు పదోన్నతులలో రిజర్వేషన్ల అమలు గురించి

8. అనధికార తీర్మానము

   రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు తెలుగులోనే విద్యాబోధన చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

9. 2003 – 2004 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

   డిమాండ్లపై చర్చ

   అభ్యర్థన నెం. XXX (30) – సహకారం

   అభ్యర్థన నెం. XXVII (27) – వ్యవసాయం

   అభ్యర్థన నెం. XXXVIII (38) – పౌర సరఫరాల నిర్వహణ

   అభ్యర్థన నెం. XXVIII (28) – పశుసంవర్థన, మత్స్యాగారములు

10. ప్రభుత్వ బిల్లు

    2002, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగులపై పన్ను (సవరణ) బిల్లు (బిల్లు నెం.24/2002 ) (ఆమోదించబడినది)

11. చట్టబద్ధ తీర్మానము

    2003, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ ఆర్డినెన్స్ (ఆర్డినెన్స్ నెం.1/2003)ను నిరాకరిస్తూ

12. ప్రభుత్వ బిల్లు

    2003, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ బిల్లు (ఎల్.ఎ. బిల్ నెం.3/2003) (ఆమోదించబడినది)

-----------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి(మడకసిర):– అమ్మా, అధర్మయుద్ధం నడుస్తున్నది . సభ రెజల్యూషన్ పాసు చేస్తే బాగా వుంటుంది .

MADAM SPEAKER: I will do one thing. After Question Hour, I will call all Floor Leaders to my Chambers. That would be better.

I have received two notices of Adjournment Motion.

2. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding attack on Iraq by America and its friendly countries and their dictatorial attitude towards Iraq and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding America and its friendly countries attack on Iraq, in spite of agitation in their countries,

leading to death of common people and threat to human life in general and need to extend support by like minded countries against such war have been disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విశాఖపట్టణం నగరంలో పైపులైను ద్వారా ఎల్.పి.జి. సరఫరా

ప్రశ్న నెం. 211(6442)

సర్వశ్రీ కోళ్ల అప్పల నాయుడు(ఉత్తరాపల్లి) , కె . హరిబాబు (విశాఖపట్నం)– గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) విశాఖపట్టణం నగరంలో పైపులైన్ల ద్వారా అన్ని గృహాలకు ఎల్పిజ వంట గ్యాసును సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

ఆ) అయితే ఆ వివరాలేమిటి?

**ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి(శ్రీ సి . ముత్యం రెడ్డి)ః**

అ) ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదండి .

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ కె . హరి బాబు ః– అధ్యక్షా, దేశంలో ముంబాయి లాంటి కొన్ని ప్రధానమైన నగరాలలో ఎల్పిజీ గ్యాసును గృహ అవసరాలకు పైపులైను ద్వారా సరఫరా చేసే విధానం వుంది . వంట గ్యాసును సిలిండరు ద్వారా రోడ్డు రవాణా ద్వారాసరఫరా చేస్తున్నారు . మన అందరికి తెలుసు . విశాఖపట్నం నుంచి మన రాష్ట్ర రాజధాని జంటనగరాలకు ఈ ఎల్పిజి గ్యాసు పైపులైన్ల ద్వారా సరఫరా చేయడం అత్యంత సురక్షితమైన విధానమని మనందరికి తెలుసు . ఈ గ్యాసు రావడానికి ప్రత్యేకంగా పైపులైన్లు నిర్మాణం కూడా జరుగుతున్నది . దీని గురించి వివరణ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను . హెచ్పిసిఎల్ కంపెని విశాఖలాంటి నగరాలలో పైపులైను ద్వారా గ్యాసును సరఫరా చేస్తామని ఒక ప్రతిపాదన రాష్ట్రప్రభుత్వానికి పంపించిందా? అయిల్ కంపెనిలు అటువంటి ప్రతిపాదన చేయకపోతే ప్రభుత్వమే ఆయిల్ కంపెనీలను సంప్రదించి ఈ జంటనగరాలకు ఎల్పిజి గ్యాసును సరఫరా చేస్తారా? పర్యావరణ పరిరక్షణ కోసం మన మోటారు వాహనాలు ఉపయోగించే పెట్రోలు, డీజిల్కు బదులుగా ఎల్పిజి గ్యాసు వినియోగించడానికి అనుమతి ఇస్తున్నది . యజమానులు మార్చుకుంటున్నారు . రహదారుల వెంట ఫిలింగ్ సెంటర్సును ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుందా?

శ్రీ సి . ముత్యం రెడ్డి (దొమ్మాట)ః– పైపులైన ద్వారా ఎల్పిజి గ్యాసు సప్లయి చేసే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర లేదు . ఒక్క విశాఖపట్నంలో ప్రస్తుతం ఒక అపార్టుమెంటులో 49 గృహాలు వుంటే , 46 గృహాలక పైపులైను ద్వారా గ్యాసు సరఫరా పొందుతున్నారు . ఆయిల్ కంపెనిల నుంచి ఎలాంటి ప్రతిపాదన లేదు .

శ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట)ః– అమలాపురం నియోజకవర్గంలో గ్యాసు నిక్షేపాలు వున్నాయి . అక్కడ గ్యాసు పైపులైన్ల ద్వారా ఇళ్లకు సరఫరాచేయడానికి బాలయోగి వున్నప్పుడు , రామ్నాయక్గారు వచ్చినప్పుడు కూడా హామీ ఇచ్చారు . అమలాపురం మునిసిపాలిటికి ఆనాడు వంట గ్యాసు సరఫరా పైపులైన్ల ద్వారా అందిస్తామని చెప్పడం జరిగింది . అటువంటి ప్రతిపాదన ఏదైనా మన ప్రభుత్వానికి వుందా?

శ్రీ అయ్యాజీ వేము, మానేపల్లి (నగరం)ః– నా నియోజకవర్గంలో 1998లో 20 లక్షల క్యుబిక్ మీటర్ల గ్యాసు స్పెక్ట్రాన్, కోల్ అథారిటి వారికి సరఫరా చేస్తున్నారు . శ్రీ బాలయోగి వుండగా అమలాపురం, నర్సాపురం, కాకినాడ కు ప్రతిపాధించడం జరిగింది . ఆ ప్రతిపాదన పరిశీలించి, ప్రయత్నాలు చేస్తున్నారా?

శ్రీ సి . ముత్యం రెడ్డిః– అటువంటి ప్రతిపాదన మా దగ్గర ఏమీ లేదు .

MADAM SPEAKER: Question No. 212 (6248) is postponed at the request of the Member.

## భూమిలేని పేదల హక్కుల పరిరక్షణ

ప్రశ్న నెం.213(7087)

Smt.G.Uma (Tenali)- Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that the Government is taking steps to safeguard the rights of lands given to the landless poor; and
b) if so, the details thereon?

**MINISTER FOR REVENUE(SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) Yes Madam.
b) Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfer) Act, 1977 has been enacted to safeguard the rights of landless poor to whom land is assigned. According to Section 3 of the said Act, no landless poor person shall transfer any assigned land and no person shall acquire any assigned land either by purchase, gift, lease, exchange or otherwise. If any assignee transfers his assigned land in contravention of the above provision, the Authority under the Act shall evict such persons and take possession of the land and restore to the said land to the original assignee or his legal heir or where it is not reasonably practicable to restore the land to such assignee or legal heir, the Authority will resume the said land to Government for assigning the said land to the other landless poor.

ఉ.8.40

డా . జి . ఉమ ః– అధ్యక్షా, గౌరవమంత్రిగారు పేదలకు ఇచ్చిన భూములను పరిరక్షించడానికి 1977లో ఆనాటి ప్రభుత్వ పరంగా కొన్ని చట్టాలను తీసుకుని వచ్చిన విషయం చెప్పారు . ముఖ్యంగా, ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఏదైనా, నాలుగు స్థాయి కమిటిలను ఏర్పాటు చేసి, వారికి కొన్ని విధులను నిర్వహించడానికి బాధ్యతలు అప్పగించడం జరిగిందా? దీనికి ప్రత్యేకమైన జీవో ఏమైనా విడుదల చేయడం జరిగిందా? అలాగే, ఈ కమిటీలకు ఇచ్చిన విధులు, బాధ్యతలు ఏమిటి? పేదలకు ఇచ్చిన భూములను పరిరక్షించడానికి ప్రభుత్వపరంగా కమిటిలు తీసుకుంటున్న సూచనలు , జాగ్రత్తలు ఏమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః– అధ్యక్షా, భూములు అమ్మడం, దానిని లీజుకు ఇవ్వడం అనేదానిపై 1977 నుంచి కూడా నిషేధం వుంది . కాని, ఈరోజు దీనిని పరిశీలిస్తే, ఎక్కడ కూడా ఒనరు దగ్గర పట్టాలగాని, భూమిగాని లేదు . వేరె వారికి అమ్మడం, ఆక్యుపై చేసుకోవడం జరుగుతున్నది . దాదాపు 5 సంవత్సరాల నుంచి ఇళ్లు లేని వారికి పట్టాలు ఇవ్వడం

లేదు . ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి ఇవ్వాలి . వారి దగ్గర నిధులు కూడా వున్నాయి . జాప్యం చేస్తున్నది . అది ఎంతవరకు మీరు చేస్తారు? కొనే అవకాశం వుంది . ఇళ్లు లేనివారికి పట్టాలు ఇచ్చే అవకాశం వుంది .

శ్రీ ఎం .ధర్మారావు (హన్మకొండ):- అధ్యక్షా , రాష్ట్రవ్యాప్తంగా భూములు నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా ఇవ్వడానికి నిర్దుష్టమైన ప్రతిపాదన వుందా? గతంలో భూమి కేటాయింపు చేసినప్పటికి కూడా విజయవంతం కావడం లేదు . నిర్దుష్టమైన విధానం ద్వారా నిరుపేదలకు భూమి బదలాయింపు చేయాలి . అనేక సంవత్సరాలు, 30 సంవత్సరాల నుంచి, జమీందారి వ్యవస్థ వుంది . అక్కడ భూములు కేటాయిపులు జరిగినట్లు పాసు బుక్కులు ఇచ్చినా కూడా భూములు ఇవ్వడం లేదు .అనేక కేసులు పెండింగులో వున్నాయి . హన్మకొండ, హసన్‌పర్తి, సిద్ధాపురం గ్రామాలలో 1977 నుంచి ఈరోజు వరకు భూమి బదలాయింపు జరిగిన మాట వాస్తవమా? 17 ఎకరాలు 59 కుటుంబాలకు 30 సంవత్సరాల క్రితం దళితులకు పట్టా ఇవ్వడం జరిగింది . ఈరోజు వరకు లాండు ఏర్పాటుచేసి, కేటాయించలేదు . అనేక సంవత్సరాలు గడుస్తున్నాయి . 59 ఎస్‌సి కుటుంబాలకు నా నియోజకవర్గంలో ఎప్పటివరకు ఇస్తారు? ఎప్పుడు దానిని స్వాధీపరుస్తారు?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- అధ్యక్షా, బంజరు భూములు ఎలియనేషన్ నిషేధించిన విషయం నిజమేనా? అర్హత కలిగిన పేదల కొరకు బదలాయింపు వుండేది . ఆ భూమిని అనుభవిస్తున్నారు . ఈ భూములను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా లేదా? మన రాష్ట్రంలో ఎసైన్ చేయడానికి వున్న భూమి ఏమైనా వుందా? వుంటే, ఎన్ని ఎకరాలు వుంది? మన రాష్ట్రంలో వున్న మిగులు భూమి తీసుకోవడానికి అర్హత కలిగిన పేదలు ఎంతమంది వున్నారు? బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తామంటున్నారు . వారి తల్లిదండ్రులకు ఈ భూములను ఇవ్వవలసిన అవసరం వుంది . దీని వల్ల బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి దోహదపడుతుంది . పరిశీలన చేస్తారా? ఈ వివరాలు చెప్పాలి .

డా . ఎస్ . అరుణ (గుంటూరు-2):- నా నియోజకవర్గంలో కూడా ఇదే ప్రాబ్లమ్ వచ్చింది . 300 ట్రయిబల్ కుటుంబాలు , బంజారా కాలని ఏర్పరచుకున్నారు . 15 సంవత్సరాల క్రితం సీలింగు లాండు ఇచ్చారు . ఏటువంటి అధికారాలు లేవు . ఇళ్లు కూల్చివేస్తున్నారు . వ్యక్తిగతంగా లెట్రిన్సు కట్టుకునే పరిస్థితి లేదు . అందుకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ జె . రత్నాకరరావు (బుగ్గారం):- ఎస్‌సి కుటుంబాలకు చాలా రోజుల నుంచి పట్టాలు ఇస్తున్నారు . అది వేరే వారి చేతిలో వుంది . ప్రభుత్వ పరంగా ఆలోచన చేసి ఎస్‌సి.లకు కొని ఇవ్వవలసిన అవసరం వుంది . కొని ఇచ్చి, పట్టా ఇచ్చి అమ్ముకునే అధికారం లేకుండా చేసి ఇస్తే, ఒకటిన్నర ఎకరాలు ఇస్తే వారు బ్రతికే అవకాశం వుంది . మా తెలంగాణా ప్రాంతంలో చాలా చోట్ల భూమి దొరికే అవకాశం వుంది . కాబట్టి, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా కొని, వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ జి . అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం):- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన లాండుగాని, పట్టాలుగాని ట్రాన్సుఫర్ చేయడానికి అధికారం లేదని మన రెవిన్యూ మంత్రిగారు చెప్పారు . అది కరెక్టు అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతంలో , అర్బన్‌లోగాని, ఏమి చేస్తున్నారంటె, పట్టాలను అమ్ముకుంటున్నారు . ఎవరు అయినా కొనుకుంటున్నారు . మళ్లీ, లిటిగేషన్ పెట్టి, రెస్టోర్ చేయాలని అడుగుతున్నారు . అటువంటి పరిస్థితిలో రెస్టోర్ చేయడంలో తప్పులేదు . కొనేవాడు ఇల్లిటరేట్ అయినప్పుడు తెలియక కొన్నప్పుడు మళ్లీ రెస్టోర్ అనడం చాలా ప్రాబ్లమ్ వస్తుంది . అటువంటి పరిస్థితిలో మళ్లీ రెస్టోర్ చేసుకోవాలన్నవారిపై ఏమైనా ఏక్షన్ తీసుకుంటుందా?

డా . జి.కుతూహలమ్మ (వేపంజేరి)ః- అధ్యక్షా, బలహీనవర్గాలకు ఇచ్చిన భూములకు సంబంధించి, మండలంలో సర్వేయర్ల కొరత వుంది . దాని వల్ల వారికి ఇచ్చిన భూముల సరిహద్దులు తెలియకుండా చాలా , పక్కపక్కన వున్న భూములు కలిసిపోయాయి . ఒక్క మండలంలో వున్న సర్వేయరుకు రెండు,మూడు మండలాలకు ఇన్‌ఛార్జిగా ఇచ్చి పని చేయమంటున్నారు . ఆ విధంగా కాకుండా ప్రతి మండలానికి ఒక సర్వేయరు వుండే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?

శ్రీ ఎన్. దివాకరరావు (లక్సెట్టిపేట)ః- రాజంపేట గ్రామంలో ట్రైబల్‌కు ఇచ్చిన లాండు వారికి చెందకుండా, వుంది . గతంలో ఎవరికి అయితే ఇచ్చారో అది తక్షణమే వారికి చెందేలా చూడాలి . నా నియోజకవర్గంలో భూములు ఇస్తున్నప్పటికీ ఆ భూమిలో నీటి వసతి లేని కారణంగా బీడు భూములుగా వుంటున్నాయి . కాబట్టి, అలాటి భూములలో నీటి వసతి కల్పించినట్లయితే వారు బాగుపడే అవకాశం వుంటుంది . ప్రభుత్వం అలాంటి వారందరికి నీటి వసతి కల్పించాలని కోరుతున్నాను .

శ్రీ పి . అశోకగజపతిరాజు ః- అధ్యక్షా, ఇంతవరకు 24 లక్షల 56 వేల 455 లబ్ధిదారులకు 43 లక్షల 34వేల 50.41 ఎకరాలు ఇవ్వడం జరిగింది . దీంట్లో షెడ్యూలు కాస్టువారికి 5 లక్షల 46 వేల 50 మందికి , 9లక్షల 54 వేల 105.47 ఎకరాలు ఎకరాలు ఇవ్వడం జరిగింది . ఎస్‌టి కుటుంబాలకు 6 లక్షల 86 వేల 653 మందికి 12 లక్షల 12 వేల 272 . 49 ఎకరాలు ఇచ్చాము . వెనికబడిన తరగతుల వారికి 4 లక్షల 93 వేల 558 మందికి, 8 లక్షల 69 వేల 244 .45 ఎకరాలు ఇచ్చాము . ఇతరులకు, ఎకనమికల్లి వీకర్ సెక్షన్సుకు 7 లక్షల 30 వేల 194 మందికి, 12 లక్షల 98 వేల 337.93 ఎకరాలు ఇచ్చాము . దీంట్లో, ఈ సంవత్సరం 1.4.2002 ఉంచి 28.2.2003 వరకు ఎస్‌సి వారికి 2099 మందికి, 6,755 ఎకరాలు ఇచ్చాము . ఎస్‌టివారికి 4,429 మందికి 8065.85 ఎకరాలు ఇచ్చాము . బిసి వారికి 2,916 మందికి 4,942 ఎకరాలు ఇచ్చాము . ఇతరులు, 3631 మందికి, 6444 .9 ఎకరాలు 28.2.2003 వరకు ఇవ్వడం జరిగింది . Hon'ble Members would have realised that this is a continuous process. గౌరవసభ్యులు అడిగిన విషయం లాండు .... ఉ.8.50
ఉ.8.50

This is an important issue as far as economic development is concerned. There are numerous departments involved here. For total development, certain facilities have to be provided. Hon'ble Members have talked about irrigation. There has to be convergence of a large number of departments. Therefore, Committees are constituted at State Level, District level, Divisional level and also at Mandal level. The State level Committee comprises, the Chief Commissioner, Land Administration, Principal Secretary to Government (Revenue), Secretary to Government (Panchayat Raj and Rural Development), Managing Director, S.C. Corporation (Social Welfare), Representatives from NGO/Agriculture Unions working on land issues, Chief Executive Officer, Society for Elimination of Rural Poverty and Director, Survey, Settlements and Land Records. The District Level Committee comprises Joint Collector, Sub-Collector or Revenue Divisional Officers in the District, Executive Director, S.C.Corporation, NGO/Agriculture Union Representatives working on land issues, Project Director, Velugu and Assistant Director, Survey and Land Records. The Divisional Level Committee comprises the Mandal Development Officers in the Sub-Division, Mandal Revenue Officers in the Sub-Division, Deputy Inspector of Survey, Representative of S.C.Corporation, NGO Representatives working on land issues and APMS from Velugu Project working in the Sub-Division. The Mandal Level Committee comprises Mandal Revenue Officer, Representative from an NGO/Agriculture Union working on land issues, Assistant Project Manager (Velugu), Surveyors in the Mandal, Representative of S.C.Corporation, 2-3 experienced Panchayat Secretaries in the Mandal, President Mandal Mahila Samakhya and Community Coordinators of Velugu in the Mandal. This is G.O.Ms.No.1148 dated 27-12-2002. Hon'ble Members would have realised that Government is seized of the matter. Certainly, there are number of problems. But poverty has to be eradicated. People have to be brought out of the

poverty line. Hon'ble Members have made certain suggestions which are already part of our Action Plan. Hon'ble Members have mentioned about house sites. I would like to mention that this is an agriculture land. If the Hon'ble Members want any information pertaining to house sites, they can put a separate question or they can come in another form. I will get all the details and place it before the august House. One Hon'ble Member has talked about shortage of surveyors. Yesterday only, I answered a question on this. I do not think that it would be right for me to repeat the whole thing. But I do agree that lot of things have to be done and poor people have to be protected. One Hon'ble Member has talked about illegal sales and exploitation of both sides. This also has come to our notice. But as far as we are concerned, it is going to be in favour of the assignee only. There are no two opinions about it. Other problems can be thought of separately. Now, questions have been asked with regard to child labour and other things. These are separate questions to be dealt with. Then, the Hon'ble Members have talked about their Constituencies . Their problems have to be taken up separately.

MADAM SPEAKER: Question No.214 (5906-A) is postponed at the request of the Member.

## సంస్కృతి, హస్తకళలలో కార్పొరేటు సంస్థల వారికి ప్రమేయం

ప్రశ్న. నెం.215 ( 7148)

సర్వశ్రీ పి. చలపతి రావు(ఎలమంచలి), జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ), డా. జి. ఉమ – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ)సాంస్కృతిక, హస్త కళలు, కళల అభివృద్ధిలో సంఘటిత ప్రజల ప్రమేయం కలిగి వున్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఏ మేరకు కలిగి వున్నారు?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్):**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి. ఉమ: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు కార్పొరేట్ పీపుల్ హస్త కళలు, క్రాఫ్ట్స్, కల్చర్ వంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో ఈ హస్త కళలను నమ్ముకున్న వారు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్న చేతి వృత్తులను నమ్ముకున్న వారు ఎంతో మంది ఉన్నారు. చిన్న చిన్న కార్పొరేట్స్ కల్చరల్ యాక్టివిటీస్‌ను పెంపొందించడానికి ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ ఫెసిలిటీస్ కల్పిస్తే, ఆర్థిక స్థోమత పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. దాని మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? మా ప్రాంతంలో బొమ్మలకు మార్కెటింగ్ సౌకర్యాలు లేక, చాలా తక్కువ ధరకు అమ్ముకోవలసిన పరిస్థితి ఉందని వారంటున్నారు. ఎగ్జిబిషన్స్ పెట్టడం కానీ, లేపాక్షి మాదిరిగా ఎంపోరియంలు పెట్టడానికి గానీ ఆలోచిస్తారా?

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి): కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వానికి చాలా ట్యాక్స్‌లు కడుతున్నాయి. మన రాష్ట్రంలో కానీ దేశంలో కానీ ఈ సంస్కృ తి, హస్త కళలు ఎంకరేజ్ చెయ్యడానికి, కార్పొరేట్ సంస్థలకు ఏదయినా కొంత పర్సంటేజ్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్ కల్పించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎం. బుద్ధప్రసాద్(అవనిగడ్డ)ః అధ్యక్షా, కృష్ణా జిల్లాలోకొండపల్లి బొమ్మలు చాలా ప్రసిది చెందినవి. వాటికి తగిన ఆదరణ లేక ఆర్థికంగా వారు ఇబ్బంది పడుతున్నారు. వారికి మార్కెట్ సౌకర్యాలు లేవు. కొండపల్లి బొమ్మలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తారా? హస్త కళల గురించి హైదరాబాదులో శిల్పారామం మాదిరిగా ఇతర చోట్ల కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తారా? చేస్తే, కృష్ణా జిల్లాలో ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః వెంకటగిరి చేనేతకు చాలా ప్రసిద్ధి చెందినది. చేనేత పనికి స్కిల్ ఉండాలి. వారంతా ఎంతో నైపుణ్యంతో ఇప్పటికి 5 సార్లు రాష్ట్రపతి అవార్డును పొందారు. అటువంటి చేనేత పరిశ్రమకు కావలసిన సదుపాయాలు కల్పించాలి. వారికి వృద్ధాప్య ఫించను, గృహవసతి వంటివి లేవు. చేనేతను పైకి తీసుకురావడానికి ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకుంటారా? తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్ః అధ్యక్షా, ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో చేతి వృత్తుల మీద ఆధారపడుతున్న వారికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. హైదరాబాదులో శిల్పారామం, నెక్లెస్ రోడ్డు, తిరుపతిలో కానీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఉత్సవాలు ఏర్పాటు చేశాము. మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలియచేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ముఖ్యమైన కార్యక్రమాలు చెయ్యాలని ఆలోచిస్తున్నాము. తప్పకుండా సభ్యులు చెప్పిన సూచనలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

## పాలకొండలోని గురుకు పాఠశలకు భవనం

ప్రశ్న నెం.216 (7400)

శ్రీమతి పి.జె. అమృత కుమారి(పాలకొండ) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియచేస్తారాః

అ) దాదాపు ఏడు సంవత్సరాల క్రితం పాలకొండలోఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏదీ లేదన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా నిర్మించడమవుతుంది?

**సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్)ః**

అ) అవునండీ. పాలకొండలో 1998లో ఏర్పాటయిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలకు అన్ని వసతులతో కూడిన భవనం ఏదీ లేదు.
ఆ) ప్రభుత్వ భూమి సేకరణ చర్యను తీసుకోవడం జరుగుతున్నది. భూమిని సేకరించిన తరువాత నైవాసిక పాఠశాల కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

శ్రీమతి పి.జె. అమృత కుమారిః పాలకొండ నియోజక వర్గం డివిజినల్ హెడ్‌క్వార్టర్స్ అయినా గురుకుల పాఠశాలను ప్రారంభించి 7 సంవత్సరాలవుతున్నా, పక్కా భవనం లేకపోవడం దురదృష్టకరం. 30 సెంట్ల విస్తీర్ణంలో కనీస వసతులు లేక, 450 మంది బాలురు అనేక ఇబ్బందులపాలవుతున్నారు. ప్రభుత్వ భూమి సేకరించిన తరువాత తీసుకోవడం జరుగుతుందని మంత్రి

గారు అన్నారు. భూమి సేకరించిన తరువాత పాఠశాలను నిర్మిస్తామన్నారు. భూమి సేకరణ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, పక్కా భవనాన్ని నిర్మించాలని కోరుతున్నాను.
ఉ.9.00

అలాగే రాష్ట్రంలో ఈ విధంగా పర్మినెంట్ బిల్డింగులు లేని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో సమాచారం ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు): అధ్యక్షా, చెన్నూరులో ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి దాదాపు అయిదు సంవత్సరాలైంది. అయితే దానికి పక్కా భవనం లేదు. దాని కొరకు జైపూర్ మండలంలో కూడ స్థలం ఇవ్వడం జరిగింది. దయచేసి ఈ సంవత్సరంలోనే దానిని కట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.కె . గణపతిరావు (ఉనుకూరు): అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరేది, అన్ని నియోజకవర్గాల్లో కొత్తగా గురుకుల పాఠశాలలను శాంక్షన్ చేసే అవకాశం ఉందా? ఆ రకంగా శాంక్షన్ చేసేటప్పుడు ఉణుకూరు నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను శాంక్షన్ చేస్తారా?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, నా నియోజకవర్గంలో అత్యధిక శాతం ఎస్.సి. విద్యార్థి, విద్యార్థునులే ఉన్నారు. ఇంతవరకు అక్కడ ఒక్క గురుకుల పాఠశాల కూడ లేదు. ఇచ్చిన చోటే మీరు ఇస్తున్నారు. కాబట్టి మా నియోజక వర్గ పరిధిలో ఒకటి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నకిరేకల్ సంబంధించి గురుకుల పాఠశాలకు సంబంధించి తినడానికి డైనింగ్ హాల్, మిగిలిన సౌకర్యాలు లేవని డిపార్టుమెంట్ దృష్టికి తీసుకొని వచ్చాం . అయినా కూడ వాటిని ఇంతవరకు కన్‌స్ట్రక్ట్ చేయలేదు. ప్రహారీ గోడకు సంబంధించి కొంత ఇబ్బంది ఉండటం వల్ల ఆడ పిల్లలు బాగా ఇబ్బంది పడుతున్నారని చెప్పాం, ప్రభుత్వం నుండి తగిన చొరవ లేదు. ఎప్పటిలోగా తీసుకొంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : ప్రశ్నకుసంబంధించి మాత్రమే సమాధానం ఇవ్వండి, మిగతా వాటిని నోట్ చేసుకోండి .

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : మేడమ్ స్పీకర్, పాలకొండకు సంబంధించి సర్వే నంబరు 257,277 లో ఎండోమెంట్స్ స్థలాన్ని సేకరించే ప్రయత్నం చేశాం . అయితే, వివిధ కారణాల వల్ల దానిని డ్రాప్ చేసుకొని, ఈవేళ పాలకొండ మండలంలోని అత్తిలి గ్రామంలో స్థలాన్ని సేకరిస్తున్నాం . It is under process. అది అయిపోగానే, కాంప్లెక్స్ కన్‌స్ట్రక్ట్ చేయడం జరుగుతుంది. అదే మాదిరిగా గౌరవ సభ్యులంతా చెప్పారు. ఈవేళ రాష్ట్రంలో 294 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. బిల్డింగ్స్ ఎన్ని కట్టారు అని అడిగారు. ఈనాడు వెలుగు ప్రాజెక్టు – 1 కింద 24 రెసిడెన్షియల్ స్కూల్స్, ఎపిఆర్‌పిఇపి (వెలుగు –2 ) కింద 64 స్కూల్స్, రెగ్యులర్ ప్రోగ్రామ్ కింద 17 స్కూల్స్ మొత్తం 105 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను రూ. 203.46 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరుగుతున్నది. వీటిలో సగం రేపు ఆగస్టు, సెప్టెంబరు, డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. మిగతావి వచ్చే సంవత్సరం జూన్ లోపల పూర్తి చేయడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER : Question Nos. 217 (5905), 218 (6066), 219 ( 7029)have been postponed at the requests of the Members.

## హైదరాబాదులో '' స్కై ట్రైన్'' ను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం.220(6349)

సర్వశ్రీ పోడెం వీరయ్య(ములుగు), బి. సారయ్య (వరంగల్)– గౌ.మునిసిపలు పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)బ్యాంకాక్, హాంకాగ్‌ల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌కు ఆకర్షణ తీసుకొని రావడానికి వీలుగా హైదరాబాద్‌లో ''స్కైట్రేయిన్ ''ను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?
ఆ)అయితే, అట్టి పథకానికి అంచనా వేసిన వ్యయం మొత్తం ఎంత? దానిని చేపట్టి, ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి ):**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. (అనుబంధ ప్రశ్నలు లేవు )
ఉ.9.10

## అదిలాబాద్ జిల్లాలోని బాసంలో ఐ.ఐ.టి. స్థాపన

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.220 ఏ(7624–పై )

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్), శ్రీ జి. గడ్డెన్న (ముథోల్) – గౌ.సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)ఆదిలాబాద్ జిల్లా బాసరలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి )ని నెలకొల్పే ప్రతిపాదన ఏదైన ఉన్నదా?
ఆ)అయితే ప్రస్తుతం అది ఏ దశలో ఉంది?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎస్ .ఆంజనేయులు ):**

అ)అవునండీ
ఆ)ఈ విషయం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగులో ఉంది. కొత్తగా ఐఐటిలను ప్రారంభించడానికి భారీ పెట్టుబడులు అవసరమవుతున్నందున ప్రస్తుతం దేశంలో కొత్తగా ఐఐటిలను ప్రారంభించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం లేదు. కొత్తగా ఐఐఐటిలను ప్రారంభించాలని నిర్ణయించినపుడు, ఆంధ్రప్రదేశ్‌లోని బాసర వద్ద ఐఐటిని నెలకొల్పే సూచనను పరిగణనలోకి తీసుకోవడమవుతుందని వారు హామి ఇచ్చారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, బాసరలో ప్రపంచలోనే ప్రసిద్ధి చెందిన సరస్వతి దేవాలయం ఉండటంతో అక్కడ ఒక ఐఐటిని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఐఐటి కోచింగ్ సెంటర్ అధినేత అయిన రామయ్యను అక్కడ ఛైర్మన్‌గా ఉంచి, ఐఐటి సంస్థ స్థాపన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదనను కేంద్రానికి పంపడం జరిగింది.....

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, ప్రశ్న నాది కాబట్టి నాకు అవకాశం ఇవ్వాలి

మేడమ్ స్పీకర్ : రఘువీరారెడ్డిగారు, క్వశ్చన్ వేసిన మెంబర్ వచ్చారు. వారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అంటే ఇందాక వారు లేకపోవడంతో క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేస్తారేమో అనే ఉద్దేశ్యంతో మాట్లాడటం మొదలుపెట్టాను. సరే వారు మా డిప్యూటీ లీడరు, వారికే వదిలివేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా , చాల సంతోషం అమ్మా, క్వశ్చన్ అవర్ ఈ రోజు అర్ధ గంటలోనే పూర్తి అయింది. చాల అభినందించవలసిన విషయం . ఇదే హౌజ్‌లో గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు మూవ్ చేసిన రిజల్యూషన్‌ను యునానిమస్‌గా సపోర్టు మేమంతా సపోర్టు చేశాం . బాసరలో ఐఐటీను నెలకొల్పాలనే ప్రభుత్వం యొక్క ప్రతిపాదనను , గవర్నమెంట్ దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెప్పి, ల్యాండ్ కూడ అక్వయిర్ చేశామని చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రిగారు చెప్పినపుడు అన్ని పక్షాలు కూడ ప్రభుత్వానికి బాసటగా నిలిచి, ఈ ఇష్యూలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్‌డిఫరెంట్ యాటిట్యూడ్‌ను ఎదుర్కొని ఐఐటిని తీసుకొనిరావాలనే ఉద్దేశ్యంతో మనం తీర్మానం యునానిమస్‌గా పాస్ చేసుకొన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. చాల దురదృష్టకరం . ఈ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వస్తున్న సంకేతాలు . మీకు ఆర్.ఇ.సి. ఉంది కదా అంటున్నారు. మరో వైపు ఆ ఆర్ఇసిని కన్‌వర్ట్ చేస్తామంటున్నారు. అంతేకాకుండా దేశంలో 6 ఐఐటిల్లో ఒకటి మాత్రమే సౌత్ ఇండియాలో ఉంది. బాసరలోని సరస్వతీ దేవాలయం దేశంలోనే ప్రాముఖ్యత గల దేవాలయం . ప్రపంచంలోనే ప్రప్రథం అని కూడ చెప్పవచ్చు. దాని పట్ల ఈ రకంగా నిర్లక్ష్య వైఖరి మంచిది కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డబ్బులు విషయంలో మాటలు మాట్లాడుతున్నారు. నాకు పూర్తి విశ్వాసం ఉంది, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వగల్గినంత డబ్బు ఇస్తే, వారి షేర్ వారు ఇస్తే, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కాని లేదా, అమెరికా వంటి విదేశాల్లో సెటిల్ అయిన ఎక్స్ స్టూడెంట్స్ కూడ కాంట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో మనమందరం కలిసి దానిని ఎట్లా అయినా స్థాపించుకోవాలి. దానికి కావలసిన సౌకర్యాల ఏర్పాటు గురించి మనం చూడవచ్చు. ప్రత్యేకంగా మన ముఖ్యమంత్రిగారి చేతుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఉంది కాబట్టి ఈ ఇష్యూలో కేంద్రం ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. దీనిపైన మాత్రం స్పందించి తప్పకుండా దీనిని తొందరగా తెచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు బాసరలోని చదువుల తల్లి సరస్వతీ దేవాలయం ఉన్నందునే అక్కడ ఐఐటిని స్థాపించాలని భావించి, కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దానికి అనుగుణంగానే 20-2-2002 వ తేదీన మనం అసెంబ్లీలో రిజల్యూషన్ కూడ పాస్ చేసుకొన్నాం . ఐఐటిని స్థాపించడానికి కావలసిన స్థలాన్ని , మిగతా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కాని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని అసెంబ్లీ ద్వారా చెప్పించడం జరిగింది. అయితే ఇది చాల ఖర్చుతో కూడుకున్నది అని, ఎప్పుడైతే నూతనంగా ఐఐటిలు ఇవ్వడం జరుగుతుందో ఆ సమయంలో దీనిని కూడ పరిగణనలోకి తీసుకొని ప్రయార్టీ ఇస్తామని తెలియచెప్పడం జరిగింది. అయినా కూడ రాష్ట్ర ప్రభుత్వం 1092 ఎకరాల స్థలాన్ని ఐడెంటిఫై చేసి, అక్వయిర్ చేయడానికి సిద్ధంగా ఉండవలసిందిగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టరును ఆదేశించడం కూడ జరిగింది. కలెక్టరు కూడ 1092 ఎకరాల స్థలాన్ని ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ విషయంలో మరోసారి కేంద్ర ప్రభుత్వంతో పర్‌స్యూ చేయడం జరుగుతుంది. అవసరమయితే మళ్లీ ఈ అసెంబ్లీ ద్వారా తీర్మానం పాస్ చేసుకొని మంజూరు చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు మళ్లీ ఈ అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కోరతామంటున్నారు. మన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఉంది కదా ! ఆల్ పార్టీస్ డెలిగేషన్ తీసుకొని వెళ్లతామని అంటే, రిజల్యూషన్

పాస్ చేశాం . దాని మీద మీరు ఎంతవరకు చొరవ తీసుకున్నారు? ఆ చొరవ కోసం మీరు ఏమైన ప్రయత్నం చేశారా? లెటర్ వ్రాశామన్నారు. లెటర్స్‌తో అవుతుందాండీ ?ఆల్ పార్టీస్ డెలిగేషన్ తీసుకొని వెళ్లతామంటూ ఇంతకు ముందు రిజల్యూషన్ పాస్ చేశారు. ఎందుకు దానికోసం చొరవ తీసుకోవడం లేదు?

శ్రీ జి. గడ్డెన్న : అధ్యక్షా, ఈ హౌజ్‌లో యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ అయింది. తమరికి కూడ బాగా తెలుసు మొత్తం భారతదేశంలోనే సరస్వతి దేవాలయం బాసరలో తప్ప ఇంకా ఎక్కడా లేదు. కాశ్మీర్‌లో ఉంది అంటారు. అయితే మన ఆంధ్రప్రదేశ్‌లో ఆ దేవాలయం ఉండటం మన అదృష్టం, అది మీ అదృష్టం, మా అదృష్టం, మనందరి అదృష్టం . ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఉండటం నా అదృష్టం . అందుకని ముఖ్యమంత్రిగారు బాసర దేవాలయానికి ప్రాముఖ్యత ఇచ్చి ఐఐటిని ఏర్పాటు చేస్తామన్నారు. వట్టిగా కూర్చొంటే లాభం లేదు. మీకు తెలుసు, మాకు తెలుసు, అందరికీ తెలుసు ముఖ్యమంత్రిగారు తలచుకొంటే ఈ రోజున సెంట్రల్‌లో కాని పని ఏదీ లేదు. ఆయనకు పట్టు ఉంది. ఈ రోజున కేంద్ర ప్రభుత్వం వారి వలనే నడుస్తున్నది.....

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అవన్నీ ఎందుకండీ? చెప్పవలసింది ఏదో చెప్పండి..

శ్రీ జి. గడ్డన్న : సరే మీకు ఎవరికైనా అబ్జెక్షన్ ఉంటే నేను ఆ మాటలను వాపస్ తీసుకొంటున్నా. కాని అది జగమెరిగిన సత్యం . రిజల్యూషన్ పాస్ చేసేటప్పుడు పెద్దలు, మా పార్టీ నాయకుడు రాజశేఖర్‌రెడ్డిగారు కూడ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నా కోరిక, రిక్వెస్ట్ ఏమిటంటే అన్ని పార్టీల నాయకులను ఒకసారి మీరు ఢిల్లీకి తీసుకొని వెళ్లి గౌ.ప్రధాన మంత్రిగారిని కాని, ఇంకా అక్కడ ఎవరెవరిని కలవాలో వారందరినీ కలిసి చేస్తేనే దీనిని సాధించడానికి అవకాశం ఉంటుంది. అలా చేస్తే బాగుంటుందని మీ ద్వారా గౌ.ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా సూచిస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం యొక్క ఇన్‌డిఫరెంట్ వైఖరి పట్ల వారి మీద ఒత్తిడి తేవడానికి గాను మనం ముందుగానే ల్యాండ్ అక్వయిర్ చేయాలి. మంత్రిగారు ల్యాండ్‌ను అక్వయిర్ చేయడానికి రెడీగా ఉన్నామని చెపుతున్నారు. అయితే వాళ్ల మీద ఒత్తిడి తీసుకొని వచ్చేందుకు ముందుగానే ల్యాండ్ అక్వయిర్ చేసి, ఆ తరువాత ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఆ విధంగా ప్రెజర్ బిల్డ్ అప్ చేసి, ఐఐటిని సాంక్షన్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. ప్రప్రథమంగా ల్యాండ్ అక్వయిర్ చేస్తే, ప్రెజర్ బిల్డ్ అప్ అవుతుందని నేను కోరుకుంటున్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఢిల్లీలోనే ఉన్నారు, వారికి ఈ సమాచారం అందుతూ ఉంటుంది.

శ్రీ ఎన్. ఆంజనేయులు : అధ్యక్షా, ఐఐటి మంజూరు చేయడం అనేది భారత ప్రభుత్వం పరిధిలోని విషయం . దీని విషయమై గతంలో కూడ లెటర్స్ వ్రాయడం జరిగింది. 13-11-01 లెటర్ వ్రాయడమే కాకుండా, 20-2-2002 రిజల్యూషన్ పాస్ చేసుకున్న తరువాత, 20-3-2002 నాడు కూడ సెక్రటరీ, హెచ్ఆర్‌డి మినిస్ట్రీకి లెటర్ వ్రాయడం జరిగింది. దీనికి ప్రాధాన్యత ఇవ్వమని కోరడం జరిగింది. దక్షిణ భారతదేశంలో కేవలం చెనైలో తప్ప ఇంకా ఎక్కడా లేదు. అందుకనే ముఖ్యమంత్రిగారు కూడ చాల చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతున్నది అని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అట్లాగే ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి ల్యాండ్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. దానికి నాలుగైదు కోట్ల రూ.లు అవసరం అవుతుంది. ఐడెంటిఫై చేసిన తరువాత , దానికి సంబంధించి రైతుల నుండి ఇతరత్రా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడట ం జరుగుతున్నది. కేంద్రం మీద తగిన విధంగా ఒత్తిడి తీసుకొని వచ్చి, ఐఐటి ని సాధించుకోనే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

## మదనపల్లి పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకునిర్మాణం

ప్రశ్న నెం. 220-బి(7617-బి)

శ్రీమతి ఆర్.శోభ – గౌ.మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)మదనపల్లి పట్టణంలో త్రాగునీటి కొరత ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ)అయితే, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించే ప్రతిపాదన ఏదైన ఉన్నదా?
ఇ)అయితే దీనిని ఎప్పుడు నిర్మిస్తారు?

**మున్సిపల్ శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ):**

అ)లేదండీ
అ)లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీమతి ఆర్ శోభ: అధ్యక్షా, మదనపల్లి పట్టణంలో తీవ్ర త్రాగునీటి కొరత ఉన్న విషయం ఉందా అని అడిగితే మంత్రిగారు లేదన్నారు. కాని మా మదనపల్లి పట్టణంలో సుమారు 1 లక్షా 50 వేల జనాభా ఉంది. అంతేకాకుండా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి నిత్యం అనేక మంది వస్తూ ఉంటారు. ప్రజలు తమ త్రాగునీటి కొరకు ముఖ్యంగా బోర్‌వెల్స్ పైనే ఆధారపడి ఉన్నారు. ఈ సంవత్సరం అయితే తీవ్ర త్రాగునీటి ఎద్దడి ఏర్పడింది. ఫిబ్రవరి మాసంలో అయితే మూడు రోజులకు ఒకసారి త్రాగునీటిని సరఫరా చేశారు. ఈ మార్చి లో అయిదు రోజులకు ఒకసారి వదులుతున్నారు. ఇక రాబోయే ఏప్రెల్ , మే నెలలో సమస్య ఇంకా తీవ్రంగా ఉంటుంది. అందుకని గౌ. మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పర్మినెంట్ మెజర్‌గా అతి తొందరలో నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యురాలు అడిగినట్లుగా, 16-12-1997వ తేదీన హడ్కో ఫేజ్ -2 క్రింద అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది, దానకి 4 కోట్ల 25 లక్షలు పెట్టి ఒక స్కీమ్ ఏర్పాటు చేశాం . ఈ స్కీమ్‌ను 2011 సంవత్సరం వరకు దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయడం జరిగింది. 2001న కంప్లీట్ చేశాం . అయితే మదనపల్లి పట్టణంలో దాదాపు భూగర్భ జలాల మీద ఆధారపడే డ్రికింగ్ స్కీమ్ ఉంది. 16 ట్యూబ్ వెల్స్, 40 బోర్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు వర్షాలు లేక కొంత ఇబ్బందికర పరిస్థితి అక్కడ ఉంది. గౌరవ సభ్యురాలు అడిగినట్లుగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాం . అక్కడ బహుదా నది ఉంది. దాని సోర్స్ కోసం మేము ఇరిగేషన్ వాళ్లతో డిస్కస్ చేస్తున్నాం . అది క్లియర్ అయితే తప్పకుండా దాని కోసం ప్రయత్నం చేస్తామని మీ ద్వారా గౌ.సభ్యురాలకు తెలియచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ వనమా వేంకటేశ్వరరావు (): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పాల్వంచ కింద కిన్నెరసాని ప్రాజెక్టు ఉంది. దాని నుండి ఆ ప్రాంత ప్రజలకు 15 వేల ఎకరాలు సాగు చేసుకొనేందుకు సాగునీరు ఇవ్వాలని చెప్పి కోరడం జరిగింది. దానిపై గతంలో ఆందోళన కూడ చేయడం జరిగింది. దాని ఫలితంగా అసెంబ్లీలో హామీ కూడ ఇవ్వడం జరిగింది. తప్పకుండా కిన్నెరసాని ప్రాజెక్టు

నుండి పోల్వంచ ప్రజలకు సంవత్సరంలోపల సాగునీరు ఇస్తామని హామి ఇచ్చారు. అంతేకాకుండా 23 మంది ఎం .ఎల్.ఏ.లు కూడ ఆప్రాజెక్టును సందర్శించడం జరిగింది. సంవత్సరం లోపల పాల్వంచ ప్రజలకు సాగునీరు ఇస్తామని, అదే విధంగా కాలువలను త్రవ్వుతామని హామి ఇచ్చారు. కాని అది అమలు జరగలేదు. కాని పాల్వంచ ప్రజలకు కాకుండా ఎక్కడో ఉన్న ధవళేశ్వరం కింద రెండవ పంటకు నీళ్లు ఇస్తున్నారు. సంవత్సరం అయినా ఇంతవరకు పాల్వంచ రైతులకు నీరు వదలలేదు. కాలువలు తవ్వలేదు. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, మీరు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, ఆ ప్రాంత ప్రజలను, రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు రీతిలో పరిశీలించడం జరుగుతుంది.

డా. కె. హరిబాబు : ఇప్పుడు నేను ప్రస్థావించబోయే అంశం రెవిన్యూ మినిస్టర్‌కు సంబంధించినది. ఈ రోజు రాష్ట్రంలో అధికార వ్యవస్థను ప్రజలకు అత్యంత చేరువగా తీసుకొని రావడానికి మండల వ్యవవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దాదాపుగా 30 వేల జనాభాకు సరిపడ ఒక మండలాన్ని ఏర్పాటుచేసుకుని, ఎం ఆర్ఓ కార్యాలయం ద్వారా ప్రజలకు మనం వివిధ ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం . ఈ రోజు ఎం .ఆర్.ఓ. కార్యాలయం ప్రజలకు సంబంధించి అనేక సమస్యలకు బాధ్యత వహిస్తున్నది. రెవిన్యూ సమస్యలతోబాటు ఈవేళ కుల నిర్ధారణ సర్టిఫికేట్ ఇవ్వడం కాని, ఆదాయపు ధృవపత్రం ఇవ్వడం కాని, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ అమలుచేయడం గాని, ఇంక్వెస్ట్ రిపోర్టులు తయారుచేయడం కాని, అనేక బాధ్యతలను ఎం .ఆర్.ఓ. కార్యాలయం నిర్వహిస్తున్నది.
ఉ.9.20

విశాఖపట్టణంలో 13 లక్షల జనాభా వుంది. 13 లక్షల జనాభాకు సంబంధించిన రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ఒక్క యంఆర్వో కార్యాలయం మాత్రమే వుంది. అందువల్ల ప్రజలకు ఈ కార్యాలయం నుండి ప్రభుత్వ సేవలు అందక బాధపడుతున్నారు. 30 వేల జనాభాకు ఒక మండలం కాకపోయినా, కనీసం 3 లక్షల జనాభాకు ఒక మండల కార్యాలయం చొప్పున , విశాఖపట్టణంలో 4 మండల కార్యాలయాలను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో వున్నందున, వెంటనే చర్యలు తీసుకొని యంఆర్వో కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు రెవిన్యూ డిఫికల్టీస్ యిన్ విశాఖపట్నం గురించి , ప్రత్యేకంగా యంఆర్వో ఆఫీసుల ఏర్పాటు గురించి చెప్పడం జరిగింది. నెససరీ యాక్షన్ కొరకు ఈ మ్యాటర్‌ను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది విద్యాశాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . 1978లో రంగారెడ్డి జిల్లా ఏర్పడింది. ఆ జిల్లా ఏర్పడి 24 సంవత్సరాలు అయిపోయింది. హైదరాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో వున్న పది పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులను రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారులే పరిపాలిస్తున్నారు. ఈ పరిపాలన సరియైనది కాదని, భౌగోళికంగా 1982 వెనుకబడిన ప్రాంతాల సమగ్ర విద్యాభివృద్ధి చట్టంలోని ఛాప్టర్ 58లో విశదంగా చెప్పడం జరిగింది. దీనిని గురించి హైకోర్ట్ చీవాట్లు పెడితే క్షమాపణ కూడా చెప్పారు. 10 పాఠశాలలకు సంబంధించిన వారిని ఎందుకు మార్చలేకపోతున్నారని, యిబ్బంది ఏమిటని అడిగితే వారు చెప్పలేకపోతున్నారు. మనకు చట్టం కూడా ఒక దగ్గర ఒక తీరుగా, మరొకదగ్గర మరొకతీరుగా వుంది. మనం గురుదేవోభవ అంటూ వుంటాము. ఎవరు ఏ రకంగా దొంగలో తెలీడం లేదు. మంత్రిగారి దగ్గర మొత్తం సమాధానం వుంది. ఆయొక్క ఉపాధ్యాయుల సమస్యలను గురించి పలుమార్లు రిప్రజెంట్ చేసినా

ఎందుకు ఆగుతున్నదో చెప్పమనండి? మేము ఆ ఒక్కటి చేయము అనుకుంటే అదే విషయం చెప్పమనండి. దానికోసం తొందర ఎందుకుపడాలి?

శ్రీ యం . వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గురుదేవోభవ అనడంలో నాకు ఏమాత్రం అభ్యంతరం లేదు. దానికి పూర్తిగా కట్టుబడి వున్నాము. నర్సింహయ్యగారు చెప్పిన విషయం వేరు. వారు చెప్పిన దాన్ని వారు చెప్పిన కోణంలో పరిశీలించి వాస్తవంగా ఏమి చేయాలో అది చేయడం జరుగుతుంది.

శ్రీ పి.వి.జి.అర్. నాయుడు(పెందుర్తి): అధ్యక్షా, ఈ అంశం మునిసిపల్ శాఖ మంత్రికి సంబంధించింది. గాజువాక మునిసిపాలిటీలో జరిగిన అనేక అవినీతి కార్యకలాపాలు వెలుగులోకి రావడం జరిగింది. ముఖ్యంగా లోకల్ శానిటేషన్‌కు సంబంధించి , వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం రు. 10,000 చొప్పున శాంక్షనైన డబ్బుకు సంబంధించి, యూనిట్ కట్టకుండానే రు. 3000 చొప్పున బిల్స్ డ్రా చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. తదుపరి విజిలెన్స్ వారు రికార్డ్స్ సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా ట్రేడ్ లైసెన్సెస్ జారీ విషయంలో అవినీతికి పాల్పడగా, ఆ రికార్డులను విజిలెన్స్ వారు సీజ్ చేయడం జరిగింది. ప్రతి ఏడు సంవత్సరాలకు కలెక్టర్స్ ద్వారా అడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్ పంపవలసి వుండగా పంపడంలేదు. గాజువాక మునిసిపాలిటీలో ప్రతి సంవత్సరం ఆడిట్ కూడా జరగడం లేదు. ఐడియస్, డియఫ్ఐడి వర్క్సుకు సంబంధించి ప్రభుత్వ పరంగా గాజువాక మునిసిపాలిటీకి మంజూరైన వర్క్సుకు సంబంధించి బహిరంగ వేలం జరుగుతోంది. గత మూడు సంవత్సరాలుగా ఈ వర్క్సుకు సంబంధించి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదు. ఈ సంఘటనలన్నింటికి సంబంధించి సీనియర్ అధికారులతో ఎంక్వయిరీ జరిపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహనరెడ్డి: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. సభ్యులు విషయం నా దృష్టికి తీసుకువచ్చారు. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. వేణుగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఈ అంశం వ్యవసాయ శాఖ మంత్రిగారికి సంబంధించింది. ఖరీఫ్ సీజన్‌లో కావలి నియోజకవర్గంలోని 15 వేల ఎకరాలలోని పంట సాగునీరు లేక ఎండిపోయింది. అయితే కొద్దిమంది రైతులు వ్యయప్రయాసలకు ఓర్చి వాగులు, వంకలు, గొట్టపు బావుల ద్వారా నీరు తోడి పంట పండించుకుంటున్నారు. కానీ సోమవారం కురిసిన భారీ వర్షాల వల్ల 5000 ఎకరాలలోని పంట చేతికి అందకుండా పోయింది. ఈయొక్క తడిసిన వడ్లను ప్రభుత్వం ప్రొక్యూర్ చేయాలి. నష్టపోయిన రైతులకు సబ్సిడీ విత్తనాలను యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్థావించిన విషయం నోట్ చేసుకున్నాను. వాటిపై తగుచర్యలు పరిశీలించి తీసుకుంటాము.

MADAM SPEAKER : All Papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the Report of the Commission of Inquiry on the incident of Police Firing at Ammannangar, "B" Talab Katta area of old city of Hyderabad on 6th December, 1997, together with the Memorandum of action taken thereon, as required under Section 3 (4) of the Commissions of Inquiry Act, 1952.

2. A copy of the Notification issued in G.O.Ms.No.434, General Administration (Ser.A) Department, dt. 11-10-2002, as required under article 320 (5) of the Constitution of India.

## జీరో అవర్

శ్రీ జె. రత్నాకరరావు: అధ్యక్షా, ఈ సంవత్సరం కరువు తోటి మొదలైంది. ఈ కరువును యింతకుముందు ఎన్నడూ చూడలేదు. వర్షాకాలం రాకుండానే మొన్న పడిన వడగండ్ల వానకు మా ప్రాంతంలో విపరీతంగా నష్టం సంభవించింది. సారంగాపూర్ మండలంలోని నాలుగు గ్రామాలు ఖండపల్లి, రంగసాగర్, వడ్డెపల్లి, పోతారం, ధర్మపురం మండలంలోని బుగ్గారం, నేరెళ్ల మొదలైన గ్రామాలలో విపరీతమైన వర్షాలు కురిసాయి. కరెంట్ పోయింది. ఇళ్లు విపరీతంగా కొట్టుకుపోయాయి. రు.200 చొప్పున నష్టపరిహారం యిస్తామని చెబుతున్నారు. అంతే కాకుండా గత సంవత్సరం 25 కిలోల చొప్పున బియ్యం యిచ్చారు. ఈసారి 50 కిలోల చొప్పున బియ్యం యివ్వవలసిందిగా కోరుతున్నాను. రు. 200 బదులు రు. 1000 చొప్పున నష్టపరిహారం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇళ్లు కోల్పోయిన వారికి ఐఏవై క్రింద యిళ్లు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సయ్యద్ యూసఫ్ అలీ: అధ్యక్షా, ఇది హైయ్యర్ ఎడ్యుకేషన్ శాఖకు సంబంధించిన అంశం . కామారెడ్డి పట్టణంలో 1964లో డిగ్రీ కళాశాలను ప్రజా విరాళం ద్వారా , మార్కెట్ కమిటీలు యిచ్చిన వన్ పర్సెంట్ సేల్స్ ట్యాక్స్ ద్వారా డబ్బు సేకరించి, 274 ఎకరాలలో కళాశాల భవనాలు కట్టడం జరిగింది. ఆరోజు ప్రజా సంఘాల విన్నపం మేరకు స్వర్గీయ యన్.టి రామారావు గారు ముఖ్యమంత్రిగా వుండగా ఆయొక్క ప్రైవేట్ డిగ్రీ కళాశాలను గవర్నమెంట్ టేక్ ఓవర్ చేయడం జరిగింది. అక్కడి ల్యాండ్ విలువ రు. 80 కోట్ల వరకు వుంది. ఆ ల్యాండ్‌ను గవర్నమెంట్ యింతవరకు హ్యాండ్ఓవర్ చేసుకోవడం లేదు. 70 రోజుల నుండి ప్రజాసంఘాలు ఉద్యమాలు చేయడం జరుగుతోంది. దీన్ని ప్రభుత్వం త్వరగా హ్యాండ్ఓవర్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. రాజలింగం: అధ్యక్షా, 17వ తేదీ సాయంత్రం 4.45 నిముషాలకు నా నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండలంలోని సాల్వాపురం, కొల్లేరు, లింగంపల్లి మొదలైన నాలుగైదు గ్రామాల్లో విపరీతంగా వడగండ్ల వానలు పడి , గోరుచుట్టు మీద రోకటి పోటులాగా వున్నదంతా ఊడ్చుకుపోయింది. ఉమా మాధవరెడ్డి, ఎం. నర్సింహులు గారి నియోజకవర్గ గ్రామాలు కూడా మా గ్రామాల పక్కనే వున్నాయి. అక్కడా, యిక్కడా కూడా మొత్తం యిళ్లు నేలమట్టమైనాయి. మంత్రిగారు, యంపిగారు వచ్చి మా చుట్టుపక్కల గ్రామాల వారిని ఓదార్చి , నష్టపరిహారం చెల్లిస్తామని హామీ యిచ్చారు. వారు కాని, మా జిల్లా మంత్రిగాని కిలో మీటర్ దూరంలో వున్న మా గ్రామాలకు రాలేదు. కప్పు మీద ఒక్క కర్ర కూడా లేకుండా ఇళ్లు నేలమట్టం అయినాయి. పక్క గ్రామాలకు సంబంధించి మంత్రి ఉమా మాధవరెడ్డి స్పందించారు. నిన్నగాక మొన్న 19వ తేదీనాడు విపరీతమైన గాలి వాన వచ్చి గీత కార్మికులు చెట్టుమీద నుండి కొట్టుకొని పోయి చనిపోయారు. ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. అసలే నా నియోజకవర్గం కరువుకాటకాలతో వుంది. మరొక పక్క ప్రకృతి వైపరీత్యం వెంటాడుతోంది. తగు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఎగ్రికల్చర్ మినిష్టర్‌గారూ, ప్లీజ్, నోట్ చేసుకోండి.

ఉ. 9.30

శ్రీ బండారు సత్యానందరావు :- అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ మినిస్టరు గారికి సంబంధించింది. ఉభయ గోదావరి జిల్లాలలో గోదావరి వెంట ఏటి గట్లు రక్షణగా ఉన్నాయి. వీటి వెంట వందలాది గ్రామాలున్నాయి. గట్లు 400 కిమీ ఉన్నాయి. కాలక్రమేణా బలహీనపడి వరదలు సంభవించినపుడు ప్రజలు భయభ్రాంతులతో జీవనం సాగిస్తున్నారు. గోదావరి, గౌతమి, వశిష్ట నదుల వెంబడి చాలా గ్రామాలలో ముఖ్యంగా నా నియోజకవర్గంలో 80 కిమీ ఏటిగట్లు ఉన్నాయి. గౌతమి కుడి గట్టు మీద

వెల్చేరు, వద్దిపర్రు, వాడపల్లి గ్రామాలు; వశిష్ట ఎడమగట్టు మీద రాజవరం, ఆర్కొడు మిల్లి , ఎల్ పోలవరం గ్రామాల వద్ద గట్లు చాలా బలహీనంగా ఉన్నాయి. 1953 లో, 1986 లో, 1991 లో, 1996 లో భారీ వరదలు రావడం , రెండుసార్లు గండ్లు ఏర్పడి ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించాయి. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే శాశ్వతమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అటువంటి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో చాలా నష్టం వచ్చే పరిస్థితి ఉంటుంది.

MADAM SPEAKER : Minister for Roads & Buildings, Please note down for taking necessary action.

శ్రీ గుదిబండి వెంకట రెడ్డి :- మేడమ్ స్పీకర్, ఈ నెల 17 న తెనాలి డివిజనులో మంగళగిరి, దుగ్గిరాల, తెనాలి, వేమూరు, రేపల్లె నియోజక వర్గాలలో 4 గంటల నుండి 7 గంటల వరకు విపరీతమైన గాలి వాన వచ్చి దాదాపు రూ. 40 కోట్లు పంట నష్టం వచ్చింది. ముఖ్యంగా 8 వేల ఎకరాల మొక్కజొన్న పోయింది. 2500 ఎకరాల అరటి, 2 లక్షల బ్రిక్ కొల్లిపర మండలంలో పోవడం జరిగింది. రైతులకు తెనాలి డివిజనులో రూ. 40 కోట్లు ఆస్తి నష్టం జరిగింది. మంత్రి గారిని కోరేది నామినల్‌గా పెట్టుబడి కనీసం రూ. 5 వేలు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే బ్రిక్స్ విషయంలో సేల్సు టాక్సు, మైనింగ్ టాక్సులకు ఎగ్జెంప్షను ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ :- అధ్యక్షా, ఇది మీడియం ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి సంబంధించింది. నా నియోజకవర్గంలో రైవాడకి నీరు పూర్తిగా ఇవ్వడానికి ఒక జీవో ఇవ్వవలసి వుంది. ఇటీవల గౌ.ముఖ్యమంత్రి గారు విశాఖపట్నానికి పూర్తిగా నీరు ఇవ్వాలని, నీరు తీసుకున్నాక రైవాడ రైతాంగానికి నీరు ఇవ్వాలని అన్నారు. దానికి జీవో ఇవ్వాల్సిన అవసరం ఉందని మీడియం ఇరిగేషను శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్. కరెక్టు సమయంలో క్వశ్చనవర్, జీరో అవర్ కంప్లీట్ అయింది. దానికి తమరిని కాంప్లిమెంట్ చేస్తున్నాను. ప్రతి రోజు ఈ విధంగానే బిజినెస్ కంప్లీట్ చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు పేపర్లో చూశాం. ఇద్దరు నాయకుల మధ్య ఏవో లవ్ లెటర్సు నడుస్తున్నాయని.

శ్రీ రమేష్ రాథోడ్ :- అధ్యక్షా, నేను ప్రస్తావించేది రెవెన్యూ శాఖామంత్రి గారికి సంబంధించింది. ఆదిలాబాద్ జిల్లాలో నా నియోజకవర్గం ఖానాపూర్‌లో కడం మండలంలో సుమారు 18 గ్రామాలు – నవాపేట్, లక్ష్మీపూర్, అంబర్‌పేట్, దేవునగూడ, దస్తురాబాద్, భూత్కూర్, మున్యాల్, గోండ్‌గూడ, గోడ చిర్యాల, గంగాపూర్, కన్నాపూర్, కోండకూర్, బెల్లాల్, చిట్యాల్, లక్ష్మీసాగర్, ధర్మాజీపేట్, ఎల్లగడప్ప మొదలైన గ్రామాలలో వడగళ్ల వాన వల్ల వెయ్యి ఎకరాలలో నువ్వు, వరి, మొక్కజొన్న, జనుము పంటలు, కూరగాయల పంటలు పాడైపోయాయి. చాలా ఇళ్లు పడిపోయాయి. పశువులు చనిపోయాయి. ప్రభుత్వం వెంటనే తగు సహాయక చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్ :- అధ్యక్షా, నా నియోజకవర్గంలో గొల్లపల్లి, చొప్పదండి మండలాల్లో దాదాపు 15 గ్రామాలలో వడగళ్ల వాన వల్ల చాలా నష్టం జరిగింది. మామిడి, మొక్కజొన్న, మిరప పంటలు నష్టపోయాయి. రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. వీరికి పంటల బీమా పథకం వర్తింపజేసి, రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. చొప్పదండిలో ఒక చిన్న పసిపాప కూడా చనిపోయింది. చాలా నష్టం జరిగింది. ఇంతకు ముందు రూ.200 లేక 300 ఇచ్చేవారు. ఆ మాదిరిగా కాకుండా ఉదారంగా ప్రభుత్వం సహాయం చేయాలి. పంటల బీమా తప్ప మరో విధంగా సహాయం చేసే పరిస్థితి లేదు.

MADAM SPEAKER : Minister for Agriculture, please note down.

డా. (శ్రీమతి) జి. ఉమ :- అధ్యక్షా, మా తెనాలిలో పరిసర గ్రామాల నుంచి వచ్చే 2 లక్షలకు పైగా జనాభా తో బాటు నిత్యం ఇటుక లారీలు, చెరుకు లారీలు లంక గ్రామాలనుంచి వస్తున్న వంతెన మీద ట్రాఫిక్ వల్ల చాలా అసౌకర్యంగా ఉంది. గౌరవ మంత్రి గారిని బైపాస్ రోడ్డు నిర్మాణం గురించి గతంలో కోరడం జరిగింది. ప్రభుత్వపరంగా బైపాస్ రోడ్డు నిర్మాణం నిమిత్తం చర్య తీసుకోవలసిందిగా గౌ.మంత్రి గారిని కోరుతున్నాను.

MADAM SPEAKER : Minister for Roads & Buildings, please note down.

శ్రీ కె. వెంకటరెడ్డి :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో త్రాగునీటిలో అధికంగా ఫ్లోరైడ్ ఉండటం వల్ల 10 లక్షల మందికి ఫ్లోరోసిస్ వ్యాధి రావడం ..

మేడమ్ స్పీకర్ :- వెంకటరెడ్డి గారూ, ఆ సబ్జెక్ట్ అయిపోయింది.

( ట్రెజరీ బెంచీల నుంచి కొందరు సభ్యులు తమ అభ్యంతరం తెలిపారు.)

శ్రీ కె. వెంకటరెడ్డి :- మీకు వినే ఓపిక లేదు. మానవత్వం లేదు. దయాదాక్షిణ్యాలు లేవు.

మేడమ్ స్పీకర్ :- అటువంటివి ఎలవ్ చేయను. మీరు చెప్పాల్సింది సూటిగా చెప్పండి. మీకు ఒక నిముషం టైమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి :- నేను లేనపుడు నా మీద విమర్శలు చేశారు. దాదాపు పది లక్షల మంది ఫ్లోరోసిస్ వల్ల బాధ పడుతున్నారు. మూడున్నర సంవత్సరాలు ప్రభుత్వం మీద వత్తిడి తేవడం జరిగింది. నేను ఈప్రభుత్వాన్ని గాని, గత ప్రభుత్వాన్ని గాని విమర్శించడం లేదు. నల్గొండ జిల్లా ప్రజలు శాపం వల్ల ఈ పాపం అనుభవిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించాలని గత మూడున్నర సంవత్సరాల నుంచి మొర పెట్టుకుంటున్నాము. తర్వాత 7వ తేదీ మార్చి 2002 న ముఖ్యమంత్రి గారు ఫౌండేషను స్టోను వేశారు. ఆ రోజు హోం మినిస్టరు గారు కూడా వచ్చారు.

మేడమ్ స్పీకర్ :- వెంకటరెడ్డి గారూ, దీని పైన డిస్కషను అయిపోయింది.

శ్రీ కె. వెంకటరెడ్డి :- నేను లేనపుడు నా మీద చెప్పారు. మా జిల్లాకు సంబంధించింది. నేను లేనపుడు జరిగింది. మార్చి 7 వ తేదీన ఫౌండేషను స్టోను వేశారు. మళ్లీ మొన్న ..

మేడమ్ స్పీకర్ :- నేను ఎలవ్ చేయను. మళ్లీ మొత్తం అంతా చెబుతానంటే ఎట్లా?

ఉ. 9 . 40

శ్రీ కె వెంకటరెడ్డి ః మార్చి 2003 లో పనులు ప్రారంభం కాకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడం జరుగుతుందని ఆరు నెలల ముందే చెప్పాను . అయినా ప్రభుత్వం స్పందించలేదు . మార్చి 7వ తేదీ నేను ఇన్ డెఫినిట్ హంగర్ స్ట్రైక్ ప్రారంభించిన తరువాత ఆ రోజు సాయంత్రం పనులు ప్రారంభించారు . నల్గొండ పట్టణానికి సంబంధించి బోర్లు వేసినా నీరు రాని సమస్య ఉంది . అప్పుడూ స్పందించలేదు . ప్రభుత్వాన్ని నేను విమర్శించడంలేదు . కనీసం మానవత్వంతో చేయాల్సిన పని . ఆ ప్రభుత్వం చేసింది, ఈ ప్రభుత్వం చేసింది అనడంలేదు . రాజకీయం చేయడానికి సత్యాగ్రహం చేశానని చెప్పడం చాలా దురదృష్టకరం .

మేడమ్ స్పీకర్ ః మళ్లీ ఇష్యూ రెయిజ్ చేస్తారండీ ? I will go to next subject.

శ్రీ కె. వెంకట రెడ్డి ః అధ్యక్షా, నేను ఆమరణ నిరాహారదీక్షలో ఉంటే, గౌరవ మంత్రిగారు మానవత లేకుండా ఇక్కడ ఈ సభలో మాట్లాడడం నేను టివిలో చూశాను . వారి ప్రభుత్వం ఉంది . నడిరోడ్డు మీద తోటి శాసనసభ్యుడు ఆమరణ నిరాహారదీక్ష చేస్తుంటే, వారు చదువుకున్న వ్యక్తి అయివుండి ఆవిధంగా మాట్లాడడం నాకు నిజంగా చాలా బాధ కలిగించింది . నడిరోడ్డు మీద ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు కనీస మానవత లేకుండా ప్రవర్తించారు . కనీసం మానవత ఉండాలి మేడమ్ . ఒకటి అడుగుతున్నాను . మంత్రిగారిని నా పద్ధతిలో ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాను . ఇందులో రాజకీయం లేదు . ప్రపంచ దృష్టికి ఫ్లోరోసిస్ సమస్యను తేవాలని నేను ప్రయత్నం చేస్తుంటే, వారు ఈ విధంగా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను . మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది రు 150 కోట్లు అంచనాతో ఫౌండేషన్ వేశారు . దానికి బీబీనగర్ దగ్గర రు 26 కోట్లతో పని ప్రారంభించారు .

MADAM SPEAKER: (Addressing the Minister for Panchayatraj): Please note down for taking necessary action.

శ్రీ కె వెంకట రెడ్డి ః ఏదయితే రు 147 కోట్లతో ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారో దానికి సంబంధించి ప్రజలలో డౌట్ ఉంది . వాటర్‌సోర్స్ అక్కంపల్లి నుండి హైదరాబాద్‌కు వాటర్ ఇవ్వడంవలన ఆ ప్రాజెక్టు పనులు చేసినా కూడా మా జిల్లాకు ప్రయోజనం ఉండదనే వాదన ఏదయితే ఉందో దానికిగాను జివో 70 రద్దు చేసి హైదరాబాద్‌కు శాశ్వత నీటి సరఫరాకు గాను సుంకిశాల నుండి తేవాలనీ, మా జిల్లాకు ఫ్లోరైడ్‌రహిత నీళ్లు అందించాలనీ, జివో 70 రద్దు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, నేను గౌరవ శాసనసభ్యులను ఏదో మానవత లేకుండా ఇన్సల్ట్ చేసి మాట్లాడినట్లు చెబుతున్నారు . అది వాస్తవం కాదు . మాకు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది . ఫ్లోరైడ్ సమస్య ఈ రోజు కాదు . కొన్ని దశాబ్దాలుగా 1930 లోనే గుర్తించడం జరిగింది . ఈనాడు రు 600 కోట్లు ఖర్చుచేసి ఎలిమినేటి మాధవరెడ్డిగారి కెనాల్ వచ్చినందున జిల్లాకు ఫ్లోరిన్ సమస్య పరిష్కారం దొరికినట్లు అయింది . లేకపోతే అది సాధ్యం కాదు . ఈ ప్రభుత్వం దీనిమీద ఖర్చు చేస్తుంది . రు 150 కోట్లకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఏదయితే శంకుస్థాపన చేశారో దానికి మొట్టమొదట రు 50 కోట్లు విడుదల చేశాము . దానికి టెండర్లు పిలవడం, కోర్టులో సమస్య వచ్చింది . జనవరి 3వ తేదీ కోర్టునుండి ప్రతిని పొందిన వెంటనే 6 నాడు ఎగ్రిమెంట్ అయ్యాము . 15 నాడు గౌరవ శాసనసభ్యులను తీసుకుని వెళ్లి పనులు ప్రారంభించాము . 7 నాడు వారు నిరాహారదీక్షకు కూర్చున్నారు . పనులు చకచకా జరిగాయి . రాజకీయ దురుద్దేశ్యంతో నిరాహారదీక్ష చేస్తే నేను ఎందుకు సమర్థించాలి ? పనులు జరగడంలేదా ?ఫ్లోరిన్ సమస్య మీద వారికే బాధ్యత ఉన్నట్లు, నా మీద అభియోగం చేస్తున్నారు . దయచేసి రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ ః దీనిమీద డిస్కషన్‌కు ఎలౌ చేయాలా ? చెప్పండి . The discussion on the subject is already over. Now, I will not allow any body. మీరు చెప్పేది చెప్పారు కదా ? వినండి . I will not allow any body.

Now, tea break for ten minutes.

(Then the House adjourned at 9.46 a.m., for ten minutes tea break)

**( సభ తిరిగి ఉదయం గం. 10.17ని.లకు సమావేశమైనది )**
**( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )**

## సభా కార్యక్రమము

శ్రీ డి.శ్రీనివాస్ ః అధ్యక్షా, ఈరోజు ప్రపంచం చాలా దురదృష్టకరమైన పరిస్థితులలో వుంది. ఇరాక్ పైన అమెరికా వార్ డిక్లేర్ చేయడం, ప్రత్యేకంగా వరల్డ్ ఒపీనియన్ ఇన్ జనరల్ అందుకు విరుద్ధంగా వున్న సమయంలో యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను కూడా పట్టించుకోకుండా యుద్ధానికి దిగడం చాలా దురదృష్టకరం. మా పార్టీ తరపున తమ ద్వారా, ఈ సభ ద్వారా, యుద్ధాన్ని విరమించి ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి దోహద పడవలసిందిగా అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ బుష్ గారిని కోరుతున్నాను. మా ఫీలింగ్స్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకువచ్చి, తద్వారా అమెరికా ప్రెసిడెంట్ గారి దృష్టికి తీసుకు రావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ప్రపంచంలో ఏ దేశమైనా సరే, తమకు బలం వుందని బలహీన దేశాలపై దాడి చేయడం తగదనే విషయం గురించి అనేకసార్లు మాట్లాడడం జరిగింది. మన దేశం కూడా ఎప్పటికప్పుడు ఆ రకంగా జరుగుతున్న, జరిగిన చర్యలను ఖండిస్తూ వస్తోంది. ఇరాక్ ఇంతకు ముందు కువైట్ మీద దాడి చేసినపుడు కూడా ఆ దాడిని మన దేశం ఖండించడమే కాకుండా కువైట్ తరపున ఆ రోజు పోరాటం చెసి, వారికి యునైటెడ్ నేషన్స్ ద్వారా మద్దతును ప్రకటించడం జరిగింది. ఇటువంటి చర్యలను ఖండించడానికి కాని, సక్రమమైన పద్ధతులలో చర్య తీసుకోవడానికి కాని యునైటెడ్ నేషన్స్ మెంబర్ కంట్రీస్ సమావేశమై ఒక నిర్ణయం తీసుకోవడమనేది అందరికీ తెలిసిన విషయమే.

ఆ రకంగా కాకుండా, యునైటెడ్ నేషన్స్ రిజల్యూషన్ తీసుకోకుండా ఈ రోజు అమెరికా ఇరాక్‌పైన దాడి చేయడాన్ని భారతదేశం ఇంతకు ముందే ఖండించింది. అక్కడ వున్న ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని భారత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది.

ఉ.10.20

బుష్‌గారు మాట్లాడినప్పుడు కూడా ఇదే అభిప్రాయాన్ని తెలియపరచడం జరిగింది. కాబట్టి మనం కూడా భారతప్రభుత్వం చేపట్టిన చర్యలను సమర్ధిస్తూ, అమాయక ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మనం చెప్పవలసిన అవసరం ఉంది. మా పార్టీ తరపున భారతదేశం తీసుకున్న చర్యను సమర్ధిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈరోజు ప్రపంచంలో 30 దేశాలు మినహా, 170 దేశాలు ఎంతో ఆందోళన చెందుతూ యుద్ధాన్ని ఆపాలని ఉన్నాయి. యుద్ధం జరుగుతోందని ఆందోళన పడుతున్న పరిస్థితిలోఈనాడు ఇరాక్‌లో ఉన్న పాలకులు మారాలని తప్పుడు ఉన్మాదంతో ఉన్నారు. నాగాసాకి, హిరోషిమాలలాగా ప్రపంచంలో ఏ ప్రాంతమూ మారరాదని అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏ రకమయిన పరిస్థితుల్లో అయినా కూడా అటువంటి సాంకేతికమయిన సంకేతాలను పంపాలని యుద్ధాన్ని ఆపుచేయవలసిన అవసరం ఎంతయినా ఉందని సభ ద్వారా మా పార్టీ తరఫున తెలియచేస్తున్నాము.

AKBARUDDIN OWASI

جناب اکبر الدین اویسی- آج امریکہ کی طرف سے عراق پر کل سے جو حملہ شروع ہوا ہے اس تعلق سے ہندوستان کے موقف کے بارے میں صاف اور واضح ہے- ہندوستان کی جانب سے United Nation میں غور کرنے کیلئے امریکہ کو پیغام پہنچایا جائے - اس جنگ میں نہ صرف غریب لوگوں کی املاک کو نقصان ہوگا بلکہ کئی معصوم لوگوں کی جانیں بھی جائینگی- اس ایوان میں 11 ستمبر کو دہشت پسندوں نے World Trade پر حملہ کیا تھا اس وقت بھی ہم اس کی مذمت کئے تھے آج امریکہ کی جانب سے عراق پر جو حملہ کیا گیا ہے اس کی ہم سب مل کر مذمت کرتے ہیں- اس جنگ سے عراق کے معصوم عوام کی جانیں جائینگی اور انکے لماک کو بھی نقصان پہنچے گا اور اس جنگ سے غریب ممالک میں مہنگائی میں بھی اضافہ ہو جائیگا- اس ایوان میں جو قرارداد پیش کی گئی ہے میں اور ہماری پارٹی اس کی تائید کرتی ہے اور اللہ تعالی سے دعا کرتا ہوں کہ مسلمانوں کو صبر عطا فرما- جناب اسپیکر صاحب آپ نے مجھے جو بات کرنے کا موقع دیا اس کا شکریہ ادا کرتا ہوں-

---

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గల్ఫ్‌లోఇరాక్‌లోజరుగుతున్న యుద్ధం మీద స్పష్టంగా దేశం అంతా , అటు కేంద్ర ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఆ విషయం మనందరికి తెలుసు. ఏదయినా ఉంటే, ఇంటర్‌నేషనల్‌గా యునైటెడ్ నేషన్స్ ఉంది. అక్కడ యునానిమిటితో పని చేయాలనేది భారతప్రభుత్వ అభిప్రాయము. విదేశాలకు సంబంధించిన ముఖ్యమయిన అంశాలు వచ్చినప్పుడు జాతియావత్తు ఏకాభిప్రాయంతో ఉండడం జరుగుతోంది. ఈయుద్ధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. భారతీయులు గల్ఫ్‌లోపని చేస్తున్నవారు ఉన్నారు. వారి సంక్షేమం, క్షేమంపట్ల శ్రద్ధ తీసుకోవాలని అప్పీల్ చేస్తున్నాము. వారు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. ప్రపంచ శాంతికి అందరూ కట్టుబడి ఉండాలని, ప్రపంచ శాంతిని అందరూ కోరుకోవాలని విన్నవించుకుంటున్నాను. మా ప్రభుత్వం, మా పార్టీ చాలా క్లియర్‌గా ఉన్నాము. అందరం కలిసి ఈ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ప్రపంచ శాంతిని ఆకాంక్షించాలని తెలియచేస్తున్నాను.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో ఎస్.సి.లు, ఎస్.టి.లకు పదోన్నతులలో రిజర్వేషన్ల అమలు

శ్రీ పి. డేవిడ్ రాజు: అధ్యక్షా, మన రాష్ట్రంలో దళిత మరియు గిరిజన ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా ఇటీవల మన రాష్ట్ర ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖా ద్వారా ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించడానికి జి.వో.యం.యస్.నెం: 5 ను జారీ చేయడం జరిగింది. ఈ ఉత్తర్వు ద్వారా గతంలో ఉద్యోగులకు అపాయింట్‌మెంట్స్ ఇచ్చే విషయంలో ఏ విధంగా ఎస్.సిలకు 15 శాతం, ఎస్.టిలకు 6 శాతం అవకాశం కల్పించబడిందో, ఇక మీదట ప్రమోషన్స్‌లో కూడా ఈ దళిత, గిరిజన

ఉద్యోగులకు అవకాశం కల్పించబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి నిర్ణయం వల్ల రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది దళిత, గిరిజన ఉద్యోగులకు ఎంతో మేలు చేకూరుతుంది. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకూ ఉన్న ఉన్నతాధికారులకు ఎంతో మేలు చేకూరడమే కాకుండా వారి మీద ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఈ నిర్ణయంవల్ల ఎంతో మేలు జరిగి వారి జీవనప్రమాణాలు ఎంతోమెరుగుపరచే అవకాశం ఉంటుంది. ఇటువంటి మంచి నిర్ణయంతో, ఉత్తర్వును తీసుకువచ్చినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారిని, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు పుష్పరాజ్‌గారిని, ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులందరిని ముందుగా అభినందించవలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

ఈ మంచి నిర్ణయానికిగాను రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజన వర్గాల ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఎంతో హర్షాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్స్ కల్పించాలనే నిర్ణయం తీసుకున్న ఉత్తర్వును జారీ చేయడం ఎంతో సాహసోపేతమయిన చర్య. ఇది రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిలాగా నిలిచిపోతుంది ఇది ఒక చారిత్రక నిర్ణయంగా మనందరం భావించవలసిన అవసరం ఉంది. ఈరోజు దళిత, గిరిజన ప్రజల హృదయాలలో చంద్రబాబునాయుడిగారి పేరు చిరస్థాయిగా నిలచిపోతుంది. ఇప్పటికే చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వం దళిత, అట్టడుగు వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పించే విషయంలో ఎంతో ముందంజ వేసింది. అంతేకాకుండా, అన్ని రంగాలలో కూడా ఈ దళిత, గిరిజన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకువచ్చేందుకు ఈ ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో ఈనాడు భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా వీరి అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తోంది. ముఖ్యంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు ఈ వర్గాల వారికి ప్రమోషన్స్ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది.

గతంలో దామోదరం సంజీవయ్యగారు 1961లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉత్తర్వు నెం॥ 559 ద్వారా వీరికి ప్రమోషన్స్‌లో అవకాశాలు కల్పించాలని నిర్ణయం తీసుకుంటే ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వారి పాలనలో ఈ ఉత్తర్వును పూర్తిగా తుంగలోతొక్కేసి దానిని అమలుచేయలేదు. కనీసం ఒక ఉత్తర్వును రద్దుచేయాలంటే ఏదో ఉత్తర్వు జారీ చేసి రద్దు చేయాలి. అలా కాకుండా, కేవలం గవర్నర్ మెమో ద్వారా ప్రక్కన పెట్టి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్యగారు తీసుకొన్న నిర్ణయాన్ని అవతలపెట్టి వారిని ఎంతో అవమానపరచారు. వారు ఆ రోజు తీసుకున్న నిర్ణయం వల్ల లక్షలాది దళిత, గిరిజన ఉద్యోగులకు ఎంతో అన్యాయం జరిగింది. ఈ విధంగా అన్యాయం చేసి ఆ రోజు ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వం దళితవర్గాలపట్ల ఏ మాత్రం ప్రేమ ఉందనేది తెలియచేశారు.

గతంలో తీసుకున్న ఈ ఉత్తర్వు వల్ల రాష్ట్రప్రభుత్వం రెవెన్యూ, ఎక్సైజు, వాణిజ్యపన్నులు, సహకార, దేవాదాయ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖలలో ఈ వర్గాల వారికి ప్రమోషన్లలో రిజర్వేషన్స్ అమలు చేస్తున్నారు. ఆ రోజు నుండి ఈ ఉత్తర్వును సక్రమంగా అమలుచేయాలని దళిత సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.
ఉ.10.30

అంతేకాకుండా, కొన్ని శాఖలకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ జి.ఓ. అమలు చేయాలని అందరూ డిమాండ్ చేస్తున్నారు, కోరుతున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 54 సంవత్సరాల తరువాత, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు దళిత, గిరిజన ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఈ జి.ఓ.ని జారీ చేయడం ద్వారా వారికి జరిగిన అన్యాయాన్ని రెక్టిఫై చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. గతంలో ఉద్యోగులకు ప్రమోషన్స్ కల్పించే విషయంలో, ఇందిరా సహాని వర్సెస్ గవర్నమెంట్ కేసులో సుప్రీమ్ కోర్టు తీర్పు చెపుతూ, ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ వర్తించదని చెప్పింది. తరువాత భారత ప్రభుత్వం ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కల్పించడానికి రాజ్యాంగంలోని 77వ

సవరణను తీసుకురావడం జరిగింది. 1955లోభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 IV(a) ని 77వ రాజ్యాంగ సవరణలో పొందు పరిచి ఎస్.సి. ఎస్.టిలకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ నిమిత్తం అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్ ని అమలు చేస్తున్నాయి. ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ గతంలో కొన్ని శాఖలకే పరిమితమైనందున మన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.5 ని జారీ చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ, ప్రభుత్వ రంగం సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ వర్తించే విధంగా చేయడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనంత చక్కగా మన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ని రూపొందించిందనడంలో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇంత చక్కగా జి.ఓ.ని రూపొందించలేదని తెలియజేస్తున్నాను. ఇంత మంచి జి.ఓ.ని తీసుకు వచ్చి, దళిత, గిరిజన ఉద్యోగులకు ఎంతో మేలు జరిగే ఈ సందర్భంలో, ఈ జి.ఓ. అమలు చేసే విషయంలో ప్రభుత్వం ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ జి.ఓ.ని చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. కొంత మంది ఉన్నతాధికారులు, ఉద్దేశ్య పూర్వకంగా ఈ జి.ఓ.ని తప్పుదారి పట్టించి సక్రమంగా అమలు జరగకుండా దళిత గిరిజన ఉద్యోగులకు అన్యాయం చేసే అవకాశం ఉంది. ఈజి.ఓ. వచ్చిన తరువాత, కొన్ని శాఖలు ఈ జి.ఓ. వర్తింప చేయకుండానే ప్రమోషన్స్ ఇస్తున్నారని తెలిసింది. వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనిఈ జి.ఓ. వర్తింపచేయకుండా ఏ శాఖల్లోనైనా ప్రమోషన్స్ ఇచ్చి ఉంటే అటువంటి వాటిని రద్దు చేసి ఈ జి.ఓ.ని వర్తింప జేసి, ప్రమోషన్స్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ రూల్స్ రూల్ 22 కి అమెండ్‌మెంట్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. దీని ప్రకారంగా, అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి రూల్స్ సర్వ్ చేయాలంటే, చాలా జాప్యం జరిగే అవకాశం ఉంది. అలా కాకుండా జి.ఏ.డి. ద్వారానే ఈ జి.ఓ. ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని శాఖలకు పంపి సక్రమంగా జి.ఓ. అమలు జరిగేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ రూల్స్ రూల్ 22 కి అమెండ్‌మెంట్ తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసన్నాను. 2002-03వ సంవత్సరానికి సంబంధించి కొన్ని శాఖల్లో ప్రమోషన్స్ ఇవ్వడానికి ఆల్‌రెడీ ప్యానల్ తయారు చేయడం జరిగింది. ఈ జి.ఓ.ని పర్మిట్ చేయడానికి క్రొత్త ప్యానల్ తయారు చేసి ఈ జి.ఓ. వర్తింపజేసిన తరువాతే ప్రమోషన్స్ ఇవ్వాలని కొరుతున్నాను. గతంలో, ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు కొన్ని ప్రత్యేకమైన మినహాయింపులు రాజ్యాంగం ద్వారా రావడం జరిగింది. ఈ జి.ఓ.ని వర్తింపజేసే సందర్భంలోఈ మినహాయింపులన్నీ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. ఈ జి.ఓ.ఎం.ఎస్.నెం. 5, ప్రకారం ప్రమోషన్స్‌లో వచ్చిన రిజర్వేషన్స్‌ని సక్రమంగా అమలు జరిగే విధంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సమీక్ష చేస్తూ ఉండాలి. తరచూ, సమీక్ష చేస్తూ, సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైతే, ఈ రిజర్వేషన్ సక్రమంగా అమలు జరగడానికి ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఒక లైజన్ ఆఫీసర్‌ని నియమించి, ఇవన్నీ సక్రమంగా జరుగుతున్నాయా, లేదా అన్న అంశాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. నష్టాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థల్లో ఉన్న ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు అన్యాయం జరగకుండా వారికి ఆల్టర్‌నేటివ్ శాఖల్లో ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగులకు తప్పకుండా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వాలు, ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేతమైన మంచి నిర్ణయం తీసుకొని, ఈ రాష్ట్రంలో ఉన్న దళిత గిరిజన ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ :- అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 54 సంవత్సరాలు పూర్తి అయింది. మనం గణనీయమైన ప్రగతి సాధించడమే కాకుండా, ఆధునికీకత, నాగరికత పెంచడమే కాకుండా ఈనాడు సమాచార, సాంకేతిక పరిజ్ఞాన విప్లవంతో, వివిధ దేశాల మధ్య ఉన్న సుదూర తీరాలు పోయి, ప్రపంచమంతా గ్లోబల్ విలేజీగా మారిపోయింది. ఈనాడు, మనం

చంద్రమండలం సైతం చెరుకోగలుగుతున్న రోజులలో ఉండి, మనిషిని మనిషిగా చూడలేని పరిస్థితులు నేటికి సమాజంలో ఉండడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. నేటికి దళిత వర్గాలు, గిరిజనులు, వారికి సమాన న్యాయం equal justice, సహజ న్యాయం natural justice లేకుండా సామాజిక న్యాయం కూడా నిరాకరించబడుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాము. ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల, గిరిజనులకు అండగా ఉండి, వారి విద్యాభివృద్ధికి తోడ్పడం ఒక భాగమైతే, వారి ఆర్థికాభివృద్ధి రెండవ అంశంగా ఉంది. ఈ వర్గాలకు సామాజిక న్యాయం చేసే దిశగా, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా వీరిని సామాజికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. పేదవర్గాలకు సాంఘీక సంక్షేమ శాఖ కానీయండి, గిరిజన సంక్షేమ శాఖ కానీయండి, పెద్ద మొత్తంలో బడ్జెటు లో కేటాయింపులు చేసి ఉన్నతమైన విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇవ్వడం, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టడమే కాకుండా సామాజిక దిశగా వెళ్లడానికి ఎస్.సి. ఎస్.టి కమీషన్ నియామకం, వంటి ఎన్నో రకాలైన చర్యలు తీసుకోవడం తోబాటు దళిత వర్గాలు, గిరిజన ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో, వారికి రక్షణగా ఉండడానికి ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్‌ని ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన ఒక ఆచరణాత్మకమైన నిర్ణయం తీసుకొందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సమగ్రమైన జి.ఓ.ఎం.ఎస్. నెం.5 తేదీ 14.2.2003న తీసుకురావడం జరిగింది. రిజర్వేషన్ వర్తించే విధంగా అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో, అన్ని క్యాడర్స్‌లో ప్రమోషన్స్ వర్తించే విధంగా తీసుకోవడమే కాకుండా మొన్న 18.3.2003న సమగ్రమైన గైడ్‌లైన్స్ జి.ఓ.ని ఆధారంగా చేసుకొని ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మనవి చేసినట్లు ఇందిరా సహాని వర్సెస్ గవర్నమెంట్ కేసులో సుప్రీమ్ కోర్టు ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్ వర్తించడానికి వీలు లేదని చెప్పింది.

ఉ. 10.40

ఈ నేపథ్యంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 77వ రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది. తేదీ 19.06.1995 లో రాజ్యాంగంలో ఒక ఎనేబ్లింగ్ స్క్వాడ్‌ను మాత్రం ఆ రోజు రాజ్యాంగ సవరణ ద్వారా పెట్టడం జరిగింది. దీని ప్రకారం ప్రమోషన్సులో రిజర్వేషన్సు ఇవ్వడానికి అవకాశం కలిగిందని ఈ సభ దృష్టికి తెస్తున్నాను. దీని ద్వారా ఆ రోజు సుప్రీం కోర్టు జడ్జిమెంటు చెప్పిందేమిటంటే, జడ్జిమెంటు 1992వ సంవత్సరంలో ఇచ్చి, 1997 వరకు రిజర్వేషను ఆల్‌రెడీ అమలు అయితే దీనిని కొనసాగించడానికి ఈ రాజ్యాంగ సవరణ ద్వారా ఫరదర్‌గా కూడా రిజర్వేషన్సును కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, మీ ద్వారా తెలియజేస్తున్నాను. అయితే 77వ రాజ్యాంగ సవరణకే పరిమితం కాకుండా కాన్సెక్వెన్షియల్ సీనియారిటీ విషయం వచ్చినపుడు 85వ రాజ్యాంగ సవరణను ఆ రోజు కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. అన్ని ఉద్యోగాలలో రాష్ట్ర ప్రభుత్వం భావించినట్లయితే తక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్లనిపిస్తే, అన్ని ఉద్యోగాలలో, అన్ని క్లాసుల్లో ప్రమోషన్సులో కూడా రిజర్వేషన్సు ఇవ్వడం జరిగింది. కాన్సెక్వెన్షియల్ సీనియారిటీ ఇవ్వాలని 85 వ రాజ్యాంగ సవరణ ఉద్దేశం. ఆర్టికల్ 4 ఎ ప్రకారం "nothing in this article shall prevent the State from making any provision for reservation in matters of promotions (with consequential seniority) to any class or classes of posts in the services under the State in favour of the Scheduled Castes and the Scheduled Tribes which, in the opinion of the State, are not adequately represented in the services under the State" అంటే రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని, ఏడిక్వేట్ రిప్రజెంటేషను లేదని భావించిన పక్షంలో ఇది ఒక ఎనేబ్లింగ్ క్లాజుగా రాజ్యాంగ సవరణ ద్వారా పెట్టినపుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక మేండేటరీ క్లాజు కాకపోయినా ఎనేబ్లింగ్ క్లాజ్ అయినప్పటికీ దానిని సహృదయంతో టేకప్ చేసి, ఈ రోజు ప్రమోషన్సులో రిజర్వేషన్సు కల్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

ఇందాకా డేవిడ్ రాజు గారు చెప్పారు, ఆ రోజు దామోదరం సంజీవయ్య గారు ముఖ్యమంత్రి గా ఉండగా 1961లో అన్ని డిపార్టుమెంట్సులో అన్ని కేటగిరీలలో రిజర్వేషన్సు ఇవ్వాలని జీవో ఎంఎస్ నెం.559 ప్రకారం ఇచ్చారు. ఆ తర్వాత జరిగిన

పరిణామాలను గురించి గౌ.సభ్యులు చెప్పారు. అయితే 42 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర అనంతరం ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని, ప్రమోషన్సు మీద రిజర్వేషన్సు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. కాని కాన్సెక్వెన్షియల్ సీనియారిటీ రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నదని తెలియజేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు జీవో నెం.5, తేదీ 14-2-2003 ద్వారా ఇవ్వడం జరిగింది. దీనిలో అన్ని డిపార్టుమెంట్సుకూ, అన్ని కేడర్సులోనూ ఎస్‌సి లకు 15 శాతం, ఎస్‌టి లకు 6 శాతం ఖచ్చితంగా రిజర్వేషన్సు ప్రమోషన్సులో ఉండి తీరాలని ఈ సందర్భంగా ఆ జీవోను తేవడం జరిగింది. దీని వల్ల లక్షలాది మంది ఉద్యోగులు బెనిఫిట్ పొందుతారని తెలియజేస్తున్నాను.

మరో ప్రధానమైన విషయం – అన్ని కేడర్లలోనూ, అన్ని డిపార్టుమెంట్సులోనూ ఈ విధంగా ఇవ్వడమే కాకుండా 100 శాతం రోస్టరు పాయింట్సును ఖచ్చితంగా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను. దానికి సంబంధించి, రూల్ 22 ఆఫ్ ఎ.పి. సేటెంట్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్సు అమలు అవుతాయి. ఈ 22 రూల్ రిజర్వేషను అనేది, ఎస్‌సి, ఎస్‌టి లకు అపాయింట్‌మెంట్స్‌లో ఇవ్వాలని ఉంది. అందుకు సూటబుల్‌గా సవరణ చేసి, అపాయింట్‌మెంట్సుకే కాదు, ప్రమోషన్సులో కూడా ఇవ్వాలని దీనిలో సవరణ చేయడం జరిగింది. కేవలం ప్రభుత్వ శాఖలలోనే కాదు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్సు పొందే ఇతర అన్ని సంస్థలూ – అంటే ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్సు, పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్సు, మునిసిపల్ కార్పొరేషన్సు, ఇతరడిపార్టుమెంట్సు, బోర్డ్సు, అథారిటీస్, గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు ఏవైనా గాని, ప్రభుత్వ శాఖలలో కూడా ప్రభుత్వ గ్రాంట్సు ఉన్న అన్ని సంస్థలలో ఈ రిజర్వేషన్సు అమలు చేయడం జరుగుతుందని సభా ముఖంగా నేను తెలియజేస్తున్నాను. ఈనాడు దళిత వర్గాలు, గిరిజనులకు న్యాయం చేయడానికి అనేక రకాల సౌకర్యాలు కలగజేయడానికి, సామాజిక న్యాయం చేసే దిశగా, మరీ ముఖ్యంగా ఎంప్లాయీస్‌కు సంబంధించి, వారి హక్కులు రక్షించడానికి ఖచ్చితంగా 21 శాతం రిజర్వేషన్సు ఎస్‌సి, ఎస్‌టిలకు ఈ జీవో ద్వారా కల్పించాలని, దానిని అమలు చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి. గోపాల్ :- అధ్యక్షా, ఇప్పుడు సభలో సోషల్ వెల్ఫేర్ మినిస్టరు గారు జీవో ఎంఎస్ 5 ద్వారా ఎస్‌సి ఎస్‌టిలకు ఉద్యోగాలలో మరియు ప్రమోషన్సులో రిజర్వేషన్సు తెచ్చామంటున్నారు. గతంలో ముఖ్యమంత్రిగా సంజీవయ్య గారున్న సమయంలో 1961వ సంవత్సరం జీవో 559 ను ఇదే శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగింది. కాని ఆ జీవో ఇంతవరకూ ఇంప్లిమెంటేషను జరగలేదు. ఈ రోజు మంత్రి గారు జీవో 5 ద్వారా ఎస్‌సి ఎస్‌టిలకు రిజర్వేషన్స్ ఇన్ ప్రమోషన్సు వస్తాయని చెప్పారు. కాని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు జీవో చేస్తే, దానిని అన్ని డిపార్టుమెంట్సులో ఇంప్లిమెంటు చేయడం లేదు. వారు జీవో ను జిఎడి ద్వారా అప్రూవల్ చేయించి, గెజిట్ నోటిఫై చేసి, అన్ని డిపార్టుమెంట్సుకూ అది వర్తించే విధంగా అమలు చేయాలని, స్టేట్ గవర్నమెంటును కోరుతున్నాను. మంత్రి గారు జీవో ఇష్యూ చేశాక కొన్ని డిపార్టుమెంట్సు ఆ జీవోను పక్కకు పెట్టివేస్తున్నారు. ఇరిగేషను, ఎడ్యుకేషన్, వెటర్నరీ డిపార్టుమెంటు, ఇతర డిపార్టుమెంట్సు, రెసిడెన్షియల్ స్కూల్సు ఈ జీవోను పక్కకు పెట్టి, ఈ మధ్య ప్రమోషన్సు ఇచ్చారు. మంత్రి గారిని ఏదైతే చిత్తశుద్ధితో ఈ జీవో ద్వారా హరిజనులకు, గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలని చూస్తున్నదో దానిని శాసన రూపంలో, చట్ట రూపంలో ప్రతి ఒక్క వ్యక్తికీ ఉపయోగపడే విధంగా ఇంప్లిమెంటు చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అంతే కాకుండా, ప్రభుత్వ డిపార్టుమెంట్సులోనే కాకుండా, ప్రైవేటు సెక్టార్లలో కూడా ఈ రూల్ ఆఫ్ రిజర్వేషను జీవో ఇంప్లిమెంటు చేస్తే బాగుంటుంది. జిఎడి గెజిట్ పబ్లిష్ చేస్తే బాగుంటుంది. ఈ జీవో ఇష్యూ చేస్తూ గెజిట్ పబ్లిష్ చేయాలి. దీనిని గెజిట్ చేయించి, అన్ని డిపార్టుమెంట్సుకూ సర్క్యులేట్ చేసి, దీనిని మినహాయించి, వ్యతిరేకంగా ప్రమోషన్సు ఇస్తున్న అధికారులపై ఎంక్వయిరీ చేయించి, తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

గత ఎన్నో సంవత్సరాలుగా ఎస్‌సి, ఎస్‌టిలు ఊరి బయటే నివసిస్తున్నారు. వారికి దేవాలయ ప్రవేశం లేకుండా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. దేవాదాయ శాఖ మంత్రి గారు ప్రైవేటుగా స్వయంగా ప్రత్యేకంగా ఎస్‌సి, ఎస్‌టి లకు దేవాలయాన్ని నిర్మించి, వారికి అందరికీ దర్శనం ఇప్పిస్తామని గతంలో ఈ సభలో వాగ్దానం చేయడం జరిగింది. కాని ఇంత వరకూ అటువంటిది ఇంప్లిమెంటు కాలేదు. దయచేసి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తగు చర్య తీసుకుని ఎస్‌సి, ఎస్‌టిలకు దేవాదాయ శాఖ ప్రత్యేకమైన దేవాలయం నిర్మించి వారు కూడా ప్రత్యేకంగా దేవాలయ దర్శనం చేసుకునే భాగ్యం కల్పించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా జి.ఓ 5 ను సబార్డినేట్ రూల్ 22 లో కేవలం అపాయింట్‌మెంట్స్‌లోనే ఇంప్లిమెంట్ చేస్తున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ప్రమోషన్స్‌లోనే కాక, ఈ జిఓను 22 సబార్డినేట్ సర్వీసెస్ అపాయింట్‌మెంట్స్‌లో కూడా అమలు చేయాలని సోషల్ వెల్ఫేర్ మినిస్టరు గారిని తమరి ద్వారా కోరుతున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

10.50

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధాన మంత్రి అతల్‌బీహారీ వాజ్‌పాయిగారు ఈ రిజర్వేషన్‌లో ఉన్న ప్రతిబంధకాలను తొలగించి 76 రాజ్యాంగ సవరణ ద్వారా దేశ వ్యాప్తంగా ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగస్థులకు ప్రమోషన్సులో రిజర్వేషన్ కల్పించాలని చేసిన చట్టం . ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడంలో చొరవ తీసుకున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి.., ఉద్యోగస్థులకు ఇచ్చేటటువంటి ప్రమోషన్సులో అనేకమైన ప్రతిబంధకాలు ఏర్పడతావున్నాయి. ఎస్.సి., ఉద్యోగులకు ప్రమోషన్సు ఇవ్వవలసి వచ్చేసరికి అక్కడ ఉన్న డైరక్టర్, జాయింట్ డైరక్టర్, అడిషనల్ డైరక్టర్, ఈ 3పోస్టులు ఉన్నచోట ప్రమోషన్ ఇవ్వడానికి ప్రతిబంధకాలు చూపిస్తూ, 5 పోస్టులు ఉన్నచోటనే ఎస్.సిలకు కేటాయిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వును అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపించడం లేదు. సమగ్రమైన రిజర్వేషన్ చట్టం అమలు తీరును సమీక్షించడం కోసం రిజర్వేషన్ ట్రిబునల్‌ను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా అని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీకృష్ణదేవరాయ యూనవర్శిటీ వాళ్లు ఒక విజ్ఞాపన పంపించారు. ఆక్క డ ఒక పోస్టు ఖాళీ అయితే ఆ స్థానాన్ని భర్తీ చేయకుండా ఖాళీగా వుంచుతూ అక్కడ ఉన్న అధికారులు కావాలని చెప్పి కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగస్థులను నియామకం చేయడం ద్వారా ఎస్.సి ., ఎస్.టి., ఉద్యోగస్థుల భర్తీ విషయంలో జాప్యం చేయడం చొరవ చూపించకపోవడం జరుగుతోంది. డిస్ట్రిక్టు గజిట్ డిపార్టుమెంటులో బి.ఆర్. అంబేద్కర్ అనే దళిత ఉద్యోగస్థునికి గత 5 సంవత్సరాల నుంచి ప్రమోషన్ రావలసి వుంది, అక్కడ వేరే అతన్ని డిప్యూటేషన్ మీద తీసుకొచ్చి ఇతనికి రాకుండా ఉద్యోగాన్ని కబ్జా చేస్తూ ఇతనికి రావలసిన ప్రమోషన్ నిలుపదల చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతిబంధకాలు ఎదుర్కొని వాజ్‌పాయిగారు రిజర్వేషన్ విధానంలో ప్రమోషన్సులో చట్టాన్ని తీసుకొనివస్తే ఆ చట్టాన్ని అమలు చేయడం లేదు. స్థానికంగా ఉండే ఉద్యోగస్థులు లాబీలను ఏర్పాటు చేసుకొని వాళ్లకు అనుకూలంగా ఉండేటటువంటి వాళ్లను డిప్యూటేషన్ మీద తీసుకొని దళిత ఉద్యోగ రిజర్వేషన్సులో కాలరాస్తావుంటే ఎంత కాలం ఈ విధానం కొనసాగుతుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రత్యేక ట్రిబునల్ కొరకు చట్టాన్ని తీసుకొనివచ్చి రిజర్వేషన్ విధానాన్ని సమీక్షిస్తూ ప్రమోషన్సులో వాళ్లకు చట్ట భద్రత కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలల్లో దళిత ఉద్యోగస్థులకు సిండికేట్ మెంబర్సు లేకపోవడం వల్ల ఉద్యోగస్థుల సమస్యలు అధ్యయనం చేయడానికి సమగ్రమైన విచారణ జరిపించి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి, కమీషన్ కొరకు శాసన సభ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎస్‌సి., ఎస్.టి, కమీషన్ ఇవ్వడం జరగదని చెప్పి తిప్పి పంపిన సంగతి తెలిసిందే. మళ్లీ ప్రభుత్వం దాని మీద వేరే ప్రయత్నం చేసి రాష్ట్రానికి ఎస్.సి., ఎస్.టి., కమీషన్ సపరేట్‌గా తీసుకురావడానికి ఏమైనా ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:అధ్యక్షా, భారత దేశంలో ఉన్న పశ్చిమబెంగాల్, త్రిపురలలో ఎస్.సి., ఎస్.టి.,లకు 35 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు జరుపుతుందా ?లేదా? మాజీ రాష్ట్రపతి శ్రీ కె.ఆర్. నారయణ్‌గారు 2002 సంవత్సరంలో గణతంత్రదినోత్సవం రోజున ప్రయివేటురంగంలో కూడా ఎస్.సి., ఎస్.టి.,లకు రిజర్వేషన్ అమలు జరపాలని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుందా? లేదా? ముఖ్యంగా బీగంపేట, రామాంతపూర్ పబ్లిక్ స్కూల్సులో రిజర్వేషన్సు అమలు జరపడం లేదు వీటిని రద్దు చేశారు. ఉద్యోగస్థులు నను ముట్టుకోకు చెప్పరాని పద్దతుల్లో మన రాష్ట్ర రాజధానిలోనే వుంటే రిజర్వేషన్ ఎట్లా అమలు జరుగుతాయి? ఎస్.సి., ఎస్.టి,లకు అన్నీ స్థాయిల్లోను ప్రమొషన్సులో రిజర్వేషన్ ఉండాలి. అనంతపూర్ యూనవర్శిటికి వెళ్లాము, ఎక్కడ లే ని వివక్షత కొనసాగుతుంది, అటెండరు దగ్గర నుంచి ప్రొఫెసర్ వరకు అణిచివేయబడుతుంది. పకడ్బందింగా రిజర్వేషన్సు అమలు జరిపే దానికోసం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. కమిటిలో మేము పోయినప్పుడు చూస్తున్నాము, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో రోస్టర్ ప్రకారం అమలు జరపడంలేదు. క్రమం తప్పకుండా రోస్టర్ పద్దతిలో ఎస్.సి., ఎస్.టి.,లకు అమలు జరుపుతారా? లేదా? ప్రమోషన్సులో తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపే దాంట్లో శ్రద్ద వహించాలి. మంత్రిగారు అధికారులు ఇచ్చిన నోటును చాలా సుందరంగా అందంగా చదివారు కాని ఆచరణలోమాత్రం ఇది అమలు జరగడం లేదు. దీని అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జిల్లా స్థాయిలో జడ్జిలు, న్యాయస్థానాలలో ప్రమోషన్సులో వివక్షత జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నిటిలోను దేశానికి ఆదర్శం అని చెబుతుంది, పశ్చిమ బెంగాల్, త్రిపురలో రిజర్వేషన్సు అమలు జరిపే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు జరుపుతుందా లేదా మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను.

శ్రీ కె.జయరామ్: అధ్యక్షా, చాలా కాలం నుంచి ఆశిస్తునటువంటి విషయం ఇది. ఎదో ఒక వంకతో ఎస్.సి., ఎస్.టి.,లను ప్రక్కన పెట్టి మిగతా వాళ్లకి ప్రమోషన్సు ఇచ్చి వీళ్లకి అన్యాయం జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. ఇలాంటి అన్యాయాన్ని సరిచేస్తూ కానిస్ట్యూషన్ ఎమెండుమెంటును అనుసరించి ప్రమోషన్సులో రిజర్వేషన్సు విషయాన్ని కొనసాగించాలని ఒక నిర్ణయం తీసుకొన్న దానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మంత్రిగారు వివరంగా చెప్పారు, ఒక చరిత్రను కూడా చెప్పారు. చాలా సంవత్సరాల నుంచి అన్యాయానికి గురైనటువంటి విషయాన్ని చాలావరకు పట్టించుకోనటువంటి రోజుల్లో ఒక విధానికి కట్టుబడి ప్రమోషన్సులో రిజర్వేషన్ ఉండాలని చెప్పి ఒక నిర్ణయం తీసుకోవడం పట్ల ఎస్.సి., ఎస్.టి., ఉద్యోగస్థులు చాలామంది హర్షాన్ని వ్యక్తపరుస్తున్నారు. కొన్ని డిపార్టుమెంట్సులో అప్పుడే ఒకరకమైన నీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు నెల్లూరులో వెయిట్సు అండ్ మెజర్సు డిపార్టుమెంటులో ఒక ఎస్.సి. ఆఫీసరుకు ప్రమోషన్ ఇవ్వకుండా అతని జూనియర్స్ ప్రమోషన్ ఇవ్వాలనే ప్రయత్నం జరుగుతావుంది. ఈ జి.ఒ. అమలుపరిస్తే దీని ప్రకారం చేయాలి కాబట్టి జి.ఒ.ను నీరు కార్చే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా కాకుండా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అనంతపురంలో ఎస్.కె. యూనవర్శిటీకి ఎస్.సి. కమిటి వెళ్లినప్పుడు కొన్ని అబ్జర్వేషన్ చేశారు. రిజర్వేషన్ అమలు కావడం లేదు. ఉన్నటువంటి పోస్టులను బ్యాక్‌లాగ్ పోస్టులుగా పరిగణించి వాటిని భర్తీ చేయమంటే వారుస ఒక లెటరు పంపించండి దా ని ప్రకారం మేము చేస్తామని చెప్పడం జరుగుతావుంది. మనందరికి తెలిసిందే అక్కడ తప్పువుందని కమిటి చెప్పిన తరువాత కమిటి చేసిన దాంట్లో వాళ్లు ఏకీభవించారు.

ఉ.11.00

చెప్పిన తరువాత కూడా మరలా లెటర్ అడుగుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఎస్.సి.లకు ఉద్దేశించిన పోస్ట్స్ వారితో ఫిల్‌చేసే విధంగా హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారితో సంప్రదించి ఆ విషయంలో తగు శ్రద్ధ వహించాలి. ఇంకొక పద్ధతి ఉంది. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్యూటి రిజిస్ట్రార్‌వంటి ఈక్వల్ కేడర్ పోస్ట్స్ దగ్గరదగ్గర 11 ఉన్నాయి. వాటిల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఇద్దరు ఎస్.సి.లు రావాలి. కాని రిజర్వేషన్ ఫాలోకాకుండా సింగిల్ పోస్ట్ మాత్రమే వారితో ఫిలప్‌చేయటం

జరిగింది. ఈవిధంగా చేసుకుంటూ పోతే అసలు ఎస్.సి.లకు పోస్టులు వచ్చే పరిస్థితే ఉండదు. ఈక్వల్ కేడర్, ఈక్వల్ పే ఉన్నటువంటి పోస్టులు ఎన్ని ఉన్నప్పటికీ వాటన్నింటినీ ఒకే కేడర్‌గా పరిగణించి వాటిల్లో రిజర్వేషన్ వచ్చేవిధంగా చేస్తే బాగుంటుంది. ఆవిధంగా చేయాలి. ఇప్పటికీ మనవద్ద చాలా బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఉన్నాయి. కొంతమంది అలసత్వంవల్ల, కరెక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసే మనస్తత్వం లేకపోవటంవల్ల చాలా బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఉంటూ వస్తున్నాయి. ఆ మనస్తత్వం కలిగిన ఆఫీసర్స్ చేతుల్లోనే ఈ విషయం కూడా పెడుతున్నాము. మరలా ప్రమోషన్స్ విషయంలో కూడా బ్యాక్‌లాగ్ అనే భావం రాకుండా ప్రాంప్ట్‌గా దీనిని ఫాలో అయి తప్పకుండా అమలుచేయాలని కోరుకుంటున్నాను. ముందు ఉదహరించిన విధంగా ఎవరైనా జి.ఓ. ఉల్లంఘించి ప్రమోషన్స్ ఇస్తే ఆ ప్రమోషన్స్ వెంటనే రద్దుపరచాలి. ఆవిధంగా చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ఈ జి.ఓ. ఏ ఉద్దేశ్యంతో తీసుకురాబడిందో ఆ ఉద్దేశ్యాన్ని సంపూర్ణంగా అమలుపరచటానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి. ఆవిధంగా చేయనటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మంత్రిగారు సమాధానంలోని 4వ పేజీలోని 4వ లైన్‌లో ఒక విషయం చెప్పారు. "The panels which are not yet prepared shall now be prepared based on the Rule of Reservation in promotions." ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, లేదా? ""Panels prepared are not given effect to shall be reviewed on the principle of Reservation in promotions in favour of SCs and STs." ప్రభుత్వం డైరెక్షన్స్ ఇష్యూ చేసింది. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.5 ప్రకారం ప్యానల్ ప్రిపేరై ఎఫెక్ట్ కాకుండా ఉన్నచోట, ఎఫెక్టివ్ స్టేజ్‌లో ఉన్నచోట వివిధ శాఖలలోరూల్ ఆఫ్ రిజర్వేషన్ ఫాలో కాలేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ బి. దుర్గాప్రసాదరావు: అసలు ఈ రిజర్వేషన్స్‌గురించి మనం మాట్లాడుకోవటానికి అవకాశం కల్పించిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్‌గారిని ఈ సందర్భంగా తప్పకుండా మననం చేసుకోవాలి. అట్టడుగు వర్గాల, నిమ్న జాతుల, దళితుల, గిరిజనుల అభ్యున్నతి కోసం మరియు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వారందరినీ అభివృద్ధిపథంలోకి తీసుకురావటానికిగాను రిజర్వేషన్స్ పెట్టబడ్డాయి. తెలుగుదేశం అధినాయకుడు నారా చంద్రబాబునాయుడుగారు అన్ని డిపార్ట్‌మెంట్‌లలో ప్రమోషన్స్‌లో కూడా ఈ రిజర్వేషన్స్ అమలుచేయాలని నిర్ణయం తీసుకోవటం హర్షణీయం. రోడ్డు రవాణా సంస్థవంటి చాలా కార్పొరేషన్స్‌లో మామూలుగా ఉన్న రిజర్వేషన్స్ కూడా సక్రమంగా అమలుచేయటంలేదు. డిపార్ట్‌మెంట్‌వైజ్‌గా ఒక టాస్క్‌ఫోర్స్ వేసి, ఫ్రీక్వెంట్‌గా రెవ్యూస్ నిర్వహించి రిజర్వేషన్స్ సక్రమంగా అమలుచేయటానికి చర్యలు తీసుకోవాలి. దొంగ సర్టిఫికెట్లతో ప్రమోషన్స్ పొందిన వ్యక్తులు చాలామంది ఉన్నారు. గవర్నమెంట్‌లో చాలా కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వాటన్నింటినీ రెవ్యూ చేసి ప్రక్షాళన చేస్తే ఎక్కువమంది రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయి. న్యాయాధికారులలో కూడా వీరి సంఖ్య తక్కువగా ఉందనేది వాస్తవం. దానిని కూడా పునఃపరిశీలించాలని కోరుకుంటున్నాను.

డా. జి. కుతూహలమ్మ: అధ్యక్షా, 1961వ సంవత్సరంనుండి స్వర్గీయ దామోదరం సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుండి ఈ ప్రతిపాదన నానుతూ వచ్చింది. తరువాత ఇన్నాళ్లకు ఈ జి.ఓ. తీసుకురావటం జరిగింది. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి. తరగతులవారికి అన్ని ప్రభుత్వశాఖలలో ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ వర్తింపచేయాలని జి.ఓ. ఇచ్చారు. చాలా సంతోషం. మన సోదర సభ్యులందరూ చెప్పినట్లుగా అమలులో మాత్రం వెనుకబాటుతనం లేకుండా చూడాలి. జి.ఓ.లోని మూడవ పేజీలో ఒకటి చెప్పారు. ఆ పాయింట్ సరిగా అర్థంచేసుకోలేదు. దానిని మంత్రిగారు వివరించాలి. ''షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలవారికి అనుకూలంగా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కేడర్ సంఖ్య అయిదుకు మించి ఉన్న అన్ని కేటగిరీలు లేదా కేడర్లకు వర్తించవలసి ఉంది.'' దీనిని కొంచెం వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వంలో 1961 నుండి ఇప్పటివరకు అనేక ఎస్.సి. వెల్ఫేర్ కమిటీలు పనిచేశాయి. ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయా కమిటీలు రిపోర్ట్స్ కూడా ఇచ్చి ఉంటాయి. ఆయా కమిటీలు వారి

సమస్యలపై చేసిన రికమెండేషన్స్‌ను మరలా ఒకసారి స్టడీచేసి వాటిని అమలుచేయటానికి జి.ఓ. రూపంలోగాని, ప్రభుత్వ నిర్ణయం రూపంలోగాని ముందుకురావాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వ సంస్థలవరకే ఈనాడు ఈ జి.ఓ. వర్తిస్తుంది. ఈరోజుల్లో అన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారు కాబట్టి ప్రైవేట్‌సెక్టార్‌లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేవిధంగా సవరణచేయాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, ప్రభుత్వం ఇటీవల 81వ రాజ్యాంగ సవరణ ద్వారా భర్తీకానటువంటి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ అన్నీ ఒక ప్రత్యేక కేటగిరీగా ఏర్పాటుచేసి ఏకకాలంలో భర్తీచేయాలని చెప్పటం జరిగింది. ఆ దిశలో మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటో మంత్రిగారు చెప్పాలి. ఎస్.సి., ఎస్.టి.లలో మనం ఇప్పటివరకు సాధించిన అక్షరాస్యతా శాతం ఎంత? అదేవిధంగా ఎస్.సి., ఎస్.టి. మహిళల్లో సాధించిన అక్షరాస్యతా శాతం ఎంత? గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వటం జరిగింది. వివిధ శాఖలకు చెందిన ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ అన్నీ డిసెంబర్ లోపల భర్తీచేస్తామని చెప్పటం జరిగింది. ఆ బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఏమేరకు భర్తీచేశారు? వివిధ శాఖల్లో ఎస్.సి. కాంపొనెంట్ ప్లాన్‌క్రింద 15%, ఎస్.టి. కాంపొనెంట్ ప్లాన్ క్రింద 6% విధిగా వారికొరకు కేటాయించి ఖర్చుచేయాలని చెప్పినప్పటికీ దానిని ప్రభుత్వం అమలుచేయటంలేదు. దీనికి సంబంధించి కనీసం గత సంవత్సరపు అంకెలు, వివరాలైనా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. బడ్జెట్ కేటాయింపుల్లో వివిధశాఖల్లో వీరి కొరకు ఉద్దేశింపబడిన మొత్తంలో ఏమేరకు ఖర్చుచేశారు? గత సంవత్సరంనుండి ప్రభుత్వం ఒక మాట చెబుతున్నది. ఎస్.సి., ఎస్.టి.ల అభ్యున్నతి కోసం అన్ని రిజర్వేషన్స్ అమలుచేస్తామని, కేంద్రప్రభుత్వం ప్రకటించినవిధంగా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ అమలుచేస్తామని చెబుతూ వస్తోన్నది. అయితే బేగంపేటలో ఉన్న హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్‌లో ఎస్.సి., ఎస్.టి.ల రిజర్వేషన్ పూర్తిగా ఎత్తివేసిన మాట వాస్తవమా, కాదా? ఈ సంవత్సరంనుండి రామాంతపూర్‌లోగల పబ్లిక్ స్కూల్‌లో కూడా ఈ సంవత్సరంనుండి రిజర్వేషన్స్ పూర్తిగా ఎత్తివేస్తున్న విషయం వాస్తవమా, కాదా? రామాంతపూర్ పబ్లిక్‌స్కూల్‌వారు ఈ సంవత్సరంనుండి ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్స్ లేవని బహిరంగంగా చెప్పటం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని నివారించే దిశలో తీసుకుంటున్న చర్యలు ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.
ఉ.11.10

శ్రీ సి. కృష్ణ యాదవ్: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి 77 మరియు 85 అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చిన సంధర్భంలో ఎస్.సి, ఎస్.టి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలనిఒక విధాన నిర్ణయం తీసుకొని రాష్ట్రప్రభుత్వాలు కూడా దానిని అమలు చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మన ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో అమలు పరచడానికి ఈ జి.ఓ ను ఇష్యూ చేసినందుకు నేను అభినందిస్తున్నాను. వీరికి 21 శాతం ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన జి.ఒ.యం .ఎస్ నెం . 5 మేరకు ఆయా వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్ని శాఖల్లో ప్రమోషన్లు రాబోతున్నాయో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా జనరల్ క్యాటగిరీలో ప్రమోషన్లు వచ్చిన వారికి ఈ రిజర్వేషను కౌంటు చేయకూడదని నిబంధనలు వున్నాయి. జనరల్‌గా ప్రమోషన్లు వచ్చిన వారికికాని అదేవిధంగా ఎస్.సి, ఎస్.టి లకు చెందిన ఉద్యోగులకు రిజర్వేషన్ల పై ప్రమోషన్లు వచ్చిన వారికి ఆ విధంగా ప్రమోషన్లు వచ్చినతరువాత ఆ క్యాడర్‌పోస్టులను ఫిలప్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? అదే విధంగా ఈ జి.ఒ అమలుకు సంబంధించిన విషయంలో కొన్ని గైడ్‌లైన్స్ కూడా ఫ్రేం చేస్తూ ఒక జీ.ఓ. ఇస్యూ చేయడం జరిగింది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్లు పాటిస్తూ అన్ని శాఖలలో ఎంత మందికి ఇవ్వబోతున్నామన్న లెక్కలు ప్రభుత్వం దగ్గర వున్నాయా? అదే విధంగా శ్రీ కె. ఆర్. నారాయణన్ గారు రాష్ట్రపతిగా వున్నప్పుడు ప్రయివేటు రంగంలో కూడా ఎస్.సి, ఎస్.టిఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని చెప్పడం జరిగింది. దాని గురించి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు: అధ్యక్షా, రాష్ట్రంలో 250 సంస్థలు వున్నాయి. వాటిలో ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించిన ఉద్యోగాలు ఎన్ని ఖాళీలు వున్నాయి. వాటిని ఎన్ని రోజులలో భర్తీ చేస్తారు? అదే విధంగా ప్రమోషన్లలో రిజర్వేషన్లను ఆ ఉద్యోగులకు ఎప్పటి లోపల వర్తింప చేస్తారు?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, 304 క్రింద చర్చ ఏమిటంటే ప్రమోషన్లలో రిజర్వేషన్ల గురించి. అయితే గౌరవ సభ్యులు చాలా మంది దానికి సంబంధించిన విషయాలే కాకుండా ఇతర అంశాలను కూడా అంటే దేవాలయాలలో ప్రవేశం గురించి, బ్యాక్‌లాగ్ వేకెన్సీల భర్తీ గురించి, బోగస్ సర్టిఫికేట్స్‌ల ఏరివేత లాంటి అంశాలను కూడా ప్రస్తావించారు. ఆల్‌రెడీ సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్‌ని నేను మూవ్ చేశాను . దాని మీద చర్చ జరిగే సంధర్భంలో సభ్యులు తమ విలువైన అభిప్రాయాలు చెప్పాలని కోరుతున్నాను. ఇక ప్రధాన అంశం ఏమిటంటే ఈ జీ.ఒ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు ఇచ్చారు. అన్ని డిపార్టుమెంట్ల వారు గౌరవిస్తారా అని అడిగారు. గతంలో ఈ రిజర్వేషన్స్ సబ్జెక్టు జి.ఎ.డి క్రింద వుండేది. తరువాత దానిని సాంఘిక సంక్షేమ శాఖకు బదలాయించడం జరిగింది. ప్రస్తుతం ఇష్యూ చేసిన జి.ఒ . నెం . 5, అదే విధంగాదాని అమలుకు సంబంధించిన వివరాలను తెలుపుతూ గైడ్‌లైన్స్ ఇష్యూ చేస్తూ తెచ్చిన జీ.ఒ నెం . 20 రెండూ కూడా చీఫ్ సక్రటరీ పేరు మీద ఇవ్వడం జరిగింది. కాబట్టి అన్ని డిపార్టుమెంట్లు దీనిని ఖచ్చితంగా అమలు చేయవలసిన అవసరం వుంది, చేస్తాయి అని కూడా గౌ.మనవి చేస్తున్నాను. Rule 22 of State and Subordinate Services Rules ను అమెండ్ చేశారా అని అడిగారు. రూల్ 22 అనేది ఈ రిజర్వేన్స్ కల్పించేందుకు ఉద్దేశించిన రూలు. ఈ జీ.ఒ ఇష్యూ చేసిన తరువాత అన్ని హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ తమ పరిధిలో వున్నటువంటి ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని సంబంధిత రూల్ 22 ను అమెండ్ చేయడం జరిగింది. అదే మాదిరిగా ఈ ప్రమోషన్లు సక్రమంగా అమలు చేయాడాన్ని ఎవరు చూస్తారని అడిగారు. దానికి సంబంధించినంతవరకు ఇప్పటికే మనకు ఎస్.సి, ఎస్.టి వెల్ఫేర్ కమిటీలు అపాయింట్‌మెంట్లలో రిజర్వేషన్లను సమీక్షించడం జరుగుతున్నది. దీనిని కూడా వారికే సమీక్షించడానికి అవకాశం వుంది. దానికి అదనంగా ఈనాడు రాష్ట్రంలో స్వయం ప్రతిపత్తి గల న్యాయ అధికారాలతో కూడిన ఎస్.సి, ఎస్.టి కమీషన్‌ను తీసుకు వస్తూ మనం ఒక బిల్లును పాస్ చేశాము. అది కొద్దిపాటి సవరణలతో మళ్లీ శాసన సభలో రాబోతుంది. ఈ కమీషన్ వచ్చిన తరువాత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈ దళితుల, గిరిజనుల సంక్షేమానికి సంబంధించి చేసిన విధాన నిర్ణయాలు పథకాలు ఇంకా దళితుల సంక్షేమాన్ని ఉద్దేశించిన అనేక ఇతర కార్యక్రమాలను మరియు ఈ రిజర్వేషన్ల అమలును సమీక్షిస్తుంది. దానినిఆయా అంశాలను నూటికి నూరు శాతం సక్రమంగా అమలు పరచడానికి వీలుగా ఈ ఎస్.సి, ఎస్.టి కమీషన్ బిల్లులో ఒక ప్రొవిజన్ పెట్టడం జరిగింది. అదే మాదిరిగా రాజయ్య గారు త్రిపురలో వెస్ట్ బెంగాల్‌లో ముప్పై శాతం ఇస్తున్నారని చెప్పారు. ఈ రిజర్వేషన్ పాలసీ అనేది జనాభా ప్రాతిపదికగా అమలు చేస్తారన్న విషయం గౌ.సభ్యులకు తెలియనిది కాదు. వెస్ట్ బెంగాల్‌లో ఎస్.సిలు ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కవ సంఖ్యలో వున్నారు కాబట్టి సహజంగా అక్కడ ఎక్కువ శాతం రిజర్వేషన్ వుంటుంది. అదే మాదిరిగా గోపాల్‌గారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య గారు మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో ఈ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ విధానం తీసుకు వచ్చారని అన్నారు. అది యధార్థం . 1961లో జీ.ఒ 559 ద్వారా రాష్ట్రంలో అన్ని డిపార్ట్‌మెంట్లలోనూ, అన్ని క్యాడర్స్‌లలోనూ ఈ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు వుండాలని ఆయన జీ.ఒ తీసుకు వచ్చారు. ఆ తరువాత ఆయన ముఖ్యమంత్రిగా వైదొలగిన తరువాత ఒక యు.ఒ నోట్ ద్వారా ఆ జీ.ఒ ను రద్దు చేశారు. గౌరవ మైసూరా రెడ్డి గారికి ఒక జీ.ఒ ను రద్దు చేయడానికి ఇంకొక జీ.ఒ ను ఇష్యూ చేయవలసిన అవసరం వుందని, ఒక యు.ఒ నోట్ ద్వారా చేయకూడదన్న విషయం తెలియనిది కాదు. ఆ విధంగా పది సంవత్సరాల తరువాత 1972లో దానిని మళ్లీ తీసుకువచ్చారు. ఏది ఏమైనా 41- 42 సంవత్సరాల సుధీర్ఘ కాలం తరువాత దళితులకు, గిరిజనులకు సంబంధించిన ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించే ఒక మంచి అవకాశం ఈ జీ.ఒ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇక దేవాలయాలలో ప్రవేశం గురించి చెప్పారు. ఈ రాష్ట్రంలో అంటరానితనాన్ని నిషేధిస్తూ ఒక బ్రహ్మాండమైన ప్రచార ఉద్యమాన్ని కూడా తీసుకురావడం జరిగింది. దళితులకు దేవాలయాలలో ప్రవేశం విషయంలో కాని రెండు గ్లాసుల విధానాన్ని తొలగించడం విషయంలో కాని మంచినీరు పట్టుకునే చోట దళితులను నిరోధించే విషయంలో కాని ఈ ప్రభుత్వం బృహత్తరమైన

ప్రచారోద్యమాన్ని నిర్వహించి వాటిని తొలగించడానికి కృషి చేసింది. జస్టిస్ పున్నయ్య కమీషన్ చేసిన సిఫార్సుల మేరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ.11.20

అదే మాదిరిగా గౌరవ సభ్యులు నేను గారు మాట్లాడుతూ, ఇది బిజెపి పాలనలో వాజ్‌పాయి గారి హయాంలో చేపట్టిన రాజ్యాంగ సవరణ అని అన్నారు. నిజమే, ఈ సవరణ అప్పుడే వచ్చింది. అయితే it is only an enabling provision. దాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పాటించవచ్చు, పాటించకపోవచ్చు . భారత దేశంలో అతి కొద్ది రాష్ట్రాలలో మాత్రమే దీన్ని అమలు చేస్తున్నాయి. అయితే ఇంత సమగ్రంగా అమలుచేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కోర్టులు, కాకతీయ యూనివర్శిటీ , లీగల్ మెట్రాలజీ డిపార్టుమెంటు తదితర వాటిల్లో రిజర్వేషన్స్ పాటించడం లేదని , కొన్ని అవకతవకలు జరిగాయని, అదే విధంగా రామంతపూర్, బేగంపేట పబ్లిక్ స్కూల్స్‌లో కూడా రిజర్వేషన్ పాటించడం లేదని కొంతమంది సభ్యులు సభ దృష్టికి తీసుకరావడం జరిగింది. ఈ స్పెసిఫిక్ ఇష్యూస్‌కు సంబంధించి ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, లక్ష్మణ్ గారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ గురించి ప్రస్తావించారు. 77 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌ను కల్పించడం, అదే విధంగా 85 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్‌సి, ఎస్‌టి లకు consequential seniority అవకాశాన్ని కల్పించడం జరిగింది. 81 వ రాజ్యాంగ సవరణను 9.6.2000 నాడు తీసుకరావడం జరిగింది. బ్యాక్‌లాగ్ వేకన్సీలన్నింటినీ కూడా a separate and distinct group గా పిలవాలని అందులో చెప్పారు. దానికి అనుగుణంగా 82 వ రాజ్యాంగ సవరణ 8.9.2000 వచ్చింది. ఇందులో some relaxation must be given to the S.C, S.T. employees in the evaluation of promotions for them అని చెప్పడం జరిగింది. దళిత వర్గాలకు, గిరిజనులకు సంబంధించి సహాయం చేసే విషయంలో అందరికంటె మేము ముందు వుంటామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

సభ్యులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్.సి. ల లిటరసీ రేటు ఎంత వుందని అడిగారు. 2001 లో అధికారికంగా మనం సర్వే జరిపించ లేదు కాబట్టి సభలో నేను దాన్ని గురించి ప్రస్తావించడం సబబు కాదు. అయితే 1991 సెన్సెస్ ప్రకారం రాష్ట్ర లిటరసీ రేటు 44.09 శాతం వుంటే ఇందులో దళిత వర్గాలలో అది కేవలం 31.59 శాతం వుంది (పురుషులలో 41.88 శాతం, మహిళలలో 20.92 శాతం ). బ్యాక్‌లాగ్ వేకన్సీల గురించి చాలా మంది అడిగారు. రాష్ట్రంలో మొత్తం ఐడెంటిఫై చేసిన బ్యాక్‌లాగ్ వేకన్సీలు 22689 వుండగా ఇప్పటి వరకు 20723 పోస్టులను ఫిలప్ చేశాము, ఇంకా 1966 పోస్టులను భర్తీ చేయాలి. వీటన్నింటినీ కూడా త్వరలో భర్తీ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్యానల్స్ గురించి గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు ప్రస్తావించారు. ఎస్.సి, ఎస్.టి. ప్రభుత్వోద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌ను కల్పించాలని చెబుతూ జీ.ఓ. ఎంఎస్. నెం . 5 ను 14.2.2002 నాడు ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. అది గౌరవ సభ్యులకు తెలియంది కాదు. ప్యానల్ అన్నది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 01 న మొదలై ఆగస్ట్ 31 న ఎండ్ అవుతుంది. కాబట్టి ఈ జీ.ఓ. జారీ అయ్యేనాటికి ఆల్‌రెడీ ప్యానల్ ప్రిపేర్ చేయబడి అమలైవుంటే దాన్ని టచ్ చేయకూడదని, ఒక వేళ ప్యానల్ తయారై ఇంకా అది అమలుగాకుండా వుంటే దాన్ని ప్రత్యేకంగా రెవ్యూ చేసి తగు నిర్ణయం తీసుకోవాలని, 14.2.2002 తర్వాత జరిగే ప్రమోషన్స్ అన్నింటిలో కూడా ఖచ్చితంగా రిజర్వేషన్స్‌ను అమలుచేయాలని జీ.ఓ. నెం .5లో చెప్పాం, అదే మాదిరిగా ఈ నెల 18 వ తారీఖున గైడ్‌లైన్స్ కూడా జారీ చేయడం జరిగింది. ఒకటి మాత్రం అస్యూర్ చేస్తున్నాను. 14.2.2003 తర్వాత ఈ రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి ప్రభుత్వోద్యోగులకు సంబంధించి ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలై తీరుతుంది.

దాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే రెవ్యూ చేసి కరెక్ట్ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఈ గౌరవ సభకు తెలియజేస్తున్నాను. ఏవైనా ఎనామలీస్ వుంటే వాటిన్నంటినీ కూడా సరిజేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు అంతా చెప్పారు గాని మేము అడిగిన ఒక్క విషయం మాత్రం చెప్పలేదు. ప్రైవేటు సెక్టారులో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అమలు చేయవలసిన అవసరం వుందని, అప్పుడు మాత్రమే లాభం జరుగుతుందని మాజీ రాష్ట్రపతిగారు చెప్పడం జరిగింది. ఇప్పుడెలాగు మనకు పబ్లిక్ సెక్టారు లేదు, అంతా ప్రైవేటుపరం చేస్తున్నారు కాబట్టి ఆ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ కావాలని మేము కోరితే మమ్మల్ని ఆనాడు ఇక్కటి నుంచి బయటకు పంపారు. ఈ విషయంలో మీ స్టాండ్ ఏమిటి? గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను మీరు ఏమి అడగబోతున్నారు? దాన్ని ముందు క్లియర్ చేయండి. అధ్యక్షా, మేము ఇంతకు ముందు కూడా మీద్వారా మంత్రిగారిని అడగడం జరిగింది. ప్రధానమైన జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్, అదనపు డైరెక్టర్ పోస్టులు ప్రతి డిపార్టుమెంటులో రెండు,మూడు కంటె ఎక్కువ వుండవు. ఏ క్యాడర్‌లోనైనా శాంక్షన్ స్ట్రెంగ్త్ ఐదు కంటె ఎక్కువ వుంటేనే ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ వర్తిస్తుందని మీరు చెబుతున్నారు, ఈ షరతు మూలంగా చాలామంది ఆందోళన చెందుతున్నారు. రూల్స్‌లో క్లారిటీ రావలసిన అవసరం వుంది. ఒక పర్టిక్యులర్ కేడర్‌లో స్ట్రెంగ్త్ రెండు, మూడుంటే అక్కడ ఎస్.సి, ఎస్.టి. లకు రిజర్వేషన్‌ను వర్తింపజేయడానికి మీరు సిద్ధంగా వున్నారా? లేదా, చెప్పండి. పైన సుపీరియర్ పోస్టులో వుంటే అంతో ఇంతో వాడు మేలు చేయగలడు గాని, క్రింద సంచులు మోయే పరిస్థితిలో వుంటే ఏమి మేలు చేస్తాడు? ఈ రిజర్వేషన్స్ ను మేమే కల్పిస్తున్నామని మీరు డబ్బా కొట్టుకోవలసిన అవసరం లేదు. ఎప్పుడో మూడు నెలల క్రితమే కల్పించాల్సి వుంది. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నాడు మేమంతా కలిసి ఆందోళన చేస్తే అప్పుడు మీలో కదలిక వచ్చింది. ఇది ఎవరి సొత్తు కాదు. ఇది రాజ్యాంగ హక్కు . దేవేందర్‌గౌడ్‌గారు ఇక్కడే వున్నారు, వారి నియోజకర్గంలో గల రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో అదే విధంగా బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో ఎస్.సి. విద్యార్థులను అవమానంగా చూస్తున్నారు. ఇక ఎస్.సి. ఉద్యోగులను చూడరా? అధ్యక్షా, ఈ విషయాన్ని నేను పత్రికలలో చూశాను. వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది. డిప్రైవ్డ్ క్లాసెస్‌కు రిజర్వేషన్స్ తగ్గుతున్నాయి. ఆవిధంగా తగ్గడానికి వీలు లేదు. పబ్లిక్ సెక్టారు లేకుండా పోయింది. అందుకే ప్రవేటు సెక్టారుకు కోట్ల రూపాయలు ఇస్తున్నాం . ఐఐఐటిలో, పబ్లిక్ స్కూల్స్‌లో రిజర్వేషన్స్ అమలుచేయడం లేదు. అక్కడ పెద్ద వాళ్లను తీసుకొచ్చి పెట్టారు. సంచులు మోయడానికి, గుమాస్తాలుగా మన వాళ్లని పెడుతున్నారు. దీని విషయంలో మన స్టాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సార్, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దీన్ని పూర్తి చేయడానికి మీరు ఏదైనా టైమ్‌బౌండ్ ప్రోగ్రాం పెట్టుకున్నారా? సరే తర్వాత ఇది నిరంతరంగా కొనసాగే ప్రక్రియ, అది వేరే విషయం . ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలుచేయడం వల్ల రాష్ట్రంలో ఎంతమందికైతే ప్రమోషన్స్‌వస్తాయో, ఆ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? నెలా, రెండు నెలలా, మూడు నెలలా, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ఈ రాష్ట్రంలో ఆశిస్తున్న వారందరికీ ఈ సభ నుంచి తెలియజేయవలసిన అవసరం వుంది. కేడర్ స్ట్రెంగ్త్ ఐదుకంటె ఎక్కువ వుంటేనే రిజర్వేషన్ వర్తిస్తుందని మీరు చెప్పారు. ఇది చాలా అన్యాయంగా వుంది. ఇది కరెక్ట్ కాదు. దాన్ని మోడిఫై చేయాలి. చేయకపోతే ఉన్నత స్థాయిలో వుండే పోస్టులు ఎస్సి, ఎస్టి ఉద్యోగులలో ఏఒక్కరికి అవి అందవు. చాలా తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. దాన్ని సవరించాల్సిన అవసరం వుంది. ఈ రెండింటినీ మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, నోముల నరసింహయ్యగారు అడ్వకేట్. మాండేటరీ క్లాజు, ఎనాక్ట్‌మెంట్ క్లాజుకు తేడా ఆయనకు తెలియదని నేను అనుకోను. ఆయన బాగా చదువుతారు కూడా . ప్రమోషన్స్‌లో రిజర్వేషన్‌కు సంబంధించి అమెండ్‌మెంటు తెచ్చిన తర్వాత దాన్ని అమలుచేయని రాష్ట్రాలు దేశంలో చాలా వున్నాయి, అమలుచేస్తున్నవి చాలా తక్కువగా

వున్నాయి. Though it is an enabling provision, దళితులకు, పేద వాళ్లకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో మేము జీ.ఓ. జారీ చేసి గైడ్‌లైన్స్‌ను ఫ్రేమ్ చేశాము. ఉద్యమం జరిగింది కాబట్టే ప్రమోషన్స్‌లో రిజర్వేషన్‌ను తెచ్చారని నోముల నరసింహయ్యగారు అన్నారు. అంతకు ముందు ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ ఏర్పాటు మీద చర్చ జరిగిన సందర్భంలో కూడా సోదరులు నరసింహయ్యగారన్నారు. ఏమనంటే మాపార్టీ కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసింది కాబట్టే దానికి భయపడి ఎస్.సి, ఎస్.టి., కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు.

ఉ 11.30

అది మీ ప్రతిభ కాదు. The State Government is committed for the welfare of the depressed classes అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్ గురించి వాళ్లు ప్రస్తావన చేయడం జరిగింది. ఈ సందర్భంలో మనవి చేసేది ఏమిటంటే ఇదే శాసనసభలో సవివరమైన చర్చ జరిగింది. దానిమీద వివిధ సభ్యులు వివిధ అభిప్రాయాలను చెప్పడం జరిగింది. ఏదైనా కాని, దీనిమీద దేశ వ్యాప్తంగా చర్చ జరగాలి. పార్లమెంటులో కూడా దీనికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే, ఈ దళిత వర్గాలకు సంబంధించి, యస్.టి.లకు సంబంధించి రిజర్వేషన్ ఏర్పాట్లు కానివ్వండి. ఏ నిర్ణయం తీసుకున్నా, ఈ సబ్జెక్ట్ కాంకరెంట్ లిస్టులో వుంది. ఉదాహరణకు మనం యస్.సి., యస్.టి., కమీషన్ బిల్లు తయారుచేసి పంపించాము. వాళ్లు కొన్ని సూచనలు చేసి, ఇన్‌కార్పోరేట్ చేసి మళ్లీ మన రాష్ట్రానికి పరిశీలనకు పంపించడం జరిగింది. ఈ విధంగా ప్రతిదీ కూడా వాళ్ల కాంకరెన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అప్రూవల్ కూడా రావలసి వుంటుంది కాబట్టి let the Government take a decision. ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్ గురించి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే వివిధ రాజకీయ పార్టీలు అన్నీ కూడా దానికి అంగీకరించే పక్షంలో, అన్నిటికంటే మేము ముందుండి ఈ రాష్ట్రంలో ప్రైవేటు సెక్టారులో కూడా రిజర్వేషన్ అమలుచేసి తీరతామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇంకొక అంశం ఏమిటంటే, 5 గురి కంటే ఎక్కువ మంది వుంటేనే ఇది అమలులోకి వస్తుందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. దాని వలన చాలా అన్యాయం జరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. దీని విషయంలో కొంత క్లారిటీ కూడా రావలసిన అవసరం వుందని చెప్పి నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మనం ఏమి చెప్పామంటే ప్రతి ఒక్క కాడర్‌లో, అన్ని డిపార్టుమెంట్‌లలో, ప్రభుత్వం నుండి గ్రాంట్స్ పొందుతున్న అన్ని సంస్థలలో ఈ రిజర్వేషన్ ప్రమోషన్‌లు వర్తిస్తాయని మనం చెప్పాము. ప్రతి కాడర్‌లో కూడా 15 శాతం యస్.సిలకు, 6 శాతం యస్.టిలకు రిజర్వేషన్ వుండాలనేది ప్రభుత్వ నిర్ణయమని మనవి చేస్తున్నాను. చిన్న ఉదాహరణ చెబుతున్నాను. ఎవరైనా by virtue of seniority ఈ 5 లోపల అతను వుంటే, ఆల్‌రెడీ వుంటాడు. అట్లా కాకుండా రెండు ఖాళీలు వుంటే, ఆ రెండు ఖాళీలలో ఒకరికే ప్రమోషన్ యిస్తే that amounts to 50% of reservations. మూడిట్లో ఒకడికి వుంది. It amounts to 30% of reservation. But we have to ensure minimum 15% reservations to S.Cs and 6% reservation to S.Ts. యస్.సిలకు 15 శాతం, యస్.టిలకు 6 శాతం వుండాలనేది ప్రభుత్వ ఉద్దేశం . రాజ్యాంగం కూడా అదే చెబుతుందని చెప్పి ఈ సందర్భంగా గౌరవసభ్యులకు నేను మనవి చేస్తున్నాను.ప్రమోషన్‌లలో రిజర్వేషన్స్ అనేది 14.2.2003 నుంచి కొనసాగినటువంటి ప్రక్రియ. ఇది అన్ని డిపార్టుమెంట్‌లకు వర్తిస్తుంది. ఇది నిరంతం కొనసాగే ఒక ప్రక్రియ అని చెప్పి గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సెకండ్ 304 పోస్టుపోన్డ్. ప్రైవేట్ మెంబర్స్ బిజినస్.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి : ప్రొటెస్ట్ చేస్తున్నాము సార్.

SRI J.R.PUSHPARAJ: Sir, let us confine to 304 notice అని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు చెప్పిన అంశాలన్నింటినీ నోట్ చేసుకుంటున్నాను. వాటి అన్నిటిమీద కూడా చర్చ తీసుకుంటామని చెప్పి స్పష్టంగా ఈ

హౌస్‌లో హామీ యిస్తున్నాను. దాని గురించి కూడా ఏమీ ఆందోళన చెందనవసరం లేదని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. రామంతాపూర్ కానివ్వండి, బేగంపేట కానివ్వండి. We will take action.

శ్రీ అయ్యాజి వేమ, మాసేపల్లి : రామంతాపూర్, బేగంపేట ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 30 సంవత్సరాలుగా ఇంప్లిమెంట్ చేయని కారణంగా ఆ విషయమై ప్రభుత్వం సరైనటువంటి స్పందన, వైఖరి ప్రకటించక పోవడం పట్ల మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, అదనపు డైరెక్టర్, డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్ అట. మాండటరీ ప్రొవిజన్స్ అట. దానిలో ఇవన్నీ ఏమన్నా శిలా శాసనాలా? బైబిలు, ఖురాన్ మత గ్రంథాలా, మారిస్తే ఏమైనా గొడవ జరగడానికి? మనం పెట్టుకున్నవండీ ఇవీ. ఈ సమాజంలో అణగారిన జనం 50 శాతం వున్నారు. అత్యున్నత స్థానంలో వున్నవాడికి యివ్వకుండా, సంచులు మోసేవాడికి యిస్తే, సంచులు మోయించుకోడానికి మీరు భ్రమలు కల్పించడానికి తప్ప మరొకటి కాదని మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ కాదు. ప్రొటెస్టే. మేము క్లారిఫికేషన్ అడిగాము సార్. మా పార్టీ నుండి మూడు విషయాలు స్పెసిఫిక్‌గా అడిగాము. ప్రాస్పెక్టివ్ అన్నది ఏదైతే పెట్టారో, ప్రాస్పెక్టివ్ ఇంప్లిమెంటేషన్‌లో అది తప్పు. ఇది రెట్రాస్పెక్టివ్ రావాలి i.e., from the day of bringing this legislation అని రెండు అడిగాము. దానికి మీరు స్పందించలేదు. రెండవది ఈ కాడర్‌లో ఐదు మంది కంటె ఎక్కువగా వుంటేనే ఇది ఇంప్లిమెంట్ అవుతుంది. దానికి తక్కువగా వుంటే ఇంప్లిమెంటేషన్ చేయలేమనేటటువంటిది మీరు పునరాలోచన చేయండి అన్నా, మంత్రిగారు కాదన్నారు. రాజ్యాంగ విరుద్ధం కాని 50%, 100% రిజర్వేషన్స్ యివ్వడంలో తప్పు లేదు అయినా మంత్రిగారు యిందుకు వెనకడుగు వేస్తున్నారు. మూడవది టైమ్ బౌండ్. ఇప్పుడు వున్న వాళ్లకు ఎంతమందికి అవకాశం వుందో, మీరు ఏలోగా కంప్లీట్ చేస్తూ వుంటే నిరంతర ప్రక్రియ అంటే మనకు తెలియదా? దాని గురించి మళ్లీ ఏమి మాట్లాడాలి? నాలుగవది, పబ్లిక్ రంగంలో, ప్రైవేటు రంగంలో కూడా ఈ రిజర్వేషన్ గురించి పాజిటివ్‌గా స్పందిస్తారని అనుకుంటే దేశం మీద వేసేస్తున్నారు. రామంతాపూర్‌లోగాని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో వున్నటువంటి దళిత విద్యార్థులు గురించి మీరుచేసినటువంటి వ్యాఖ్యల గురించి ఏ మాత్రం చలించకపోవడం అంటే ఎవరో అవమానం చేస్తారంట. యస్.సి. మంత్రిగారు మిమ్మల్ని అవమానం చేస్తే రిజైన్ చేస్తారండి. ఏమిటండీ? what is this? వీళ్లు బిహేవ్ చేయడం చాలా బాధ్యతారహితంగా వుంది.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, నేను స్పష్టమైనటువంటి సమాధానం చెప్పడం జరిగింది. యస్.సి.,లకు 15 శాతం, యస్.టి.,లకు 6 శాతం ప్రతి ఒక్క కాడర్‌లో, ప్రతి ఒక్క డిపార్టుమెంట్‌లో, ప్రభుత్వ గ్రాంట్‌లు పొందుతున్న అన్ని సంస్థలలో కూడా రిజర్వేషన్‌లు, ప్రమోషన్‌లు వర్తించే విధంగా జీ.వోను తీసుకువచ్చాము. అన్నీ ఇతర అంశాలు వుంటే డిమాండ్స్‌లో మాట్లాడండి. దానికి సమాధానం చెబుతానని చెప్పాను. కేవలం ప్రొటెస్ట్ కోసమే ప్రొటెస్ట్ చేయడమనేది చాలా దురదృష్టం .

MR. DEPUTY SPEAKER: Second 304 postponed. Non-Official Business. Buddha Prasad will move the Non-Official Resolution.

## అనధికార తీర్మానము

## రాష్ట్రంలోని అన్ని పాఠశాలలలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు తెలుగులోనే విద్యాబోధన చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి పాఠశాలలన్నీ నర్సరీ నుండి 5వ తరగతి వరకు ఏ మాధ్యమంలో, ఏ పాఠ్య ప్రణాళికను అనుసరిస్తున్నప్పటికీ, విద్యార్థులకు కేవలం తెలుగులోనే విద్యను బోధించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని తీర్మానం ప్రవేశపెట్టడానికి అవకాశం యిచ్చినందుకు మరొకసారి నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రతి నాగరికత జాతికి తనదైన మాతృభాష వుంటుంది. ఆ జాతి, ఆ భాషలోనే మాట్లాడుకుంటుంది. అధ్యక్షా, జాతివల్ల జాతికి, భాషవల్ల ఆ జాతికి గుర్తింపు లభిస్తుంది. మన తెలుగు జాతి భాష తెలుగు. దాదాపు 10 కోట్ల మంది మాట్లాడే తెలుగు భాష . ప్రపంచంలోని ఆరువేల భాషల్లో, మొదటి ఆరవ స్థానంలో తెలుగు భాష వుంది. భారత దేశంలో హిందీ తరువాత స్థానం తెలుగుది. దేశ భాషలందు తెలుగు లెస్స. Italian of the East గా కీర్తింపబడిన భాష తెలుగు భాష.

ఉ. 11.40

అధ్యక్షా, తెలుగు మాతృభాష గలవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని నాలుగు దశాబ్దాల పాటు పోరాటాలు చేసి చివరికి అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణ ఫలితంగా భాషాప్రేరిత రాష్ట్రాలకు ఆంధ్రులు కారకులయ్యారు. అయితే ఈవేళ ఆంధ్రోద్యమం యొక్క లక్ష్యాలు మనం నెరవేర్చని పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయని తెలపడానికి నేను విచారిస్తున్నాను. ప్రత్యేకించి పిల్లల ప్రతిభ వికసించాలంటే మాతృభాషలోనే విద్యాబోధన జరగాలన్నది మన రాష్ట్రోద్యమ, జాతీయోద్యమ, ఆంధ్రోద్యమ లక్ష్యాలు. శిశు శరీర పోషణకు మాతృస్థన్యం ఎంత అవసరమో, మానవ వికాసానికి మాతృభాష అంత అవసరమని మహాత్మా గాంధీ గారు ప్రభోదించారు. బిడ్డ తన తల్లి దగ్గర తొలి పాఠాన్ని నేర్చుకుంటుంది కనుక మానసిక వికాసానికి బిడ్డలపై విదేశీ భాషను విధించడం మాతృదేశానికి ద్రోహం చేయడమే అని మహాత్మా గాంధీ గారు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంలో మనం గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. మన రాష్ట్రంలో విద్యారంగంలో బోధనా భాషల పరిస్థితి చూస్తే, మన రాష్ట్రోద్యమ, ఆంధ్రోద్యమ లక్ష్యాలను ఏ విధంగా నీరు కారుస్తున్నామో, వేరుగా చెప్పనక్కర లేదు. మాతృభాష అభ్యసించకుండానే డిగ్రీలు పొందే అవకాశం మన దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే వుందని చెప్పడానికి విచారిస్తున్నాను. తెలుగు చదవకుండా నిరాటంకంగా విద్యాభ్యాసం చేయవచ్చుని ప్రస్తుత మన రాష్ట్ర విద్యావిధానంలో తెలుగుభాష పరిస్థితి. తెలుగు అక్షరాలు తెలియని కొత్త తెలుగు జాతిని మన విద్యావిధానం తెలియజేస్తుంది. నగరంలోని, పట్టణాలలోని కొన్ని పెద్ద గ్రామాలలో సైతం ఇంగ్లీషు కాన్వెంట్ స్కూల్స్ పథకం ప్రకారం తెలుగుకు ప్రత్యామ్నాయ సబ్జెక్టు ప్రవేశపెట్టి, పిల్లలు మాతృభాషలో అక్షరాన్ని సైతం గుర్తు పట్టలేని పరిస్థితిని కల్పిస్తున్నారు. నర్సరీ విద్యలో అన్నిచోట్ల ఇంగ్లీషు వర్ణమాలతో ఇంగ్లీషు రైమ్స్‌తో ప్రారంభం అవుతుంది. నర్సరీతో ప్రారంభమైన ఇంగ్లీషు విద్య ప్రాథమిక పాఠశాలలో అప్రయత్నంగా కొనసాగే స్థితిని కల్పిస్తున్నారు. ఫలితంగా పాఠశాలలో ఇంగ్లీషు మీడయం కొనసాగే పరిస్థితి ఈనాడు వుంది. తెలుగు కేవలం ఆప్షన్‌గా ఉంటుంది. హిందీ తప్పనిసరి భాషగా ఉంటుంది. పేరుకు తెలుగు వున్నా తక్కువ ప్రాధాన్యత కలిగి ఉంటుంది. ఇవాళ ప్రయివేటు యాజమాన్య పాఠశాలలన్నింటిలో కూడా ఇదే పరిస్థితి నెలకొని వుంది. మన సమాజంలో పై తరగతి, ఎగువ మధ్యతరగతి, మధ్యతరగతి వాళ్ల పిల్లలని ఎక్కువగా ప్రయివేటు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చదివిస్తున్నారు. కాబట్టి, వాళ్లందరూ కూడా తెలుగుకు దూరమవుతున్నారు. తెలుగు మాతృభాషగా వున్న విద్యార్థులకు కనీసం ఒకటి నుండి ఐదవ తరగతి వరకు తప్పనిసరిగా తెలుగు

బోధించేందుకు అవసరమైన నియమనిబంధనలను ప్రభుత్వం రూపొంచవలసి వుంది. ఇవాళ తెలుగుజాతి ఒక జాతిగా మనుగడ సాధించాలంటే తెలుగును కాపాడక తప్పదు. ఇందుకు ప్రభుత్వం వెంటనే నడు కట్టాలని కోరుతున్నాను. అలాగే, మన పొరుగు రాష్ట్రాల వారు తమ మాతృభాషలను కాపాడుకుంటున్నారు. కర్నాటకలో ప్రతి విద్యార్థి కన్నడలో చదువుతున్నాడు. కన్నడ మాతృ భాష కాని వారు కన్నడ భాషను తృతీయ భాషగా అయినా చదువుకోవలసిందే. అటువంటి వారికి 15 గ్రేస్ మార్కులు ఇచ్చి ప్రభుత్వం కన్నడను ప్రోత్సహిస్తుంది. తమిళనాడులో అన్ని రకాల యాజమాన్య పాఠశాలలో ప్రతి విద్యార్థి పదవ తరగతి వరకు తమిళ భాషను తప్పనిసరిగా చదవాలి. తమిళం బోధనాభాషగా వున్న గుర్తింపు, ఫీజులో యభై శాతం తగ్గించి ఉచిత పాఠ్యపుస్తకాలు సరఫరా వంటి రాయతీలను ప్రభుత్వం ప్రకటించింది. ఒరిస్సా లో అన్ని రకాల యాజమాన్య పాఠశాలలోను ఒకటి నుండి ఇంటర్ వరకు ఒరియా భాష తప్పనిసరిగా చదవాలి. మహరాష్ట్రలో ఒకటి నుండి పదవ తరగతి వరకు మరాఠీలో చదవవలసిందే. మాతృభాష సమస్యలనేవి అన్ని రాష్ట్రాలలో ఒకే లాగ వుంటాయి. తమ తమ భాషలను వ్యాప్తి చేయడంలో మన పొరుగు రాష్ట్రాలు విజయవంతం అయినప్పుడు మనం ఎందుకు విఫలం అవుతున్నామని ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అంతేకాకుండా, రవీంద్రనాథ్ ఠాగూర్ మొదలుకొని ప్రొఫసర్ ఎస్. పాల్ వరకు అనేక మంది మాతృభాషలలో విద్యాభోదనలు జరగాలని కోరారు. 1994 జూలైలో ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మాజీ ఛైర్మన్ ఎస్. పాల్ అధ్యక్షతన ఏర్పడిన నేచురల్ అడ్వైజరీ కమిటీ ప్రాధమిక విద్య మొత్తం మాతృభాషలో జరగాలని సూచించింది. ఆ సూచనను కూడా రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ప్రారంభ దశలో మాతృభాష విద్యాబోధనలు జరిపితే ఏ విధంగా చదువగలుగుతున్నారో నైతిక విలువలు, మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుంది, కనకు దీని మీద రాష్ట్రప్రభుత్వమే కాకుండా, మొత్తం ప్రజాప్రతినిధులందరూ కూడా ఆలోచన చేసి తెలుగు భాషను కాపాడవలసిన అవసరం వుంది. అలాగే, మాతృభాషలో విద్యాబోధనలు జరిగే విధంగా అందరూ కూడా ఏక కంఠంతో పలకవలసిన అవసరం వుందని కోరుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి పాఠశాలలో ఏ పాఠ్యప్రణాళికను అనుసరిస్తున్నదో, నర్సరీ నుండి అయిదవ తరగతి విద్యార్థులకు కేవలం తెలుగులో విద్యను బోధించాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: నెక్స్ట్ డిమాండ్స్ తీసుకుందాము. రూల్ 74 పోస్ట్‌పోన్ చేద్దాము.

## 2003 –2004 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. **XXX (30)** | – | సహకారం |
| అభ్యర్థన నెం. **XXVII (27)** | – | వ్యవసాయం |

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, డిమాండ్స్‌కి సంబంధించి, ప్రత్యేకంగా వ్యవసాయ డిమాండ్స్‌కు సంబంధించినటువంటి ఇతర అనుబంధమైన డిమాండ్స్‌ను ఒకసారి పరిశీలన చేస్తే మంత్రి గారు ఇచ్చినటువంటి ప్రభుత్వం వైపునుండి సర్క్యులేట్ చేసినటువంటి డిమాండ్స్ మాత్రం చాలా సుందరంగా వున్నాయి, ఏ ఇబ్బందులు లేనట్లుగా వున్నాయి. కాని వ్యవసాయాన్ని చూసినా, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు చూసినా కనీసం లేవలేని పరిస్థితులలో, కోలుకోలేని పరిస్థితులలో వున్నాయి. దీనికి, దానికి పొంత లేదు. నేను తమరి ద్వారా ఈ డిమాండ్స్‌కు సంబంధించి కొన్ని విషయాలు స్పష్టంగా ప్రభుత్వం నుండి రాబట్టవలసిన అంశాలను చూస్తే, అసలు ఈ వ్యవసాయం అంతా మెట్ట సేద్యమే. నలభై శాతం అంతో ఇంతో వరి, కాలువల తోటి వచ్చేది. ఈసారి నలభై శాతం లో కూడా మొత్తం అరవై ఆరు లక్షలు కూడా నాటు పెట్టలేదు. అయినా సరే, ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో ఇబ్బందులకు గురవుతున్న వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజలు మంది. ఇది తమకు తెలియనిది కాదు. మొత్తం బడ్జెట్‌లో ఖర్చు పెడుతుంది మాత్రం ఏరోజూ 3.27 శాతానికి మించ లేదు. అతి తక్కువలో 1.2 శాతం అంటే 70 శాతం మంది ప్రజలు ఆధారపడేటువంటి వ్యవసాయం మీద మీ ప్రేమ ఎంత గొప్పగా ఉందో అర్థమవుతుంది.

అధ్యక్షా, మంత్రి గారి దృష్టిలో ఉందో లేదో తెలియదు. వారి డిపార్ట్‌మెంట్స్ మండల స్థాయిలో ఎక్కడైనా ఉన్నాయో, లేవో తమరు ఎక్కడైనా చూశారా? అసలు మండలాలలో వారి డిపార్ట్‌మెంట్ ఎక్కడ వుంది. అక్కడ ఏ.ఒలు ఉంటారు, విలేజ్ అసిస్టెంట్లు ఉంటారు. వారు జనరల్ బాడీ నాడు తప్ప ఏ మండల ఆఫీసు తోటి కనీసం ఒక ప్రత్యేకమైనటువంటి నిఘా లేదు. అదే కాకుండా, ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన గ్రౌండ్ లెవల్‌లో పనిచేయవలసిన ఏ.ఒ లు, విలేజ్ అసిస్టెంట్లు మండల స్థాయి లో, గ్రామ స్థాయిలో ఎక్కడ పనిచేస్తున్నారు? ఎప్పుడైనా ఇది మీ దృష్టికి వచ్చిందా. దీనిని మండలాలకు, గ్రామ పంచాయతీలకు అప్పగిస్తామంటున్నారు. ఏనాడైనా చేశారా? ఇది వారికి వ్యవసాయం మీద వున్న ప్రేమ. వాళ్లు గాలిలో తేలుతున్నారు. ప్రభుత్వానికి కనీసం స్పృహ లేదు. క్రింది స్థాయిలో ఉన్నటువంటి వారు ఎక్కడ ఉన్నారు, ఏమి చేస్తున్నారు? అసలు గ్రౌండ్ రియాలిటీ వారు చెప్పిందే. మీరు ఈరోజు వీడియో కాన్ఫరెన్సులలో తెలుసుకోవడం ఏమిటంటే నున్నగా స్క్రీన్ మీద వున్నాను అనుకుంటున్నారు. కాని వాస్తవ పరిస్థితి అది లేదు. ఏ రకమైన జవాబుదారీతనం లేకుండా గాలిలో తేలుతున్నటువంటి పరిస్థితి వుంది. ఇకపోతే వీరికి సంబంధించి ఒకసారి మనం ఆలోచిస్తే ఎటు వైపు చూసినా వ్యవసాయం మీద ప్రేమ వుందని చెబుతున్నారు. వ్యవసాయం మీద ఖర్చు పెట్టిన దానిలోఆంధ్రప్రదేశ్ 23వ స్థానంలో వుంది అంటున్నారు. అంటే హెక్టారుకు 30 రూపాయలు, రెండున్నర ఎకరాలకు 30 రూపాయలు చొప్పున ఖర్చు పెడుతున్నామంటున్నారు. తుమ్మాకు విస్తర్లు కుట్టి పంచభక్ష పరమాన్నాలు రైతులకు పెడుతున్నారు. ఏ రకమైన పెట్టుబడితో పెడుతున్నారు. 23వ స్థానంలో వుంది అంటున్నారు. మేము అందరి కంటే ముందు ఉన్నాము అంటున్నారు. తక్కువ ఖర్చులో కుడా ముందే వుంది. ఇకపోతే విత్తనాలకు సంబంధించిన విషయం . వ్యవసాయానికి విత్తనాలు ముఖ్యమైనవి. దేనికైనా విత్తనమే ప్రధానం . ప్రభుత్వానికి విత్తనాల మీద శ్రద్ధ లేదు. ఆ విత్తనాలకి సంబంధించి 10 శాతం తక్కువలో తక్కువ సరఫరా చేస్తుంది. 12 లక్షల క్వింటాళ్ల నుండి 14 లక్షల క్వింటాళ్ల దాకా 2002-2003 సంవత్సరంలో వచ్చింది. బయటి వారి విత్తనాలు నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు. ఈ విత్తనాలు రైతులు తీసుకొని అవి పెట్టడం వల్ల అదును పోయిన తరువాత మంచి విత్తనాలు వేస్తే ఉపయోగం ఉంటుందా?
ఉ.11.50

దాంట్లో నష్టపోతున్నాము . క్రాప్ వచ్చిన తరువాత గాని మంచివిత్తమని, నకిలి విత్తనం అని తెలియడం లేదు . మన శాస్త్రం అంత పెరిగింది . నకిలీ అని తెలిసిన తరువాత ఏమి చేస్తున్నారు . చేతులు దులుపుకుంటున్నారు . పోలీసు కేసు అంటున్నారు . మంత్రిగారికి మొక్క జొన్నలు చూపిస్తే, . చూసుకున్నారు . కనీసం నష్టపరిహారం కూడా ఇప్పించలేని పరిస్థితి

వుంది . విత్తనాలు ఇవ్వలేదు . సరె, చేసిన వారి మీద అజమాయిషి లేదు . తగినవిధంగా ప్రణాళిక లేదు . పనిష్మెంటు చేసే విధానం లేదు . ఎక్కడ వుంది? 70 శాతం వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజలకు చేసే మేలు ఏమిటి? ఈరకంగా నకిలి విత్తనాలు , పురుగుమందులు వస్తున్నాయి . మంత్రిగారికి శాస్త్రం గురించి బాగా తెలుసు . ఎక్కడెక్కడి నుండి వస్తాయో తెలియదు . పురుగు మందుల ధరలు రు. 8 వేలు, రు.14 వేలు వుంది . అంత ఈల్డింగు వచ్చే అవకాశం వుందా? రైతుకు మిగులుతుందా? పెద్దలు వ్యాపారం చేసుకొనెవారికి దోహదపడుతున్నది . పురుగుల మందుల విషయంలో ఖచ్చితమైన పద్ధతిలో తనిఖీ చేసి, తగినవిధంగా రైతులకు అందుబాటులో వుండేటట్లు చేయడంలో ప్రభుత్వం విఫలం అయింది . ఒప్పుకోదు ఆమాటను . మంత్రిగారు అస్సలు ఒప్పుకోరు . మనం జవాబు విన్న తరువాత కోమాకు వెళ్లిపోవాలి . ఒప్పుకున్నప్పటికీ ఏమిచర్య తీసుకుంటున్నారు – వారు చెప్పరు . ఎన్ని కంపెనీలను బాన్ చేశారు, ఎన్ని కంపెనీలను మార్కెట్‌లోకి రాకుండా చేశారు అంటే అదికూడా చెప్పరు . దీని మీద నియంత్రణ లేదు . మోసాలు విపరీతంగా జరుగుతున్నాయి . నకిలీ విత్తనాలు, పురుగుల మందులు, నకిలి ఎరువులు ఎక్కువైనాయి. డిఎపి మందును నీరులో పోస్తే, సగానికి ఎక్కువ రాళ్లు వుంటాయి . మంత్రిగారు చూశారో లేదో . నేను స్వయంగా చూశాను . ఫెర్టిలైజరు షాపుకుపోయి , అడిగితే, నేను ఏమి చేస్తాను, ఫలానా వారు పంపించారు వా రిని అడగండి అంటారు . మీకు చిత్తశుద్ధి వుందా? ఈ రకమైన నకిలి విత్తనాలు, నకిలీ పురుగుల మందులు, నాణ్యతలేని ఎరువులు వాడిన తరువాత రైతులు బాగుపడతారా? పంట పోతుంది . ప్రకృతి, అనావృష్టి, కరువు వుంటుంది . మా తప్పు ఏమి వుంది అంటున్నారు . ప్రభుత్వం ఇది చూడలేకపోవడమే తప్పు – అజమాయిషి చేయకపోవడమే మీ తప్పు – అందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పకతప్పదు . ఏదో మా తాతలు చేస్తున్న వ్యవసాయం, ఆల్టర్‌నేటివ్ లేదని అనుకుని చేస్తున్నారు . ముఖ్యమంత్రిగారు అయితే ఎవరు పండించమన్నారు? వడ్లు ఎందుకు పండించారు అంటున్నారు . వారికి వేరే పని చెప్పుతారా? వారు ఏమి పని లేకుండా వున్నారా? వ్యవసాయానికి సంబంధించి మార్కెటింగు లేకపోవడం ప్రధానమైన కారణం ఆర్థిక సంస్కరణల పుణ్యమే . మీరు ఇచ్చే సబ్సిడీలు, ఏ మూలకు చాలడం లేదు . కొంతమంది పెద్దలకు మాత్రమే లాభం కలుగుతున్నది . పేద రైతుల పరిస్థితి ఏమిటి? దీని విషయం ఆలోచించడం లేదు . పేద రైతుల పరిస్థితి గురించి గ్రామీణ ప్రాంతంలో వున్న పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం విఫలం అవుతున్న పరిస్థితి వుంది . వ్యవసాయానికి సంబంధించి రుణాలు బ్యాంకర్సు ఇచ్చింది ఏమిటి? 25 పర్సెంటు మాత్రమే ఇస్తున్నాము . ఆ 25 పర్సెంటు కూడా పెద్ద రైతులకు ఇస్తున్నారు . మీ వాట ఎందుకు లేదు . బ్యాంకులకు పోలేనివారు కనీసం పరపతి సౌకర్యం కల్పించే విషయం లో ఏ రకమైన పరిస్థితి లేదు . నూనె ధాన్యాలు వాటికి ఎందుకు లేకుండా పోయింది . మొత్తం రెడిమేడ్‌గా దిగుమతి చేసుకుంటున్నాము . మన దగ్గర వున్న ఆయిల్ సీడ్సు పూర్తిగా పనికిరాకుండా, దిగుబడి రాకుండా పోయింది . ఈ నేరం మనది కాదు . ఈ నేరం మన పెద్దలది . మేలు జరిగితే మీది గొప్ప – కీడు జరిగితే పైన వున్నవారిది తప్పు అంటున్నారు . మాకు తెలియదు అంటారు . ఈ పరిస్థితిని గమనిస్తే ఎంత చిత్తశుద్ధి వుందో, రైతులను ఆదుకోవడానికి వ్యవసాయ పాలసి చేయడంలో అర్థం అవుతున్నది . ఇప్పుడున్న పరిస్థితిలో కుప్పం ఆదర్శం అంటారు . వ్యవసాయానికి దానికి మించింది లేదు అంటారు . అది చూపిస్తారు . 50 కోట్లు ఖర్చు చేశారు . ఇజ్రాయిల్ కన్‌సల్టెన్సికి 24 కోట్లు ఇచ్చారు . దానికి ఏమైనా ఆడిట్ వుందా? లేదు . మంత్రిగారు దాచినా అందరికి తెలుసు . ఇచ్చిన వారికి తెలుసు, పుచ్చుకున్నవారికి తెలుసు . సభను కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలి . మెట్ట సాగుకు సంబంధించి బావులు, బోర్లు, విద్యుత్‌మీద ఆధారపడి రైతులు వున్నారు . వ్యవసాయానికి, విద్యుత్‌కు ఇంటర్‌లింకు వుంది . మీ ఏరియాలో చేశారో లేదో తెలియదు కాని, వ్యవసాయశాఖవారు, కరెంటు వారు వచ్చి పొలాల్లో నాటు పెట్టుకోవద్దు అన్నారు . ఏమి చేయాలి అంటే , ఏదైనా చేసుకోండి? కాని పొలాలలో నాటు పెట్టవద్దు అని తిరిగారు . ఏదీ పొలంలో నాటు వేయవద్దని చెప్పారు తప్ప ప్రత్యామ్నాయ ఏర్పాటు ఏమి చేయలేదు . మినుములు వేసుకోవాలని అన్నారు . మినుములు రేటు కూడా 1800 వుండేది అది కూడా 1300 లకు తగ్గింది . గిట్టుబాటు ధర లేకుండా పోయింది . ఇప్పుడున్న పరిస్థితిలో ప్రత్యామ్నాయం పంట లు వేయాలని చెప్పి, ఒక శాస్త్రీయమైన ఆలోచనతో , సూత్రబద్ధమైన పద్ధతితో రైతులకు గిట్టుబాటు ధరలు లభించే

పద్ధతితో వ్యవసాయశాఖ లేకపోవడం అంటె, ఇంతకంటె బాధాకరమైన విషయం లేదు . వ్యవసాయశాఖ కాగితాలమీద ఎక్కడ చూసినా, రోజు రోజుకు పచ్చగా కనిపిస్తున్నది . కాగితాల మీద తప్ప ఫీల్డు మీద పచ్చగా లేని పరిస్థితి వుంది . దీనిని గమనించాలి . ప్రభుత్వానికి చొరవ లేని పరిస్థితి వుంది . దీనికి సంబంధించి చాలా వివరంగా లక్ష్యాన్ని సాధించే వ్యూహం చెప్పారు మంత్రిగారు . దిగుబడులను మెరుగుపర్చే లక్ష్యంతో వున్నారు . ముఖ్యంగా పప్పుదినుసులు, నూనెగింజలు, పత్తి వంటి పంటలు సాగుచేయాలని చెప్పుతున్నారు . వరిని తగ్గించమంటున్నారు ఎట్లా తగ్గుతుంది అధ్యక్షా. ఒకవైపు నుంచి ఇబ్బడిముబ్బడిగా ఇప్పుడు చెప్పిన నకిలి ఎరువులు, నకిలి పురుగు మందులు ఇవన్ని వస్తుంటె, నియంత్రణ లేని ధరలు వుంటె, ఏ రోజు అయినా ధరల విషయం అడుగుతున్నారా? మీ విజన్ ఏమిటి? మీ యొక్క కాగితాలమీద పెట్టేందే విజన్ . అమలు చేసేది మాత్రం విజన్ కాదు అధ్యక్షా . రైతాంగాన్ని దగా చేయడం జరుగుతోంది . ఇప్పుడున్న పరిస్థితిలో మీరు రైతాంగాన్ని బాగు చేస్తామంటున్నారు . బాగు చేయడానికి బదులుగా అన్నీ రకాలుగా నష్టపెట్టడం జరుగుతోంది . వ్యవసాయం సంక్షోభంలో కూరుకుని పోయింది . ఈ సంక్షోభానికి కారణాలు వ్యవసాయ మంత్రిగారికి బాగా తెలుసు .
మ. 12.00

అట్లాగే జస్టిస్ చౌదరి గారితో రైతుల పేరిట కమిటీ వేశారు. అనేక రకాలుగా తేల్చి చెప్పారు. సంక్షోభానికి కారణం ఏమిటి, రైతు మునగడానికి కారణం ఏమిటి, వ్యవసాయం నాశనం కావడానికి కారణాలు తేల్చి చెప్పారు. దానిపై ఏం చర్యలు తీసుకున్నారు? సభకు స్పష్టంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్స్ పాస్ చేస్తే, రైతాంగానికి కీడు తప్ప మేలు ఏముంటుంది? కరవు వస్తే, మహబూబ్‌నగర్ జిల్లానో, అనంతపూర్ జిల్లానో,తెలంగాణా జిల్లాలో, ఉత్తరాంధ్రలలో ఉండే రైతులు కిడ్నీలు అమ్ముకున్నారనుకుందాం. ఆకలి చావులు చస్తున్నారనుకుందాం. సర్కారు జిల్లాలలో రైతులెందుకు కిడ్నీలు అమ్ముకుంటున్నారు? వారికి నాలుగుండి, అమ్ముకుంటున్నారా అనేది తేల్చి చెప్పాలి. వ్యవసాయ విధానాలలో లోప భూయిష్ట విధానాల వల్ల, పరువుపోతుందని కిడ్నీలు అమ్ముకుంటున్నారు. ఈ విషయంలో మంత్రిగారు ఆలోచించాలి. ఇప్పుడు గల పరిస్థితులలో కరవుకు సంబంధించి, ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నామన్నారు. నిన్న రామకృష్ణా రెడ్డిగారు చెప్పారు. టమోటోలు పారేస్తున్నారట. ఏరిన కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. మనమేమో సూప్‌ను డ్రాప్ డ్రాప్ గతుకుతాం. ఫైర్ స్టార్ హోటల్స్‌లో, ఇతర హోటల్స్‌లో, కాస్త పోసి, రు. 25 తీసుకుంటారు. అంటే మధ్య దళారుల దోపిడీ జరుగుతోంది. అనంతపూర్‌కు సంబంధించి, టన్నుకు బొప్పాయి ధర రు. 3 వేలు ఉండేది. ఈ రోజున రు. 300 ఉంది. ఎందుకు? హైదరాబాదులో ఎక్కడ చూసినా కాయ రు. 6 నుండి రు. 10 వరకూ ఉంది. మధ్య దళారుల దోపిడీ జరుగుతున్న విదానాన్ని అరికట్టడానికి ఎందుకు చర్యను రూపొందించలేదు? రైతులు బజారులో పడుతున్నారు. ఎందుకు జరుగుతోంది? రైతు బజార్లంటున్నారు. ఏ రకంగా ఉన్నాయి? సాయంత్రం చూస్తే అడ్డిగ మీద పడి ఏడుస్తున్నారు. తెల్లారి అమ్ముకోడానికి నిలువ చేసుకునే వసతులున్నాయా? రైతును బజారులో పెట్టడమా? విజన్ డాక్యుమెంట్ ఎంత పెద్దదో తెలియనిది కాదు. ప్రతి రైతు పరిస్థితీ దారుణంగా ఉంది. మార్కెటింగ్ లేని పరిస్థితి ఉంది. పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంది. గిట్టుబాటు ధర రాకపోవడమే ఇన్ని అనర్ధాలకు కారణం. రోజు రోజుకూ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏదో వ్యయం తగ్గించాలట. ఎక్కడ తగ్గిస్తారు? ఎట్లా తగ్గిస్తారు? ఏ షావుకారునయినా తగ్గించమని చెబుతున్నారా? ఏ షాపులోనయినా తక్కువకు ఇస్తున్నారా? షావుకారు తన షాపులో వస్తువులకు తానే ధర నిర్ణయించుకుంటాడు. ధాన్యం ధర కూడా తానే నిర్ణయిస్తాడు. ఈ ప్రభుత్వం సంధానకర్తగా, మాట్లాడకుండా ఉంది. దండుకున్నంత దండుకో, మాకింత ఇవ్వు అంటారు. మార్కెట్‌కు పోతే పెద్ద దగా. ఈ మధ్యన మా వాళ్లు హైదరాబాదులోని ఫ్రూట్ మార్కెట్‌కు పోయి, బత్తాయిలు తెచ్చారు. పండించిన వాడే దొంగ. కమిషన్ తీసుకునే వాడే రాజు. అన్ని రకాలుగా భోజనం చేసే వాడే రాజు.

( అధికార పార్టీ సభ్యుడు శ్రీ కాగిత వెంకట్రావు నుండి అంతరాయం)

ఆగండి. ఇప్పుడు గల పరిస్థితులలో మార్కెటింగ్ దోపిడీ పెద్దయెత్తున జరుగుతోంది. మంత్రిగారు డిమాండ్స్‌లో చెప్పారు. కూరగాయలు, పూలు బాగా ఎక్కువగా పండించాలట. పూల తోటలు ఎంత మంది పెంచుతారు? ఎవరు వాడతారు? ఎక్స్‌పోర్ట్ అంటే ఎవరు తీసుకుంటారు? ఇజ్రాయిల్‌లో అదే చేసి నెత్తికి తెచ్చుకున్నారు. అక్కడి నుంచి ఉత్పత్తులు బయటకు ఎంత పంపారు? ఎన్ని కోట్ల రూపాయలు వచ్చాయి? నెత్తికి చేతులు పెట్టారు. మనకు నెత్తి ఎక్కడుంది? లీజుకు ఇచ్చిన రైతుకు తన భూమి ఎక్కడుందో చూసుకునే పరిస్థితే లేదు. ఏదో మనం ఇస్తున్నాము. కండబలం ఉంది. అది పోయిన తరువాత ఆ భూమి సంగతి తెలుస్తుంది. ఇజ్రాయిలో, కుప్పమో అప్పుడు తెలుస్తుంది. దీని గురించి పట్టించుకోని విధానం ఉంది. ఈ రకమైన పరిస్థితిలో ఉన్నారు.

పంటల భీమా పథకం ఉంది. దానిని అమలు చేసే పరిస్థితి చూస్తే ఎంత దారుణంగా ఉందో. ఏం పద్ధతి? మేము ఏమయినా అంటే '' మాదా ఇది, వారికి, అక్కడి వారు చెయ్యాలి, మనం కాదు కదా'' అంటారు. అక్కడి వారు ఎవరు? మనమే కదా పూర్తి మద్దతు ఇస్తున్నది. ఇప్పటి వ రకూ పంటల భీమా పథకంలో శాస్త్రీయమైన విధానం తెచ్చామా? కొద్దో, గొప్పో ఇచ్చారనుకుందాం. ఇవ్వవలసిన వారికయినా ఇచ్చారా? అనంతపూర్‌లో వేరుశెనగ రైతులు అల్లాడుతున్నారు. పంటల బీమా రాలేదని బాధపడుతు న్నారు. అంత గొప్పగా ఉంది మీ పరిపాలనా విధానం.

కరవు నిర్ధారణ చేసే పరిస్థితి చూస్తే, ఇది మరీ దగా. వర్షపాతం కొలిచేది ఎం.ఆర్.వొ ఆఫీసులోనో, అక్కడో, ఇక్కడో ఉంటుంది. వారి వద్ద వర్షం పడితే అంతటా పడినట్లే. ఆ మండలం కరవు మండలం కిందకు రాదు. ఎప్పుడో బ్రిటిష్ వారి కాలంలో నాటిది. తాతల కాలం నాటి నుంచీ వాడుతున్న పరికరం. ఏమయినా అంటే విజన్-2020 అంటారు. మీ విజన్ కరవును నిర్ధారించేదిగా లేదు. శాస్త్రీయమైన కొలమానం లేదు. మంత్రిగారు చాలా మేధావి. ఏ రకమైన ప్రతిపాదనలు వస్తాయో అనుకుంటే, కోమాలోకి పోయే పరిస్థితి వచ్చింది కానీ దీనికి సంబంధించి ఒక్క మాట చెప్పలేదు.

పనిముట్ల సబ్సిడీ ఉంది. రైతు జన్మభూములలో తిరిగాము. ఈ పనిముట్లకు రు. 1000 సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. ఉదాహరణకు గొర్రు ఉంది. ఇనుప గొర్రు మార్కెట్‌లో రు. 500లకు దొరుకుతుంది. సబ్సిడీతో రు. 1200 ఉంది.అంటే అదంతా దగానే కదా? ఈ రేటును ఎవరు నిర్ణయిస్తారు? ఇచ్చే సబ్సిడీ రైతుకు ఇస్తున్నారా? మధ్య దళారులకు పోతోంది. ఆ పనిముట్లు ఇప్పటి వరకూ ఇవ్వలేదు. రైతు జన్మభూములలో ఎంపిక చేసిన రైతులకు ఈ రోజుకీ పనిముట్లు ఇచ్చిన పరిస్థితి లేదు. గొప్పలు చెప్పుకుంటే ఏమనాలి? 18 జన్మభూములలో రెండో, మూడో రైతు జన్మభూములు చేశారు కదా? రైతులు ఇచ్చిన సమస్యలు పరిశీలించి,ఎన్నిటిని పరిష్కారం చేశారు? మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు చెప్పమనండి. ఏమేమి చేశారు, ఎట్లా మెరుగుపరచాలని చూస్తున్నారు చెప్పమనండి. ఇప్పుడు గల పరిస్థితులలో వ్యవసాయానికి సంబంధించి, '' మా తప్పు వల్ల ఏమీ జరగడం లేదు, బయట వారి తప్పు వల్ల జరుగుతోంది, మాకు సంబంధం లేదు'' అంటారు. ఈ ప్రభుత్వం రాజ్య యంత్రాంగం నడుపుతోంది కదా? రాజ్య యంత్రాంగం నుంచి తప్పించుకుని బయటకు పోతాయా? నిన్న, మొన్న రాళ్ల వర్షం పడింది నా నియోజక వర్గంలో. ఎంత దారుణమంటే, రెండు, మూడు గ్రామాలకు నేను అదే రోజు వెళ్లాను. రేపో మాపో చేతికి వస్తుందనుకున్న పంట పోయింది. ఆ రోజున కోయించాలనుకున్న పంట రోజు బాగా లేదని ఆపారు. తెల్లారి కోసుకుందామనుకుంటే, అంతా పోయింది. బత్తాయి పళ్లు రాలిపోయాయి. ఏమిచ్చారు? అంతకు ముందు ఎకరానికి రు. 200 ఇచ్చారు. గోరింకల పల్లిలో రాళ్ల వాన పడితే ఆరు నెలల తరువాత రు. 200 ఇచ్చారు. కలుపు కూలీసే రు. 350 నుండి రు. 400 వరకూ ఉంటే ఇచ్చింది రు. 200. గొప్ప సహాయం చేశారు. అరచేతిలో పెట్టి మోచేతితో నాకించారు రైతులను. అప్పుడు కొద్దో, గొప్పో అయినా ఇచ్చారు. ఈ సారి 450 ఎకరాలలో పుట్టంపేట అనే ఊరిలో సేద్యం పెట్టారు. 120 ఎకరాలు పోయింది. ఏమిస్తారు? ఖచ్చితంగా చెప్పండి. మమ్మల్ని అంటారు. '' మీకు ప్రేమ లేదు, మాకే మోపులు మోపులుగా ప్రేమ ఉంది '' అని రైతుల గురించి మాట్లాడతారు. అనవసరంగా

మేము సభా సమయం వృధా చేస్తున్నామంటారు. చెప్పండి. రైతులకు ఏమేం ఇస్తున్నారు? నష్టపోయింది రైతులు. చెప్పవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చెప్పకపోతే చరిత్ర, రైతాంగం ఎన్నడూ కూడా క్షమించదు.

ను 12.10

ఇకపోతే శోభనాద్రీశ్వర రావు గారు మంచి మేధావి అయిన మంత్రి. వారిని ఎన్నడూ కూడా కాదనను. కానీ లోపభూయిష్టమైన విధానాలను సరిచేసుకునే దగ్గర ఎక్కడికక్కడ మేత మేసే అధికారులను కనిపెట్టే దగ్గర, అనేక రకాల తప్పిదాలు చేస్తున్న అధికారులను చూసీ చూడనట్లు ఉంటారు. ఆ రకమైన మెతక వైఖరి ఎందుకు ఉండాలి? ఖచ్చితంగా పని చేయదలచుకుంటే మెతక వైఖరి ఉండవలసిన అవసరం లేదు. చూసీ చూడనట్లు ఉండక్కర్లేదు. ఉష్ట్ర పక్షి ఇసుకలో తలకాయ పెట్టి ఉంటుంది. కానీ దానికి అన్నీ ఎరుకే. ఆ రకంగా పరిస్థితి ఈ ప్రభుత్వం వైపునుంచి ఉంటే ఎట్లా? ఈ అవినీతి దారులను ఎట్లా అంటకడతారు? ఎండగడతారు? ఎట్లా అరికడతారు? ఆ పరిస్థితి లేదు. చెప్పినా వినే పరిస్థితి లేదు. అందుకోసం ఏ రకంగా చూసినా ఈ వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్ చూసి అనేక రకాలుగా ఉన్న ఇబ్బందుల మీద కట్‌మోషన్స్ ఇచ్చాము. ఈ శాఖ నుంచీ కొద్దోగొప్పో సమాధానాలు ఇచ్చి ఊరట బెడుతున్నారు తప్ప షరా మామూలే. వ్యవసాయ రంగాన్ని అనేక చిక్కులలో ఉంచిన తీరు మరెవరిదో కాదు. ప్రణాళిక లేని విధానాలు, పద్ధతి లేని విధానాలు, కనీస ఆలోచన లేని విధానాలు. మీరు చెబుతున్న ఆ విజన్ ప్రపంచ బ్యాంకు వారికి నచ్చింది తప్ప రైతాంగానికి నచ్చలేదు. రైతాంగాన్ని ముంచి వేసేది. ఆ రకంగా రైతాంగాన్ని నాశనం చేస్తున్నారు తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉద్యానవన శాఖ గురించి చెప్పాలి. ఇది నిజంగా ఉద్యాన వనమే. ఎందుకంటే నాకైతే ఉద్యాన వన శాఖ ఎక్కడ ఉన్నదో, దాని పని తీరు ఏమిటో మొన్నటి వరకు దొరకలేదు. మంత్రి గారే చెప్పాలి. ఎండిపోతే మందిది, పచ్చగా ఉంటే వారిది అంటారు. ఒక మాట చెబుతాను చూడండి. ఈ పేజ్ నెంబరు 9 లో సీతాఫలం, ఉసిరి, నిమ్మజాతి, పపాయ, సపోటా, దానిమ్మ, చింత పెడితే రు.7 వేలు, రు.10 వేలు చొప్పున ఇస్తారట. ఏమిటికి ఇస్తారు? ఎవరికి ఇస్తారు? ఎట్లా ఇస్తారు? నా మండలంలో ఒక్కసారి కూడా నాకు తెలిసి విశ్లేషణ జరగలేదు. చర్చ జరగలేదు. జనరల్ బాడీలో రాని చర్చ ఎక్కడ వస్తుంది? జడ్. పి అంటే అది ఒక సముద్రం. మండలాలలో లేని అభివృద్ధి ఎక్కడ వస్తుంది? ఎన్నడైనా ఉద్యానవన శాఖ వచ్చి రెవ్యూ చేసిందా? మండలాలలో చర్చించిందా? ప్రభుత్వమే ఒక ఉద్యానవనం. దానిలో ఎంతో మంచిగా విహరించే పెద్దలు. అసలు ఉద్యాన వన శాఖ ఉన్నదా, లేదా? మండల స్థాయిలో రెవ్యూ ఉన్నదా, లేదా? లోపాలు ఉంటే సరిచేసుకోవడానికి ప్రయత్నం చేశారా? ఏమేమి చేస్తున్నారు? నిమ్మ జనవరి, ఏప్రిల్ తరువాత మాడదు. ఎంత ఎండ పడుతున్నా, వేడిమి ఉన్నా మాడదు. ఉంటుంది. ఇదేమి పోయే కాలమో –గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టం తప్ప లాభం లేదు. ఉద్యానవన శాఖకు సంబంధించిన అధికారులు కాని, ఎవరు కాని రైతులను పిలిచి బాబూ నీకు ఇబ్బందులు వస్తున్నాయా అని అడగడరు. ఏది పడితే అది బాధ కొద్దీ రైతు కొట్టేస్తున్నాడు. ఇంత కంటే ఘోరమైన పరిస్థితి ఇంకొకటి లేదు. వారికి సలహా ఇవ్వడానికి మీ అధికారులు వెళ్లి మండల స్థాయిలో ఆరు నెలలకో, మూడు నెలలకో ఒక మీటింగ్ కండక్ట్ చేయమనండి. అది జరగదు. ఎట్టి పరిస్థితులలో ఉద్యానవన శాఖ మాత్రం మంచి పేవళమైన పేరుతో మిగులుతుంది. ఇక్కడ ఉన్న పరిస్థితులలో విస్తీర్ణం బాగా పెరిగింది. 2002, 2003 జనవరి వరకు రు.130 లక్షలు ఖర్చు పెట్టి 7579 హెక్టార్లు విస్తీర్ణం వివిధ పండ్లతోటల పెంపకం చేయబడింది. ఇది ఎంత దగా? ఏమి ఇచ్చావు నీవు? కనీసం ఒక మేలు రకమైన మొక్క లేని దివాళా కోరు ప్రభుత్వం. నేను ఇంత పెద్ద మాట వాడక పోదును. నాకు ఈ మధ్య కాలంలో తిరుపతి యూనివర్శిటీ వారు నిమ్మ చెట్లు వేస్తే దానికి వచ్చే ముడతకు సంబంధించి ఈల్డింగ్‌కు సంబంధించి పరిశీలించి తయారు చేశారు. దాని కోసం పోయి నేను పది సార్లు ఫోను చేసినా వాళ్లు ఇవ్వలేని పరిస్థితి. మొక్కలు తయారు చేయలేని దయనీయమైన స్థితి కాదా? మేలు రకమైన మొక్కలు ఇవన్ని. అవి ఇవ్వడానికి చేత కాదు. మేము మాత్రమే బాగా పొడుగు చేశామంటే ఏ రకంగా నమ్ముతారు? ఈ ఉత్పత్తులకు సంబంధించి ఒక మాట చెప్పక తప్పదు. మార్కెటుకు సంబంధించి అడిగితే నాకు ఎరుక లేదు అంటారు కాని ఈ మార్కెటింగు కూడా దీనిలో కలసి ఉంది. కాబట్టి ఒక విషయం గమనించండి.

నిమ్మకు సంబంధించి నకిరేకల్ ప్రాంతం, మొత్తం తెలంగాణా జిల్లాలలో హైయెస్ట్ ఈల్డ్ ఉంది. అక్కడ చూస్తే రైతు అరణ్యా రోదన లో ఉన్నాడు. హైదరాబాద్ మార్కెట్ అంతే. ఎక్కడ చూసినా అంతే. మార్కెట్ పాయింట్ లేదు. అజమాయిషీ లేదు. వారి ఉత్పత్తుల మీద అజమాయిషీ లేదు. వారు కొనుక్కునే దాని మీద అజమాయిషీ లేదు. ఏదో చాటుగా అజమాయిషీ ఉన్నట్లు ఉంటుంది. నిమ్మకాయలు అడ్డకు పావుశేరు తీసుకున్నారు. సిమెంటు ఒక సంచీ ఇస్తే రు.200, 300 లు ఇస్తారు. అది బయటకు పోతే, హైదరాబాదుకు వస్తే 100 కి. మీ మోసుకు వస్తే రు.500 లు. దానిలో రు.200 లు లాభం. అంత దగా జరుగుతున్నా ప్రభుత్వానికి ఏమీ ఆలోచన ఉండదు. ఎక్కడ చూస్తారు? రైతును దోపిడీ చేస్తుంటే చూడరు. కనీసం రైతు ఇచ్చే దగ్గర చూడరు. ఈ మార్కెటింగ్ విషయంలో ఖచ్చితమైన నిర్ణయానికి రావలసిన అవసరం ఉంది. మంత్రి గారికి సంబంధం లేదు. మీరు మార్కెటు రేటు చేస్తారా, లేదా? అత్యధిక ఈల్డ్ ఎక్కడ ఉన్నదో గమనించండి. తెలంగాణా ఏరియాలో మెజారిటీ నిమ్మ ప్రొడక్షన్ ఉంది. దానికి సంబంధించి ఏ రకంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారో అది గమనించి చెప్పవలసిన అవసరం ఉంది.

కోకోనట్ అభివృద్ధి గురించి చెప్పడానికి లేదు. అక్కడ చూస్తే ఎక్కడ పడితే అక్కడ రెండు, మూడు రూపాయలకు దొరుకుతుంది. ఇక్కడకు వస్తే కోకోనట్ రు.10 లు పడుతుంది. పండించే వాడికి ధర లేదు. తినే వాడికి ధర పెరుగుతుంది. మధ్య దళారీల దోపిడీ పెరుగుతుంది. ఎన్ని చెప్పినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు ఉండదు. లాభాలు ఆర్జించే పెద్దలే ఈ ప్రభుత్వాన్ని పైసలతో మోసే పెద్దలు. ఓట్లు వేసేది ప్రజలు. మోసపోయేది కూడా ప్రజలే. కనీసం తోటలకు వేసే పెస్టిసైడ్స్ ఏదో ఒక పద్ధతిలో ఇవ్వండి. (అధికార పార్టీ శాసన సభ్యులను ఉద్దేశించి ) వారికి పట్టదు కాబట్టి నేను చెప్పేది వినిపించుకోకుండా గొడవ చేస్తున్నారు. చేయనివ్వండి. ఏదో రాత్రి పూట నీరు పెట్టడానికి ఎలక్ట్రిసిటీ ఇస్తే దాని వల్ల ఏ రకంగా లాభం లేని పరిస్థితి. ఇప్పుడున్న పరిస్థితులలో కనీసం ఏమి చేస్తారో, నీళ్లు అందించడానికి ఏ రకంగా సిద్ధంగా ఉన్నారో తెలియజేయాలి. తోటల పెంపకం రేపు ఏప్రిల్, మే తరువాత – సుబ్బారాయుడు గారు ఇక్కడే ఉన్నారు. ఏమైనా అంటే మీద పడతారు. అందుకే నేను వారి జోలికి పోను. వారంటే నాకు భయం. తోటల పెంపకం గురించి డేలైట్ కరెంటు ఇవ్వడానికి ఏమైనా ప్రయత్నం జరిగితే తోటలను రక్షించిన వారవుతారు. ఇటీజ్ నాట్ రిలేటెడ్. నాకు తెలుసు. ఎందుకంటే తోట అంటున్నాను కాబట్టి. దీనికి మీరు ఏమి చేస్తారో చూడండి. ఖచ్చితమైన పద్ధతిలో మీరు విశ్లేషించి, నిర్ధారించి మేలు రకమైన మొక్కలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా, లేదా? ఎస్.సి కార్పొరేషన్ నుంచి డి.ఆర్.డి.ఏ నుంచి మొక్కలు ఇస్తున్నారు. ఆ మొక్కలు వారు ఇస్తున్నారు సరే కనీసం మండల స్థాయిలో చర్చ ఉందా? డిడిఆర్సి లో చర్చ ఉందా? ప్రజాప్రతినిధులకు తెలుసా? అక్కడ ఉన్న ఆయనకూ, ఇక్కడ మీకు ఇద్దరికీ తెలిస్తే చాలా? సరిపోతుందా? ఆ ఇద్దరికే తెలియడం వల్ల మేస్తున్న వారే మేస్తున్నారు. మేయకుండా ఉండాలంటే ఈ విషయం గమనించవలసిన అవసరం ఉంది. అది గమనించకపోతే ఏ రకమైన న్యాయం జరగని పరిస్థితి ఉంది. ఇప్పుడున్న పరిస్థితులలో తోటల పెంపకం అన్నది చూస్తే ప్రాధాన్యతాంశం. దీనికి సంబంధించి మంత్రి ఇగారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. మీకు ఫీల్డ్ స్టాఫ్ లేరని నాకు తెలుసు. కనీసం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఒక ప్రణాళిక ఏర్పాటు చేయండి. అప్పుడు మాత్రమే మీరు అడిగే డిమాండ్స్‌కు లాభం ఉంటుంది. లేకపోతే ఈ డిమాండ్స్‌ను మేము ఒప్పుకోవడం అంతకంటే బాధాకరం, ఆత్మవంచన ఇంకొకటి లేదు. మీరు ఏ రకమైన ఆలోచనతో వస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

పశు సంవర్థక శాఖ. ఇది మరీ గొప్ప శాఖ. పశువులు దాదాపు హరించుకుపోయాయి. ఎక్కడ చూసినా మేత లేని పరిస్థితి. మొన్ననే బాగా చర్చ జరిగింది. మళ్లీ కూడా విత్తనాలు వేస్తున్నాము అన్నారు. ఏదైనా దీనికి సంబంధించి అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి. ప్రత్యేకంగా ఈరోజు ఉన్న పరిస్థితులు మేము మంత్రి గారికి చెప్పినా ఈ డిమాండ్ చూస్తే మరీ రమ్యంగా ఉంది. ఇది కాగితాల వరకే ఇమిడి ఉంది తప్ప బయట ఎక్కడా లేదు.

మ. 12.20

(శ్రీ ఎం.వి కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

గోపాలమిత్ర పథకం ఎంతో అభివృద్ధి చెందిందట. కానీ గోపాలమిత్ర ఎక్కడికి పోయినా కనపడదు. గోపాలమిత్ర పథకం ద్వారా పశువులు ఎప్పుడు పుట్టి, ఎప్పుడు పెద్దవి అవుతాయి? మంత్రిగారి శాఖ మరో ఒకటిన్నర సంవత్సరాల్లో అయిపోతుంది. అప్పుడు పుట్టినవి యిప్పటికి పెద్దవి కావాలి కదా. ఎక్కడో ఒకచోట పుడితే ఎగ్జిబిషన్‌లో పెట్టారేమో, ఆ సంగతి వారికే తెలియాలి. మేము చేస్తున్నాము అంటుంది ప్రభుత్వం . ఎన్ని వెటరినరీ డాక్టర్స్ పోస్టులు వేకెంటేగా వున్నాయి? వాటిని ఎప్పటికి ఫిలప్ చేస్తారో చెప్పండి. వారికి ఎవరికీ యింటరెస్ట్ లేదు. అధ్యక్షా సభను ఆర్డర్‌లొ పెట్టండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో డాక్టర్స్ పోస్టులను ఫిలప్ చేయకుండా , డాక్టర్స్ లేని వైద్యం ఎలా చేస్తారు? వారు చెబితే ఎలా నమ్మాలి? మా సెక్రెకల్ పక్కనే మంగలపల్లి వుంది. అక్కడి యండి తాను వచ్చి వెళ్లానని చెబుతాడు. రైతులేమో డాక్టర్స్ రావడం లేదని గొడవ చేస్తారు. మీరేమో డిమాండ్స్ యాక్సెప్ట్ చేయండని అం టారు. ప్రత్యేకంగా యిక్కడ వెటరినరీ అసిస్టెంట్స్, కాంపౌండర్స్ లేని పరిస్థితి వుంది. మేలు జాతి పశువుల ఉత్పత్తికి 21 జిల్లాలలో వీర్య సేకరణ కేంద్రాలు పెట్టి మేలు జాతి పశువుల ఉత్పత్తి చేస్తారట. పనిచేసే మనుషులు లేకుండా కాగితాల మీద ఉత్పత్తి జరుగుతుందా? కాగితాల మీద పశుగణం ఉత్పత్తి కాదు. కాగితాలమీద ఉత్పత్తి చేయగలరు. ఎందుకంటే 20 సంవత్సరాలకు సరిపడ విజన్ వున్న పెద్దలు కదా. ఇప్పుడున్న పరిస్థితుల్లో పశువైద్యం కొరకు ప్రైవేట్ వ్యక్తులకు కిట్స్ యిస్తున్నారు. మా తాతాల జమానా నుండి గొట్టాలు వుండేవి. గచ్చాకు, పుచ్చాకు నూరి ఆ గొట్టంతో పశువుల నోట్లో పోసే వారము. కిట్స్ దేనికి ఉపయోగం? శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన, శాస్త్రీయ పరిజ్ఞానం వున్న వారికి యిస్తున్నామా? ఆ విధంగా చేయడం లేదు. శనగలు తిని చేతులు కడుక్కునే విధానం తప్ప మరొకటి కాదు. ఈ ప్రభుత్వానికి ఏ రకంగా కూడా చిత్తశుద్ధి లేని పరిస్థితి వుంది.

గొర్రెల పెంపకానికి సంబంధించి ఎంతో రమ్యమైన మాటలు చెప్పారు. మంత్రి కాన్షస్ ఎలా పనిచేస్తున్నదో తెలియదు. ' స్వయం సహాయక బృందాలను డ్వాక్రా పద్ధతిలో గుర్తించి గొర్రెల పెంపకం చేపట్టుటకు ప్రోత్సహించడం జరిగింది. . నాబార్డ్ బ్యాంక్ ఈమధ్య గొర్రెల పెంపకాన్ని గుర్తించి , పథకాలను ఆమోదించి , పశుసంవర్ధకంలో భాగంగా రుణాలు యిస్తున్నది ' అని చెప్పారు. ఆల్‌రెడీ యిస్తున్నదట. కనీస నీతి వుండాలి ప్రభుత్వానికి. నాబార్డ్ నుండి గొర్రెల పెంపకానికి , గొర్రెల సొసైటీలకు అప్పులు యిచ్చింది బుజువు చేస్తారా? దయగల పార్లమెంట్ సభ్యులొకరు పార్లమెంట్‌లో క్వశ్చన్ అడిగారు. గొర్రెల పెంపకం కోసం ఎందుకు అప్పులు యివ్వడం లేదని అడిగితే , ప్రభుత్వ విధాన నిర్ణయం జరగలేదని, ప్రభుత్వం ఆనుమతిస్తే యిచ్చేవారమని చెప్పారు. ప్రశ్నకు సంబంధించిన మెటీరియల్ కూడా మంత్రిగారికి యిచ్చాను. కానీ యింతవరకు దానికి అతీ, గతి మోక్షం లేదు. మేము యిస్తున్నామని చెప్పడం కంటే పచ్చి మోసం ఏమి వుంది? ఇక్కడున్న పరిస్థితుల్లో నాబార్డ్‌కు సంబంధించి , ఏమేరకు యివ్వగలరో చెప్పండి? ముందు ఫెడరేషన్ ఏర్పాటు చేయండి. రుణ సహాయం ఫెడరేషన్‌ద్వారా ఏర్పాటు చేయండి. అందుకు చిత్తశుద్ధి వుందా?ఏమయినా అంటే యిటువైపు –కాంగ్రెస్ వైపు– చూపిస్తారు. మీకు కూడా మెజారిటీ వయసు వచ్చింది. ఫెడరేషన్ ఏర్పాటుకు తిథి, వార నక్షత్రాలు, ముహూర్తం గవర్నమెంట్‌కు కుదరడం లేదు. వారే చెప్పాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాబార్డ్ అప్పులివ్వాలన్నా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలి.

( ఇంటరప్షన్స్)

శ్రీ కాగిత వెంకట్రావు: అధ్యక్షా, టైమ్ పెట్టారు. టైమ్ ప్రకారం మాట్లాడితే అందరికీ మాట్లాడడానికి అవకాశం వస్తుంది. సాయంత్రం రిప్లయ్ కావాలి. ఇంకా రెండు, మూడు పార్టీల వారు మాట్లాడాలి. ఒకరికే టైమ్ యిచ్చి గంటలు గంటలు మాట్లాడిస్తే ఎలా? ఇప్పటికే వన్ అవర్ అయింది. టైమ్ మెయిన్‌టెయిన్ చేయండి. టైమ్ ప్రకారం అందరం మాట్లాడదాము. మిగతా శాసనసభ్యులు కూడా వారి, వారి అభిప్రాయాలు తెలియజేయాలి కదా.

శ్రీ నోముల నర్సింహయ్య: ఎవరెవరు ఏమి మాట్లాడారో, ఎంత మెటీరియల్ వుందో పరిశీలన చేస్తే మీరు వేసిన శిక్ష పడతాను. వారికి స్టడీ చేయరాదు, చెప్పరాదు. ' మొహం బాగా లేకపోతే అద్దం పగలగొట్టినట్లుగా' చేస్తే ఎలా? ఇది ఛీఫ్ విప్ చేసే పనా? ఇది డిమాండ్స్ పైన చర్చ. ఇప్పుడు కాకుండా మరెప్పుడు మాట్లాడతాము? కనీస ఆలోచన లేకుండా మాట్లాడితే ఎలా?

శ్రీ కాగిత వెంకట్రావు: శాసనసభలో ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం వుంది . ప్రతి సభ్యుడికి ఈ డిమాండ్స్ మీద మాట్లాడాలనే ఆలోచన వుంది. ఆయన ఒక్కడే కాదు. ఆయన వ్యవసాయంలో, పాడిపరిశ్రమలో నిష్ణాతుడు కాదు. అందరికీ అవకాశం యివ్వండి. గంటలు, గంటలు ఒకే వ్యక్తికి అవకాశం యిస్తే ఎలా?

చైర్మన్: నర్సింహయ్యగారూ, త్వరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: విప్ గారికి చెప్పాము. పాపం స్వర్గీయ బాలయోగిగారు కాలాన్ని పెంచమని చెప్పారు. కానీ జవాబు రాలేదు ఈ ప్రభుత్వం నుండి. డిమాండ్స్ గురించి చర్చిస్తున్నాము. డబ్బు యిస్తున్నాము. డిమాండ్స్ గురించి చర్చించబడాలి. ఏ రాయి అయితేనేమి నెత్తి పగలగొట్టడానికి? వారిది వారు చెప్పుకోలేరు. మేము చెబుతూ వుంటే మంటలు, పోట్లు పెరుగుతున్నాయి కాగిత వెంకట్రావు గారికి. అధ్యక్షా, వీరికి ఎంతసేపు పాడిందే పాట తప్ప యింకొక పాట రాదు.

( ఇంటరప్షన్స్)

చైర్మన్: నర్సింహయ్యగారూ, కంప్లీట్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇప్పుడున్న పరిస్థితుల్లో , గొర్రెల పెంపకానికి యిస్తున్న లోన్స్ విషయంలో యిబ్బందులకు గురియగుచున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. రు. 86 కోట్లు 1999లో విడుదల చేస్తామని చెప్పి రు. 6 కోట్లు విడుదల చేసి రు. 80 కోట్లు యివ్వకుండా వున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? ఇది మిస్టేక్ కాదా? ఈ విషయం అడిగితే వారికి మంట పుడితే ఎలా? ఈ విషయంలో మరొక ఆలోచన లేని పద్ధతి వుంది. విధానం లేని పద్ధతి వుంది. వీటన్నింటిని గురించి ఆలోచించండని అంటున్నాము. గొర్రెల పెంపకందార్ల పార్కును హార్డ్‌వేర్ పార్క్‌గా మార్చారు.

(ఇంటరప్షన్స్)

విప్‌లకు అంత జబ్బులొచ్చాక నేనేం చేయగలను? మేము మాట్లాడితే జబ్బు వస్తే ఎలా? నేను పది నిముషాల్లో ముగిస్తానని చెప్పాను. వారు అల్లరి చేస్తున్నారు. నన్ను మాట్లాడకుండా వెళ్లమంటే వెడతాను. అల్లరి మానమనండి.

శ్రీ కాగిత వెంక ట్రావు: నర్సింహయ్యగారు చాలా సంస్కారం, విజ్ఞత వున్న వ్యక్తి. ఆయన మాట్లాడింది విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. క్షమాపణ చెప్పమనండి. నేను తప్పు మాట్లాడలేదు. ప్రతి సభ్యునికి మాట్లాడాలనే అభిప్రాయం వుంది. టైమ్ వారు ఎక్కువ తీసుకొని మాట్లాడుతూ వున్నారని తమతో చెబుతూ వున్నాను అధ్యక్షా. ఆయన విప్‌లకు జబ్బు వచ్చిందని అన్నారు. ఆయనకు ఏమి జబ్బు వచ్చింది? ఎందుకు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారో చెప్పమనండి?

శ్రీ నోముల నర్సింహయ్య: ఈరకంగా మైక్ కట్ చేయడం ఏమిటి? నన్ను మాట్లాడమంటే మాట్లాడతాను. ఎవరు ఎందుకు అరుపులు, కేకలు, పెడబొబ్బలు పెడుతున్నారో రికార్డులు పరిశీలించండి. అరుపులు, కేకలు ప్రభుత్వం వైపు నుండే

వస్తున్నాయని, ప్రభుత్వం మండిపడుతోందని చెప్పాను. నేను సబ్జెక్ట్ చెబుతున్నాను. వారు వినలేకపోతే చెవులలో దూదులు పెట్టుకోమనండి. నేను చెప్పేది నేను చెబుతాను. అధ్యక్షా, వ్యాక్సినేషన్‌కు సంబంధించి దయనీయ పరిస్థితి వుంది. ఇటీ వ్యాక్సిన్ వికటించి 3 వేల దాకా గొర్రెలు చనిపోయాయి. ప్రభుత్వానికి శాస్త్రీయమైన ఆలోచన వుందా? వ్యాక్సిన్ తయారీకి సంబంధించి ప్రభుత్వానికి ఏమి ఆలోచన వుంది? వ్యాక్సిన్ వల్ల యిప్పటికి కుప్పతెప్పలుగా పశువులు, గొర్రెలు, మేకలు చనిపోతున్నాయి. ఏ వ్యాధికి ఏ వ్యాక్సిన్ యివ్వాలో చెప్పాలి కదా. మేకలు, గొర్రెలు కాసేవారికి యివన్నీ తెలుస్తాయా? ఇది యివ్వడం వల్ల ఏమి ఉపయోగమో చూశారా?

మ 12.30

ఎక్కడ చేద్దాము అనుకుంటున్నారు. విజన్ 2020. అది 2020 పోయి 4040 అయినా రాని పరిస్థితి ఉంది. అందుకని ఈ విషయంలో ఆలోచించమని అంటున్నాము. ఇప్పుడున్న ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి ఏ రకమైన చిత్తశుద్ధీ లేదు. పశు గ్రాసానికి సంబంధించిన విత్తనాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారట. వీటిని ఒకసారి పరిశీలనవ చేస్తే దారుణం. కరవులో జనం ఉన్నారు అంటే ఆ కరవులో విత్తనాలు ఇస్తారంట, ఆ విత్తనాలతో గడ్డి అభివృద్ధి అవుతుందంట. అది ఎప్పుడు పశువులకు అందుతుంది? అది ఎప్పుడు కోయడానికి వీలవుతుంది? ఇప్పటికైనా సరే విత్తనాలు ఇస్తే సరిపోదు. పెల్ ఇన్ అడ్వాన్స్ మీరు నర్సరీ పెంచితే మొక్కకు ఇంత ఇస్తాము అని మీరు రైతులను ఎంపిక చేసి డబ్బు ఇవ్వండి. డబ్బు ఇవ్వడం వల్ల ఆ రకంగా పశుగ్రాసం తయారు చేసి గ్రామాలలో అది చూడమని చెబితే ప్రభుత్వం ఏమీ చెప్పడం లేదు. ఆకలి అని వచ్చిన వాడికి నీకు వడ్లు ఇస్తాను దంచుకుని బియ్యం చేసుకుని వండుకుని తిని మాకు పని చేయమని చెప్పినట్లు ఉంది. నర్సరీ పెంచే పద్ధతిలో పెల్ ఇన్ అడ్వాన్స్ రైతులకు డబ్బు ఇప్పించే ప్రయత్నం చేసి చూడవలసిన అవసరం ఉంది.

పాడి పరిశ్రమ గురించి చెప్పాలంటే అరణ్య రోదనే. ఇప్పుడున్నటువంటి అన్ని డైరీ ఫారమ్స్ మూత వేసింది ప్రభుత్వం. ఎందుకు? ఒకవైపు రైతాంగం దెబ్బ తింటున్నది. రైతుకు ఉన్నటువంటి వ్యవసాయ ఉత్పత్తులకు ధర లేక రైతు ఉత్పత్తి చేస్తున్న అనుబంధ పరిశ్రమను పౌల్ట్రీ, డైరీ, మత్స్య పరిశ్రమ వీటి అన్నిటికీ గిట్టుబాటు ధరలేని పరిస్థితి ఉంది. దీనికి ఎవరు బాధ్యులు? ప్రభుత్వం వైపు నుంచి బాధ్యత లేకుండా ఉండి మా డిమాండ్స్ ఉన్నాయి, మా డిమాండ్స్‌ని ఆమోదించమంటే is it Constitutional ? It is totally unconstitutional. అందుకని తమరి ద్వారా మనవి చేసేది పాడి పరిశ్రమకు మీరు తీసుకున్న చొరవ అతి తక్కువ. చిన్నా రెడ్డి గారు నిన్న నీళ్ల కంటే పాల ధర తక్కువ ఉందని చెప్పారు. అయినా సరే ప్రభుత్వానికి సోయి ఉండదు. వీటి కన్జంప్షన్‌కు పెట్టడానికి ప్రభుత్వం దగ్గర విజన్ ఉందా? మేము చెప్పాము. ఎక్కడెక్కడ ప్రభుత్వానికి సంబంధించి పౌష్టికాహారం ఆహారానికి సంబంధించి చేయదలచుకుంటున్నామో అక్కడ ఈ పాలను వాడండి. వినియోగం పెరుగుతుంది. ధర కూడా పెరుగుతుంది. మీరు అటువైపు చూడడానికి సిద్ధంగా లేరు.

ఇప్పుడున్న పరిస్థితులలో పౌల్ట్రీ పరిశ్రమ అత్యంత దయనీయమైన పరిస్థితులలో ఉంది. ఒకవైపు నుంచి అది అంతా మా చలువ వల్ల పెరిగింది అని డిమాండ్స్‌లో చెప్పారు. మేము ప్రభుత్వం వైపు నుంచి ఎంతో చొరవ తీసుకున్నాము అంటున్నారు. గ్రామీణ ఆర్థిక విధానంలో కోళ్ల పరిశ్రమ ప్రముఖ పాత్ర వహిస్తున్నది. కోళ్ల పరిశ్రమ ద్వారా మన రాష్ట్ర పేద వర్గాలకు అదనంగా ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వం పౌల్ట్రీ కోసం ఏమి సహాయం చేసింది? ఇంతకు ముందు జిల్లాల్లో వ్యాక్సిన్ కోసం, కోడి మాంసము కొరకు సంబంధించి ఆఫీసు ఉండేది. వాటిని అన్నిటినీ ఎత్తివేశారు. 200 గొర్రెలకు టీకాలు ఇచ్చి, వైద్య సౌకర్యం ఇచ్చే దానిని ఎత్తివేశారు. వీటిని అన్నిటినీ తీసివేస్తూ మేము మాత్రమే అందరికంటే మంచి పరిపాలన అందిస్తున్నాము అంటే మాటలలో మంచి పరిపాలన తప్ప చేష్టలలో కాదు కదా? వీటిని అన్నిటిని తీసివేసిన తరువాత పౌల్ట్రీ పరిశ్రమకు ఏమి మేలు చేయబోతున్నారు? పౌల్ట్రీ పరిశ్రమకు జిల్లాల ద్వారా మీరు మేజ్ ఇచ్చేవారు. ఇన్‌గ్రేడియంట్స్ ఇచ్చేవారు. ఆ ఫెడరేషన్ రద్దు చేశారు. రోజు రోజుకు రద్దుల ప్రభుత్వంగా మిగిలిపోతున్నది. రద్దుల ప్రభుత్వం, బార్ల ప్రభుత్వంగా మిగిలిపోతున్నది. పౌల్ట్రీకి

సంబంధించి ఎగుమతి చేసే రేటుకు ఇవ్వమంటే ఇవ్వరు. కొన్ని ఇన్‌గ్రేడియట్స్ గోధుమలు ఇతరత్రా ఇవ్వడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? మేజ్ దిగుమతి చేసుకుంటే 20 శాతం టాక్స్ వేస్తున్నారు. టాక్స్ వేయకండి అంటే వేస్తున్నారు. కరవులో ఉన్న రైతులను ఆదుకోరు. ఒకవైపు సంక్షోభంలో కూరుకుపోయి వారంతా ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధ పడుతున్నారు. కోడి లిట్టర్ మీద 12 శాతం టాక్స్ వేస్తున్నారు. ఇంతకంటే ఘోరం ఇంకేముంది? ఇప్పుడున్న పరిస్థితులలో నాలుగు శాతం చికెన్‌కు టాక్స్ పెట్టారు. మెడిసిన్స్ 8 నుంచి 12 శాతం పై చిలుకు పెట్టారు. రేపు వాట్ వస్తుంది. కోడి పరిశ్రమకు కొంత చేయూతను ఇవ్వదలచుకుంటే మ్యాన్‌డేటరీగా మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. దీనిలో విద్యార్థులకు గుడ్డు పెట్టండి. దాని వల్ల వినియోగం పెరగడానికి వీలుంది. మధ్యాహ్న భోజనంలో పాలు, మజ్జిగ ఇస్తే దాని వల్ల వినియోగం పెరుగుతుంది. అటు ఉత్పత్తిదారులకు లాభం జరుగుతుంది. ఉత్పత్తి చేసే వాడికి కొద్దో, గొప్పో ప్రయోజనం జరుగుతుంది. మరొకటి కాదు.

(బెల్)

రు.300 కోట్లు పెట్టి పట్టు పరిశ్రమకు ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నాము అన్నారు. ఎప్పుడో 2001 లో సి ఎమ్ గారి సమీక్షలో వచ్చింది. పేపర్ ప్రకటన వచ్చింది. పట్టు పరిశ్రమలో పని చేస్తున్న ఉద్యోగులను తొలగించాలని వచ్చిన జీ.ఓను రద్దు చేయాలని వారు ధర్నా చేస్తున్నారు. 1718 మంది ఉద్యోగాలు పోగొట్టుకునే విధంగా ఉంది. వారి రోదన అరణ్య రోదనగా ఉంది. పట్టుపరిశ్రమ లాభసాటి పరిశ్రమ. డ్రౌట్‌లో ఇబ్బందులకు గురయ్యే రైతాంగానికి ఉపయోగపడే పరిశ్రమ. దానిని అభివృద్ధి చేయడానికి కంటింజెన్సీలో పని చేసే వారిని, సంవత్సరాల తరబడి పని చేస్తున్న వారిని ఊడబీకి బయటకు పంపిస్తే ఏమి గొప్పతనం? హైకోర్టుకి పోయినా, ట్రిబ్యునల్‌కి పోయినా తీసుకోమని చెబుతున్నారు. ఈ ప్రభుత్వానికి చలనం ఉన్నట్లు లేదు. కోర్టులో పెండింగ్ ఉన్నట్లు ఉంది. ఈ విషయాలను గమనించకుండా ఉండడం ఇంతకంటే బాధాకరమైనది మరొకటి లేదు. సెరికల్చర్‌కు సంబంధించి శాస్త్రీయమైన ఆలోచన కాగితాల మీద ఉంది తప్ప మరొకటి లేదు. కోటాను కోట్లు తినే అధికారులు మరో రకంగా మాయం చేస్తున్నారు. గ్రౌండ్ రియాలిటీని ఆధారం చేసుకుని శాస్త్రీయమైన దృక్పథంతో రెవ్యూ చేస్తే తప్ప ప్రయోజనం ఉండదని తెలియజేస్తున్నాను.

ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో సహకార రంగం పెద్ద దగాలాగా తయారయింది. డిసిసిలకు, పిఏసి లకు రాజకీయ చీడ పట్టింది. రాజకీయ చీడ వదలకపోతే ఏ రోజూ ఇది బాగు పడదు. అసలు అన్నీ చేసి అధ్యక్షుడు మాత్రం భద్రంగా ఉన్నాడు. మిగిలిన వారిని తీసి వేసి పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను పెట్టారు. తెగి తిన్నాడు అని పత్రికలలో వార్త వచ్చిన వారిని అందరినీ కొనసాగిస్తున్నారు. ఎందుకు? '' స్వాహా సహకార రంగాలు మళ్లీ పొడిగింపు '' అని పేపర్లలో వేశారు. తినగలిగిన వాడు ఎంత తినగలిగితే అంత గొప్ప అన్న బిరుదా? తప్పు చేసిన వారికి బిరుదు ఇచ్చినట్లా? ఇక్కడ ఈ పదవీ కాలం పొడిగించినందువల్ల నష్టం జరిగింది.

ఒక విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. బ్యాంకులకు సంబంధించి వసూళ్లు 116-సి అని ఒక సెక్షన్ అదనంగా పెట్టి నీవు వసూలు చేస్తే లాభాల్లో 30 శాతం ఖర్చు పెట్టుకోవచ్చు లేకపోతే అసలు దానిలో మొత్తం క్యాపిటల్‌లో 2 శాతం ఖర్చు పెట్టుకోమని చెబుతున్నారు. నిర్బంధ వసూళ్లు చేయవద్దు అని ఒక పక్క మనమే చెబుతున్నాము. ఇక్కడ మైకుల నుంచి, సభ నుంచి చెబుతున్నాము. కానీ అక్కడకు పోయి వాడి వేతనం కోసం నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. మా దగ్గర ఒక రైతు నుంచి ట్రాక్టర్ తీసుకు వచ్చి లోపల పడేశారు. వెంకరత్నం అనే మేనేజర్. మేము ఫోన్ చేస్తే మమ్ములను ఏమి చేయమంటారు సర్ సర్కారు చెప్పింది మేము చేస్తున్నాము అంటున్నారు. ఇవన్నీ ఆలోచించండి. వసూలు చేస్తేనే వారికి జీతాలు లేకపోతే కుదిస్తారట. ఎన్.టి. రామారావు గారు వీటిని ఎక్కువ చేస్తే వీరి పుణ్యమా అని ప్రపంచబ్యాంకు షరతులకు ఒప్పుకుని వాటి ఆధారం గా మండలానికి ఒకటి చేసి కుదించే ఆలోచనతో ఉన్నారు. అందుకని వీటి వల్ల నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో నేను అడుగుతున్నాను. ఈ బ్యాంకులు నష్ట పోవడానికి కారణం, బాధ్యులు మీరే. లక్షల రూపాయలు పెట్టి

బ్యాంకులకు బిల్డింగ్స్ కట్టారు. ఎవరు కట్టమన్నారు? అద్దెకు ఉంటే రైతు కట్టిన దానిలో సావు వంతు వడ్డీ కట్టినా సరిపోతుంది. ఎవరు కట్టమంటే కట్టారు? పెద్దలకు తెలియకుండానే కట్టారా?

మ.12.40

మీరు వసూలు చేస్తేనే పెయిడ్ సెక్రటరీస్‌కి వేతనం అనేది కాబట్టి దీనిని తక్షణమే డ్రాప్ చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే వాడు వసూలు చేయలేడు. పెద్దలకు వీలైనంత పెట్టారు. మీరు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తెచ్చి, ఇక్కడ అప్పు కడుతున్నారు. పెద్దలు మాత్రం అనుభవిస్తున్నారు. మనంవసూలు చేయడం లేదు కాబట్టి ఇక్కడ తగ్గించుకుంటే పోతుంది. దానికి సిద్ధపడరు. మనకొక రూలు వేరే వారికొక రూలు. ఇది బాగాలేదు.

పౌర సరఫరాల గురించి చెప్పాలంటే, అక్కడ డోర్ లాక్ ఉన్నవారికి కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. ఇక్కడే అనధికార తీర్మానం పెట్టి చర్చించాం కూడా. ఇప్పటి వరకూ దానికి దిక్కులేని పరిస్థితి. కొత్త రేషను కార్డులపై ఆంక్షలు పెట్టారు. మరి మినిస్టరు గారు మీటింగు పెడతామన్నారు. ఏమయిందో. కొత్తవాటికి సంబంధించి 17 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

ఏది ఏమయినప్పటికీ ఇప్పుడున్న పరిస్థితులలో ఈ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేదు. ఈ రోజు దివాళా తీస్తున్నవి అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్సు. వీటి మీద ఒక ప్లాను ఉందా? ఏమన్నా అంటే రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చూడాలంటున్నారు. మేము భద్రంగా ఉన్నామంటారు. మరి అంత గండి ఎట్లా పడింది? వాసవీ కోఆపరేటివ్ బ్యాంకు మునుగుతుందని చెప్పాం. పోయిన శాసన సభలోనూ, అంతకు ముందూ కూడా అనుకున్నాం. వీటికి ఏ రకమైన ఆలోచనైనా ఉందా అంటే లేదు. పెద్దలకు సంబంధించి ఆలోచన ఉండదు. పేదలకు సంబంధించి ఉంటుంది.

ప్రతి విషయానికీ సంబంధించి ప్రభుత్వ పరిశీలన ఆదుకోలేదు. మరి ఈ డిమాండ్సును ఆమోదించాలంటే, అనేక ఇబ్బందుల మీద మేము కొన్ని కట్ మోషన్సు ఇచ్చాం. ప్రభుత్వం నుంచి చలనం లేదు. ఇప్పటికైనా ఆలోచించి, కనీసం ఈ ఇబ్బందులను తొలగిస్తే ప్రజలకు మేలు అవుతుంది. డిమాండ్సు ఆమోదించడానికి వీలుంటుంది. కాని ప్రభుత్వం నుంచి మినిస్టర్ల నుంచి ఏ విధమైన కదలిక లేదు. అందువల్ల ఏ రకంగానూ ఈ డిమాండ్సును ఆమోదించడానికి సిద్ధంగా లేము. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అరుపులు, కేకలు పెట్టిన సోదరులకు ధన్యవాదాలు.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, వ్యవసాయం, సహకారం, సివిల్ సప్లయిస్, యానిమల్ హస్బండరీ, వ్యవసాయ అనుబంధ పద్దుల పైన, డిమాండ్సు పైన గత రెండు రోజుల నుంచి సుదీర్ఘమైన చర్చ ఈ సభలో జరుగుతోంది.

అధ్యక్షా, మన భారతదేశంలో వ్యవసాయ పరిశ్రమ అనేది అతి కీలకమైనది. భారత దేశ జనాభాలో 70 శాతం ప్రజానీకం ప్రత్యక్షం గానో, పరోక్షంగానో వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారు. 50 సంవత్సరాల క్రితం మన దేశ జనాభాకు ఆ రోజున్న వనరులు, ఆ రోజున్న వర్షపాతం, ఆ రోజున్న ఉత్పాదక శక్తి ని బట్టి, ఆ విధంగా వ్యవసాయరంగంపై ఆధారపడినా మనకు ఏ ఇబ్బంది లేదని సంప్రదాయ సిద్ధమైన వ్యవసాయ కుటుంబాలుగా మన దేశంలో ఏ మాత్రం కన్వెర్జెన్సీ లేకుండా డైవర్సిఫికేషన్

లేకుండా అందరూ వ్యవసాయంపై ఆధారపడి ఉంటున్నారు. క్రమక్రమంగా కాలక్రమేణా సంవత్సరాలు గడిచిన కొద్దీ 50 సంవత్సరాల తర్వాత ఈ రోజున మన జనాభా రెట్టింపు కావడం, భూమి విస్తీర్ణం, భూ కమతాలు అందుకు తగ్గట్టు పెరగకపోవడం, వర్షపాతం కూడా క్రమక్రమంగా తగ్గుముఖం పట్టడం, నీటి వినియోగం క్రమక్రమంగా పెరగడం వల్ల, కొంత సైంటిఫిక్ అప్రోచ్ వల్ల, శాస్త్రీయ పరిశోధన పరిజ్ఞానం వల్ల ఉత్పాదక శక్తి పెంచుకున్నప్పటికీ విస్తీర్ణం అనుకున్న దామాషాలో పెంచుకోలేకపోవడం వల్ల కొంత సప్లయి, డిమాండు సుమారుగా మనం సాధించగలిగిన పరిస్థితికి వచ్చినప్పటికీ తిరిగి ఈరోజు గ్రాఫికల్‌గా ఆలోచిస్తే భవిష్యత్తు చాలా అంధకారంగా ఆందోళనకరంగా మన ముందు కనిపిస్తోంది.

అధ్యక్షా, ప్రపంచంలో వ్యవసాయ రంగంపై ఆధారపడిన ప్రజానీకం క్రమక్రమంగా తగ్గుతూ ఉన్నారు. ప్రొడక్టివిటీని, లాభసాటిగా వ్యవసాయాన్ని విస్తృత పరచే దిశగా పోతున్నారు. ఉదాహరణకు, అమెరికాలో 2.5 శాతం మాత్రమే వ్యవసాయరంగం పైన ఆధారపడి ఉన్నారు. అంటే ఆ దేశ జనాభాలో రెండున్నర కోట్ల మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. మొత్తం యూరప్‌ని తీసుకుంటే 5 శాతం, అంటే అక్కడున్న జనాభాలో 5 కోట్ల మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. జపాన్‌లో 6 శాతం జనాభా ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. థాయిలాండ్‌లో 35 నుంచి 40 శాతం అనగా రెండు కోట్ల మంది ఆ విధంగా బ్రతుకుతున్నారు. చైనాలో 60 శాతం, అంటే జనాభాలో 72 కోట్ల మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.

భారతదేశం విషయానికి వస్తే 70 కోట్ల మంది, అనగా 70 శాతం మంది ప్రజానీకం వ్యవసాయరంగం మీద ఆధారపడి ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, 65 శాతం అనగా సుమారు 4 కోట్లమంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. నేను ఈ పర్సెంటేజ్ ఎందుకు చెబుతున్నానంటే, ఇంత పెద్ద సంఖ్యలో ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన చైనా, ఇండియాలలో వ్యవసాయ రంగం పైన ఆధారపడిన ప్రజానీకం దామాషా చూస్తే, ఈ రెండు దేశాలలోనే ప్రజానీకమే వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఇంత మౌలికమైన ప్రాధాన్యతకలిగిన వ్యవసాయ పరిశ్రమ విషయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంత వరకు మనది వ్యవసాయ రాష్ట్రం . ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఈవేళ హర్యానా, పంజాబ్ కోవలో చూస్తే ఆంధ్ర ప్రదేశ్ కూడా వ్యవసాయంలో చాలా ముందడుగులో ఉంది. ఆ విధంగా వ్యవసాయరంగం ప్రధానమైన పరిశ్రమ అయితే, దానిని ఏ విధంగా విస్తృత పరచాలని , లాభసాటిగా ముందుకు తీసుకు వెళ్లాలని ఈ సభలో సభ్యులు వారి అనుభవాలను, సూచనలను ప్రభుత్వానికి అందజేయాలి. నిర్మాణాత్మకమైన మౌలిక సూచనల ద్వారా ఈ పరిశ్రమను అభివృద్ధి దిశవైపు మళ్లించడానికి ఈ చర్చలో కొన్ని సూచనలు ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం .

సభ్యులు నర్సింహయ్య గారు మాట్లాడారు. క్రిటిసిజం చాలా సులభం . విమర్శించడం చాలా సులువు. కాదని తప్పు పట్టడం లేదు. కానీ విమర్శ, ప్రతి విమర్శే కాకుండా సూచనలు చేయడం కూడా అవసరం . విమర్శించినా ఏ విధంగా చేయాలో సూచన కూడా చేయాలి. విమర్శ చేసి నాపని అయిపోయింది అనే పద్ధతిలో చర్చ జరగడం సభా సాంప్రదాయంగా ఉండదని నా అభిప్రాయం . ఇంత పెద్ద పరిశ్రమను అనుకున్న రీతిలో ప్రభుత్వం ఆదుకోలేక పోయిందనే ఆవేదన వ్యక్తం చేశారు. మనం కూడా వ్యక్తం చేస్తున్నాము. ఇంత పెద్ద సంఖ్యలో పనిచేసే వారందరి డిపెండెన్సీ మోయగలిగే నాన్ డిపెండబుల్ సర్వీసు సెక్టారులో గాని, ఇండస్ట్రియల్ సెక్టారులో ఉన్న ప్రజానీకం చాలా తక్కువ కనుక వాళ్ల ద్వారా వచ్చే సేవింగ్స్, టాక్సుల ద్వారా వచ్చే సేవింగ్స్, పరోక్షంగా పన్నుల రూపంలో వచ్చే సేవింగ్స్‌నీ బడ్జెటులో ముసాయిదాగా పెట్టుకోవడం జరుగుతుంది. అందులో వివిధ శాఖలకు ఆ విధంగా ఒక మొత్తంగా కేటాయించుకునే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ముందుకు పోతున్నాము. అందులో వ్యవసాయ రంగానికి శాస్త్రీయ పరిజ్ఞానం అవగాహన మేరకు ఇంటర్వెన్షన్ , రైతులకు చక్కటి వసతులు కల్పించే విధంగా కొన్ని ప్రధానమైన అనుబంధమైన శాఖలకు కొంత డబ్బు కేటాయించుకుంటూ దానిని అమలు చేసుకునే దిశవైపు ప్రభుత్వం వీలున్నమేరకు పోతున్న విషయం గమనించాలి. ఇది ఒక రాష్ట్రంగా నిర్ణయం తీసుకుంటే జరిగేది కాదు. ఇది ఉమ్మడి జాబితాలో ఉంది. వరిగానీ,

పొగాకు గానీ, ప్రత్తి, మిర్చి, షుగర్ కేన్ వంటి అనేక రకాలైన వాణిజ్య పంటలన్నింటినీ నియంత్రించుకో గలిగే పరిస్థితి, ధరలను నియంత్రించుకో గలిగే పరిస్థితికి సంబంధించి సూచనలు చేసే పరిస్థితి, రసాయనిక ఎరువులు గాని, క్రిమి సంహారక మందులు గానీ వీటన్నింటి ధరలనూ స్థిరీకరించే పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని సభ ద్వారా గమనించుకోవాల్సిన అవసరం ఉంది.
మ 12 . 50

మన పరిధిలో, మన జూరిస్‌డిక్షన్లో, మన లిమిటేషన్లో , రాష్ట్రపరిధిలో ఏ మేరకు మనం ఒక సైంటిఫిక్ అప్రోచ్ ద్వారా శాస్త్రీయ పరిశోధన, పరిజ్ఞానం ద్వారా పరిశ్రమను, ప్రొడక్టవిటీని లాభసాటిగా, గిట్టుబాటుధకు రైతు లాభపడే దిశగా మనం పోవాలనే ఆలోచనతో సూచనలు చేసుకుంటే బాగుంటుందనీ, దానికి సంబంధించిన కొన్ని సూచనలు చెప్పాలని నేను ప్రయత్నిస్తున్నాను . మారుతున్న పరిస్థితులను మనం ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవలసిన అవసరం ఉంది . ప్రభుత్వం అంటే కేవలం ప్రైసెస్ మేనేజ్‌మెంట్ కాకుండా, ప్రివెన్షన్ ఈజ్ బెట్టర్ ద్యాన్ క్యూర్ అనే విధానంలో ప్రైసెస్ నిరోధించగలిగే యాంటిసిపేటరీ ఫోర్స్‌బుల్ మెథడ్స్ అండ్ మెకానిజం ద్వారా దీనిని తీసుకోవాలి . ఉదాహరణకు చక్కెర మనకు దొరికేది కాదు . దానికి నియంత్రణ పెట్టి ఫైయిర్‌ప్రైస్ షాపుల ద్వారా అందుబాటులో ఉంచకుంటూ, వ్యవసాయంలో మనం ఉత్పత్తి స్థాయి నుండి సర్‌ప్లస్‌కు వచ్చాము . ఎప్పుడు డిమాండ్ సప్లయి వేరియేషన్ దృష్టిలో పెట్టుకుని ప్రొడక్షన్ పెంచాము . సర్‌ప్లస్ వచ్చినపుడు డైవర్సిఫికేషన్ కావాలి . అలా కాకపోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది . ఆ విధంగా కాకుండా , రైతు ఒక విధానానికి అలావాటు పడి లాభనష్టాలు బేరీజు వేసుకునే పరిజ్ఞానం లేకుండా ఒకేవిధంగా ముందుకు పోతాడు .. ఇందుకు గౌరవ మంత్రిగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నాను . ప్రపంచం అంతా చూస్తున్నాము . ఒక వైపు ఆయిల్ ప్రొడ్యూస్ చేసే దేశాలు ఇరాన్, ఇరాక్‌లలో యుద్ధం వలన భయంకరమైన పరిస్థితి ఉంది . భవిష్యత్తులో ఎప్పుడు ఎవరిపైన ఆధారపడితే ఏ ప్రమాదం వస్తుందో తెలుసుకోలేని పరిస్థితి ఉంది కనుక మనకు ఉన్న ఆయిల్ డిపెండెన్సీ నుండి దానికి ప్రత్యామ్నాయ ఆలోచన మనం చేసుకోవాలి . నాన్ పొల్యూటెడ్ గ్యాసోహోల్ గ్యాసోలినా మనకు ఆగ్రో ప్రోడక్టు ద్వారా ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది . సమృద్ధిగా ఆయిల్ ఉత్పత్తి చేసుకునే దేశాలు పొల్యూషన్ ఎవాయిడ్ చేయడానికి నాన్ పొల్యూటెడ్ ఆగ్రో గ్యాసోలిన్ గ్యాస్, అమెరికా లాంటి దేశాలు , ఇజ్రాయల్, క్యూబాలాంటి షుగర్ పెద్దమొత్తాలు ఉత్పత్తిచేసే దేశాలు, డిమాండ్ పడిపోయినందున వేరే డైవర్సిఫికేషన్ చేస్తున్నారు . ఆ విధంగా ఉత్పత్తిచేసి రైతులను ఆదుకుంటున్నారు . మన రాష్ట్రంలో షుగర్‌కేన్ ఇండస్ట్రీని ఆదుకునే పరిస్థితిలో లేము . ఉత్పత్తిధరకంటే అమ్మేధర తక్కువగా ఉంది . ఈ ఇండస్ట్రీ సర్వైవ్ అయ్యే పరిస్థితి లేదు . ఎంతో కష్టపడి ఆరుగాలం పండించిన రైతుకు గిట్టుబాటు ధర రాకపోవడం ఆందోళన కలిగించే విషయం . అలాంటి పరిస్థితిలో డైవర్సిఫికేషన్ కావాలి . గ్యాసోహోల్ గ్యాస్‌లీనా లాంటి అనుబంధ పరిశ్రమల వైపు మనం కాన్‌సన్‌ట్రేట్ చేయాలి . దీనికి ప్రభుత్వ ప్రమేయం అవసరం . కాబట్టి సైంటిఫిక్‌గా ఆలోచించి ఇంకొక సలహా ఇవ్వదలచుకున్నాను . గతంలో షుగర్ మినిస్టరుగా పనిచేసే అవకాశం నాకు వచ్చినపుడు కొన్ని విషయాలు అధ్యయనం చేయడం జరిగింది . గ్యాసోహోల్ గ్యాస్‌లీనా తయారుచేయడానికి షుగర్‌కేన్ అవసరం లేదు . తెలంగాణా, రాయలసీమ వంటి తక్కువ నీటి వనరులు ఉన్న ప్రాంతంలో జొన్న, పచ్చజొన్న పంట వేసుకునే అలవాటు ఉంది . వాటి గడలు క్రషింగ్ చేస్తే 8 . 5 శాతం రికవరీ అందులో ఉంది . మొలాసిస్ షుగర్ కంటెంట్స్ అందులో 8 . 5 శాతం ఉన్నందున సంవత్సరానికి రెండు మూడు పంటలు వేసుకుని ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది . నాణ్యమైన షుగర్ ఉత్పత్తి చేయలేము గానీ ఉత్పత్తి చేయగలము . గ్యాసోహోల్ గ్యాస్‌లీనా మొలాసిస్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది . ఆ విధంగా ఈ పరిశ్రమ వైపు దృష్టి సారించి వందలాది హెక్టార్లలో అదనంగా పంట వేసుకునే అవకాశం ఉంది . దీనివలన ఎకనామిక్ యాక్టివిటీ ఏర్పడుతుంది కాబట్టి దీనిని పరిశీలించాలని ప్రధానంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . దీనిపై అవసరం అయితే అధ్యయనం చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఇదే కాకుండా రైతు ఏ సందర్భంలో నష్ట పోతున్నాడు అనే విషయాన్ని కూడా అధ్యయనం చేయాలి . రైతు కష్టపడి పండించిన పంట మార్కెట్‌కు చేరుకునే రోజు ఉన్న ధర పూర్తిగా కనిష్టస్థాయిలో పడిపోయి ఉంటుంది . 1, 2 మాసాల తరువాత మధ్యవర్తులు, దళారుల దీనిని స్టోర్ చేసుకుని అదేరేటుకు రైతులు కొనాలన్నా, కన్‌జ్యూమర్ కొనాలన్నా విపరీతమయిన తేడా

ఉంది . ఏ వస్తువు తీసుకున్నా ఇలాంటి పరిస్థితి ఉంది కాబట్టి కన్వరటైజేషన్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను ప్రోత్సహించాలి . రా మెటీరియల్ నేరుగా వాడుకునే పరిస్థితి లేదు . దానికి ప్రాసెసింగ్ ఖచ్చితంగా అవసరం ఉన్న పరిస్థితిలో ఆగ్రో బేస్డ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించాలి . చిల్లీ, టొమాటో, మ్యాంగో, గ్రేప్స్ వంటి ఎక్కువ కాలం నిల్వ చేసుకోడానికి వీలులేని పంటలను పండించగలిగే శక్తి మన రైతాంగానికి ఉంది . సీజనల్‌గా పండించిన పంట వెంటనే మార్కెట్‌లోకి రైతు తెచ్చినపుడు కనీసం గిట్టుబాటు ధర కూడా రాకుండా రైతు నష్టపోతున్నాడు . దీనిని శాస్త్రీయంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందలేకపోతున్నారు కాబట్టి ఈ విధానం అవసరం . ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశానికి వెళ్లినా కూడా యునైటెడ్ నేషన్స్ గానీ ఇటువంటి యూనిట్స్ ద్వారా అన్ని కాలాల లోనూ ఫ్రెష్‌గా అందుబాటులోకి ఇవ్వగలుగుతున్నారు . ఆ విధంగా ధరలను స్థిరీకరించగలుగుతున్నారు . దీనివలన రైతుకు స్థిరమైన ధర ఇవ్వగలుగుతాము కనుక ఎక్కువకాలం నిల్వ చేసుకోలేని వాటికి అవకాశం ఉన్నవాటికి ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు పెట్టాలి . దీనివలన గ్యారంటీ ప్రైస్ రైతుకు వచ్చే అవకాశం ఉంది . పంజాబుకు ఒక హౌస్‌కమిటీతో వెళ్లినపుడు కొన్ని క్షేత్రాలకు వెళ్లాను . అక్కడి రైతును అడిగితే, టొమాటో ధర ఏ విధంగా ఇస్తున్నారు అంటే ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఉంది దానికి ముందే ఇన్ని హెక్టారులలో పంట వేయాలని ఎగ్రిమెంట్ చేసుకుని దానికి రుణం పొంది, ముందే ధరకు సంబంధించి ఎగ్రిమెంట్‌లో ఎంటర్ కావడం వలన ఎస్యూర్డ్ ప్రైస్ వస్తుంది కనుక దానిపై అంచనా, ప్రణాళిక వేసుకుని ముందుకు పోతామని చెప్పారు . మిర్చి ప్రాసెసింగ్ యూనిట్స్ చూచాము . కాబట్టి వీటి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి కేంద్రీకరించాలని కొరుతున్నాను . దీనివలన ఎంప్లాయిమెంట్, ఎకనామిక్ యాక్టివిటీ, రైతులకు గిట్టుబాటు ధర, రాష్ట్రానికి ప్రత్యక్ష, పరోక్ష ఆదాయం వస్తుంది . ఐటి, ఆటోమొబైల్ ఇండస్ట్రీలు , బయో టెక్నాలజీ కంటే ఎక్కువగా వీటిని అనుసంధానం చేసి , ప్రమోట్ చేస్తూ, ఇందుకు కావలసిన ట్రైనింగ్, అప్‌గ్రేడేషన్ ఇచ్చి వీటిని ప్రమోట్ చేసుకుంటే, రైతులకు అనేక రాయితీలు వచ్చి చాలా ఉపయోగపడుతుంది అని, ఈ దిశగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ప్రభుత్వం కూడా ఈ దిశగానే ఆలోచిస్తుందని అభిప్రాయపడుతున్నాను .

మ.1.00

అంతేకాకుండా ఈవాళ మనకు వాటర్ ప్రాబ్లమ్ వుంది. వాటర్ మేనేజ్‌మెంట్‌ను కూడా మనం ప్రోత్సహించాలి. స్ప్రింక్లర్లను కాని, డ్రిప్ ఇరిగేషన్‌ను కాని ప్రోత్సహించి, తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తిని, ఉత్పాదకతను సాధించే అవకాశం కూడా కల్పించవలసిన అవసరం వుంది. చైనాలో బయోటెక్నాలజీ ద్వారా ఎకరానికి 60 నుంచి 70-80 బస్తాల దిగుబడి తెచ్చుకునే పరిస్థితికి వారు రావడం జరిగింది. మనం 20 నుంచి 35-40 బస్తాల వరకూ చేరుకున్నాము. భవిష్యత్తులో ఇదే మోతాదులో ప్రొడకన్ వున్నట్లయితే, ప్రొడక్షన్ కాస్ట్ ఎక్కువై, ప్రొడక్టివిటీ తగ్గి, ఇంటర్నేషనల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితిని కోల్పోయే అవకాశం వుందని ఈ సందర్భంగా నేను అభిప్రాయపడుతున్నాను.

ఈవాళ మనం ఐ.టి.ని ఒక టూల్‌గా వాడుకుంటున్నాము. చాలా మంది విమర్శించారు, కంప్యూటర్ నాగలి దున్నుతుందా అన్నారు. ఐ.టి. రైతుకు ఏ విధంగా ఉపయోగపడుతుందని విమర్శలు కూడా వచ్చాయి. ఆ విమర్శలకు ఐ.టి. ద్వారా జవాబు చెప్పే అవకాశం మనకు వుంది. రాష్ట్రంలో జిల్లాలవారీగా, ప్రాంతాల వారీగా మనకు వుండే భూ విస్తీర్ణం ఏదైతే వుందో, జాగ్రఫికల్ సర్వే సెటిలైట్ మ్యాప్స్ ఏవైతే వున్నాయో, గ్రౌండ్ వాటర్ టేబుల్ ఏదైతే వుందో, వాటి వివరాలను, ఏ సీజన్‌లో, ఏ జోన్‌లో, ఏ పంట ఎక్కువగా వచ్చే అవకాశం వుందో వాటి వివరాలను కంప్యూటరీకరించి, సాయిల్ టెస్ట్‌ను దానికి అనుగుణంగా క్రోడీకరించి, ఆ ప్రత్యేక జోన్‌లో ఫలానా సీజన్‌లో, ఫలానా కండిషన్స్‌లో, ఫలానా సాయిల్ కండిషన్స్‌లో ఆ రోజుకు వున్న మార్కెట్ సప్లయ్, డిమాండ్ వేరియేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని, ఆ ఇన్‌ఫర్మేషన్‌ను రైతులకు మండలాల ద్వారా గ్రామాలకు ఒక నెట్‌వర్క్‌ను

ఇంప్రూవ్ చేయాలనుకుంటున్నాము కనుక రైతు ఎక్కడికో వెళ్లి తెలుసుకునే అవకాశం కల్పించడం కాకుండా, ఎవరో పెద్దమనుషులను అడిగి తెలుసుకునే పద్ధతిలో కాకుండా, పాత, పురాతన విధానాలకు స్వస్తి పలికే రోజులు వచ్చాయి కాబట్టి, దాని మీద దృష్టి కేంద్రీకరించాలి.

ఒకసారి జోనల్ సిస్టమ్‌ను చేసి, ఏ సర్వే నెంబరులో, ఏ జోన్‌లో, ఏ సాయిల్ ఏ కండిషన్స్‌లో వుందో చూసి, దానికి ఏ పంట సూట్ అవుతుంది, అక్కడ వుండే వాటర్ టేబుల్ ఏ విధంగా వుంది, సోర్స్ ఆఫ్ ఇరిగేషన్ ఏ విధంగా వుంది, అక్కడ ఇరిగేషన్ సాధ్యమా, అసాధ్యమా అనే విషయాలను క్రోడీకరించి, హార్టీ కల్చర్ సైడ్ అడ్వైజ్ చేయాలా, వెట్ ల్యాండ్ ఇరిగేషన్ అడ్వైజ్ చేయాలా, ఐ.డి.క్రాప్ కోసం అడ్వైజ్ చేయాలా అని నియంత్రించగలిగే పరిస్థితులలో సరియైన డైరక్షన్ ఇచ్చే పద్ధతులలో మన డిపార్ట్‌మెంట్ పనిచేసే అవకాశం వుండాలి.

ఆ విధంగా డైరక్షన్ ఇచ్చి, ఆ డైరక్షన్ ప్రకారం రైతు ముందుకు పోతున్నపుడు అతను పండించే పంటకు కూడా సరియైన మార్కెట్‌ను అన్వేషించి, సరియైన మార్గదర్శక సూత్రాలను కాని, స్టోరేజ్ కెపాసిటీ కాని, కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీస్ కాని లేక మార్ట్‌గేజ్ ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందించే విధంగా మంచి డిమాండ్ వచ్చి, తద్వారా మంచి ధర వచ్చినపుడు అమ్ముకుని, ఆ రైతుకు లాభం చేయగలిగే విధంగా ప్రభుత్వం యొక్క ఇంటర్‌వెన్షన్ వుంటే బాగుంటుంది. అయితే ఏ రైతు కూడా ఎకరానికి ఇంత చొప్పున ఇవ్వమని కోరుకోవడం లేదు. తాను పండించే పంటకు ఉత్పాదకశక్తి పెరగాలి, తాను వాడుకునే వస్తువుల ధరలు వీలైనంతవరకూ తగ్గాలి, తాను పండించే పంటకు సరియైన గిట్టుబాటు ధర వుండాలనే ఆలోచనా పద్ధతులలో రైతు వున్నాడు.

అయితే రైతు ఏ పంట వేయాలని ఆందోళన చెందే పరిస్థితి ఈ రోజు వుంది. సోదరులు ఇందాక చెప్పినట్లుగా, ఒక రైతు ఒక సీజన్‌లో ఒక పంట పండించి తనకు ఇంత డబ్బు వచ్చిందని చెబితే ఆ చుట్టుప్రక్కల వారంతా అదే పంటను వేయడం, ఆ తరువాత మార్కెట్ ఏ విధంగా, ఎక్కడకు చేయాలో తెలియని పరిస్థితి వుంది. తద్వారా నష్టపోవడం జరుగుతోంది. మ్యాంగో ఆ విధంగానే వుంది, గ్రేప్స్ కూడా అట్లాగే వుంది. ఎందుకంటే, కొద్దో గొప్పో వేసుకుని ఎకరానికి 30000, 50000 వచ్చాయని చెప్పగానే వందల ఎకరాలలో ఆ గార్డెన్స్ వేసుకుని పంట వచ్చిన తరువాత ఎక్కడకు మార్కెటింగ్ చేయాలో తెలియని పరిస్థితులలో రైతులు వున్నారు. రైతును పట్టి పీడిస్తున్న సమస్యలేమైనా వున్నాయా అని అనుకున్నపుడు, అది కేవలం మార్కెటింగ్ మాత్రమేనని, అదే బాధాకరమైన విషయమని గమనించవలసిన అవసరం వుంది.

దీనికి కావలసిన శాస్త్రీయమైన విధానాలు, పద్ధతులు ఏమిటి, మన ప్రొడక్షన్ ఎంత, మన రైతులు ఏ విధంగా పంట పండస్తున్నారు, ఏ సీజన్‌లో ఏ పంట పండిస్తున్నారు, దానిని మార్కెట్ చేయడానికి మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ ఏ విధంగా వుండాలి అనేవి ఆలోచించాలి. మార్కెటింగ్ అంటే ప్రభుత్వమే కొనాలని అనడం లేదు. ప్రభుత్వం కేవలం ఒక ఇంటర్‌మీడియట్‌గా, సీజనల్‌గా సిట్యుయేషన్‌ను బట్టి, మన గవర్నమెంట్ ఏజన్సీస్, డిపార్ట్‌మెంట్స్ యాక్ట్ చేస్తే, కొంత వరకూ రైతుకు లాభం కలగడానికి అవకాశం వుంది. మనం 2, 3 సంవత్సరాలుగా చూస్తున్నాము. గత 2, 3 సంవత్సరాల క్రితం మనం అనుకున్నదానికంటే ఎక్కువ ఉత్పత్తి రావడం, వాటిని మార్కెట్‌లో ఎవరూ కొనుగోలు చేసే అవకాశం లేనపుడు ప్రభుత్వం సరిగా ఇంటర్‌వీన్ అయి, ప్రభుత్వం మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌ను నిర్దేశించి, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఖచ్చితంగా ఇవ్వాలనే ఆంక్షను పెట్టి, దానిని స్వయంగా ముఖ్యమంత్రిగారే మానిటర్ చేసి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫార్మర్స్‌తో, ట్రేడర్స్‌తో మాట్లాడి, అవసరమైతే జిల్లా కలెక్టర్లను మార్కెట్ యార్డ్‌లలో కూర్చోపెట్టి ఆ రోజు క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేసిన పరిస్థితి వుంది.

అయితే అటువంటి క్రైసిస్ మేనేజ్‌మెంట్ అప్పుడప్పుడు అవసరమైనప్పటికీ కూడా యంటిసిపేటరీ క్రైసిస్ రాకుండా వుండడానికి వీలైతే ప్రివెంటివ్ మేనేజ్‌మెంట్‌ను ఎడాప్ట్ చేసుకోవాలి. అందుకు అవసరమైన మెకనైజేషన్‌ను కూడా మనం ఇంప్రూవ్

చేసుకోవడానికి గవర్నమెంట్ ఆ దిశగా పోవలసిన అవసరం వుంది. అధ్యక్షా, ఇది ప్రత్యక్షంగా రైతుకు సంబంధించిన పంట విధానానికి సంబంధించిన అంశమైతే, దీనికి అనుబంధంగా ఏ రైతూ ఆర్థికంగా పరిపుష్టిగా లేడు. 50 సంవత్సరాల నుంచీ కాని లేక 100 సంవత్సరాల నుంచీ కాని ప్రత్యక్షంగా వ్యవసాయం పైననే ఆధారపడిన ఏ రైతూ ఆర్థికంగా పరిపుష్టిగా లేడు. కొందరు రైతులు పరిపుష్టిగా వున్నారు అనుకుంటే, వారిని స్టాటిస్టికల్‌గా సర్వే చేసినట్లయితే, అటువంటి వారు అగ్రికల్చర్ బేస్‌గా పరిపుష్టిగా లేడు. దానికి అనుబంధమైన వ్యాపారం ద్వారా పరిపుష్టిగా కనిపిస్తున్నారు కాని ఎక్కడా ఎవరూ కేవలం అగ్రికల్చర్ మీదనే ప్రాఫిటబుల్‌గా లేరు.

అంతే కాకుండా ఈనాళ భూకమతాల విషయంలో కూడా ల్యాండ్ సీలింగ్ పెట్టి ప్రతి మనిషికీ ఒక ఎకరమో, 20 కుంటలో భూమిని ఇచ్చి దాని పైన వ్యవసాయం చేసుకుని బ్రతకమని చెబుతున్నాము. అది చాలా అశాస్త్రీయంగా వుంది. ఈనాళ వున్న పరిస్థితులలో ఒక కుటుంబంలో భార్య, భర్త, ఇద్దరు పిల్లలు – మొత్తం నలుగురు మనుషులు వున్నారనుకుంటే, వారికి నెలకు రు.2000 కాని, 3000 కాని ఆదాయం వుంటే తప్ప వారు బ్రతకలేరు. మినిమమ్ వేజెస్ ప్రకారం చూస్తే నెలకు రు.3000 చొప్పున సంవత్సరానికి రు.36000 కావాలి. ఒక ఎకరంలో ఏ పంట వేస్తే రు.36000 ఆదాయం వస్తుందో ఆలోచించవలసిన అవసరం వుంది. ఆదాయం రానటువంటి, నష్టదాయకమైనటువంటి ఒక ఎకరం భూమి అంటగట్టి అందులో బ్రతుకు లేకపోతే చావు అనడం సరియైంది కాదు.

ప్రపంచవ్యాప్తంగా వున్న వాస్తవ సత్యాలను చూస్తే, 2 1/2 శాతం జనాభా అయిన వారు మిగిలిన 20 కోట్ల మంది జనాభాకు తిండి పెట్టగలుగుతున్నారు, సర్‌ప్లస్‌గా సప్లయ్ చేయగలుగుతున్నారు. ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు ఉద్యోగాలనిచ్చి, జీతాలనిచ్చి, పోషించగలుగుతున్నారంటే, ఎక్కడైనా శ్రమకు తగిన ఫలితం వుండే విధంగా వుండాలి. వయబిలిటీ వుండే విధంగా చర్యలు వుండాలి. ఈనాడు ఇన్ని ఎక్కువ బోర్ బావులు రావడానికి కారణం చిన్నచిన్న భూ కమతాలు వుండడమే. లేకపోతే 22, 23 లక్షల బోర్ బావులను వేసుకోవలసిన అవసరం లేదు. ఎకరమో, రెండెకరాలో భూమి వున్నపుడు, కమతాలు చిన్నవై, ప్రతి ఒక్కరూ బావి త్రవ్వుకోవాలి, బోర్ వేసుకోవాలనే ఆలోచన రావడంవల్ల గ్రౌండ్ వాటర్‌ను ఒకేసారి ట్యాప్ చేయడం, ఆ రకంగా వాటర్ క్రైసిస్ రావడం జరిగింది. ఒకప్పుడు యాతాలు వేసుకుని నీటిని చేదుకుని వ్యవసాయం చేసుకున్న ఈ రాష్ట్రంలో ఈనాడు 450, 500 ఫీట్ లోపల బోర్స్ వేసుకుని, కరెంట్ బిల్ కట్టలేక ఇబ్బంది పడుతూ, పంట పండించుకోలేక ఈ పరిస్థితికి ఎందుకు వచ్చామా అని బాధపడుతున్న పరిస్థితులు వున్నాయి. పండించే విస్తీర్ణం అంతకంటే ఎక్కువగా లేదు. భూకమతాలు చిన్నవి కావడం, డిపెండెంట్స్ ఎక్కువగా కంటిన్యువస్‌గా పెరుగుతూ పోవడం, దానికి తగినట్లుగా భూవిస్తీర్ణం పెరగకపోవడం, కన్వర్జన్సీ రాకపోవడం, డైవర్సిఫికేషన్ సాధ్యం కాకపోవడం వల్ల ఈనాడు ఈ ఇండస్ట్రీకి ఎకనామికల్ వయబిలిటీ లేకుండా ఆర్థిక సంక్షోభంలో రైతులు కూరుకుపోయే దిశగా మనం పోతున్నాము. అందుకనే దయచేసి ఆగ్రో ప్రాడక్ట్స్‌కు సంబంధించిన ప్రాసెస్ ఇండస్ట్రీస్‌కు ప్రాముఖ్యత ఇవ్వండి, అందులో కొంతమందైనా డైవర్సిఫై అవుతారు.

మ.1.10

అదే విధంగా ఏదయితే ప్రపంచంలో డిమాండ్ ఉందో అది సాధ్యం అవుతుందో దానిని అమలుచేసుకోవడం కోసం, ఆచరణలో తీసుకురావడం కోసం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆ దిశలో పోతూ, ఉదాహరణకి గ్యాస్ వెల్ అటువంటి పరిశ్రమలు స్థాపించడానికి ప్రయత్నం చేయాలని అంటున్నాము. దానికి భవిష్యత్తులో డిమాండ్ ఉంటుందని తెలుపుతున్నాను. అది ప్రపంచంలో ఏ దేశానికి సాధ్యం కాదని గుర్తు చేస్తున్నాను. మనకు భగవంతుడు ఇచ్చిన వరం అది ఏమంటే, పూర్తిగా సీజనల్ కండీషన్స్ ఈ దేశంలో ఉన్నాయి. తప్పకుండా ఏదో ఒక రోజు మన రోజు అవుతుంది. నాకా విశ్వాసం ఉంది. సాంకేతికంగా, శాస్త్రీయంగా ఎంత అభివృద్ధి చెందినా ప్రతి మనిషికి జీవించడానికి ఆహారం అవసరం. కాబట్టి ఏదో ఒక రోజున ప్రపంచ డిమాండ్‌ను మనం వ్యవసాయ రంగం ద్వారా సాధించి ఆ డిమాండ్‌ను ఖచ్చితంగా అందించడానికి వీలయిన శక్తిసామర్థ్యాలు మన

దేశంలో ఉన్నాయి. కాబట్టి వ్యవసాయ రంగాన్ని చిన్నగా ఆలోచించవలసిన అవసరం లేకుండా దీనిని ఇంకా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి కొన్ని సూచనలు చేయదలచాను. ఎవరికీ సంబంధం లేని ఆర్గనైజేషన్ అయింది. ఎవరికీ సంబంధంలేని ఆర్గనైజేషన్‌లాగా కన్‌సల్‌టెన్సీ లేకపోవడం, సరయిన మోటివేషన్ లేకపోవడం, సరయిన విధానం లేకపోవడంవల్ల ఆ సంస్థ క్రమంగా నిర్వీర్యమయ్యే పరిస్థితి వస్తోంది. ఏ రైతుకూ ఈ రోజు ఒక్క రూపాయి కూడా లోన్ ఇవ్వని విధంగా పరిస్థితులు తయారయ్యాయి. రెవెల్యూషన్‌గా ఆలోచించి అవేర్‌నెస్‌ని బిల్డప్ చేయాలి. వారి సంక్షేమం కోసం వారి సౌలభ్యం కోసం నిర్మించిన సంస్థల అభిప్రాయాన్ని తిరిగి నిర్మాణం చేసిన రోజున ఏ ఆలోచన ఉందో, దానిని తిరిగి పునరావృత్తం చేసే ప్రయత్నం జరపాలి. పొలిటికల్ ఇంటర్‌వెన్షన్ తగ్గించాలి. సోషల్ అవేర్‌నెస్‌ని ఎక్కువగా ప్రోత్సహించడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గంలో ముల్కనూరు కోఆపరేటివ్ సొసైటి ఒకటి ఉంది. అది సెల్ఫ్ రియలైజ్‌గా ఇండిపెండెంట్‌గా నడుస్తోంది. అది 20 గ్రామాల రైతులందరికి సహాయ సౌకర్యాలను అందించేది. ఎవరి మీద ఆధారపడడం లేదు. ఆ బ్యాంక్ ప్రభుత్వం మీద ఆధారపడడం లేదు.

ఆ విధంగా మనకున్న ప్యాక్స్ అన్నీ సెల్ఫ్ రిలయన్స్‌గా వాటన్నింటిని మనం ప్రోత్సహించి మేము ఉన్నాము, చేస్తామన్న నమ్మకాన్ని ఎక్కువ ఇవ్వడం వల్ల వారికి ఎప్పుడయినా నష్టం, కష్ట ం కలిగితే ప్రభుత్వం ఆదుకుంటుందనే ఆలోచనాభావం ఉండడంవల్ల దీనిని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. ఈ ఫోర్ టైర్ సిస్టం తీసివేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీని మీద హౌజ్ కమిటి వేసి ఆలోచించి, పరిశీలించే విషయం ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. వీలయినంతవరకూ నాబార్డ్ ద్వారా వచ్చే రుణం ఒక బెనిఫిషరీకి చేరే వరకూ ఫోర్ టైర్ సిస్టం కాకుండా టూ టైర్ సిస్టం ద్వారా తక్కువ వడ్డీకి సరయిన విధానానికి రైతుకు రుణాలిచ్చే విధానాన్ని తప్పకుండా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. రుణ పరపతి లేకుంటే ఆదాయం రాదు. కాబట్టి దీనికి ఈక్వల్ ఇంపార్టెన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. సివిల్ సప్లయిస్ ద్వారా మార్కెట్‌లో రోజూ ఈ ఇంటర్‌వెన్షన్ జరుగుతూ ఉంది. క్రైసెస్ మ్యానేజ్‌మెంట్ ఎప్పటికప్పుడు ఉంది. మనం రైతులను ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికి ఇంకా ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వవలసిన అవసరం ఉంది.

మార్కెట్ యార్డ్స్ రైతులపాలిట ఈనాడు లైబ్రరీలుగా మారాలి. మార్కెట్ యార్డులు వారికి అన్ని విధాలా సహకారాన్ని అందించి వారికి కల్పధేనువులుగా చేయడానికిగాను వాటిని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ప్రభుత్వ ఆదేశాలు కూడా నామ మాత్రంగా ఉన్న మార్కెట్ యార్డ్‌లను చాలా వరకూ ఇంప్రూవ్ చేస్తున్న విషయం అందరికి తెలుసు. ఇప్పటికే 294 మార్కెట్ కమిటీలను ఈ రాష్ట్రంలో ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. 863 మార్కెట్ యార్డ్‌లను ఐడెంటిఫై చేసి 38 క్యాటిల్ మార్కెట్లను, 14 ట్రైబల్ మార్కెట్లను, 8 ఫిషర్‌మెన్ మార్కెట్లను ఈ విధంగా ఈ రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గానికి ఒకటికానీ, రెండు కానీ అక్కడున్న పరిస్థితులనుబట్టి ఈ మార్కెటింగ్ వ్యవస్థను ఇప్పటికి ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. దాని మీద వీలయినంతవరకూ ఆ యాంగిల్‌లో అంత డబ్బులుఖర్చు పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి సాయిల్ టెస్టింగ్ సెంటర్స్‌ని కూడా అక్కడ ఏర్పాటు చేసి సమాచారాన్ని స్టోర్ చేసి ఆన్‌లైన్ సిస్టంలో సెంట్రలైజ్డ్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టంని ఈనాడు మార్కెట్ యార్డ్ ద్వారా అనుసంధానం చేసే ప్రోగ్రామ్ గత రెండు, మూడు సంవత్సరాలనుండి ఈ రాష్ట్రంలోప్రవేశపెట్టినందువల్ల కొన్ని ఫలితాలు ఎప్పటికప్పుడు అందుతున్నాయి. దానిని చాలా వరకూ ఇంప్రూవ్ చేసుకుంటే బాగుంటుంది.

ఇక కోల్డ్ స్టోరేజ్ విషయానికి వచ్చినట్లయితే, షుమారు రు.12 కోట్ల 20 లక్షల సబ్సిడి క్రింద ఇచ్చి, 39 కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్‌ని రాష్ట్రంలో 1లక్ష 72 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకునే అవకాశం కల్పిస్తున్నాము. ఇది నామ మాత్రమే అయినప్పటికీ, ఒక దిశ వైపు లక్ష్యంతో ముందుకు పోతున్నాము కాబట్టి భవిష్యత్తులో ఇది మార్గదర్శకంగా, ఆశాజనకంగా ఉంటుంది. దీనిని

వీలయినంతవరకూ ప్రమోట్ చేసుకుంటే, మంచిగా ఉంటుందని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. ఈనాడు 56 సాయిల్ టెస్టింగ్ సెంటర్స్ పెట్టారు. దానికి షుమారు రు.6 కోట్లు ఖర్చు పెట్టి డాటా ఇన్‌ఫర్మేషన్‌ని సేవ్ చేయడం కోసం ఆ జోనల్ సిస్టంలో ఏ జిల్లాలో ఏ పంట వేస్తే బాగుంటుందో సాయిల్ టెస్టింగ్ ద్వారా శాస్త్రీయ నిపుణుల ద్వారా కొంత ఇన్‌ఫర్మేషన్‌ని స్టోర్ చేసి దానిని ముందుకు తీసుకువేళ్లే ప్రయత్నం జరుగుతోంది.

రైతు బజార్ కాంసెప్ట్ చాలా మంచిది. మధ్య దళారులు లేకుండా చేసి వీలయినంత వరకూ ప్రొడ్యూజర్ టు కంష్యూమర్ కాన్సెప్ట్‌తో ప్రవేశపెట్టే ప్రయత్నం జరిగింది. 105 రైతుబజార్లు ఈ రాష్ట్రంలో ఏర్పడి 1 లక్ష 20 వేల క్వింటాళ్ల కూరగాయలను దీని ద్వారా కంష్యూమర్‌కి సరసమయిన క్వాలిటేటివ్ ప్రొడక్ట్స్‌ని అందించగలిగే పరిస్థితి ఏర్పడింది. ఇంకా దీనిని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. 11,000 రైతులు పరోక్షంగా పంట పండించుకోకుండా ట్రేడర్స్‌గా కన్‌వర్ట్ చేసే ఏర్పాటు తద్వారా ఒక కుటుంబంలో ఒక వ్యక్తి వ్యవసాయం మీద పని చేస్తే ఆ పండిన పంట ఇంకో వ్యక్తికి ఇచ్చి అమ్ముకోవడంవల్ల అక్కడ సర్వీస్ ఏర్పడి కొంత అడిషనల్ ఎకనామిక్ యాక్టివిటి రావడం ఆ కుటుంబానికి కొంత వరకూ లాభసాటిగా ఈ మధ్య దళారుల బెడద తొలగించడం కోసం ఇదొక మంచి ప్రయత్నం. ఆదర్శవంతమయిన కార్యక్రమం. ఆ కార్యక్రమం సక్సెస్ కావాలంటే, అది కేవలం ప్రభుత్వ యంత్రాంగం చేస్తే కాదు. మనందరం తెలిసినవారిగా అందులో పాల్గొనాలి. దానిని ప్రమోట్ చేసే ఆలోచనతో ప్రతి వ్యక్తి ఉంటే ఆ వ్యవస్థ ఉంటుంది. మధ్య దళారీ బెడద నుండి ప్రొడ్యూజర్స్‌ని రక్షించే అవకాశం ఉంటుందని గుర్తు చేస్తున్నాను. రు.295 కోట్లు ఈనాడు మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ ప్రోగ్రామ్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి, ట్రైనింగ్ అన్ని ప్రోగ్రామ్స్ పెట్టడం జరిగింది. రైతు క్లబ్స్‌కి కొంత ప్రయత్నం జరుగుతోంది.

శాస్త్రీయమయిన ఆలోచనా విధానంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలను వ్యవసాయం ప్రత్యక్షంగా, పరోక్షంగా అనుబంధం ఉన్నటువంటి వీటిని స్ట్రెంగ్తెన్ చేయడానికి వీలయినంతవరకూ ప్రాముఖ్యత మేరకు ఎంతవరకూ అవకాశం ఉంటుందో, సద్వినియోగపరచి రైతులను ఆదుకునే విధంగా మనం పోవలసి ఉందన్న విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా, వ్యవసాయం అతి ముఖ్యమయినది. డ్రిప్, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ల గురించి చెప్పవలసిన అవసరం ఉంది. వీటి మీద ఖర్చు పెట్టి ప్రత్యక్ష, పరోక్ష రైతాంగానికి ఉపయోగపడే పద్ధతిలో మనకున్న ఆదాయాన్ని దానిపై ఖర్చు పెట్టే విధంగా, ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. ఈనాడు చాలా వరకూ ప్రపంచంలో అలవాట్లు మారిపోయాయి. ఒకప్పుడు జొన్నలను ఆహారంగా తీసుకునేవారము. 20, 30 సంవత్సరాల క్రిందట అలా ఉండేది. ఇందులో ఉన్న వారంతా ఇంచు మించు నాకు తెలిసినంతవరకూ ఉదయం జొన్న గట్కాతిని సాయంత్రం అన్నం తినేవారు. అలవాటు మారిపోయింది. ఈనాడు మనం దానిని మరచిపోయాము. మనలో కూడా అలవాట్లు మారిపోతున్నాయి. దానికి మనం ఏమిచేస్తాము. ఇప్పుడా పంటను కోళ్లకు, చేపలకు వేసి మనం వాటిని తినే అలవాటుకు వస్తున్నాము. పరిస్థితులు మారాయి. ట్రాన్స్‌మిషన్ అనేది జరుగుతోంది. ఒక పంట ఇంకొక దానికి ఉపయోగపడుతుంది.

ఆస్ట్రేలియాలో చూసినట్లయితే ఒక్కొక్కరికి 1,000 ఎకరాల ఫార్మ్ ఉంటుంది. అందులో ఎక్కువగా పందులు, గొర్రెలు అటువంటివి ఉంటాయి, అవి ఆ గడ్డితిని పెరిగుతాయి. వారు వాటిని ఉత్పత్తి చేసి ఎక్స్‌పోర్ట్ చేసి సంపాదించుకుంటారుతప్ప అగ్రికల్చర్ చేసే పరిస్థితిలో లేరు. అవసరం ఉంటే ఉన్నంతమేరకు ఉత్పత్తి చేస్తున్నారు. డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకొని మనం కూడా సప్లయి చేసుకోవలసిన అవసరం ఉంది. అలా చేసుకోకపోతే దాని వల్ల ఫలితం రాదు. నిన్న మన వారందరూ గోధుమ, జొన్న గురించి చెప్పారు. సూప్ రూపంలోనో, ఇంకొక రూపంలోనూ తీసుకుంటున్నామని చెప్పారు. ఇవన్నీ ప్రాసెసింగ్ సిస్టం క్రింద వచ్చింది కాబట్టి వాటిని ఆ లైన్‌లో మనం ప్రోత్సాహాన్ని అందిస్తే మంచిది. ఈ రోజు వనమూలికలను ప్రోత్సహించాలి. అవి చాలా రకాల ఔషధాలకు ఉపయోగపడుతున్నాయి. దానికి ప్రపంచంలో ఒక ప్రాముఖ్యత ఉంది. ఈనాడు

రు.6,100 కోట్ల డాలర్ల విలువ చేసేవి ఎక్స్‌పోర్ట్ జరుగుతోంది. చైనా రు.600 కోట్ల డాలర్లు ఎక్స్‌పోర్ట్ చేస్తే, మనం రు.100 కోట్లు ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితిలో లేము.
ను. 1.20

మనకున్న క్లయిమెటిక్ కండీషన్స్ కానీ, జియోగ్రాఫికల్ కండిషన్స్ గానీ చూసుకొంటే, ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అవకశాలు మన దేశంలో ఉన్నాయి. అది మంచి మేజర్ సెక్టర్ అని తెలియజేస్తున్నాను. తక్కువ నీటితో, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం వచ్చే పరిశ్రమ గురించి రైతులను ఎడ్యుకేట్ చేస్తే, మోటివేట్ చేస్తే, వారికి మంచి మార్కెట్‌ని అన్వేషించి, మార్కెట్‌తో టై అప్ చేస్తే బాగుంటుంది. ఈ మెడిసినల్ ప్లాంట్స్ సాగుకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

హార్టీకల్చర్‌ని కూడా అభివృద్ధి చేయాలి. ఉన్న భూమిని వృధా చేయకుండా, అక్కడున్న కండీషన్స్‌ని బట్టి సరైన మొక్కలను వేసి సాగులోకి తీసుకువచ్చే నిమిత్తం ఈ హార్టీకల్చర్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తే బాగుంటుంది.

మీట్ అండ్ పౌల్ట్రీ పరిశ్రమ అత్యంత ప్రధానమైనది. దీనికి అనుకొన్నంత ప్రోత్సాహాన్ని ఇవ్వలేకపోతున్నాము. పాల ఉత్పత్తిని ఎంత చేసినా దానికి డిమాండ్ తగ్గదు. పాలని ప్రాసెస్ చేసి పౌడర్‌గా కన్వర్ట్ చేసి ఎక్స్‌పోర్టు చేయడానికి అవకాశం ఉంది. పాల ప్రాడక్ట్స్‌కి మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ప్రతి కుటుంబానికి జీవనాధారంగా ఉండే విధంగా పాల ఉత్పత్తిని ప్రోత్సహించే విషయాన్ని పరిశీలించాలి. ఎక్కువ దిగుబడినిచ్చే ముర్రా జాతి గేదెలు, ఆవులను పశు సంపదను పెంచాల్సిన అవసరం ఉంది. పశువులకు సక్రమమైన వైద్యం అందించాలి. ఆనిమల్ హస్బెండరీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న పశు వైద్యశాలలు గ్రామాల్లో సరిగా పనిచేయలేకపోతున్నాయి. డాక్టర్ల కొరత ఉంది. పశు వైద్య కాలేజీలు అడీషనల్‌గా లేకపోవడం వల్ల కొంత మంది మాత్రమే డాక్టర్లు చదువుకొని బయటకు వస్తున్నారు. డిమాండ్‌కి తగినంత మంది డాక్టర్లు ఉండడం లేదు. ప్రభుత్వం, విద్య, ఆరోగ్యం కి విపరీతమైన ప్రాముఖ్యత ఇస్తున్నది. ఆనిమల్ హస్బెండరీకి సంబంధించిన అంశాల విషయమై స్పెషల్ ఫోకస్‌పెట్టి, స్పెషల్ డ్రైవ్ పెట్టి చర్యలు చేపట్టాలి. పేద వారికి ఎకనామిక్ యాక్టివిటి ఈ పాడి పరిశ్రమతో సాధ్యమౌతుంది. పాడి పరిశ్రమ విషయమై అత్యంత శ్రద్ధ చూపి, ఒక ప్రత్యేక డ్రైవ్ క్రింద కార్యక్రమాలు చేయాలి. దీని ద్వారా ప్రతి కుటుంబానికి పని కల్పించిన వారమౌతాము. సుమారు 45కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి చేయాలని, ఇప్పుడు చేసే ఫార్మింగ్ కమ్యూనిటీకి ఉపయోగపడాలనే లక్ష్యాన్ని పెట్టుకొన్నారు. ఇది నిజం చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. అలా వెళ్లినప్పుడు రైతాంగానికి ఉపయోగం ఏర్పడుతుంది.

ఎక్స్‌పోర్టు పాలసీని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రైస్, షుగర్ ప్రొడ్యూస్ చేసిన ధరకంటే చీప్‌గా వస్తోంది. డబ్ల్యు.టి.ఓ. ద్వారా మన దేశంలో తక్కువకి దిగుమతి చేసుకొనే పరిస్థితి వచ్చింది. ట్యాక్స్‌లు వేసి కొంత వరకు ఆపినప్పటికీ ఎప్పుడో ఒకరోజు బ్రేక్‌అయ్యే ప్రమాదం లేకపోలేదు.

More product less expenditureతో సేంద్రీయ ఎరువుల విధానం ప్రవేశ పెట్టాలి. రసాయనిక ఎరువులు రైతులకు దూరంగా ఉంచాలి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేట్లు, పోటీ ప్రపంచంలో ఎదుర్కొనే విధానం రావాలి. పంట ఎక్కువగా పండించకపోతే మనకు తిండి దొరకదు. ఎక్కువగా పండించిన పంటలో మనం వాడుకొనేది వాడుకొని, మిగిన దానిని బయటకు ఇవ్వాలి. కాబట్టి ఎక్స్‌పోర్టు విధానం లక్ష్యంగా పెట్టుకోవాలి. నేను కొన్ని దేశాలు తిరిగి చూసి వచ్చాను. అక్కడున్న వారితో మా దేశంలో బియ్యం,పొగాకు, మిర్చి, కాటన్ ఎక్కువగా పండిస్తున్నాము, మీరు ఎందుకు కొనుగోలు చేయరని అడిగితే, వారు క్వాలిటీ కాన్షియస్‌లో మీ దేశానికి అంత పేరు లేదని చెప్పారు. ట్రేడ్ చేయాలంటే క్వాలిటీకి ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుంది. క్వాలిటీ బాగుండాలంటే, దానికి కావాల్సిన ప్రాసెసింగ్ బాగుండాలి. మొరటు విధానాలు కాకుండా, శాస్త్రీయ విధానాలతో,

వీలైనంత వర కు సెంటిఫిక్ అప్రోచ్‌తో ఎక్స్‌పోర్టు విధానాన్ని ప్రమోట్ చేస్తే ఎక్కువగా ఫారెన్ ఎక్చేంజ్ రావడానికి అవ కాశం ఉంటుంది. రైతాంగానికి గిట్టుబాటుధర ఇవ్వడానికి కూడా అవకాశం ఉంటుంది. ఎక్స్‌పోర్టు విదానంలో ఫార్మింగ్ కమ్యునిటీకి లాభం జరిగేట్లు చూడాలి. దీనికి కావాల్సిన ప్రయత్నం చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

ఇన్స్యూరెన్స్ విషయాన్ని పునః పరిశీలన చేయాలి. బస్‌కి, ట్రెయిన్‌కి, విమానానికి ప్రతి దానికి ఇన్స్యూరెన్స్ ఉంది. రైతులు వేసిన పంట చేతికి అందుతుందో అందదో అనే భయంతో బ్రతుకుతుంటాడు. ఇన్ని భయాల మధ్య బ్రతకడం కష్టంగా ఉంటుంది. ఇన్స్యూరెన్స్ విధానంలో మౌలికమైన మార్పులు తీసుకురావాలి. రైతులకు ఋణాలు ఇచ్చినప్పుడు ఇన్స్యూరెన్స్ ప్రీమియం కలెక్ట్ చేస్తున్నారు. వందల కోట్ల రూపాయలు అక్యుమిలేట్ అయ్యాయి. ఏ రైతుకి నేటి వరకు ఆ ఇన్స్యూరెన్స్ ఏజన్సీలు ఇవ్వడానికి సిద్ధంగా లేవు. వడగళ్ల వానతో రైతులు అల్లకల్లోలమై బాధలో ఉన్నారు. ఎగ్జిస్టింగ్ పాలసీ ప్రకారంగా హెక్టారుకి రూ.6 వందలు, ఎకరానికి రెండు వందలు ఇవ్వాల్సి ఉంది. వారిని ఓదార్చి నెల రోజుల తరువాత రెండు వందల రూపాయలు ఇస్తే ఎంత వరకు ఉపయోగపడతాయో ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజెస్తున్నాను. ప్రభుత్వం అన్‌యూజ్‌వల్‌గా వచ్చే కలామెటీస్‌ని మీట్ కావడానికి అవకాశం ఉండదు. డిమాండ్స్ పద్దుల వారిగాపైసలు అలకేట్ చేసుకొంటున్నాము కనుక, అందులో తగ్గించుకొనే అవకాశం లేదు. ఇన్స్యూరెన్స్ ప్రధానమైనది. రైతులకు సేఫ్టీ ఇచ్చే అంశం కాబట్టి, ప్రతి రైతుకి తనకు ఉన్న భూమిలో ఎన్ని ఎకరాల్లో పంట వేశాడో రెండు మూడు క్యాటగిరీల క్రింద, నేచురల్ కలామెటీస్ క్రింద తీసుకొని అతనికి నష్ట పరిహారం ఇప్పించే విదతంగా విధానాలను రూపొందించాలని కోరుతున్నాను. దీని విషయమై పార్లమెంట్‌లో కూడా చర్చ జరిగింది. రాష్ట్ర పరంగా అనేక సందర్భాల్లో మాట్లాడాము. ఈ విషయంలో లీడ్ తీసుకొని ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఇన్స్యూరెన్స్ అన్నది ప్రధానమైన అంశంగా గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అగ్రికల్చర్ ఫార్మర్స్‌కి 60 సంవత్సరాలు దాటిన పిమ్మట అతను వ్యవసాయం చేసుకొనే పరిస్థితిలో ఉండడు. వారిని ఆదుకోడానికి ఇన్స్యూరెన్స్ కవరేజీ తీసుకు రావాలి. ఓల్డేజీ ఇన్స్యూరెన్స్ స్కీమ్ క్రింద ఆలోచన చేయాలి. గ్రామల్లో మనం ఇచ్చే ఓల్డేజీ పెన్షన్ రూ.70 నిమిత్తం రైతులు, రైతు కూలీలే వస్తున్నారు. ఈ రైతాంగాన్ని ఆదుకోవడంలో తప్పులేదు. ఈ రైతాంగానికి ఇన్స్యూరెన్స్ కల్పించే విధానంలో మనం సాధ్యాసాధ్యాలను ఆలోచించి చర్యలు గైకొనాలని కోరుతున్నాను.

వాల్యుబుల్‌గా ఉండే సూచనలు సలహాలు అందించడానికి వీలు గా ఉండే వేదిక ఇది. ఈ పక్క ఉండి ఆ పక్క వారిని విమర్శించడం, ఆ పక్క ఉండి ఈ పక్క వారిని విమర్శించడం, ఈ విమర్శలు చూడడానికి ప్రేక్షకులుగా ప్రజలు లేరని మనవి చేస్తున్నాను. ప్రజందరూ, మేధావులుగా ఉన్నారు, చట్టాలు చేసే వారు ఉన్నారు. వీరు తీసుకొనే నిర్ణయాల వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఎదురుచూసే వారికి తప్పుడు సంకేతాలు పంపించరాదు. మన విధానాల్లో డెలిబరేషన్స్ ఉండాలి. మౌలికమైన అంశాలు వచ్చినప్పుడు కన్‌స్ట్రక్టీవ్‌గా క్రిటిసిజాన్ని , సజషన్స్‌ని కన్‌స్ట్రక్టీవ్‌గా అందించే పద్ధతిలో సభ నడపాలి. నడిపించబడాలి. ఆవిధంగా ఉంటే గౌరవం వస్తుంది. మన సూచనలకు విలువ ఉంటుంది. ప్రజలకు నమ్మకం ఉంటుంది. ఆ విధంగా అభివృద్ధి సాధించగలుగుతామని నేను ధృడంగా విశ్వసిస్తున్నాను. ఆ ప్రక్క విమర్శకానీ, ఈ ప్రక్క ప్రతి విమర్శలు కాకుండా మధ్యస్థంగా ఉండి నేను కొన్ని తటస్థమైన సూచనలు చేసి మీ దగ్గర సెలవు తీసుకొంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.00 P.M today.

(The House was adjourned at 1.29 P.M to meet again at 4.00 P.M on the same day)

(సభ సాయంత్రం **4.00** గం.లకు తిరిగి సమావేశమైనది)

( శ్రీ ఎమ్.వి. కృష్ణా రావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## ప్రభుత్వ బిల్లు

## 2002 ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, అజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు

## (బిల్ నెం.24/2002 ) (ఆమోదించబడినది)

SRI K. VIJAYARAMA RAO: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Salient features of the Bill.

శ్రీ కె. విజయ రామారావు :- అధ్యక్షా, ప్రొఫెషనల్ టాక్స్ పేరుతో ఉండేటువంటి ఈ చట్టాన్ని అనుసరించి మనం వివిధ ప్రొఫెషన్స్ పైన ప్రకటించిన రేటుతో తీసుకునేటువంటి ఈ పన్ను ముఖ్యంగా స్థానిక సంస్థల కోసం ఉద్దేశించబడినటువంటిది. దీని అమలు విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ఈ సవరణలను చేయవలసివచ్చింది. ముఖ్యంగా దీనిలో నాలుగు సవరణలు చేయవలసి వచ్చింది. సభ ముందు ఉంచడం జరిగింది. ఇందులో మొదటిది ఇప్పుడు ప్రొఫెషనల్ టాక్స్ ఒక వేళ వారు కట్టనట్లయితే దానికి నోటీసు ఇచ్చే అధికారం , ఇచ్చిన నోటీసును సవరణ చేసే అధికారం కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్‌కు అధికారం కేంద్రీకరించడం జరిగింది. చాలా చోట్ల నోటీసు ఇవ్వడం అన్నది ఇక్కడ నుంచి ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ టాక్స్ చెల్లించే సంస్థలు గానీ, వ్యక్తులు గానీ, రాష్ట్రం అంతటా ఉన్నారు. ముఖ్యంగా ఇది స్థానిక సంస్థలకు వెళ్లే డబ్బు. కాబట్టి ఈ అధికారం ఈ విధంగా కేంద్రీకృతం అయినందువల్ల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుచేత దీనిని వికేంద్రీకరించి కింది స్థాయి వరకు అక్కడ ఉన్న అధికారులకు నోటీసు ఇచ్చే అధికారం ఈ సవరణలో పొందుపరచడం జరిగింది. అదే విధంగా పన్ను వసూలు చేసేప్పుడు కూడా కలెక్టర్సుకు,

ఎమ్ఆర్ఓలకు, రెవిన్యూ రికవరీ యాక్టు కింద కొన్ని  పవర్స్ ఉన్నాయి.  వాటిని డిసిటిఓ, సిటిఓలకు , డెప్యూటీ కమీషనర్‌కు  కూడా ఇవ్వడం జరిగింది. అందుకోసం ఈ సవరణల  రూపొందించడం జరిగింది.  అదే విధంగా ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ ఉన్నాయి. ఈ చట్టం కింద ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ పైన  పర్మిట్ హోల్డర్స్‌కు ఒక  రూ. 750 లెక్కన ఉండేది.  అయితే రూ. 750 అన్నది ఎన్ని వెహికల్స్‌కు అయినా దానినే వర్తింప చేస్తున్నారు  అన్న విషయం ఉత్పన్నం కావడంతో ప్రతి వెహికల్స్‌కు కూడా రూ. 750 ఉండాలని, అదే కాకుండా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దీనిని వసూలు చేయడంలో కొంత తేలికదనం, వెసులు బాటుదనం, సౌలభ్యం కాడా కల్పించినట్లయితే బాగుంటుందని నిర్ణయించడం జరిగంది.  ఎందుకంటే రెజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కోసం  ఎక్కువగా ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంటు  వద్దకు వెళుతూ ఉంటారు.   కాబట్టి  ఈ పన్ను వసూలు అధికార సౌలభ్యం అక్కడ కూడా కల్పించినట్లయితే  దీనిని సమర్థవంతంగా మనం తీసుకుని, మళ్లీ స్థానిక సంస్థలకు ఇచ్చే అవకాశం దొరుకుతుంది.

అదే విధంగా  విద్యా సంస్థలు ఉన్నాయి.  ముఖ్యంగా ట్యూటోరియల్ కాలేజీలు ఉన్నాయి.  గవర్నమెంటుకు సంబంధించిన వాటికి మినహాయింపు ఉంది.  కొన్ని ప్రయివేటు సంస్థలు  పర్టిక్యులర్‌గా చిన్న చిన్న స్కూల్స్,  7 వ తరగతి వరకు ఉన్న ట్యూటోరియల్స్ ఉన్నాయి.  తర్వాత తక్కువ సంఖ్యలో ప్రయివేటు సంస్థలు మొత్తం ఎక్కువగా ఉందనీ, అందువల్ల దానిని చెల్లించ లేమని రెప్రజెంటేషన్ పెట్టుకున్నారు.   దానిని పరిశీలించి ప్రభుత్వం  వారికి కొంత రాయితీ కల్పించాలని నిర్ణయించడం జరిగింది.  దానికి ఎఫెక్టివ్‌గా  ఉండేందుకు ఈ సవరణలో దీనిని  పొందుపరచడం జరిగింది.  రూ. 2,500 ఉన్న దానిని  ట్యూటోరియల్ ఇన్‌స్టిట్యూషన్స్ రన్నింగ్ క్లాసెస్  7 వ తరగతి వరకు ఉంటే రూ. 750 చేశాము.  దానిని ఇందులో ప్రతిపాదించడం జరిగింది.  పదవ తరగతి వరకు పని చేసే ఇన్‌స్టిట్యూషన్స్‌కు  రూ. 1500, జూనియర్ కాలేజీలకు రూ. 2,500 గా ఇందులో పొందుపరచి  ఈ సవరణ చేయడం జరిగింది.  ఇవన్నీ కూడా ఈ పన్ను అంతా కూడా లోకల్ బాడీస్‌కు పోతుంది. కాబట్టి  దానిని సమర్థవంతంగా అమలు చేయడం, విద్యా సంస్థలకు ఉన్న ఇబ్బందులను తొలగించడం కోసం ఈ పన్నుకు సంబంధించి బిల్లులో సవరణ తేవడం జరిగింది.  దీనిని సభ్యులంతా పరిశీలించి ఆమోదం ప్రకటించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వేంకటేశ్వర్ :- అధ్యక్షా,  మీ ద్వారా మంత్రి గారిని ముందుగా నేను అభినందిస్తున్నాను.   ఆర్డినెన్స్‌ను తీసుకు రాకుండానే మొట్టమొదటగా బిల్లును తెచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను.  ఎందుకంటే  వారు డైరెక్టుగా, ఆర్డినెన్సు లేకుండా ఈ  బిల్లు తెచ్చినందుకు అభినందిస్తున్నాను.
సా.4.10

అధ్యక్షా, సెక్షన్ 2లో అయితే కమీషనర్ బదులు The Dy. Commisssioner or the CTO or the Dy. C.T.O అని సబ్‌స్ట్యూట్ చేయడానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. మిగతా విషయాలతోబాటు  ఇందులో నాకున్న అనుభవాన్ని బట్టి డిలిగేట్ పవర్సుతోటి కూడా కమీషనర్ చేయవచ్చు.  The Commissioner may delegate his powers to Dy. Commissioner or CTO or whoever is the tax officer. దానికి ప్రత్యేకంగా ఇంతపెద్ద రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను.  కమర్షియల్ ట్యాక్సు మంత్రిగారు ఈ బిల్లు మూవ్ చేశారు. నాకు తెలిసినంతవరకు ఇందులో కమర్షియల్ ట్యాక్సు డిపార్టుమెంటు,  మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు,  ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటుకు సంబంధించిన విషయాలు ఉన్నాయి. ఈ మూడు యాక్ట్సును ఎమెండుమెంటు చేయకుండా  దీనిని ఎమెండుమెంటు చేస్తే ఎంతమటుకు సమంజసమో, ఎంతమటుకు చట్టాన్ని నిలపగల్గుతుందో ఆ సంగతి మంత్రి వర్యులు ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.  సెక్షన్ 3లో , సెక్షన్ 18 క్రింద ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ రికవరీ యాక్టు వున్నది. A Deputy Commissioner shall have powers of a Collector under this A.P. Revenue Recovery Act, 1964 for the purpose of recovery of any amount due under this act. Collector is not simply revenue collector.  Nor he is bill collector.  He is the Collector and District Magistrate.  By virtue of District

Magistrate he has quasi-judicial powers and thereby he can enforce the Revenue Recovery Act. Either the Commissioner or the Deputy Commisioner or the Commercial Taxes Officer or the people who work under him do not possess judicial powers. They do not have powers under the R.R. Act. వాళ్లకు రెవెన్యూ రికవరీ యాక్టు ఇచ్చి వేస్తే ఇదివరకే బలవంతంగా వసూలు చేస్తున్నారు. ట్రేడర్సుకు వాల్యు యాడెడ్ ట్యాక్సి పెట్టారు, వ్యాపారస్థులు దేశానికి నిజమైన ట్యాక్సిపేయర్సు వాళ్ల వల్లే ప్రభుత్వం నడుస్తుంది. వాళ్ల కష్టంతోనే మనకు కొంతలో కొంత, మన ఆఫీసర్ సరిగా వుంటే ఎక్కువ భాగం ప్రభుత్వం నడవడానికి , వెల్ఫేర్ స్కీమ్సుకు అక్కరకు వస్తుంది. వాళ్లకు ఈ ఆర్.ఆర్. యాక్టు పెట్టి ఆ పవర్సు కలెక్టరికి ఉండే పవర్సు సమంజసం కాదని నేను భావిస్తున్నాను. మంత్రిగారు నాతోటి ఏకీభవించవచ్చు. డిస్ట్రిక్టు కలెక్టర్ అండ్ డిస్ట్రిక్టు మెజిస్ట్రేట్ అని వుంటుంది. He is the Collector and District Magistrate. As District Collector alone he is not having judicial powers. He can only preside over functions and attend official meetings. He is the overall administrative head of the district. To exercise powers under R.R. Act one must have magisterial powers. ఇక్కడ వారు ఎమెండుమెంటు చేయకుండా ఇది ఎట్లా చేస్తారు అన్న సంగతి మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆర్.ఆర్. యాక్టు అస్లయి చేయడానికి లేదు అంటే కమర్షియల్ ట్యాక్సి ఆఫీసర్ కాని కమీషనర్ వీళ్లకు కూడా ఆర్.ఆర్. యాక్టు పవర్సు వర్తింపచేయడానికి ఇతరత్రా మార్గంగా రావాలి కాని ఇక్కడ మాత్రము చేయడానికి వీలు లేదని నేను మీ ద్వారా మనవిచేస్తున్నాను. కలెక్టరు క్రింద జాయింటు కలెక్టరు, ఆర్‌డిఓ, ఎంఆర్ఓ ఉంటారు. 1839 యాక్టు రెవెన్యూ సేల్సు ట్యాక్సి క్రింద ఎమెండుమెంటు కోసం మూవ్ చేశారు. అప్పుడు మండల వ్యవస్థ లేదు. అప్పుడు తాసీల్దార్, ఆర్‌డిఓ, జాయింటు కలెక్టరు, కలెక్టరు ఉండేవారు. మండలవ్యవస్థ 1983లో వచ్చింది. మండల వ్యవస్థలో ఎంఆర్ఓ చేసే పవర్సు ఏమి ఉంటాయి? కలెక్టర్ ఇచ్చే పవర్సు ఎగ్జిక్యూట్ చేయడానికి పవర్సు ఉంటాయి. Even Revenue Inspector can have powers. ఇప్పుడు వాళ్లకు ఉన్న పవర్సు తీసివేసి వీళ్లకు ఇచ్చివేస్తే సివిలైజ్డు సిటిజన్సు బ్రతకడానికి వీలుఉండకుండా పోయే పరిస్థితి చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. సెక్షన్ 4 ఏ క్రింద వెహికల్‌కు ఒక ప్రొఫెషన్ Because he owns one lorry he does not become transport operator. Because he owns hundreds of fleet he does not become transport operator. By virtue of his profession he becomes transport operator. ఇక్కడ ఒక లారీకి 750 రూపాయలు, అంతకుముందు10, 20 లారీలు పెడితే ప్రభుత్వం కొంత మంచిగానే ఆలోచించిందని అనవచ్చు. గవర్నమెంటు, సెమీ గవర్నమెంటు, కార్పొరేషన్ ఎగ్జంప్టు చేస్తామన్నారు. దేశంలోనే ఆర్‌టిసి హైస్టు ట్యాక్సి పే చేస్తుంది.సామాన్య జనం పబ్లిక్ ట్రాన్సుపోర్టును యూజ్‌చేస్తారు. వాళ్లను ఎగ్జంప్టు చేస్తాము, వాళ్ల ఫ్లీట్ ఓనర్సు, దాదాపు 15 శాతం నుంచి 9 శాతం , 10 శాతం వుంది. వాళ్లను ఎగ్జంప్టు చేయరు. Instead of giving concessions to them you are taxing them. దాని గురించి మీరు ఆలోచించుకోండి. ఒక లారీ ఓనరికి 750 రూపాయలు అయితే 10 లారీలు వుంటే 1750రూపాయలు కట్టించుకొనే ప్రయత్నం జరుగుతుంది ఇది వాళ్ల సొంత లాభాల కోసం చేసుకోడానికి విడిచి పెట్టి మనం పబ్లిక్ ట్రాన్సుపోర్టు సిస్టమ్ బీద జనానికి అవసరం ఉన్న వాళ్లకి స్టూడెంట్సుకు వాళ్లకి ఇచ్చుకొంటూ ఆ సంస్థను సింకింగ్ బోట్‌లాగా చేసి దానిని ప్రయివేటీకరణ చేయకుండా అది కాపాడవలసిన పద్ధతి కూడా మంత్రిగారు గమనించవలసిన అవసరం వుంది. ఎడ్యుకేషన్ గురించి అక్షర సంక్రాంతి, అక్షర ఉగాది, అడల్టు ఎడ్యుకేషన్, చదువుల పండుగ అని 20 స్కీమ్‌లు పెట్టారు. చాలా సంతోషం, చదువు గురించి ఎవ్వరు వ్యతిరేకం కాదు, దాని గురించి తప్పకుండా పటించుకోవాలి శ్రద్ధ వహించాలి. బ్రతకలేక బడిపంతులు ఉద్యోగాలు దొరకుండా, ఉద్యోగాలు క్లోజ్ చేశారు, వాలంటరీ రిటైర్‌మెంటు స్కీమ్ పెట్టి ఉన్న దానిని తీసివేస్తున్నారు. లీగల్‌హేర్సు ఆపాయింటు చేయడం లేదు. ఒకా గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, ప్రభుత్వం మీద ఆధారపడకుండా సొంత స్కూలు పెట్టుకుంటే 30, 40 మంది పిల్లలు 7వ తరగతిలో వుంటే వాళ్లను 750 రూపాయలు కట్టమంటే వాళ్లకి రెండు నెలలు జీతం పోతుంది. ఎగ్జాజిరేషన్ ఏమి కాదు 300,400 రూపాయలు కంటే ప్రయివేటు స్కూల్సు వారు టీచర్సుకి ఇచ్చే పరిస్థితి లేదు. దానికి కూడా పనిచేస్తారు, అది పనిచేయకపోతే అది కూడా దొరికే పరిస్థితి లేదు. ప్రభుత్వం మీద ఆధారపడే పరిస్థితి 20, 30 సంవత్సరాల తరువాత కూడా కనపడదు. అది వేరే సబ్జెక్టు . విద్య మీద కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నాము. సొంతగా స్కూలు పెట్టుకొని వృత్తిని ఎంకరేజ్ చేసి పది మంది చదువురాని పిల్లలకు చదువు చెబుతున్నారు. గ్రామాలో పార్టుటైమ్ టీచర్సుకు 1500 రూపాయలు ఇస్తున్నారు, వాళ్ల నుంచి కూడా ప్రొఫెషన్ ట్యాక్సి రావాలి. 1500 రూపాయల తీసుకొని ఆయన

సంవత్సరానికి 750 రూపాయలు పెడితే అవి ఎంతమటుకు ప్రోత్సహిస్తున్నాము. వాళ్లను నిరుత్సాహపర్చినట్లు అది ఎట్లా చేయాలని మంత్రిగారు ఆలోచించాలి. 10వ తరగతి వాళ్లకు 1500 రూపాయలు అంటున్నారు. ఇది చాలా హెరేంజిలో వుంది. దీనిని తగ్గించవలసిన అవసరం వుంది. ఇంటర్‌మీడియట్ పాస్ అయిన వాళ్లు అంటెండరు పోస్టు ఎల్జిబుల్, లేదా అంటే ఆర్‌టిసి డ్రైవర్‌కు ఎల్జిబుల్, ఇంటర్‌మీడియట్ తరువాత వాళ్లను మహాసముద్రంలో ఈతరాని వాళ్లను వదిలివేసినట్లు వున్నది. వేలి ముద్రలు వేసే వాళ్లను సంతకం చేసే ప్రయత్నం చేస్తున్నాము. దానిని నూరు శాతం లిట్రసీ అని స్టాటిస్టిక్సు చెబుతున్నాము , సంతోషం . ఇంటర్‌మీడియట్ చదివిన ఆయనకు ఉద్యోగం దొరికే అవకాశం రాష్ట్ర ప్రభుత్వంలో లేదు, భారతదేశంలో ఎక్కడ దొరకదు . కొన్ని కాలేజిల వాళ్లు గోనె సంచులో డబ్బులు తీసుకొనిపోతారు. డబ్బు లెక్కపెట్టడు, సంచుల్లో డబ్బులు ఉంచుకొన్న వాళ్లను వదిలి పెట్టి బ్రతుకుతెరవు కోసం పెట్టుకున్న వాళ్లను వీళ్ల దగ్గర చేస్తే ప్రోత్సాహకరంగా లేదు. విద్యాసంస్థలను నిరుత్సాహపర్చినట్లు ఉంటుంది. దయచేసి మీరుఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది.

సా.4.20

కమర్షియల్ టాక్సెస్ మంత్రిగారు ఏవిధంగా మూవ్‌చేశారో నాకు తెలియదు. Serial No.20 (P) in column (2) in item (b) after the word "agents" the words "other than holders of permits of transport vehicles" shall be added. A thief can be other than the owner. A burglar can also be other man than the owner. Agent will always be representing the owner. He is the authorised agent of the real owner. That is called agent. . B 'agent' ను తీసి 'anybody' అనటంలో ఏమి అర్థముందో, ప్రభుత్వానికి ఏమి లాభముందో నాకు తెలియదు. ప్రజలకు మాత్రం చాలా ఇబ్బందవుతుంది. అది కూడా చూడాలి. Salient features లో చెప్పిందేమంటే కలెక్టర్స్‌కు డైరెక్ట్‌గా పవర్స్ ఇవ్వలేదు. ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఎమ్.ఆర్.ఓ.కు ఇచ్చారు. ఇంటర్మీడియేటరీ స్థితిలో జాయింట్ కలెక్టర్, ఆర్.డి.ఓ.లు ఉన్నారు. R.D.O. is first class magistrate. Collector is district magistrate. వారిని విడిచి at the most he can execute orders issued by the Collector. But the poor M.R.O. has to work under the Transport Department, local bodies and the Commercial Taxes. He has to attend to the thankless job of receiving V.I.Ps. All that is there. కాబట్టి మీరు దయచేసి ఇవన్నీ ఆలోచించండి. ఇన్ని డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన బిల్లును ఒక్క మాట మీద కొట్టి వేస్తే బాగుండదు. తప్పకుండా విచారించి, తిరిగి pros and cons ఆలోచించి చేస్తే బాగుంటుందనుకుంటున్నాను. కనుక ఈ బిల్లును నేను అపోజ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, బిల్లుకు సంబంధించి పెద్ద ఇబ్బందికరం ఏమీ లేదని మంత్రివర్యులు చెప్పారు. అంతవరకు వాస్తవమే. ఇక్కడ వికేంద్రీకరణ జరుగుతోంది. ఒక్క విషయంలో స్పష్టంగా ఉండాలి. బిల్లులో ''సదరు చట్టంయొక్క 18వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) మరియు (2)లను తగువిధంగా సవరించుటద్వారా కమీషనరుకుగల అట్టి అధికారములను డిప్యూటి కమీషనరు లేక వాణిజ్య పన్నుల అధికారి లేక డిప్యూటీ వాణిజ్య పన్నుల అధికారికి లేక వృత్తి పన్నుల అధికారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినది'' అని చెప్పారు. అదేరకంగా ఇంకొకచోట ''వృత్తిపన్నుగా చెల్లించుట అతి కష్టముగా ఉన్నదని విన్నవించుకోవటం జరిగింది. ఉద్యోగులు పొందే జీతముపై ఆధారపడి వృత్తిపన్ను విధించబడుతున్నందున, సంస్థలయొక్క స్థాయిని ఆధారంగా చేసుకుని చిన్న సంస్థలపై భారముపడకుండా ఉండునట్లు వృత్తిపన్ను విధించు పద్ధతిని పాటించినట్లయితే వృత్తిపన్ను చెల్లించే వారి సంఖ్య పెరుగుటకు ఆస్కారము ఉంటుందని సూచించటం జరిగింది. కాబట్టి, ఈ విషయంలో వచ్చిన వివిధ విన్నపములను పర్యాలోచించి, విద్యాసంస్థలనుండి వృత్తిపన్నుయొక్క వసూళ్లు సరిగా జరిగేందుకు వీలుగా, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, అజీవికలు మరియు ఉద్యోగులపై పన్ను చట్టము, 1987ను తగువిధంగా సవరించుటద్వారా స్లాబ్‌రేట్లను విహితపరచాలని నిర్ణయించటమైనది'' అని చెప్పారు. కేంద్రీకృతమై ఉండటంవల్ల కలెక్ట్ చేయటంలో ఇబ్బంది ఏర్పడుతుందని, కొంత విశ్లేషణ ఇచ్చి పెద్దవారని, చిన్నవారని కాకుండా అందరివద్దనుండి ఒకే పద్ధతి ప్రకారం రేషనలైజ్‌గా వసూలుచేయటానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు, మంచిదే. వ్యతిరేకించవలసిన అవసరం లేదు. మా అభిప్రాయం ఏమంటే వచ్చేవద్ద వడ్డీకి కొట్లాడి, రానివద్ద అంతా వదిలేద్దాం అంటే బాగుండదు. కోట్లాది రూపాయలు

వసూలుచేయకుండా ప్రక్కకు పోయే పరిస్థితి ఉంది. దీనిని చేయండి. దీనిని చేసేముందు రిపర్‌కషన్స్ కూడా క్షుణ్ణంగా ఆలోచించండి. ఏదేమైనా ఈ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి తెస్తున్నదాని విషయంలో, గతంలో వెహికిల్ టాక్స్ ఎక్కువ అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు అంతా ఆందోళన వ్యక్తంచేశారు. వికేంద్రీకరణవల్ల ఏరకమైన దుష్ఫలితాలు రాకుండాచూడాలి.

డా. కె. హరిబాబు: అధ్యక్షా, వాణిజ్యశాఖామంత్రిగారు ఈ బిల్లు తీసుకురావటం చాలా సంతోషం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సంతోషకరమా? ఒక్కసారి బిల్లు చూడండి.

డా. కె. హరిబాబు: రఘువీరారెడ్డిగారూ, ఎందుకు సంతోషకరమంటే గతంలో ఏ విద్యాసంస్థ అయినా, ఏ తరగతవరకు ఉన్నా, పెద్ద ఇన్‌స్టిట్యూషన్, చిన్న ఇన్‌స్టిట్యూషన్ అనే దానితో నిమిత్తం లేకుండా రూ.2,500 వృత్తిపన్ను వేసినప్పుడు వివిధ సంస్థలవారు, జూనియర్ కాలేజెస్‌వారు ప్రభుత్వంవద్దకు వచ్చి కార్పొరేట్ కాలేజెస్‌వారు చాలా బాగా సంపాదించుకుంటున్నారు, వారి మీద రూ.2,500 వేశారు, మేము చిన్న ట్యుటోరియల్ కాలేజ్‌లు, స్కూల్స్ పెట్టుకుని 7వ తరగతి వరకు నడుపుకుంటున్నాము, మేము చాలా చిన్నవారము, మమ్మల్ని కూడా కార్పొరేట్ కాలేజెస్‌వారితో సమానంగా చూసి మావద్ద కూడా రూ.2,500 వసూలుచేయటం అన్యాయమని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ప్రభుత్వం గతంలో వేసిన పన్నువల్ల ప్రజలు తాము ఎదుర్కొంటున్న బాధలను విన్నవించుకున్న తరువాత ఒక రెస్పాన్సివ్ గవర్నమెంట్‌గా చిన్న సంస్థలకు పన్ను తగ్గిస్తున్నామని బిల్లును మన ముందు పెట్టినప్పుడు మనం దానిని మంచి బిల్లు అని అంగీకరించకపోతే ఎట్లా? When the Government is responsive to the people's desires we should appreciate the Government action. I am appreciating the Government action as the Government has responded to the representations of the institutions. వివిధ వర్గాలయొక్క, విద్యాసంస్థలయొక్క విన్నపాన్ని మన్నించి చిన్న సంస్థలకు పన్ను తగ్గిస్తూ తెచ్చిన ఈ బిల్లును సమర్థిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

SMT. R. SOBHA: Sir, I fully support the present Bill, namely a Bill further to amend the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987. The amendments brought in the Bill deal with various aspects of professional tax and other things. Firstly, the amendment to section 18 of Act 22 of 1987 deals with the administrative powers from the Commissioner to down the line officials of Commercial Taxes Department, namely the Deputy Commissioner, Commercial Tax Officers regarding the collection of professional tax. The decentralisation of powers from the Commissioner results in easy administration process and also in speedy recovery of professional tax and high level of efficiency, which otherwise leaves a bottleneck in the administrative process and also burden on the Commercial Taxes Department. Secondly, sub-section (ii) of Section 18 is amended. In this amendment under the A.P. Revenue Recovery Act, the powers which vested only with the Collector have been given to the Deputy Commissioner and also the powers vested only with the M.R.O. are now being entrusted to Deputy Commercial Tax Officer. So, with this amendment there is effective collection of tax and its related things. Without requesting the revenue officials namely the Collector or M.R.O. the Commercial Taxes officials can recover the professional tax. Among the owners of transport owners there was high level of evasion with regard to the payment of professional tax.

The process of collection of tax normally vested with only the Commercial Taxes Department. With the amendment brought in, now powers have been transferred to Transport Department, thereby the professional tax at source is being deducted when the owners of the transport vehicles approach the Transport Department either for the registration or for renewal of the vehicle. This amendment helps easy functioning of the Commercial Taxes Department with the help of Transport Department and also results in high level of efficiency.

Lastly, the amendment brought in the Bill gives better relief to the small educational institutions and tutorial colleges who run up to 7th standard and 10th standard. These institutions have given number of representations to the Government earlier as there was a professional tax of Rs.2500/- irrespective of the income of the educational institutions and the salary earned by the employees. So, now this amendment gives greater relief depending upon the status of educational institutions. Now for the smaller institutions who run up to 7th standard a sum of Rs.750/- has been levied and for the institutions which run up to 10th standard a sum of Rs.1500/- has been levied and for other Rs.2000/- is levied. So, a justification has been brought to small institutions where their income is less and also the salary earned by the employees is less. This leads to a better and timely payment of professional tax. On the whole, the amendments brought in the Bill lead to a very high level of efficiency in the collection of tax thereby bringing revenue by way of easy administrative process.

Thank you, Sir.

సా.4.30

శ్రీ కె.విజయ రామా రావుః అధ్యక్షా,-ఈ అమెండ్‌మెంట్ బిల్లు గురించి నేను మొదటే చెప్పినట్లు చాలా డబ్బు వస్తుంది. అయితే అది మళ్లీ మన స్థానిక సంస్థలకు ఇవ్వడానికి వీలవుతుందన్న అభిప్రాయంతో చేశాము. ఇందులో పొందుపరచిన అంశాల గురించి గౌ.సభ్యులు బొమ్మా వెంకన్న గారు, నరసింహయ్య గారు, హరి బాబు గారు, శోభ గారు మాట్లాడుతూ ఆల్‌మోస్ట్ అందరు కూడా సమర్థించినందుకు వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే బొమ్మా వెంకన్నగారు అంతా మంచిగానే వుందని చెప్పి కూడా మేము అపోజ్ చేస్తున్నామని ఒక మాట అన్నారు. సరే వారు అపోజిషన్‌లో వున్నారు కాబట్టి అపోజ్ చేయడానికితప్పకుండా వారికి ఆ హక్కు, అధికారం వున్నాయి. అయితే వారిని కూడా పర్స్యుయేడ్ చేసి దానికి సపోర్ట్ చేసే విధంగా వారు లేవనెత్తిన విషయాలన్నిటికీ క్లారిఫై చేస్తాను. కమీషనర్‌కు డెలిగేషన్స్ ఆఫ్ పవర్స్ ఇదివరకే వున్నాయి కదా మళ్లీ అమెండ్ చేసి తీసుకురావలసిన అవసరమేముందని అడిగారు.

కమీషనర్‌కు ఇదివరకు APGST act కింద వున్న అధికారాలు, విధులను ప్రస్తుతం చేస్తున్న ఈ ప్రొఫెషన్ టాక్స్ విషయంలో లేవు కాబట్టి, వాటిని కూడా దీని పరిధిలోకి తీసుకురావలసిన అవసరం ఉంది కాబట్టి దీనికోసం అమెండ్‌మెంట్ చేయవలసిన అవసరం ఏర్పడింది. ఎందుకంటే ఈ ప్రొఫెషన్ టాక్సును వసూలు చేసుకునే బాధ్యతను ఆయా స్థానిక సంస్థలకు అప్పగించినట్లయితే సంబంధిత లోకల్ బాడీస్ సమర్థవంతంగా వసూలు చేసుకోలేవన్న ఉద్దేశంతోనే ఈ బాధ్యతను ఇదివరకే సేల్స్ టాక్సును వసూలు చేస్తున్న డిపార్టుమెంటుకు అప్పగించినట్లయితే వారు సమర్థవంతంగా వసూలు చేసి సంబంధిత లోకల్ బాడీస్‌కు అప్పజెప్పగలరన్న అభిప్రాయంతోటే ఆ డిపార్టుమెంటుకు ఈ బాధ్యతను కూడా అప్పగించడానికి వీలుగా దీనికి సంబంధించిన చట్టంలో ఆ మేరకుఒక ప్రొవిజన్ పొందుపరచడం కోసమే ఈ అమెండ్‌మెంటును తీసుకురావలసి వచ్చింది. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారాల గురించి, వాటివలన వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి గౌ.సభ్యులు చెప్పడం జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారాలనేవి సర్వసాధారణంగా వుంటాయి. అయితే దానికి సంబంధించి ఏదైనా ఇబ్బంది తలెత్తితే దాని పైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఇక రవాణా వాహనాలకు సంబంధించి ఇప్పుడు ఒక వాహనానికి 750 రూపాయల ప్రకారం

వసూలు చేసే బాధ్యతను ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంటుకు అప్పగిస్తూ ఒక ప్రొవిజన్ తీసుకురావడం జరిగింది. ఎందుకంటే రవాణా వాహనదారులు తాము కట్టవలసిన వృత్తి పన్ను నుంచి తప్పించుకునే వీలులేకుండా వారికి నిత్యం డీలింగ్స్ జరిపే ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంటుకు దానిని అప్పగించడం వల్ల ఆ విధంగా తప్పించుకునే వీలు ఉండదన్న ఉద్దేశంతో ఆ విధంగా చేయడం జరిగింది. ఇక ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వాహనాలకు ఎగ్జెంప్షన్ ఇవ్వడం జరిగింది. అందుకే ఆర్.టి.సిని దీని నుండి మినహాయించడం జరిగింది. అదే విధంగా, ప్రభుత్వ స్కూళ్లకు సంబంధించిన వాటి పై కూడా ఈ టాక్సును

మినహాయించడం జరిగింది. ఎంతోమంది నిరుద్యోగ యువకులు చిన్న చిన్న స్కూళ్లను పెట్టుకుని వుపాధి పొందుతున్నారు, వారి మీద ఎందుకు ఈ ట్యాక్స్‌ను వేస్తున్నారని అన్నారు. వారిమీద కొత్తగా పన్ను ఏదీ వేయడం లేదు. వున్న దానినే తగ్గిస్తున్నాము.అదేవిధంగా మిగతా విద్యాసంస్థలుఅయితే, ప్రయివేటు విద్యా సంస్థలు జూనియర్ కాలేజీలు మొదలైన వాటికి 2,500 కలెక్ట్ చేస్తున్నారని అంత మొత్తం చిన్న చిన్న విద్యా సంస్థలకు ఎక్కువ భారం పడుతుందన్న ఉద్దేశంతో నిరుద్యోగ యువకులు నడుపుకుంటున్న చిన్న చిన్న విద్యా సంస్థలకు ఆ మొత్తాన్ని పూర్తిగా ఎత్తివేసినట్లయితే బాగుంటుందని కొందరు సూచించడం జరిగింది. అయితే వారు చెప్పినట్లు ఆ మొత్తాన్ని కూడా పూర్తిగా ఎత్తివేస్తే ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతుందన్న ఉద్దేశంతో ంఅది ఏమాత్రం సమంజసంగా వుండదని అందువల్ల దానిని తగ్గించడం జరిగింది. అందుకోసం చట్టంలో ఆ మేరకు ఒక సవరణ తేవడం జరిగింది.

సా.4.40

ఇందులో నిరుద్యోగానికి సంబంధం లేదు. ఏ ప్రొఫెషన్ చేసినా సరే, టీచర్స్ గాని, లాయర్స్ గాని, డాక్టర్స్ గాని వీరందరికీ ప్రొఫెషనల్ ట్యాక్స్ వుంటుంది. పొలిటీషియన్స్‌కు ప్రొఫెషనల్ ట్యాక్స్ వుందో లేదో గాని as long as we receive salaries, we have to pay Professional Tax. ఆ విద్యా సంస్థలను ఎందుకు మెన్షన్ చేశామంటే అన్ని సంస్థల గురించి ఇక్కడ రాలేదు. పదవతరగతి పై బడిన తరగతులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలలు మరియు అన్ని ఇతర విద్యా సంస్థలు మరియు ట్యుటోరియల్స్ కు ట్యాక్స్ రూ. 2500/- అలాగే వుంటుంది. కేవలం స్కూల్స్‌లో వున్న ఇబ్బందులను బట్టి చేయడం జరిగింది. నేను ప్రతిపాదించిన సవరణలన్నీ కూడా సభ్యులందరికీ ఆమోదయోగ్యంగా వుంటాయని భావిస్తూ, ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, ఈరోజు మనముందుకు రెండు బిల్లులు వచ్చాయి. ఒకటి మున్సిపాలిటీలకు సంబంధించిన బిఆర్ఎస్ బిల్లు, మరొకటి కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటుకు చెందినది. ఈ రెండు బిల్లులు కూడా ఎన్‌క్రోచ్‌మెంట్ బిల్స్‌లా నాకు కనిపిస్తున్నాయి. ఎన్‌క్రోచ్‌మెంట్ బిల్స్ అని ఎందుకు అంటున్నానంటే, ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను నిర్ధేశించడానికి కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటుకు ఏమి సంబంధం సార్? Commercial Tax Department is a collection agent only.

శ్రీ కాగిత వెంకట్రావుః అధ్యక్షా, ఇప్పుడు రెండు బిల్స్ వున్నాయి. అదే విధంగా డిమాండ్స్‌పై రిప్లై చెప్పాలనుకుంటున్నాం, ఇంకా డిమాండ్స్ మీద ముగ్గురు మాట్లాడవలసివుంది. ఒక బిల్లు మీద ప్రతి పార్టీ నుండి ఒక మెంబరే మాట్లాడాలని ముందుగా అనుకున్నాం . ఒకే పార్టీకి చెందిన పలువురు సభ్యులు బిల్లుపై పదేపదే మాట్లాడితే ఎలా? ఒక్కరు మాట్లాడితే తర్వాత మంత్రిగారు సమాధానం చెబుతారు , సరిపోతుంది కదా !

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః ఇది చట్టసభ సార్. ఇంతకన్నా ఉత్తమమైన వేదిక మరొకటి లేదు. సభలో చట్టాలు చేసేటపుడు ఈవిధమైన చర్చ జరగవలసిన అవసరం వుంది. ఈ ప్రొఫెషనల్ ట్యాక్స్ అన్నది స్థానిక సంస్థలకు సంబంధించినది. దీంతో కమర్షియల్ డిపార్టుమెంటుకు ఏమాత్రం సంబంధం లేదు. కమర్షియల్ డిపార్టుమెంటు కేవలం కలెక్షన్ ఏజెంట్ మాత్రమే. పి. టి. ను పెంచడానికి గాని, తగ్గించడానికి వీరికి ఎలా అధికారం వస్తుంది? కమర్షియల్ ట్యాక్స్ వారు ఏ ట్యాక్స్ గురించి మాట్లాడుకున్నా వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజలు వణికిపోతున్నారు. వెన్నుపూసలో చలిపుట్టే పరిస్థితులు ఏర్పడ్డాయి ఈరోజు. అధ్యక్షా, ఈరోజు బ్రతకలేని లెక్చరర్స్ వున్నారు, కోట్ల రూపాయలు సంపాదించే ఇనిస్టిట్యూషన్స్ వున్నాయి. మంత్రిగారు ఇంతకు ముందు చాలా బాగా చెప్పారు. చిన్నచిన్న స్కూల్స్ వాళ్లు, ఏడవ తరగతి వరకు చెప్పే వాళ్లంతా వచ్చి మమ్ములను రిక్వెస్ట్ చేశారు, అందుకని తగ్గించామన్నారు. వాళ్లకు మాత్రమే తగ్గించింది కాదు ఇది, ఈ కార్పోరేట్ కాలేజీలతో సహా తగ్గించారు. నిజానికి ఈ బెనిఫిట్ ఎవరికోసం? ఒక్కొక్క స్కూల్‌లో ఎంతమంది వున్నారు, ఆ విద్యార్థుల సంఖ్యను బట్టి, వసూలు చేస్తున్న

ఫీజులను బట్టి ట్యాక్స్ విధించివుంటే చాలా బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇంతకు ముందు మాట్లాడుతూ సభ్యులు హరిబాబుగారు చెప్పారు. గోనె సంచుల్లో డబ్బులు తీసుకపోయే ఇనిస్టిట్యూషన్స్ వున్నాయి. ఆవిధంగా గోనె సంచుల్లో డబ్బులు తీసుకపోయే ఇనిస్టిట్యూషన్స్‌కు రూ. 2500/- లే, ఏమీ లేకుండా రూ. 20, 30 ల నామమాత్ర ఫీజు తీసుకుని సేవా భావంతో పది మంది నిరుద్యోగులు కలిసి పెట్టుకున్న ట్యుటోరియల్స్‌కు, అదే విధంగా ట్యూషన్స్ చెప్పే వారికి, చిన్నచిన్న స్కూల్స్ వాళ్లకు కూడా అదే మొత్తంలో సమానంగా ట్యాక్స్ వేయడం ధర్మమా? అని అడుగుతున్నాను. నేడు చిన్నచిన్న పల్లెల్లో సైతం ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ వున్నాయి. వీరందరికీ అనువుగా వుండేందుకు మంత్రిగారు ఇంతకు ముందు చెప్పిన స్లాబును మార్పు చేయాలని కోరుతున్నాను. ప్రొఫెషనల్ ట్యాక్స్
అన్నది మున్సిపాలిటీలకు, పంచాయితీలకు సంబంధించినది. దాన్ని మీరు(కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటు) తొందరగా వదలుకోవాలని ఈ సభా ముఖంగా కోరుతున్నాను. పి. టి. రూపంలో మీరు కలెక్ట్ చేసిన ఎమౌంటు ప్రభుత్వ బకాయిల చెల్లుబడికే పోతోంది, స్థానిక సంస్థలకు చెందాల్సిన డబ్బు ఎప్పటికపుడు వారికి క్రెడిట్ కావడం లేదు.

అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ వికేంద్రీకరణ అన్నారు. కమీషనర్‌కు వుండే అధికారాలను డెప్యూటీ కమిషనర్‌కు ఈరోజు దఖలు చేస్తున్నామన్నారు. మనకు ఎప్పుడు ఏది అవసరమైతే అప్పుడు ఏకీకరణ, వికేంద్రీకరణలు జరగుతుంటాయి, ఈ ప్రభుత్వం ఆవిధంగా చేస్తోంది. వాస్తవంగా చూస్తే, కమీషనర్ మంత్రులకు, అధికారంలో వున్న నాయకులకు అందుబాటులో వుండరు. వీళ్ల చెప్పినట్లు ఆయన చేయరు కాబట్టి ఆ అధికారాలను తీసేసి వాటిని డెప్యూటీ కమీషనర్‌కు ఇస్తున్నారు. ఆవిధంగా ఇస్తే ఫలానా వ్యక్తిని పట్టుకోమంటే పట్టుకుంటాడు, ఫలానా లారీని వదలేయమంటే వదలేస్తాడు, వీళ్ల చెప్పుచేతల్లో వుంటారు డెప్యూటీ కమిషనర్లు . అందుకే అధికార వికేంద్రీకరణ చేస్తున్నారు. దానికి తప్ప వేరే దానికి ఈ బిల్లు పనికి రాదు. వాస్తవంగా పి.టి. ను కలెక్ట్ చేయాల్సింది స్థానికసంస్థలు, వాటికి మీరు అధికారాలు దఖలు చేయాలని, ఆవిధంగా చేస్తే చాలా బాగుంటుందని ఈ సభాముఖంగా కోరుతున్నాను. మీరు ఆవిధంగా అధికారాలను దఖలు చేస్తే స్థానిక సంస్థలు బలపడతాయి. కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటు కేవలం కలెక్షన్ ఏజెంట్ మాత్రమే. పి.టి. ను తగ్గించడానికి గాని పెంచడానికి గాని ఎటువంటి అధికారం లేదు. కాబట్టి ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేస్తే బాగుంటుందని నేను ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. ఇప్పుడుండే పరిస్థితుల్లో, డిసి లకు అధికారాలను ఇస్తున్నామన్నారు. అయితే ఒక్కొక్క డి.సి. ఏవిధంగా పని చేస్తున్నారో ఈ సందర్భంగా చెప్పాలి కదా!

ఛైర్మన్‌: వాళ్లు ఎలా చేస్తున్నారన్న విషయం ఇక్కడ అనవసరం . don't go into details. Kindly confine to the subject.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: వాళ్లు అన్యాయంగా పని చేస్తుంటే వదలేద్దామా సార్? దాని గురించి అందరికీ తెలియజేయవలసిన అవసరం వుంది. ఫెయిర్‌గా వుండాలి కాబట్టి ఆ విషయాలను చెప్పదలుచుకున్నాను. సార్, మీకు తెలిసినా చెప్పలేరు, కనీసం మాతోనైనా చెప్పించండి. ఈ డి. సి. ల ప్రవర్తన విషయం ఎలా వుంటుందంటే నెల్లూరుకు, ప్రకాశం కు తేడా వుంటుంది. ఒక వ్యాపారికి, మరొక వ్యాపారికి తేడా వుంటుంది. మనిషి మనిషికి, కుల కులానికి, మతానికి తేడా వుంటుంది. అటువంటి వాళ్లకు ఇంత పెద్ద పవర్ అప్పజెప్పితే ఇక చెప్పుచేతల్లో పని చేస్తారా? కాబట్టి దయచేసి ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించండి. అదే విధంగా చిన్న స్కూల్స్ గురించి చెప్పారు. అసలు మీరు క్రైటీరియా క్రింద తీసుకోవలసింది సదరు స్కూలులో వున్న విద్యార్థుల సంఖ్యను గాని ఆ స్కూలు హోదాను కాదు. విద్యార్థుల సంఖ్య ఏడు వందలు, వెయ్యి వున్న చిన్న స్కూల్స్ కోసం ఆవిధంగా చేయండి. అప్పుడే తాము అనుకున్న విధంగా ప్రభుత్వం స్పందిస్తోందని ప్రజలకు అభిప్రాయం కలుగుతుంది. ఈ బిల్లును ఖచ్చితంగా సెలెక్ట్ కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, ఇప్పుడు పి. టి. కొత్తగా పెట్టింది కాదు. 1987లో ఈ సభ పాస్ చేసినటువంటి యాక్ట్ అది. స్టేట్ లిస్టులో రాష్ట్ర ప్రభుత్వానికి వున్నటువంటి అధికారాల దృష్ట్యా దీన్ని స్థానిక సంస్థలకే ఇచ్చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ యాక్ట్ ప్రకారం పి.టి. రాష్ట్రమంతటా ఒకే విధంగా ఉండాలనే అభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సభలోనే చట్టం చేయడం జరిగింది. అంతేగాని కొత్తగా వచ్చిందేమీ కాదు. ఈ చట్టం ప్రకారం ట్యాక్స్‌కలెక్షన్ డిపార్టుమెంటు కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటు. This is only a collection agent.

పా 4.50

It is not nothing to do with that. ప్రభుత్వంలో ఇప్పుడు కమర్షియల్ ట్యాక్సెస్ డిపార్టుమెంటు ద్వారా ఎందుకు ఈ ఎమెండ్‌మెంట్స్‌ని పైలట్ చేస్తున్నారు అనే విషయం వచ్చినప్పుడు ప్రభుత్వం is a unified integrated whole. దీనిలో కలెక్షన్ పవర్స్ యిచ్చారు తప్ప అది డిపార్టుమెంట్‌లో వున్నప్పుడు internal consultation with Municipal Administration Department కాని సమన్వయం జరుపుకున్న తరువాతనే మేము ఇది తీసుకువచ్చాం . కాబట్టి ఇందులో సంస్థలను అడగకుండా చేసింది గాని, కొత్తగా చేసింది గాని ఏమీలేదని నేను తెలియజేస్తున్నాను. అదే విధంగా వారు యింకొక విషయం చెప్పారు. ఈ ఎమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చినందున స్థానిక సంస్థలకు రావలసిన ఆదాయం తగ్గుతుందని ఒకవైపు అంటూనే ఇంకొకవైపు కొంత exemption నే చేయమని అంటున్నారు. యాక్చ్యువల్‌గా ఎక్కువ పెంచడానికి కూడా మనకు అవకాశం లేదు. యాక్చ్యువల్లీ 20,25 కోట్ల రూపాయలు ఆదాయం పన్ను చెల్లించే జూనియర్ కాలేజస్ వంటి పెద్ద సంస్థలు చాలా వున్నాయి. అయితే టీచర్స్ ఎంతమంది వుంటారు. వీరిపైన కూడా ప్రొఫెషనల్ టాక్స్ పడుతుంది. చిన్న సంస్థ అయినా, పెద్ద సంస్థ అయినా ఈ రు.2,500 కామన్ గా వుంటుంది. It has nothing with the number of employees. ఈ స్కూల్స్‌లో ప్రత్యేకంగా వచ్చి, వాళ్లు ఇబ్బంది పడుతున్నారని చెప్పినందు వలన, తక్కువ సంఖ్యలో పిల్లలున్నారని చెప్పినందువలన మనం ఒక స్టాండర్డ్ రేటు పెట్టాలనే అభిప్రాయంతో రు.750లు చేశాం తప్ప అది రు.750, 1500, 2500 కంటె ఎక్కువ చేయడానికి మనకు అవకాశం లేదు. ఈ టాక్స్ పెంచాలని ఒకవేళ వాళ్ల ఉద్దేశ్యం అయితే అటువంటి ప్రపోజల్, ప్రొఫెషనల్ టాక్స్ పెంచాలనేటటువంటి తీర్మానం తెస్తే Government will examine that proposal. కాబట్టి దీనిని ఆమోదించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. సెలెక్ట్ కమిటీకి రెఫర్ చేయవలసినటువంటి అవసరం లేదు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, స్థానిక సంస్థలకు ఈ ప్రొఫెషనల్ టాక్స్‌స్ యిచ్చి వేయడం వల్ల ఏ మున్సిపాలిటీకి ఎంత యిచ్చారు అనేది మంత్రిగారు చెప్పవలసిన అవసరం వుంది. ఇప్పటివరకు ప్రొఫెషనల్ టాక్సెస్‌ని హడ్కోకు గాని, లేకుంటే ఇంకొక దానికి షేర్ క్రింద తీసేసుకుంటున్నారు గాని ప్రొఫెషనల్ టాక్స్‌గా మున్సిపాలిటీకి కూడా రావడం లేదని మరొకసారి గమనించండి. అదే విధంగా ఇంకొక చిన్న విషయం నేను అడుగుతున్నాను. ఈ స్థానికసంస్థలు పోవాలి అంటూనే వాటిని తీసేయమని నేను అంటున్నాను అని అన్నారు. నేను అలా తీసివేయమని అనలేదు.వాటిని తీసివేయమంటే, ఏమీ లేకుండా ఒట్టి పుణ్యానికి ఎందుకు కలెక్ట్ చేయాలి సార్? వాళ్లు బతకలేనటువంటి ట్యూషన్లు మాత్రమే చెబుతున్నారు, ఎందుకు సార్ కలెక్ట్ చేయాలి అని మాత్రమే అడిగాను. దానికి గాను మేము చెబుతున్నాం సార్. మాకు స్థానికసంస్థలకు ఇక్కడ ఎనుంచి ప్రొఫెషనల్ టాక్సెస్ ఏమీ రావడం లేదు. ఎన్ని మున్సిపాలిటీలకు ఇచ్చారో మీరు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విజయ రామారావు: అధ్యక్షా, మనకు 2001-02 తరువాత ఇంతవరకు యాక్చ్యువల్లీ 1999-2000 నాటి రు.110 కోట్లు వసూలు అయినది. తరువాత 2000-01 లో 1029 కోట్ల 85 లక్షలు వసూలు అయినది. 2001-02లో రు. 138.91 కోట్లు వసూలు అయినది. ఇది ఇంప్రూవ్ అవుతుంది. బాగా కలెక్ట్ చేయబట్టి ఇది ఇంప్రూవ్ అవుతుంది. తరువాత మున్సిపాలిటీలకు 2001-02లో రు.200 కోట్లు ఎక్కువ యిచ్చారు. ఇది మనకు యివ్వడం మొదలుపెట్టిన తరువాత 1999-2000 లోనే ఇది prompt గా యివ్వడం మొదలైనది. అంతకు ముందు అకౌంట్ సరిగా లేక, ఏ ప్రాంతంలో ఎవరు

వుంటున్నారో సరిగా తెలియక, ఒక చోట పనిచేసే వారు ఇంకొక చోట వారు వుండడం వలన మొదలైన ఇటువంటి ఇబ్బందుల వలన కొంచెం ఆలస్యము అయినది. కాని స్థానిక సంస్థలకు సమర్థవంతముగా యివ్వడం 1999-2000 నాటికి బాగా జరిగింది. దీని మీద ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సవివరంగా అన్ని విషయాలు ఆలోచించి, పటిష్టమైనటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఫైనాన్స్ డిపార్టుమెంటుకి యిచ్చినందువలన రు.56 కోట్లు ఆ సంవత్సరము యిచ్చాము. ఆ తరువాత అకౌంట్స్ సెటిల్ అయిన తరువాత 2000-01లో రు.91 కోట్లు రిలీజ్ చేశాము. 2001-2002 లో రు.200 కోట్లు అంటే పాత ఎరియర్స్‌తో సహా రిలీజ్ చేయడం జరుగుతుంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరము పంచాయితీకి గాని, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలకు గాని, కార్పోరేషన్‌లకు గాని వెంటనే రిలీజ్ చేయడం జరుగుతుంది. వారు ఏ మున్సిపాలిటీకి ఎంత వచ్చిందని అడుగుతున్నారు. ఆ వివరాలు కావాలంటే ఆ లిస్టు నేను సభలో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా వున్నానని చెప్పి మనవి చేస్తూ, ఈ సవరణను అంగీకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002" , be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideraton.

CLAUSES - 2 TO 4

CHAIRMAN: Now, I will put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4 and they are before the House.

Now, the question is :

" Clauses 2 to 4 do stand part of the Bill."

( Pause )

The motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

CLAUSE - 1

CHAIRMAN: For Clause 1, there is one Official Amendment and it is before the House.

OFFICIAL AMENDMENT

SRI K. VIJAYA RAMA RAO : Sir, with your permission, I beg to move :

" That in Sub-Clause (1) of Clause 1 for "2002" substitute "2003".

CHAIRMAN: Motion moved. Now, the question is:

" That in Cub-Clause (1) of Clause 1 for "2002" substitute "2003".

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN : Now, the question is :

" That Clause-1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-1 as amended was added to the Bill.

ENACTING FORMULA

OFFICIAL AMENDMENT

CHAIRMAN: For Enacting Formula, one Official Amendment is there and it is before the House.

SRI K. VIJAYA RAMA RAO : Sir, with your permission, I beg to move :

" That in the Enacting Formula, for " 53rd Year " substitute " 54th Year".

CHAIRMAN: Motion moved. Now, the question is:

" That in Cub-Clause (1) of Clause 1 for "2002" substitute "2003".

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: Now, the question is :

" That Enacting Formula as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Enacting Formula as amended was added to the Bill.

CHAIRMAN : Now, I would request the Minister for Commercial Taxes to move the Bill for Passing.

SRI K. VIJAYA RAMA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002 " be passed.

CHAIRMAN : Motion moved. Now, the question is:

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2002 " be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN : Now, I would request Sri N. Raghuveera Reddy to move the Statutory Resolution.

## చట్టబద్ధ తీర్మానము

## 2003, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ ఆర్డినెన్స్ (ఆర్డినెన్స్ నెం.1/2003)ను నిరాకరిస్తూ

SRI N. RAGHUVEERA REDDY : Sir, with your permission, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Regularization of the unauthorized constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Ordinance, 2003 ( A.P. Ordinance No. 1 of 2003) promulgated by the Governor on 22nd January, 2003."

CHAIRMAN : Statutory Resolution moved.

సా. 5.00

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ బిల్లు

**(ఎల్.ఎ.బిల్. నెం.3/2003)**

(ఆమోదించబడినది)

SRI B.V. MOHAN REDDY: Chairman sir, I beg to move:

" That the Andhra Pradesh Regularization of unauthorized constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Regularization of unauthorized constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

శ్రీ బి.వి. మోహన రెడ్డి: అధ్యక్షా, ఈ సందర్భంలో మీ ద్వారా కొన్ని విషయాలు గౌరవసభ్యులకు తెలుపుతున్నాను. 2003లో ఎల్.ఎ బిల్లు మూడు లోని రెండవ పేజీలో 14 వ పంక్తిలో అప్ టు 200 చ. మీ లకు బదులుగా పొరపాటున 200 కి. మీ అని తప్పుగా ముద్రించబడిందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

( అంతరాయం)

అధ్యక్షా, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మరియు పట్టణ అభివృద్ధి సంస్థలలో జరిగిన అక్రమ కట్టడాలను ఈ సభలో క్రమబద్దీకరించడం కోసం ఉద్దేశించిన బిల్లు ......

(అంతరాయం)

అధ్యక్షా, 2.1.03లో ఆర్డినెన్సు ఒకటి జారీ చేయబడింది. ఈ బిల్లు సదర ఆర్డినెన్సు స్థానే ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి ఉద్దేశాలు చాలా క్లుప్తంగా తెలియపరుస్తాను. 1992 వ సంవత్సరంలో హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 200 చ.మీ ప్లాటులో అక్రమ కట్టడాలు నిర్మించి నిర్మాణదారులు అపరాద రుసుము చెల్లించని యెడల వాటిని క్రమబద్దీకరించడానికి చర్యలు తీసుకున్నాము. మొదటిసారిగా 12.2.92 జీ.ఓ.యం .ఎస్. నెం . 20లో ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి. అటు తరువాత ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ సంస్థలకు అన్ని పట్టణాలకు, ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి. 1999 వ సంవత్సరంలో యఫ్.ఎ.ఆర్ పాలసీ, బిల్డింగ్ రూల్స్‌ను రూపొందించి 31.7.98 న జి.ఒ.యం .ఎస్. నెం . 123 లో ఉత్తర్వులు చయబడ్డాయి. ఇంతకు ముందు భవన నిర్మాణాలకు సంబంధించి ఎలాంటి మార్పులు సడలించరాదని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అక్రమ కట్టడాలను నిర్మించిన నిర్మాణదారులు కొంతమంది వాటిని కొని, అందులో కాపురం వుంటున్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్మించిన వారు తమంత తాము ముందుకు వచ్చి ఎవరైన డిక్లరేషన్ ఇచ్చి అపరాధ రుసుం చెల్లించడానికి చెల్లించిన తరువాత అలాంటి కట్టడాలను క్రమబద్దీకరించడానికి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. ఇందులో 1.1.85 నుండి 3.6.96 నాటికి ముందుగా నిర్మించిన కట్టడాలను క్రమబద్దీకరణ చేయు పథకం ఇది. ఈ పథకం గురించి 30.7.90న జి.ఓ. 419 లో సమగ్ర ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. జి.ఓ. 119 విషయంలో ప్రభుత్వ ఉత్తర్వుల పై కొంత మంది కోర్టుకు వెళ్లారు. కోర్టులో స్టే ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఆ స్టేను తొలగించవలసిందిగా హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఆ పిటీషన్ పరిశీలించిన తరువాత హైకోర్టు స్టేను ఎత్తివేసింది. 4.9.99 నాడు అదే జీ.ఓ ని సవరణలు చేస్తూ రాష్ట్ర హైకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ ఎడ్యుకేషన్ క్రింద డివిజన్ బెంచ్ దాఖలు చేశారు. మరి రిట్ పిటీషన్ దాఖలు చేసినప్పుడు అక్కడ హైకోర్టు వారు ప్రభుత్వానికి చట్ట పరంగా అక్రమ కట్టడాలను క్రమబద్దీకరించే అధికారం లేదని చెబుతూ, 419 జీ.ఓ కొట్టి వేయడం జరిగింది. హైకోర్టు తీర్పును అనుసరించి వేలాది భవనాలు పడగొట్టవలసి వస్తుంది. ప్రజలకు చాలా ఇబ్బంది వస్తుంది. మున్సిపాలిటీలలో అంతకు ముందు అపరాధ రుసుం వసూలు చేసి డబ్బు కూడా వాపసు తీసుకునే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు విషయాన్ని దృష్టిలో పెట్టుకొని హైకోర్టులో ప్రభుత్వం రెవ్యూ పిటీషన్ కూడా దాఖలు చేసింది. ఇవన్నీ ఆలోచన చేసిన తరువాత అడిషనల్ అడ్వొకేట్ జనరల్ సలహా మేరకు 1.1.95 తరువాత నిర్మాణం చేపట్టిన అక్రమ కట్టడాలను క్రమబద్దీకరించిన తరువాత ఉత్తర్వులు అధికారుల వద్ద కల్పించడానికి 2.1.2000 న ఆర్డినెన్సు ప్రభుత్వం జారీ చేసింది. ఆర్డినెన్సు కాపీ ఇదివరకు సమర్పించడం జరిగింది. శాసనసభ ఆమోదం కొరకు ప్రవేశపెడుతున్నాము, కాబట్టి గౌరవసభ్యులు ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, మన ప్రతిపక్ష శాసనసభ్యులు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఇతర గౌరవ శాసనసభ్యులు ఆర్డినెన్సు వ్యతిరేకిస్తూ శాసనసభలో ప్రవేశపెడుతున్నారు, కాబట్టి వారు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ, గతంలో ఇచ్చిన ఆర్డినైన్సుకు బిల్లు తెచ్చామని చెబుతున్నాను. ఈ విషయాలు మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారిని నేను అడగాలనుకున్నది వారే చెప్పేసారు. ఆర్డినెన్సు ఇవ్వవలసినంత అవసరం ఏముంది? మాకు ఎందుకు తెలియదు సార్. అసెంబ్లీ లేదనే కదా మీరు ఆర్డినెన్సు తెచ్చారు. ఇది 1992లో చేసినటువంటి పరిస్థితి. ఆ తరువాత 1998లో చేసినటువంటి చేశారు. దీనికి ఎందుకు ఈరోజు అంత తొందర, దేనికోసం అంత తొందర? జి.ఒ.నెం . 4919 ఆర్డినెన్సు మూలంగా తీసుకొచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే దొడ్డిదారిన తెచ్చారు. దీని ఇంప్లిమెంటేషన్ అయిపోయింది. ఈరోజు రెండు అంకణాలను నాలుగు అంకణాలకు కరెక్టు చేసినటువంటి రుసుము ఒకసారి

మనం ఆలోచిస్తే, దేనికి కొట్టివేసిందనే విషయాన్ని మీరు పరిగణనలోకి తీసుకురావలసిన అవసరం వుంది. హైదరాబాదులో కానివ్వండి మిగతా మునిసిపాలిటీలలో కానివ్వండి, ఈ ఆర్డినెన్సు ప్రత్యేకించి కొంతమందికి మాత్రమే. కొంతమంది ధనవంతులు వాళ్ల ఇళ్లను కాపాడుకోవడానికి ,వాళ్ల షాపింగ్ కాంప్లెక్సులను కాపాడుకోవడానికి చేసినటువంటి ఆర్డినెన్సు. ఈ బిల్లు కాకుండా ఇంకొక బిల్లు కూడా వచ్చింది. ఖాళీ స్థలాలను ఆక్షన్ వేసుకోవాలని వచ్చింది. ఆక్షన్‌వేసి దాంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టమని మున్సిపాలిటీలకు ఒక జీ.ఒ ఇచ్చారు. ఇవన్నీ కూడా ఉన్నటువంటి పురపాలక సంఘాల ఆస్తులను అణగదొక్కడం తప్ప ఇంకొకటి కాదు. దాని తరువాత ఈరోజు మనము బి.ఆర్.ఎస్ క్రింద పర్మిషన్ ఇచ్చినవాటన్నిటికి రేపొద్దున రోడ్ వైడనింగ్ చేసి మరలా మనం పగులగొడుతున్నాము. అదే విధంగా 1996 లో జి.ఒ.యం .ఎస్. నెం . 243 వాణిజ్య భవనాల మీద ఇచ్చారు. అదే విధంగా 1996లో జి.ఒ.యం.ఎస్. నెం . 382 ఇచ్చారు. మంగుళూరు పెంకులు, సిమెంటు రేకులని చెప్పారు. ఈ విధంగా 1998లో వన్ టైం సెటిల్‌మెంట్ ఒకటి రేజ్ చేశారు. వన్ టైం సెటిల్‌మెంట్ సార్ ఇది మాత్రం . అక్రమ నిర్మాణాలు చేసుకుంటే 98లో ఇన్ని ఇళ్లు ఏ విధంగా కట్టబడి జరుగుతున్నాయి. మంత్రి గారికి తెలిసే ఉంటుంది, ప్రభుత్వానికి తెలిసే ఉంటుంది. పర్మిషన్ వచ్చిన తరువాత ఈ జి.ఒ ఇచ్చిన తరువాత అక్రమంగా అంతో ఇంతో అమౌంట్ కట్టవలసిన వాళ్లు ఈ బిల్డింగ్స్ కట్టిన మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను.

సా.5.10

కొంతమంది వ్యక్తుల ప్రయోజనం కోసం, కొంతమంది షాపింగ్ కాంప్లెక్స్‌ల పరిరక్షణ కోసం చేసింది తప్ప, మరొకటి కాదు. 1985 నుండి 1998 వరకు కట్టబడిన అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేయడం కోసం అని అన్నారు. ఈనాడు రోడ్ వైడెనింగ్ సందర్భంగా ఎన్ని భవనాలు పోతున్నాయో ఒకసారి ఆలోచించండి. పదమూడు సంవత్సరాలపాటు టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ నిద్రపోతోందా అని అడుగుతున్నాను. అక్రమ కట్టడాలను కట్టనిచ్చింది మీరు కాదా అని అడుగుతున్నాను. పురపాలక సంఘాలు కాదా అని అడుగుతున్నాను. ఈనాడు అక్రమ కట్టడాలను తొలగించడానికి యింకా ఎక్కువ డబ్బు అవుతుందట. ఒక్క ప్రొక్లెయినర్‌తో కొడితే సరిపోతుంది. దానివల్ల అధికవ్యయం కాదు. ఈజీవోలు పురపాలక సంఘాల స్థలాలను ఆక్రమించడానికి తప్ప మరొకదానికి పనికిరావు. అక్రమ కట్టడాలను అరికట్టాలంటే ఎక్కువ ఎంప్లాయిస్ కావలసి వుంటుంది. టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో తగిన మెషినరీ వుందా అని అడుగుతున్నాను. వీటికి కారణం మీరు కాదా అని అడుగుతున్నాను. ఒక్కొక్క మునిసిపాలిటీలో, టౌన్‌ప్లానింగ్ ఆఫీస్‌లో ఎంతమంది ఎంప్లాయిస్ వున్నారు? సరిపడ ఎంప్లాయిస్ వున్నారా, లేదా? బిఆర్‌యస్ రావడానికి కారణం అక్రమ కట్టడాలే. ఆవిధంగా రాకుండా చూడవలసింది టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్. ఆ డిపార్ట్‌మెంట్‌లో ఖాళీలు వుండడం వల్ల అక్రమ కట్టడాలు కానివ్వండి, అక్రమ లేఅవుట్స్ కానివ్వండి వచ్చిన మాట వాస్తవం . డెప్యూటీ ప్లానింగ్ డైరెక్టర్స్ పోస్టులు నాలుగు ఖాళీగా వున్నాయి. అసిస్టెంట్ సివిల్ సిటీ ప్లానర్స్ పోస్టులు 13, డిపివోస్ పోస్టులు 9, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్స్ పోస్టులు 8 ఖాళీగా వున్నాయి. టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ వోవర్‌సీస్ , బిల్డింగ్ యిన్‌స్పెక్టర్స్ పోస్టులు 110 ఖాళీగా వున్నాయి. ఈ రకంగా ఖాళీలు వుండడంవల్ల అక్రమ కట్టడాలు, అక్రమ లేఅవుట్స్ వస్తున్నాయి. దాదాపు 13 సంవత్సరాలకు ముందు జరిగిన తప్పులను , కొత్తవాటితో కలిపి బిల్ తెచ్చిన తరువాత, ఎమెండ్‌మెంట్స్ తెచ్చిన తరువాత కూడా కట్టిన కట్టడాలను కూడా ఒప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మనం క్యాడర్ స్ట్రెంగ్త్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుంది. అది లేనప్పుడు తప్పులు జరుగుతాయి. వారి ప్రమోషన్స్ కూడా ఆగిన మాట వాస్తవం . నెల్లూరులో దాదాపు 22 నెలలుగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లేరు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లేకపోతే ప్లానింగ్ ఎలా సర్? టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ లేరు, బిల్డింగ్ యిన్‌స్పెక్టర్స్ లేరు. ఇదంతా ఎవరు చేస్తున్నారు? కొన్ని మునిసిపాలిటీలలో ఛైర్‌పర్సన్స్ టిపిఓలుగా వుంటున్నారు. నెల్లూరు ఛైర్‌పర్సన్ టిపివోగా వ్యవహరిస్తున్నారు. ఆమె భర్త కన్సల్టెంట్. ఎవరు ఫ్లాట్స్ కట్టుకుంటే వారు ఛైర్‌పర్సన్‌కు పెంట్ హౌస్ యివ్వాలి. లేఅవుట్ వేస్తే రు.50 వేలు యివ్వాలి. మరొక ఆర్డినెన్స్ తెచ్చి వీటన్నింటిని రెగ్యులరైజ్ చేయండని అంటారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ పైన వీరే పిటిషన్స్ పెడుతున్నారు. ఎంక్వయిరీ వేస్తే ఎంక్వయిరీకి వచ్చిన వారి పైన కూడా పిటిషన్స్ పెట్టే పరిస్థితి వచ్చింది. వారి చేతిలో వ్యవస్థను పెట్టుకోవడం కోసం ఈ వ్యవస్థను వారే ఆపారు. ఫ్లాట్స్ కట్టేటప్పుడు క్రింద షాప్స్

వెలుస్తున్నాయి. ఇటువంటివి ఎంతవరకు కాపాడగలుగుతున్నారు? మీ యిష్టం వచ్చినట్లు బిల్స్, ఎమెండ్‌మెంట్స్ తెస్తే ఎలా? ఈ రకంగా చేస్తుంటే టౌన్ స్వరూపమే మారుతుంది. వీధులు కూడా మారి, ఆ వీధుల్లో కార్లు కాదు కదా, సైకిళ్లు పోవడానికి కూడా అవకాశం లేకుండా యిల్లీగల్ ఆక్యుపేషన్స్ జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మీరు యిటువంటివి ఎన్ని రెగ్యులరైజ్ చేశారు? ఇంకా ఎన్ని పెండింగ్ వున్నాయి? టౌన్ ప్లానింగ్ స్టాఫ్ ప్రమోషన్స్ ఎప్పటివరకు ఫిలప్ చేస్తారు? ఇవన్నీ చేయకుండా సంఖ్యాబలం వుంది కదాని, గట్టిగా అరిచి పాస్ చేసుకుంటున్నారు. ఈ ఎమెండ్‌మెంట్స్ వెనక్కు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. హరిబాబు: అధ్యక్షా, ఈరోజు గౌరవ పురపాలక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్‌కు సంబంధించి , దీని వెనుక వున్న విషయాలన్నింటిని జాగ్రత్తగా పరిశీలిస్తే , గత పది సంవత్సరాలుగా ప్రభుత్వం అవగాహనా రాహిత్యంతో ఎన్ని ఉత్తర్వులు జారీ చేసిందనేది మనకు అర్థం అవుతుంది. అధ్యక్షా, దీని కథ 1992లో ప్రారంభం అయింది. ఫిబ్రవరి 12, 1992 తేదీనాడు జీవోయంయస్ నంబర్ 87 ద్వారా అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించడానికి , అది కూడా డిసెంబర్ 31, 1991 నాటికి హైదరాబాదు నగరంలో 100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కట్టిన భవనాలను క్రమబద్ధీకరించడానికి, జీవో అప్రూవ్ అయినాక వసూళ్ల కోసం ఒక ఆర్డర్ జారీ చేయడం జరిగింది. అది మొట్టమొదటిది. రెండవ ఆర్డర్ జీవోఆర్‌టి నంబర్ 1235, తేది 14 ఆగస్ట్, 1992 నాడు జారీచేశారు. ఈ అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ కొరకు మొట్టమొదట జారీ చేసిన జీవో 87ను రాష్ట్రంలో వున్న అన్ని పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోని ప్రాంతాలకు, మునిసిపల్ కార్పొరేషన్‌లకు, మునిసిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు విస్తరింపజేశారు అధ్యక్షా ఈ రెండవ ఆర్డర్ ద్వారా. మూడవ ఆర్డర్ జీవోఆర్‌టి నంబర్ 712, తేది జూన్17, 1995 ద్వారా ఈ జీవోయంయస్ నంబర్ 87ను మరలా గుంటూరు, కర్నూలు, వరంగల్, రాజమండ్రి తదితర మునిసిపల్ కార్పొరేషన్స్‌కు వర్తింపజేస్తూ చేయడం జరిగింది. నాలుగవ ఆర్డర్ జీవోయంయస్ నంబర్ 289, తేది మ 25, 1998 ద్వారా క్రమబద్ధీకరణ కాలపరిమితిని జూలై 31, 1998 వరకు పొడిగించడం జరిగింది. ఐదవ ఆర్డర్ జీవోయంయస్ నంబర్ 243 తేది మే 22, 96 ద్వారా పెనాల్టీ మొత్తాలను నిర్ణయించి క్రమబద్ధీకరించే అధికారాలను మునిసిపల్ కమిషనర్‌లకు యివ్వడం కోసం జారీ చేశారు. ఆరవ ఆర్డర్ జీవోయంయస్ నంబర్ 382 తేది జూలై 27, 1996 ద్వారా చిన్న చిన్న ఇళ్లే కాకుండా బహుళ అంతస్థుల వాణిజ్య భవనాలకు వర్తింపజేయడంకోసం, సంబంధిత అధికారులకు అధికారాలను యివ్వడం కోసం జారీ చేశారు. ఏడవ ఆర్డర్ నంబర్ జీవోయంయస్ నంబర్ 343 తేది డిసెంబర్ 2, 1997 ద్వారా, కాంక్రీట్ భవనాలు, కట్టడాలే కాకుండా మద్రాస్ టెర్రేస్ ద్వారా, మంగుళూరు టైల్స్ ద్వారా , ఎసి షీట్స్ ద్వారా కట్టిన వాటికి, గుడిసెలకు, వేరు వేరు రేట్లు యిస్తూ కార్పొరేషన్లలో, మునిసిపాలిటీలలో క్రమబద్ధీకరణ చేయవలసిందిగా మరొక ఆర్డర్ యిస్యూ చేశారు. ఎనిమిదవ ఆర్డర్ జీవోయంయస్ నంబర్ 373 తేది జూలై1, 1995 ద్వారా వన్ టైమ్ ఆపర్ట్యూనిటీ యిస్తూ , స్వచ్ఛందంగా క్రమబద్ధీకరణకు వీలు కల్పిస్తూ జూన్ 30, 1998 వరకు అవకాశం యిస్తూ ఎనిమిదవ ఆర్డర్ యిస్యూ చేశారు.
సా.5.20

తొమ్మిదవ ఆర్డర్ జీ.ఓ. ఎం .ఎస్ . నెం . 419 ను 30.7.98 న జారీ చేస్తూ, 1.1.1985 నుంచి 30.6.1998 వరకు కట్టిన అన్ని కట్టడాలను క్రమబద్ధీకరణ చేయాలని చెప్పారు. తొమ్మిది ఆర్డర్స్‌ను గత పది సంవత్సరాలలో ఈ క్రమబద్ధీకరణ గురించి ప్రభుత్వం జారీ చేసింది. ఈరోజు ఈ బిల్లును సభ ముందుకు ఎందుకు తీసుకొచ్చారంటే, క్రమబద్ధీకరణ వ్యవహారాన్ని క్రమంగా చేయడం కోసం ప్రభుత్వం ఏవైతే తొమ్మిది ఉత్తర్వులను జారీ చేసిందో అటువంటి ఉత్తర్వులను ఇచ్చే అధికారాన్ని ప్రస్తుతం అమలులో వున్న ఏ చట్టం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రమింపజేయలేదు కాబట్టి ఈ తొమ్మిది ఆర్డర్స్ చెల్లవని హైకోర్టులో వేసిన డబ్ల్యు.పి. నెం 25011, తేదీ 25.1.2002 లో హైకోర్టు ఒక తీర్పు ఇస్తే, ఈరోజు క్రమబద్ధీకరించే అధికారాన్ని ప్రభుత్వానికి సంక్రమింపజేసేందుకు ఈరోజు ఈ బిల్లును మాదగ్గరకు తీసుకొచ్చారు . అంటే తొమ్మిది జీ.ఓ. లను జారీ చేసే అధికారం ప్రభుత్వానికి లేదనే విషయాన్ని పది సంవత్సరాల తర్వాత ఈరోజు మనం తెలుసుకుని అయ్యా, మీకు అధికారం

ఇస్తున్నాం, గత పది సంవత్సరాలలో మీరు చేసిన తప్పులను ఈరోజు మేము సరిజేస్తామని చెప్పండని మంత్రిగారు ఈ బిల్లును మాముందుకు తీసుకొచ్చారు. ఒప్పుకుంటారా అధ్యక్షా? తొమ్మిది జీ.ఓ. లను జారీ చేసే అధికారం ప్రభుత్వానికి లేనందువల్ల , పది సంవత్సరాల క్రితం జారీ చేసిన ఉత్తర్వులన్నీ అధికారికంగా చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించేందుకు ఈరోజు చట్టాన్ని పాస్ చేయడం కోసం ఈ చర్చను ప్రారంభించాం . ఇక్కడ కథ మొదలైంది. ప్రభుత్వపరంగా కొన్ని విషయాలను చెప్పారు. కట్టడాలను తొలగించే పనులు చేస్తే చాలా ఇబ్బందులు వస్తాయి, wasteful expenditure అవుతుంది, అంతే గాకుండా that would be causing hardships to the general public కాబట్టి క్రమబద్దీకరణ చేయాలి, such demolitions may invite litigations from the public కాబట్టి క్రమబద్దీకరణ చేద్దాం, అక్రమ కట్టడాలను తొలగించినట్లయితే it involves huge expenditure to the State exchequer కాబట్టి క్రమబద్దీకరణ చేద్దామన్నారు. నేను ఒప్పుకుంటున్నాను. ఈ కారణాలన్నీ కూడా మనకు వర్తిస్తాయనుకుంటే, మీరు ఏదైతే జనవరి 01, 1985 నుంచి 30.6.98 వరకు మాత్రమే మేము క్రమబద్దీకరిస్తాం, ఇలా చేయకపోతే నష్టాలు జరుగుతాయని చెప్పారు. 1998 వరకు క్రమబద్దీకరించకపోతే నష్టం వస్తుందా? మార్చి 21, 2003 వరకు కట్టిన కట్టడాలను తొలగిస్తే ఇంత నష్టం రాదా? మీరు చెప్పినటువంటి వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడానికి, మీరు చెప్పినటువంటి పబ్లిక్ లిటిగేషన్స్‌ను తగ్గించడానికి, మీరు చెప్పినటువంటి ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి ఈ క్రమబద్దీకరణ సమయాన్ని జూన్, 1998 వరకే ఆపకుండా, జూన్ 30, 1998 నుంచి మార్చి 21, 2003 మధ్యన జరిగిన కట్టడాలకు కూడా పొడిగిస్తారా? ఈ విషయాన్ని స్పష్టంగా సభకు చెప్పవలసిన అవసరం వుంది. ఈ నష్టాన్ని పూడ్చుకోవడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? ఈ అక్రమ నిర్మాణాల కారణంగా బిఆర్ఎస్ చట్టం తీసుకొచ్చి ఆ అక్రమ కట్టడాలను క్రమబద్దీకరణ చేస్తూ ఏ అపరాధ రుసుమునైతే వసూలు చేస్తున్నామో, దాని ద్వారా ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయల ఆదాయం రావడం జరిగింది. గౌరవ మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను, మీరు ఎన్ని అక్రమ కట్టడాలను క్రమబద్దీకరణ చేశారు? ఈవిధంగా క్రమబద్దీకరించడం ద్వారా ఎంత ఆదాయాన్ని సమకూర్చుకున్నారు? ఫార్మ్-ఎ, ఫార్మ్-బి లను బిఆర్ఎస్ క్రింద పూర్తి చేసి ప్రభుత్వానికి కట్టవలసిన డబ్బును ఎంతమంది కట్టారు? ఫార్మ్-ఎ, ఫార్మ్-బి ల క్రింద రాష్ట్రంలో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు? మీరు ఫార్మ్-ఎ లో ఎన్ని ఆమోదించారు? ఫార్మ్-బి క్రింద ఎంత డబ్బు ప్రభుత్వానికి వచ్చింది, ఇంకా రావలసినది ఎంత వుంది? ఈ విషయాలన్నింటినీ మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. 1998 జూన్ 30 తారీఖు నుంచి మార్చి 21, 2003 వరకు ఈ ఐదు సంవత్సరాల మధ్యకాలంలో వచ్చిన అక్రమ కట్టడాలను కూడా రెగ్యులరైజ్ చేస్తే ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తుంది కదా! దాన్ని తెచ్చుకోవడానికి ఎందుకు ఆలోచించరు? ఇది కూడా ఆలోచిస్తారా?

అధ్యక్షా, ఈరోజు ఏపట్టణంలో చూసినా, ఏ నగరంలో చూసినా అక్రమ కట్టడాల సంఖ్య నూటికి 95 శాతం వుంటోంది. ఎప్పుడైతే బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీముకు అవకాశం ఇస్తామో, ఈ నూటికి 95 శాతం వున్న అక్రమ కట్టడాలను కూడా రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం వస్తుంది. అధ్యక్షా, మంత్రిగారిని ఒక విషయాన్ని సూటిగా అడుగుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ప్రతి నగరంలో కూడా నూటికి 95 శాతం మంది నిబంధనలను అతిక్రమించి అక్రమ కట్టడాలు ఎందుకు కడుతున్నారు? ఈవిషయాన్ని మీరు ఎప్పుడైనా పరిశీలించారా? ఈవిధంగా భవన నిర్మాణాలు చేసే వారు నిబంధనలను అతిక్రమించడానికి మనం పెట్టే అనాలోచిత నిబంధనలు కారణం కాదా? అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా, బిల్డర్సందరినీ పిలిచి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, చర్చించి అందరికీ ఆమోదయోగ్యంగా వుండే విధమైన నిబంధనలను పెట్టే స్థితిగతులను ఆలోచన చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? ఈ విషయాలన్నింటినీ ఆలోచించకుండా, అక్రమ నిర్మాణాలను క్రమబద్దీకరించే అధికారాన్ని ఈ చట్ట సభలో మీకు దఖలుచేస్తే, దాన్ని మీరు హస్తగతం చేసుకుని అమలు చేసినా కూడా రాబోయే పది సంవత్సరాలలో కూడా ఈవిధమైన అక్రమ కట్టడాలు రాష్ట్రంలో రావడం ఖాయమనే విషయం తెలిసిందే. అసలు బేసిక్ ప్రాబ్లం ఎక్కడ వుంది? అసలు ఈ నిబంధనలు ఏవిధంగా ఇంప్రాక్టికబుల్‌గా వున్నాయో ఆలోచించాలి.

అధ్యక్షా, ఈరోజు దేశంలో గృహ నిర్మాణానికి ప్రాధాన్యతను ఇవ్వాలనుకుంటున్నాం . ఎక్కువ మందికి గృహ వసతి కల్పించాలనుకుంటున్నాం . గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించాలనుకుంటున్నాం, ఆవిధంగా ప్రోత్సహిస్తే దేశంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అనుకుంటున్నాం . సిమెంటు,స్టీలు లాంటి ఉత్పత్తులకు ఉపయోగం జరుగుతుందని అనుకుంటున్నాం, తద్వారా లక్షలాది మంది అసంఘటిత కార్మికులకు ఉపాధి దొరుకుతుందని అనుకుంటున్నాము. ఈ విధమైన గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రోత్సహించే విధాన నిర్ణయాలు మనం ఎందుకు చేయలేకపోతున్నాం? ఆ విధమైన అంశాలన్నింటినీ మనం ఈరోజు ఆలోచించకుండా ముందుకెళితే ఈ రాష్ట్రంలో మనం ఆశించిన విధంగా క్రమబద్ధమైన భవన నిర్మాణాలు రావేమోననే భయం నాకు కలుగుతోంది. 6.3.2003 నాడు విజయవాడ మున్సిపల్ కమీషనర్‌గారు 40 భవనాల యజమానులకు నోటీసుల ఇచ్చారు. మీరు చేసినటువంటి నిర్మాణాలు క్రమబద్ధంగా లేవు అక్రమంగా వున్నాయని చెబుతూ నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన విషయం పత్రికలలో వచ్చింది. '' నిలిచిపోయిన భవన నిర్మాణాలు, ఉపాధి కోల్పోయిన కార్మికులు, అక్రమ నిర్మాణాల కూల్చివేత '' వంటి వార్తలు పత్రికలలో చూశాము. దీనికి కారణం ఏమంటే జీ.ఓ. నెం . 423 ను జారీ చేస్తూ, కొన్ని విషయాలు చేస్తాం, బిల్డర్సందరినీ పిలిచి మాట్లాడుతాం .

సా.5.30

మీకు ఏ విధమైన ఇబ్బందులూ లేని నిబంధనలు మేము పొందుపరుస్తాము. తద్వారా ఈ అక్రమ నిర్మాణాలకు మనం తావు లేకుండా చేద్దాము అనే ఆలోచన ప్రభుత్వం చేసింది. గౌరవ ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ ఆలోచన జరిగింది. అప్పుడు ఈ బిల్డర్స్ అందరూ కూడా ఏమనుకున్నారంటే ఈ యొక్క నిబంధనలు సరళీకృతం అవుతాయి, కాబట్టి అక్రమ నిర్మాణాలు చేయవలసిన అవసరం లేదని వారు ఆలోచించి, వారు ఊహించింది ఏమంటే ఫ్లోర్ ఏరియా రేషియో(ఎఫ్.ఏ.ఆర్) అని ఉంటుంది. ఎఫ్.ఏ.ఆర్ అనేది 1:2 వస్తే ఎటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉంటుందనే ఆశతో ఆ బిల్డర్స్ ఉన్నప్పుడు మనం ఇచ్చిన జీఓ లో ఎఫ్.ఏ.ఆర్ ని1:1.5 కి కుదించాము. ఎప్పుడైతే కుదించామో తక్కువ ఏరియా నిర్మాణం చేయాలని చెప్పాము. భవన నిర్మాణ దారులు నిబంధనలు అతిక్రమించి ఎక్కువ ఏరియాలో నిర్మాణం చేసుకోవడానికి వారు విజృంభించారు. తద్వారా అక్రమ నిర్మాణాలు ఈ రాష్ట్రంలో ఎక్కువగా వస్తున్నాయి. నా సూచన ఏమంటే మీరు అందరూ కూడా బిల్డర్స్‌తో ఒకసారి సమావేశం ఏర్పాటు చేయండి. ఎఫ్.ఏ.ఆర్ మీకు ఏ విధంగా చేయడానికి వీలు ఉంటుందో నేషనల్ బిల్డింగ్ కోడ్ ద్వారా ఎంతవరకు చేయడానికి అవకాశం ఉంటుందో మీరు ఆలోచించి ఎఫ్.ఏ.ఆర్ విషయంలో minimum area for construction of apartments, multie storied buildings ఇంతకు ముందు మనం చెప్పాము. 450 స్క్వేర్ మీటర్లకు తక్కువ అయితే మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కట్టడానికి వీలు లేదని చెబుతున్నాము. 300 స్క్వేర్ మీటర్లు ఉంటే కూడా ఎక్కువ చేయడానికి వీలు లేదని చెబుతున్నాము. 300, 450 స్క్వేర్ మీటర్ల మధ్యన మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కట్టడానికి అవకాశం లేనప్పటికీ గ్రూప్ హౌసింగ్ పేరుతో నిబంధనలు అతిక్రమించి అపార్ట్‌మెంట్స్ కట్టుకోవడానికి చాలామంది ప్రయత్నం చేస్తున్నారు. ఇది జరుగుతున్న యదార్థం. మనం ఒప్పుకోవలసిన నగ్న సత్యం. నేను ఇంతకు ముందే మనవి చేశాను. మంత్రిగారు ఇన్‌ప్రాక్టికబుల్ ఐడియాస్, ఇన్‌ప్రాక్టికబుల్ నిబంధనలు మనం జీ.ఓ లో పొందుపరచడం ద్వారా ప్రజలు నిబంధనలు అతిక్రమించడానికి ప్రోత్సహించిన వారం అవుతాము. ప్రభుత్వం వీటిని సమీక్షించి సంబంధిత వర్గాలతో చర్చించి జి.ఓ లను పూర్తిగా సమూలంగా ప్రక్షాళన చేసి ఆచరణ సాధ్య యోగ్యమైన జీ.ఓలు తీసుకురండి. వారితో మాట్లాడి ఒక డేట్ పెట్టండి. ఆ డేట్ ప్రకారం మీరు చేసిన నిబంధనలలో మార్పులు చేసి చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం ఉంటుంది. మీరు నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఈ యొక్కఅక్రమ కట్టడాలను కూల్చి వేస్తాము అంటే వచ్చే నష్టాలను ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వానికి వచ్చే సేల్స్ టాక్స్, ఎక్సైజ్, హౌస్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్, రిజిస్ట్రేషన్ వీటి అన్నిటిలో కూడా నిబంధనలు కఠినతరమైతే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పూర్తిగా తగ్గిపోతుంది.

ఇంకో విషయం గుర్తు చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఆ రోజున హామీ ఇచ్చారు. ఆరోజున నగరాలలో నిబంధనలు పెట్టాము. ఎవరైతే బిల్డింగ్స్ ప్లాన్ అప్రూవల్ కావాలంటే ఆ స్థలం ప్రభుత్వానిది కాదు అని ఎన్.ఓ.సి సబ్మిట్ చేయాలని చెప్పారు. ఈ ఎన్.ఓ. సి తీసుకోవడం సాధ్యం కావడం లేదు. 50, 100 సంవత్సరాల క్రితం బిల్డింగ్స్ ఉన్నప్పటికీ ఈరోజు మనం చెబుతున్నాము. నీవు ఎమ్.ఆర్.ఓ దగ్గరకు వెళ్లి ఎన్.ఓ.సి తెచ్చుకోమంటే ఎంత కష్టమో మీకు అందరికీ తెలుసు. మేము చెప్పనక్కర్లేదు. ఎమ్.ఆర్.ఓ ఆఫీసుకు వెళ్లి ఎన్.ఓ.సి కోసం ఎవరు బాధలు పడతారు ముందుకు వెళ్లిపోదాము అనే ఆలోచన చేస్తున్నారు. ఈ రోజున మునిసిపల్ కార్పొరేషన్ అప్రూవల్ లేకుండా 100, 200, 300 గజాలలో బిల్డింగ్స్ కట్టుకునే పరిస్థితి, హైదరాబాదు మిగతా నగరాలలో ఉంది. ఈరోజున మునిసిపల్ కార్పొరేషన్‌కు రావలసిన ఆదాయం రాదు. సింగిల్ విండో సిస్టంలో ఎన్.ఓ. సి కి వెళ్లకుండా అప్లికేషన్ పెట్టుకున్న తరువాత సంబంధిత మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో ఎన్.ఓసి తెచ్చుకునే విధానం ఉండాలి. ఎమ్.ఆర్.ఓ ఇచ్చే ఎన్.ఓ. సి విధానం కాకుండా సింగిల్ విండో విధానాన్ని ముఖ్యమంత్రి గారు ఆలోచించి ప్రవేశపెడతాము అన్నారు. ఆ విధంగా ప్రవేశ పెడితే కొంత ఇబ్బంది లేకుండా ఉంటుంది. అది కూడా ఆలోచించండి. ఎన్.ఓ. సి విషయంలో మిగతా అధికారులతో సమగ్రంగా ఆలోచించి ఈ రాష్ట్రంలో మనం జాగ్రత్తగా ఆలోచించి ముందుకు వెళ్లాలి. ఇది ప్రధానమైన చట్టం. దీనిని గురించి సవివరంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ బిల్లును ఇంకా అన్ని నిబంధనలు సరిగా ఆలోచించి సవివరంగా చర్చించి ముందుకు వెళ్లడం కోసం వీలయితే సెలెక్ట్ కమిటీకి పంపించండి. క్లాజ్ బై క్లాజ్ మనం ఎక్జామిన్ చేద్దాము. అందరితో మాట్లాడదాము. ఏ విధంగా ఈ రాష్ట్రంలో రాబోయే రోజులలో అక్రమ కట్టడాలకు తావు లేకుండా ఉండడం కోసం నిబంధనలు మనం తయారు చేయడానికి ఆలోచన చేద్దాము. ఆ విధంగా ముందుకు వెళితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రజలకు సౌఖ్యం కలుగుతుంది. గౌరవ మంత్రి గారు మేము చెప్పిన అనేక సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని వారికి మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సజ్జాద్:

جناب اکبرالدین اویسی- آج امریکہ کی طرف سے عرق پر کل سے جو حملہ شروع ہوا ہے اس تعلق سے ہندوستان کے موقف کے بارے میں صاف اورواضح ہے- ہندوستان کی جانب سے United Nation میں غور کرنے کیلئے امریکہ کو پیغام پہنچایا جائے - اس جنگ میں نہ صرف غریب لوگوں کی املاک کو نقصان ہوگا بلکہ کئی معصوم لوگوں کی جانیں بھی جائینگی- اس ایوان میں 11 ستمبر کو دہشت پسندوں نے World Trade پر حملہ کیا تھااس وقت بھی ہم اس کی مذمت کئے تھے آج امریکہ کی جانب سے عرق پر جو حملہ کیا گیا ہے اس کی ہم سب مل کر مذمت کرتے ہیں- اس جنگ سے عرق کے معصوم عوام کی جانیں جائینگی اور انکے لملاک کو بھی نقصان پہنچے گا اور اس جنگ سے غریب ممالک میں مہنگائی میں بھی اضافہ ہو جائیگا- اس ایوان میں جو قرارداد پیش کی گئی ہے میں اور ہماری پارٹی اس کی تائید کرتی ہے اور اللہ تعالی سے دعا کرتا ہوں کہ مسلمانوں کو صبر عطا فرما-جناب اسپیکر صاحب آپ نے مجھے جوبات کرنے کا موقع دیا اس کا شکریہ ادا کرتا ہوں-

---

సా.5.40

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇప్పటికే మాట్లాడినమటువంటి మిత్రులు శ్రీ కె . హరిబాబుగారు, వివేకానందరెడ్డిగారుగాని చెప్పారు . ఒక విషయం అడుగుతున్నాను . 1992 నుంచి 1998 వరకు అంటున్నారు . 2003 వరకు వుండాలి . ఇవన్ని పెద్ద వారికి అని తెలిసిన విషయం . వాస్తవమేనా, ఏమి తొందర ముంచుకువచ్చింది? 2.1.2003లో ఆర్డినెన్సును పెట్టి దీనిని ఒవర్‌నైట్ గా రెగ్యులర్ చేయాలనే ఆలోచన ఎంతవరకు ప్రజాస్వామ్యయుతంగా వుందని చెప్పాలి . ఇంత నష్టం జరిగిపోయింది, అందుకోసం అని ఈ ఆర్డినెన్సును పెట్టామని చెప్పారు . అధ్యక్షా, బరియల్ గ్రౌండు అనేది ప్రతి గ్రామానికి అనివార్యంగా వుంటుంది . మంచి చెడ్డలుంటాయి . ప్రతి దానికి బరియల్ గ్రౌండు అనేదానికి

మన చిత్తశుద్ధిని ప్రశ్నించుకోవాలి . ఆర్డి నెన్సు అనేదానికి కొంత ఆలోచన అవసరం . విపత్కర పరిస్థితిలో ఆలోచించాలి . ప్రజాస్వామ్యయుతంగా చేయాలి . మోహన్‌రెడ్డిగారు ఎన్నోరకాలుగా వారు జ్యోతిషం చూసి చెప్పే పెద్దమనిషి . అర్డినెన్సు పెట్టాల్సిన అవసరం లేదు . ఇది, ఇంత పెద్ద సుదీర్ఘమైన క్యాన్సర్ లాంటిది . 1992 నుంచి ఇప్పటిదాకా వుంది . ఇది ఓవర్‌నైట్ బాగా అవుతుందా? కన్‌స్ట్రక్షన్ అనే జబ్బు – క్యాన్సర్ పోతుందా? ఓవర్‌నైట్ చేస్తామంటె సరైంది కాదు . మేరు చేయలేరు కూడా మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను . మీరు ఇక్కడవైపు వున్నప్పుడు ఒక హౌసు కమిటి వుందా లేదా? ఆ హౌసు కమిటిలో పెద్దలు రామకృష్ణుడుగారు, స్పీకరుగారు మెంబర్సుగా వున్నారు . మీరు అప్పుడు ఒక డిస్సెంటు నోటు ఇచ్చారు . అప్పుడు ఏమన్నారో ఒకసారి చూసుకున్నారా? ఇక్కడ వున్నప్పుడు ఒక మాట, అక్కడ వున్నప్పుడు ఒక మాట – ఆ రోజు చెప్పింది ఏమిటంటె, అన్‌ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ అన్నిటిని రెగ్యులరైజ్ చేయడం వల్ల అనేకరకాలైన అనర్థాలు కలుగుతాయన్నారు . సైకిలు కూడా పెట్టరాకుండా వుంటుందని, ఇది ఊహించిన హైటెక్‌సిటి కాకుండా పోతుంది . సుందరనగరంగా ఉండదు అని డిస్సెంటు నోటు పెట్టారు . మీరు కొన్ని విషాయలు ఆలోచించి చేయండి? అన్నిటిని ఎంకరేజ్ చేయాలి . చిన్నచిన్న డివియేషన్స్ తప్పకుండా వుంటాయి . కాబట్టి, చేస్తామంటున్నారు . 100 – 200 గజాలు కట్టుకునేవారు , చిన్న చిన్న డీవియేషన్స్ వున్నవి కాబట్టి, చేస్తామంటున్నారు . కోర్టుకు పోకుండా లిటిగేషన్‌ను ఆపగలుగుతామని అంటున్నారు . ఎట్లా సాధ్యమవుతుంది? There is a mandatory provision .... ఒప్పుకోండి, చేస్తామంటె ఎట్లా కరెక్టు? బేసిగ్గా తెలుసు . కొద్దిగా ఎలివేషన్ కట్టుకోవడానికి , వెంటిలేషన్‌కు కు కొద్దిగా డివియేషన్ వుంటుంది . స్థానికంగా వుండె పెద్దలందరిని అడిగాము . అసలు కట్టేవారికి న్యాయం గా చూడరు . అమృతా ఎస్టేట్సుకు సంబంధించి మంత్రిగారి దగ్గర 500 పేజీల జడ్జిమెంటు వుంది . అది మీ దృష్టికి రాలేదు . ఎంత డబ్బుకు ఎగనామము పెట్టారు? దీంట్లో ఏరకంగా నాశనం చేస్తున్నారు అని వుంది . ఈ తప్పుడు కట్టడానికి ఇంటర్‌ఫియర్ అయి కూలకొడతారా అని చెప్పారు . ఈ ప్రభుత్వం ఏమి చేయలేదు . You have to pay it అనిచెప్పలేదు . ఏదో రకంగా అప్పీలు పోండి .... దాని పని జరుగుతా వుంది . ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలి కదా? కోర్టుతో కొట్టేయాలి అంటున్నారు . మీరు అది కూలగొట్టేట్లు లేదు . మీరు రోడ్డు వైడనింగులో చేస్తున్న పని ఏమిటి? కడుతున్నారు, కూలకొట్టడానికి లేదు . వైడనింగు చేస్తున్నారు . ఇంత తొందరపడాల్సిన బిల్లు కాదు ఇది . ఆలోచించవలసిన అవసరం వుంది . 100 – 200 గజాలు వున్న పేదల గురించి ఆలోచించాలి . హైటు విషయంలో మాండేటరి ప్రొవిజన్ వుంది . ఏ హైటు మీరు పాటిస్తున్నారు? దానికి కూడా ఒక చట్టం తెస్తాము . 2 5 మి . కంటె ఎత్తు వుండకూడదు అని నాకు తెలుసుస . వాస్తవ విషయాలు మంత్రిగారు గమనించకుండా, అంతకు ముందు ఏమి వుందని ఆలోచించకుండా , అన్నిటిని మాట్లాడారు . వాటిని పక్కకు పెట్టి, ఈ రకంగా చేయడం భావ్యంగా లేదు . ఏది ఏమైనా, ఒక విషయం గమనించాలి . మేము రెగ్యులరైజ్ చేస్తున్నాము . ఆర్డినెన్సు స్థానంలో చేస్తున్నాము అని సూటిగా చెప్పాలి . 1992 నుంచి 1998 వరకు వున్న వాటికి వర్తిస్తాయని అన్నారు . ఎక్కడ కూడా మునిసిపాలిటీలో, మునిసిపల్ కార్పొరేషన్‌లలో 1998 తరువాత ఇలాంటివి రాకుండా ఎఫెక్టివ్‌గా పని చేశారని, సక్రమంగా కన్‌స్ట్రక్షన్స్ వున్నాయని చెప్పండి? లేదు అనుకుంటె, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టా, ప్రాస్పెక్టివ్ ఎఫెక్టు పెట్టి చేయండి? మనది వన్‌వే ట్రాఫిక్ కాకూడదు . మంత్రిగారిని అధికారులు, కొంతమంది పెద్దలు తప్పుదారి పట్టించారు . ఒరిజినల్‌గా మంత్రిగారు చాలా మంచివారు . అనేకరకాల అంశాలు దాంట్లో జోడించి మంత్రిగారిని తప్పుదారి పట్టిస్తున్నారు . ఆరకంగా చేయవద్దు . దయచేసి, ఇప్పటికైనా చెపుతున్నాను . మీరు సుధీర్ఘంగా వున్న నివాస ప్రాంతాలను రెగ్యులర్ చేయడం మంచిదే . కాని 1998 అని ఎందుకు కట్ ఆఫ్ డేట్ ఎందుకు పెట్టారు? వివరణ చెప్పాలి . మనకు కావలసిన వారు ఏమైనా వున్నారా? అనుమానం వస్తుంది? పెద్దవారు మన వారా? మిగతా వారు వ్యతిరేకులా? ఆ పద్ధతి గమనిస్తే ప్రయోజనం వుంటుంది . 2,3 పేజీలు బిల్లు యొక్క ఉద్దేశ్యాలు చెప్పారు . తొందరపడి ఆర్డినెన్సు జారీ చేసి, బిల్లు చేసుకుంటామంటే, భావ్యంగా లేదు . భవిష్యత్తులో ఏ మునిసిపాలిటిలోగాని, మునిసిపల్ కార్పొరేషన్‌లోగాని ఎటువంటి డివియేషన్సు లేకుండా వుంటాయని ఖచ్చితంగా చెప్పగలరా? ఈ బిల్లుకు సంబంధించి చర్చించండి? వాటర్, లాండ్, ట్రీ చట్టానికి సంబంధించి మీరు సెలెక్టు కమిటికి పంపించారు . అన్ని విషయాలు

చర్చింది దానిని పాసు చేశాము . సెలెక్టు కమిటికి పంపించండ, పరిశీలన చేయండి? గతసంలో మన స్టాండు ఏమటి? ఇప్పుడు మన స్టాండు ఎందుకు మారింది . శ్రీ వివేకానందరెడ్డిగారు చెప్పినట్లు, మనకు బలం వుందని కాదు – శాసనసభలో చెప్పడం ప్రతిపక్ష బాధ్యత. చెప్పుతున్నాము. ఇప్పటికైనా గమనించాలి . ఈ విషయాలను పరిశీలించాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్. సాయినాథగౌడ్ ః– గౌరవ మునిసిపల్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను . ముఖ్యంగా ఎంతో మంది కుటుంబాలకు ఇది అవసరమైన బిల్లు . ఇది ఒక వరం లాంటిది . చాలా మునిసిపాలిటిలలో మా పెద్దల కాలం నుంచి నాకు ఇళ్లు సంక్రమించింది . డివలప్డ్ ఏరియా వుంటుంది . అది కొలాప్సు అయ్యే స్టేజిలో పడగొట్టి ఇళ్లు కట్టాలి అన్నప్పుడు, మునిసిపాలిటికి అప్లికేషన్ పెట్టుకుంటే , రూల్సు అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం కట్టడానికి వీలు లేదు . తప్పనిపరిస్థితిలో అట్లాగే ఇళ్లు కట్టుకుంటె, మునిసిపాలిటివారు డెమాలిష్ చేస్తారు . ఎంతో లాసు అవుతుంది . ఇమ్మిడియేట్‌గా కోర్టుకు వెళ్లి స్టే తీసుకుంటారు . మునిసిపాలిటివారు అప్పీలుకు పోతే , ఇంకో కోర్టుకు పోతే ఈ తగాదా ఎప్పటికి తీరదు . పేదవారికి , మధ్య తరగతి కుటుంబాలకు చాలా ఉపయోగపడే బిల్లు ఇది . ఇటువంటి ఇళ్లను రెగ్యులరైజ్ చేయాలి అనే దృక్పథంతో , న్యాయం చేయాలనే దృక్పథంతో 419 నెంబరు జీవోను ఇచ్చారు . దాని యొక్క ఉద్దేశ్యం ఏమిటంటె, ది . 1.1.85 నుంచి 30.6.98 వరకు మునిసిపాలిటి, మునిసిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా నిర్మించిన 20 శాతం జరిమానా కడితే భవనాన్ని రెగ్యులరైజ్ చేయడానికి అవకశాం కల్పించబడింది . దురదృష్టవశాత్తూ, దీనిని హైకోర్టులో కొట్టి వేయడం వల్ల తప్పనిసరిగా చట్టం చేయాల్సి వచ్చింది . జీవో చేస్తె సరిపోదని, ఈ చట్టాన్ని తీసుకుని రావడం జరిగింది . ఇది ఎవరికి అయితే ఆర్థిక స్థోమత వుందో, మధ్యతరగతి, కిందిస్థాయిలో వుండేవారికి బాగా ఉపయోగపడుతుంది. డెవలప్‌చేసుకోవడానికి అవకాశాలుంటాయి . కాబట్టి, నేను ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను .
సా.5.50

అంతేకాకుండా, మీ ద్వారా అమాత్యుల వారికి నా రిక్వెస్టు ఏమిటంటే, ఇంటి నిర్మాణానికి సంబంధించిన రూల్స్‌ను సులభతరం చేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందే కొంత మంది గౌ.సభ్యులు చెప్పారు రూల్స్ రిజిడ్‌గా ఉన్నాయని. కాబట్టి ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ తీసుకొనే పద్ధతిని సింప్లిఫై చేయాలని చెపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, వివేకనందరెడ్డిగారు, హరిబాబుగారు, సజ్జాద్‌గారు, నరసింహయ్యగారు, సాయినాథ్‌గౌడ్‌గారు మాట్లాడుతూ వారి యొక్క సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఈ బిల్లు తీసుకొని వచ్చిన ఉద్దేశ్యం 12 ఫిబ్రవరి, 1992 తేదీ గల జి.ఓ.ఎం .ఎస్. నంబరు 87 ద్వారా 100 చ.మీ, 200 చ.మీ. విస్తీర్ణంలో కట్టుకున్న అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే ఇది కేవలం పేద వాళ్ల కోసమే తీసుకొని రావడం జరిగింది. ఆ తరువాత 8 జి.ఓ.లను తీసుకొని రావడం జరిగింది, ఇవన్నీ కూడ పేద వాళ్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే తీసుకొని రావడం జరిగింది. ఆ తరువాత జిఓ నంబరు 1235, ద్వారా ఫ్లోర్ ఏరియా రేషియోకు సవరణలు తీసుకొని వస్తూ, బిల్డింగ్ రెగ్యులరైజేషన్ అధికారాన్ని ప్రభుత్వం నుండి తొలగించడం జరిగింది. అయితే రెగ్యులరైజేషన్ చేసే అధికారాన్ని ప్రభుత్వం నుండి తీసేస్తే ఎట్లా, మాకు దిక్కు ఏమిటని కొంత మంది ప్రజలు గవర్నమెంట్‌కు రిప్రజెంటేషన్ పెట్టుకోవడం జరిగింది. దానితో ప్రభుత్వం 30 జూలై 1998 తేదీ గల జి.ఓ. ఎం .ఎస్. నంబరు 419ను తీసుకొనివస్తూ, 100 చ.మీ, 200 చ.మీ. విస్తీర్ణం గల భూమిలో కట్టుకున్న అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. అది కూడ 31 డిసెంబరు, 1991 వరకు కట్టబడిన కట్టడాలనే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. అయితే ఈ విధంగా అక్రమ కట్టడాలను రెగ్యులరైజ్ చేసే అధికారం ప్రభుత్వానికి చట్ట పరంగా లేదని అంటూ, జిఓ నంబరు 419 ను హైకోర్టు కొట్టివేసింది. అయితే అప్పటికే 419 జిఓ ప్రకారం అనేక వేల మంది ప్రజలు కార్పోరేషన్‌కు డబ్బులు చెల్లించడం జరిగింది. అయితే హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలంటే అనేక బిల్డింగ్‌లను కూలగొట్టవలసి వస్తుంది. దాని వల్ల ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతుంది. కాబట్టి

దానిని దృష్టిలో పెట్టుకొని, ఆనాడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్డినెన్స్ తీసుకొని వచ్చాం . దానిని రీప్లేస్ చేస్తూ ఈ బిల్లును ఇప్పుడు తీసుకొని రావడం జరిగింది. గతంలో ప్రభుత్వానికి లేని అధికారాలను ఈ బిల్లు ద్వారా సంక్రమింపచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకొని రావడం జరిగింది. దీనిని కేవలం పేద వాళ్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే తీసుకొని రావడం జరిగింది. ధనికులకు ఉపయోగం కోసం తీసుకొని రాలేదు. వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, దొడ్డిదారిన బిల్లును తీసుకొని వచ్చారని విమర్శించారు. దొడ్డిదారిన తీసుకొని రాలేదు, హైకోర్టు జి.ఓ. నంబరు 419ను కొట్టివేయడంతో, ఆర్డినెన్స్ తీసుకొని రావడం జరిగింది. దానిని ఇప్పుడు బిల్లుగా తీసుకొని రావడం జరిగింది. అదే వివేకనందరెడ్డిగారు మాట్లాడుతూ, అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కొన్ని చోట్ల పోస్టింగులు ఇవ్వలేదు అన్నారు. దానితో నేను కూడ అంగీకరిస్తున్నాను. అక్కడక్కడ లోపాలున్నాయి. అందుకనే టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేయాలని మొన్ననే ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. దానిని దృష్టిలో ఎట్టుకొని టౌన్ ప్లానింగ్ మొత్తాన్ని ప్రక్షాళన చేయాలనే ఉద్దేశ్యంతో ఒక సబ్ కమిటీని కూడ వేయడం జరిగింది. అక్కడక్కడ లోపాలు ఉన్న మాట వాస్తవమే అని నేను కూడ ఈ సభ ద్వారా ఒప్పుకొంటున్నాను. అదే విధంగా బిల్డింగ్ రెగ్యులేషన్ కొరకు 40600 అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బిల్లు పాస్ అయిన తరువాత వాటన్నింటిని గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ఉంటే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది.

సజ్జాద్‌గారు మాట్లాడుతూ, రెగ్యులరైజషన్ కింద అధిక మొత్తంలో ఫైన్ వేస్తునారని చెప్పారు. అలా చేయడం లేదు. పేద వాళ్లు కట్టుకున్న ఇళ్లకు ච.అడుగుకు కేవలం 10 రూ.లు మాత్రమే వసూలు చేస్తున్నాం .

నరసింహయ్యగారు మాట్లాడుతూ, 31 డిసెంబరు, 1991 అని కట్ ఆఫ్ డేట్ ఎందుకు పెట్టారని అడిగారు. కొంత మంది ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను ఆధారంగా చేసుకొని ఆ విధంగా చేయడం అయింది.

అదే విధంగా హరిబాబుగారు చాల చక్కటి సూచనలు చేశారు. తప్పకుండా వారి యొక్క సూచనలను అమలుచేసే ముందు అందరితో కన్సల్ట్ చేస్తాం . సాయినాథ్‌గౌడ్ గారు కూడ చాల చక్కటి సూచనలు ఇచ్చారు. వాటిని కూడ దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. ఇది కేవలం పేద ప్రజలనుద్దేశించి తెచ్చిన బిల్లే కాబట్టి సభ్యులందరూ దీనిని యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : సార్, మంత్రిగారు కమిటీ హాల్ నంబరుత్రీలో ఆరు గంటలపాటు రిహార్సల్స్ చేస్తూ ఉంటే, ఎంత పెద్ద రిప్లయ్ ఇస్తారేమో అని మేమంతా కంగారుతో ఇక్కడకు వచ్చాం . కాని మంత్రిగారు చాల ఈజీగా రెండు నిమిషాల్లో ముగించేశారు. నేను తమరి ద్వారా కోరేది,243 జి.ఓ. తెచ్చారు. దాని కింద రెగ్యులరైజేషన్ స్కీమ్ వచ్చిన తరువాత హైదరాబాద్ సిటీలో బిల్డర్స్ ఎన్నో డీవియేషన్స్‌తో బిల్డింగులు కట్టారు. మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ ఎక్కువుగా బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకొని ఫ్లాట్‌లు కొనుక్కొన్నారు. అయితే డీవియేషన్లు ఉన్నాయని గుర్తించిన మున్సిపల్ కార్పోరేషన్ వాటిని కూలగొట్టడం కాని, లేదా కోర్టుకు వెళ్లి, కోర్టులో కార్పోరేషన్ గెలిస్తే హడావుడిగా హైదరాబాద్ సిటీలో మీరు ఎన్ని బిల్డింగులను కూలగొట్టారో మంత్రిగారు చెప్పాలి. అయితే ఈ విషయంలో నేను కార్పోరేషన్‌ను తప్పు పట్టడం లేదు. బిల్డింగ్స్ కట్టిన బిల్డర్స్ పారిపోయిన తరువాత, ఆ ఫ్లాట్స్ కొనుగోలు చేసిన వారి మీద మీరు చర్య తీసుకొంటున్నారు కాని, బిల్డర్స్ మీద తీసుకోవడం లేదు. దాని వల్ల అప్పు చేసి కొనుక్కొన్న మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ చాల నష్టపోతున్నారు. నేను మీ ద్వారా కోరేది ఈ స్కీమ్ ద్వారా మీరు ఒక కటాఫ్ డేట్ పెట్టారు. ఎందుకు పెట్టారో చెప్పండి. బిఆర్ఎస్ స్కీమ్ గురించి హైకోర్టు వ్యతిరేకంగా డైరక్షన్స్ ఇచ్చిన తరువాత, ఈనాడు హైకోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఈ బిల్లును తీసుకొని వచ్చారు. In the larger interest అని మీరు చెపుతున్నారు, we too agree with you. అటువంటప్పుడు మీరు ఇచ్చిన కటాఫ్ డేట్ తరువాత కట్టిన వాటిని కూడ రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉందా లేదా? ఆ రకంగా ఎన్ని ఉన్నాయి? మంత్రిగారు చాల హడావుడిగా సమాధానం చెప్పారు , నేను కూడ హడావుడిగానే

అడుగుతాను. ఆయన ఎప్పుడూ తొందరలో ఉంటాడు. హైదరాబాద్ సిటీలో రోడ్ వైడనింగ్ ప్రోగ్రామ్ కింద ప్రభుత్వం జిఓ.నంబరు 483 తీసుకొని వచ్చింది. దాని కింద మీరు ఇప్పటి వరకు ఎన్ని రెగ్యులరైజ్ చేశారు? మీరు మున్సిపల్ కమీషనర్‌కు ఆర్డర్స్ ఇచ్చారు, రోడ్ వైడనింగ్ కింద పోయిన ఇళ్లు పోగొట్టుకున్న వారికి ఎంగ్జంప్షన్ ఇవ్వాలని లేకపోతే వారికి రెగ్యులరైజ్ చేయాలని చెప్పారు.

సా. 6.00

దాని కింద ఎన్ని చేశారు? 243 కింద రెగ్యులరైజేషన్ స్కీములో హైదరాబాదులో చేసిన వాటి సంఖ్య ఎంత? చిన్నచిన్న వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటారు. నెక్లెస్ రోడ్‌లో ఐమాక్స్ థియేటర్‌కు కార్పొరేషన్ పర్మిషను ఇచ్చిందా? దానికి రూల్స్ ఉన్నాయా? ఫెసిలిటీస్ అన్నీ ఉన్నాయా?

ఇందాక సభ్యులు హరిబాబు గారు చెప్పారు . గౌరవ ముఖ్యమంత్రి గారే చెప్పారు. 100 మీటర్స్, 200 మీటర్లు స్థలం ఉన్న కుటుంబాల వారికి కార్పొరేషన్ తరఫున పర్మిషను ఇవ్వవలసిన అవసరంలేదని వారు ఇళ్లు కట్టుకోవచ్చునని అన్నారు. మరి 100 మీటర్లు ఉన్న వారిని ఎంతమందిని హెరాస్ చేస్తున్నారో అది మీ దృష్టికి వచ్చిందా? ముఖ్యమంత్రి గారే చెప్పారు. రికార్డ్సు చూడండి. మీరు ఇచ్చిన హామీని, హౌస్‌లో ప్రామిస్ చేసిన దానిని నిలబెట్టుకోలేకపోతే ఎలా? సామాన్య కుటుంబాల వారు, పేద కుటుంబాల వారు చాలా మంది బాధపడుతున్నారు. కాబట్టి ఈ బిల్లును సెలక్టు కుమిటీకి పంపించండి. Better take your own time .

దీనిలో ఒక ప్రాబ్లెం ఉంది. In the interest of public అన్నారు. డిమాలిషన్ అనేది నేషనల్ వేస్టేజీ కాదా? సుప్రీంకోర్టు చెప్పింది, ప్రభుత్వాలు చెప్పాయి. కనస్ట్రక్షన్‌కి స్టీల్, ఇసుకు వంటివి ఉపయోగిస్తారు. డిమాలిషన్ వల్ల అవి వేస్ట్ అయి, నేషనల్ వేస్టేజీ కావడం లేదా?

దయచేసి BRS స్కీమును ఉపయోగించుకోడానికి మరి కొంత టైము ఇవ్వండి. పేద వారిని హెరాస్‌మెంటు చేయకండి. NOC స్కీము తీసివేయండి. దానివల్ల రెవెన్యూ సిబ్బందిని ఇన్‌వాల్వు చేసి, వారి ఆదాయం పెంచుతున్నారు. పొసెషన్‌లో ఉన్న వాళ్లను రెగ్యులరైజ్ చేసే స్కీముంది కాబట్టి, 508 ఇంకా ఇతర జీవోలు ఉన్నాయి కాబట్టి NOC గురించి ఇన్‌సిస్ట్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, మినిస్టర్ గారిని కొన్ని పాయింట్స్ స్ట్రెయిట్‌గా అడుగుతాను. రాసుకునైనా జవాబు చెబితే బాగుంటుంది.

మమ్మల్నందరినీ విదేశాలకు పంపించారు అన్నీ చూసి రమ్మని. మన ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చైనా గురించి చెబుతు వుంటారు. షాంఘై సిటీకి తీసుకు వెళ్లారు. రివర్ అవతల పుడాంగ్ సిటీ ఉంది. అక్కడ 30 , 40 అంతస్థుల భవనాలున్నాయి. ముందు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి తర్వాత ఇంటర్నేషనల్ వారిని ఇన్వైట్ చేశారు. వారు వచ్చారు. తర్వాత పెద్ద పెద్ద బిల్డింగులు కట్టారు. ఈ రోజు ఇక్కడ హైటెక్ సిటీ అని, సైబరాబాద్ అని అంటున్నారు. ఆ రకంగా ఇక్కడ డెవలప్ చెయకుండా ఇళ్లు కట్టుకోవాలి అనుకుంటున్న వాళ్ల నుంచి డెవలప్‌మెంటు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. అవి పప్పు పుట్నాలలాగా , జీతాలకే సరిపోతోంది. మీరు డెవలప్‌మెంటు చేయరు. మరి ఇళ్లు కట్టిన ప్రజలు ఏమి చేయాలి ? మీ వద్ద సరైన ప్లాను ఉందా? మళ్లీ ఇక్కడ ఇళ్లు కట్టిన తర్వాత ఇల్లీగల్ అనీ, రోడ్డు మీదుగా పోతుందని అంటారు. ఎందుకు మీకు అలా చేసేటువంటి ఆలోచన ఉందా?

రెండవది, బిఆర్ఎస్ స్కీం కింద అప్లికేషనును పెట్టుకోమన్నారు. పెట్టుకున్న వాళ్లు పాపాత్ములే అవుతున్నారు. అప్లికేషను పెట్టుకున్న వాళ్లు దురదృష్టవంతులు. ఒక క్లాసిఫికేషను ఉంది. సికిందరాబాదులో ఒక చోట 150 షాప్స్ ఒక సెల్లార్‌లో ఉన్నాయి. రెగ్యులరైజేషన్ కోసం ఒకడు దరఖాస్తు చేసుకున్నాడు. అతడి షాపును రెగ్యులరైజ్ చేయడానికి బదులు కూలగొట్టేశారు. మిగతా 149 షాప్సు ఉంచారు. ఎందుకంటే వాళ్లు దరఖాస్తు పెట్టుకోలేదు కాబట్టి. వీడు చేసిన పాపం దరఖాస్తు పెట్టుకోవడమే. అది వాస్తవమా కాదా? దీనికి మీ వద్ద లాజిక్ ఉందా?

ఈ మధ్య మాస్టర్ ప్లాన్ అని పెట్టారు. రెవెన్యూ ఓరియెంటెడ్‌గా పెట్టారు. మునిసిపాలిటీ వారికి అసలు అవగాహన ఉందా? FSI ని 2/3 కి తగ్గించి, ఇంతకు ముందు 1.5 ఎఫ్ఎస్ఐ ఉంటే 30 శాతం కట్టుకోడానికి వరండాలు వంటి వాటికి అవకాశం ఉంటే 1.95 టోటల్‌గా ఉంటే దానిని 0.95 కి తగ్గించారు. అది వాస్తవమా కాదా? మాస్టర్ ప్లాన్ చేయకుండా ఇంత తక్కువ ఈ దేశంలో ఎక్కడైనా ఉందా? 0.75 తక్కువ ఎక్కడైనా ఉందా?

రోడ్డు వైడెనింగ్ చేస్తున్నారు. మా ఇల్లు దానిలో పోతోంది. దానికి కావలసిన ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంటల్ రేట్స్ పక్కాగా ట్రాన్స్‌ఫర్ చేయడానికి హక్కులు ఉంటాయని, వెనక్కి కట్టుకోండని అంటే 20 ఫీట్ పోతే 10 ఫీట్ అగ్గిపెట్టెలా కట్టుకోమంటున్నారు. ఎట్లా కడతారు? ప్రాపర్‌గా వెంటిలేషన్ లేదని, పార్కింగ్ లేదనీ మీరే అంటారు. ఉన్న దానిలో ఎన్ని అంతస్థులైనా కట్టుకోండని అంటారు. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంటల్ రేట్స్ మిగతా సిటీలలో ఉన్నాయా? మీ దృష్టికి తెచ్చాం ఇప్పటికి అయినా దానిని ఆచరిస్తారా? గవర్నమెంటు పెట్టిన FSI ఇంప్లిమెంటు చేయలేక పోతున్నారు. దీని విషయంలో విజిలెన్స్ రిపోర్టు ఉంది. ఈ రాష్ట్రంలో 95 నుంచి 99 శాతం వరకూ వాటిని వయొలేట్ చేస్తున్నారు. దీనిని ఇంప్లిమెంట్ చేయడం కష్టమని రిపోర్టు ఉంది. అది చదివేరా? వాస్తవం ం చెబితే దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయరు? దానికి ఒక్కటే ఉదాహరణ. ఈ అక్రమ కట్టడాలకు ఏవయితే ఉన్నాయో వాటిని గమనించాలి. హైదరాబాదు సిటీలో ఎమ్మెల్యేలు ఇళ్లు కట్టిన వారు ఉన్నారు. వారిలో ఎవరైనా కరెక్టుగా కట్టేరా? మినిస్టర్సు కాలనీలో వాళ్లు పర్మిషను ప్రకారం కట్టేరా? BRS గురించి అప్లయి చేసుకున్న వారిలో మినిస్టర్సు కూడా ఉన్నారు. మరి వాళ్లకు తెలియకుండానే వయొలేట్ చేశారా? ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వయొలషన్ చేయకుండానే ఇళ్లు కట్టుకున్నారా? బాగా తెలిసిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్సు ఉన్నారు. వారికి తెలియదా? ఎమ్మెల్యేలకు, మినిస్టర్లకు తెలియదా? టౌన్ ప్లానింగ్ ఆఫీసర్సు ఇళ్లు ప్రాపర్‌గా ఇళ్లు పర్మిషన్ ప్రకారమే కట్టుకున్నారా? ఎవరికి ఈ రూల్సు ? ఎవరి కొరకు ఇవి పెట్టుకుంటున్నాము? ఇది ఆలోచించారా?

ఈ రోజు పద్ధతి ప్రకారం కట్టుకుందామంటే టౌను ప్లానింగు ఆఫీసర్సు వచ్చి అలా కట్టుకోవద్దు, ఎక్స్‌ట్రా కట్టుకోండి. మాకు ఇంత ఇవ్వండి అంటున్నారు. ఇది కొత్త రూలు. పక్కాగా కడితే అడ్డం చెబుతారు. ఎక్స్‌ట్రా కట్టి నాకింత ఇయ్యి అంటారు. 99 శాతం ఇర్రెగ్యులర్‌గా కడుతున్నారు. అలా కట్టుకోడానికి కారణం ఆలోచించాలి. ఏ రాష్ట్రంలోనూ ఎఫ్ఎస్ఐ ఇంత తక్కువ లేదు. కేరళలో 3 ఎఫ్ఎస్ఐ ఉంది. మిగతా రాష్ట్రాలలో కూడా చూడండి. ఢిల్లీ ,బాంబే ఉన్నాయి. ఎన్నో ఫ్లోర్సు ఉన్నాయి. ఎన్ని పెంచుతున్నారు. అన్నీ పాటిస్తున్నారు. ఒక బంగళాకు ఇంకొక బంగళాకు ముందు ప్లేస్ ఉండదు. డెవలప్ అయిన కాలనీలున్నాయి. చండీఘడ్ చూడండి. డెవలప్ అయిన సిటీ. అక్కడ ముందూ వెనకా ఓపెన్ ప్లేస్. రెండిళ్ల ముందు గోడ బౌండరీ. మధ్య వెంట్రుక పోయే చోటు ఉండదు. ఆ రకంగా ప్లాను చేయండి. ఎఫ్ఎస్ఐ ఇస్తున్నాం . చుట్టూ ఖాళీ ఉండాలంటారు. 400 గజాలలో చుట్టూ ఖాళీ స్థలం వదిలి పెడితే ఖాళీ ఎక్కడుంటుంది?

సా . 6 . 10

కాబట్టి ఇష్యూ మంత్రిగారి దృష్టికి రాకపోతే అందులో న్యూమరాలజీ, వాస్తు, ఎన్ని ఉండాలో అన్ని ఆచరించే వ్యక్తి . మా గురించి మిగతా ప్రాంతాల గురించి ఆలోచన చేయవద్దా ? ఎన్ ఒ సి అనేది గవర్నమెంట్ భూములలో పర్మిషన్ ఇవ్వవద్దు అంటే బి ఆర్ ఎస్ ఎందుకు వచ్చింది ? ఎన్ ఓ సి దేనికి ఇస్తున్నారు? ముఖ్యంగా జివోలు అమలుచేయలేదు . బర్కత్‌పురాలో ఒక ఇల్లు ఉంది . సర్వే ఆఫ్ ఇండియా వారు 30 సంవత్సరాల క్రితం నుండి కిరాయివాళ్లు ఉంటున్నారు . ఇప్పుడు బిల్డరు కొనుక్కుని కూలగొట్టిన తరువాత ఇది గవర్నమెంట్ భూమి కాబట్టి పర్మిషన్ ఇవ్వము అంటారు . గవర్నమెంట్ జివో తీసింది . హౌస్ నంబరు ఉంటే ఎన్ ఓ సి అక్కరలేదు . కలెక్టరు పర్మిషన్ తప్పకుండా కావాలి అంటారు . కలెక్టరు ఆఫీసులో జాయింట్ కలెక్టరు పోస్టు, మునిసిపల్ కార్పొరేషన్‌లో Z.A. పోస్టులు ఉన్నాయి . ఈ మధ్య ఎన్ ఓ సికి చాలా ప్రాముఖ్యం పెరిగింది . మనం ఎందుకు ఆ రకమైన అవకాశం ఇవ్వాలి . అవకాశం ఇస్తున్నాము కాబట్టి ఆ రకమైన ఛాన్స్‌లు పెరుగుతున్నాయి . దీనికితోడు మన మునిసిపల్ కార్పొరేషన్ ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ వచ్చారు . జాయింట్ కలెక్టరు ఇచ్చిన తరువాత కరక్టుగా ఉందా లేదా అని ఇతను చూస్తాడు . రిజెక్ట్ చేస్తే వేరే వుంటుంది . 10 రోజులు ఆగండి అని అంటే బిల్డరు అప్పటికే 1 కోటి 2 కోట్ల వరకు ఖర్చుచేసి వాటి ఇంటరెస్ట్ క్యాలిక్యులేట్ చేసుకుని అదే ఇతనికి ఇస్తే సరిపోతుంది అని తీసుకుంటారు . అసలు అవసరం ఏమిటి ? దీనికి కారణం హైదరాబాద్ సిటీ, ఇంకా కొన్ని చోట్ల టి ఎస్ నెం . అంటే టౌన్ సర్వే నెంబరు అని ఉంది . పాతరోజులలో చేసినపుడు కిరాయదారు ఉంటే వారిపేరు, ఎవరూ లేకపోతే గవర్నమెంట్ ప్లాన్ అని రాశారు . అందులో గవర్నమెంట్ ప్లాన్ అని పెట్టి ఉందని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు, బెదిరిస్తున్నారు డబ్బులు వసూలు చేస్తున్నారు . దీనిని కూడా ప్రాపర్ పద్ధతి ప్రకారం సెటిల్ చేయాలి ? ఈ రోజు ఇంప్రూవ్‌మెంట్ చార్జీలు అంటారు . సింగిల్ విండో సిస్టం అని అన్నా అది ఏదీ సక్రమంగా నడవడంలేదు . ముందే డ్రైనేజి చార్జీలు చెల్లించాలి . అక్కడ పర్మిషన్ వచ్చేవిధంగా ఉంటే కట్టడానికి సిద్ధమే . పే చేసిన తరువాత పర్మిషన్ ఇవ్వము అంటారు . కట్టిన డబ్బు పోగొట్టుకుంటాడు . మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత వారు వెళ్లి ఇచ్చేపద్ధతి, వసూలు చేసే పద్ధతి పెట్టండి . బిల్డింగుల నిర్మాణం ఒక పరిశ్రమ . ఇది అనార్గనైజ్డు సెక్టారు, దీనివలన ఎంప్లాయిమెంట్ క్రియేట్ అవుతుంది, బిల్డింగ్ ఇండస్ట్రీ . దీనిని చంపవద్దు . ఇప్పుడు ఉన్న బిల్డర్లు వేరే చోటకు పారిపోయే విధంగా చేయవద్దు . ఆలోచించాలని కోరుతున్నాను . ఇంతకు ముందు బిల్డర్స్ కమిటీ ఉండేది . ఈ మధ్య తీసివేశారు .

( అంతరాయం )

శ్రీనివాస్‌గారూ, మీరు కూడా హైదరాబాదు సిటీవారే . బహుశా మీరు మినిస్టరు కాబట్టి మీ దగ్గర వున్నవారికి ఈజీగా పని అయితే మేము చెప్పలేము . కాబట్టి ఈ రకమైన వాటిని ఆలోచించాలి .

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్ ః నేను ఇంద్రసేనా రెడ్డిగారికి చెప్పేది ఏమిటంటే, నా ఉద్దేశ్యం అది కాదు . సభ్యులు సజెషన్స్ ఇస్తున్నారు . హైదరాబాదులో ఉండే సమస్యలు నాకు తెలుసు . మీరు చెప్పేది స్పెసిఫిక్‌గా కొన్ని ఇబ్బందులు చెబితే బాగుంటుంది. అన్ని విషయాలు ఉన్నవి లేనివి చెబితే బాగుండదు అని నా ఉద్దేశ్యం కానీ వేరే ఉద్దేశ్యం కాదు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః శ్రీనివాస్‌గారు చెప్పారు . నేను చెప్పినదాంట్లో ఏ ఒక్కటయినా డిస్‌ప్యూట్ చేయమనండి . నేను ఛాలెంజ్ చేస్తున్నాను . శ్రీనివాస్‌గారు చెప్పారు కాబట్టి ఈ ఉదాహరణ చెబుతున్నాను . రీసెంట్‌గా ఒకతను వెళ్లి అప్లికేషన్ పెట్టుకున్నాడు . 4 వేల గజాలు అని పెట్టుకుంటే, ఎన్ ఒ సి వారు, ఎంఆర్‌వో 4 వేల గజాల ఒక అంగుళం అని రాశారు . అక్కడనుండి యు ఎస్ సికి పోతే 4 వేల గజాల 2 . 5 అడుగులు అని రాశారు . అక్కడ నుండి అప్లికేషన్ వస్తే 4 వేల గజాల ఒకటిన్నర అడుగుకు అతను అప్లి కేషన్ పెట్టుకున్నాడు . రిజెక్షన్ ఏమిటంటే, ఎంఆర్‌వో ఇచ్చినదానికి, యుఎల్‌సి ఇచ్చినదానికి, నువ్వు అప్లికేషన్ పెట్టుకున్నదానికి అరడుగు వ్యత్యాసం ఉంది . కొలతలో తప్పు ఉండవచ్చు . రిజెక్ట్ చేశారు . రిజెక్ట్ చేయడానికి కూడా 22 సంతకాలు కావాలి . 22 మంది అధికారులు దగ్గరకు తిరిగిన తరువాత 0 .5 అడుగు తప్పు

ఉంది కాబట్టి దానిని రిజెక్ట్ చేశామని అన్నారు . ఈ రకంగా హెరాస్‌మెంట్ తప్ప ఇంకొకటి లేదు . మనం రూల్స్, నార్మ్స్ సక్రమంగా పెట్టుకుంటే ఎవరూ వయొలేట్ చేయరు . ఈ రోజు ఎల్‌బి నగర్‌లో మా మునిసిపాలిటీ ఉంది . మేము సెల్లార్ క్లియర్ చేయండి పార్కింగ్ ఎక్కువ ఉండాలి, లేకపోతే కార్లు రోడ్ మీద పెట్టి ఉదయం 10 గంటలయినా తీయరు . మావారికి వూడ్చడానికి ఇబ్బంది అవుతుంది , పక్కనే చెత్త ఉంటుంది కాబట్టి పార్కింగ్ లోపల పెట్టాలనీ, సెల్లార్‌కు క్లియరెన్స్ ఇవ్వాలని ఇన్‌సిస్ట్ చేస్తే రూల్స్ ఏమున్నాయి అంటే, మునిసిపాలిటీ వన్ ప్లస్ టు కంటే పర్మిషన్ ఇవ్వడానికి వీలులేదు . తప్పకుండా గ్రౌండ్ ఫ్లోర్ కట్టుకుని తీరాలి . ఎక్కువ కట్టుకుంటాము అంటే మాకు పర్మిషన్ లేదు . మీరు ఎక్కువ కట్టుకోకపోతే పార్కింగ్ వుండదు, అందుకని మేము కూలగొడతాము అంటాము . వాళ్లు ఎక్కడకు పోవాలి ? పార్కింగ్ పెట్టుకుంటాము అంటే పర్మిషన్ ఇవ్వరు . వీళ్లు ఏ రకమైన ప్లానర్స్ అనేది నాకు అర్థం కావడంలేదు . అందుకని నేను మనవిచేసేది,, తప్పుడు విధానం ఎందుకు చేస్తున్నారు అనేది ఆలోచన చేయాలి . వారికి సరైన అవగాహన కలిగించేవిధంగా అన్ని అవకాశాలు కలిగించాలి . దీనిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని మాట్లాడి మిగతా సిటీలలో ఏ రకమైన డెవలప్‌మెంట్ ఉందో చూచి, ఈ బిల్లు కాంక్రీట్‌గా అన్ని కలిసి తీసుకుంటే బాగుంటుంది . అందుకే సెలక్ట్ కమిటీకి పంపండి . ఇవన్నీ చూచిన తరువాత ఈ తప్పులు జరగకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికి ఈ రకమైన బిల్లు తేవాలని మనవిచేస్తున్నాను . దీనిపై మంత్రిగారు పాజిటివ్‌గా స్పందించాలని కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః రూల్ 119 పాటిస్తే చాలు సార్ .

جناب سید سجاد- میونسپل منسٹر صاحب میں اردو میں بات کر رہا ہوں اگر آپ کو اردو سمجھنے میں مشکل پیش آرہی ہے تو آپ کے بازو میں کوئی اردو جاننے والے منسٹر صاحب کو بٹھالیں تاکہ وہ آپ کو تلگو میں سمجھا سکیں- منسٹر صاحب آپ دو تین پہلے ہی سے سوالات کے جوابات دینے کیلئے آفیس میں بیٹھ کر اس کا ریہل سل کر کے آتے ہیں- شیخ پیٹ گاؤں حیدرآباد میں سروے نمبر 286 ,285 کے تحت گلشن کالونی واقع ہے وہاں پر لینڈ سیلنگ آفیس والے .N.O.C دینے کے باوجود بھی بلدیہ کے آفیسرس وہاں پر مکانات تعمیر کرنے کی اجازت نہیں دے رہے ہیں - میں منسٹر صاحب سے صرف تین سوالات کرنا چاہتا ہوں کہ پہلا سوال یہ ہے کہ ڈی آر ایس کیلئے تاریخ کا تعین کیوں کیا جارہا ہے- تاریخ کا تعین کرنے سے کوئی فائدہ ہونے والا نہیں ہے- .N.O.C کیلئے کلکٹر آفیس سے جب رجوع ہوتے ہیں تو عوام کو دقتیں ہو رہی ہیں لہذا اس لزوم کو ختم کر دیا جائے -اندر اسین ریڈی صاحب نے کہا کہ ایم ایل ایز اور منسٹرس کے جو مکانات تعمیر کئے گئے ہیں کیا وہ بلدیہ قانون کے تحت بنائے گئے ہیں- یہ سب غیر قانونی بنائے گئے ہیں- میونسپل کارپوریشن کی پارک کی زمین پر کیا پٹرول بنک ڈالنے کی اجازت دی جاسکتی ہے؟ کیوں ملک پیٹ کے پاس میونسپل کارپوریشن کی پارک کی زمین پر پٹرول پمپ ڈالنے کی اجازت دی گئی- کیا یہ بلدیہ کے قانون کے خلاف نہیں ہے؟ میں نے یہ جو سوالات پوچھا ہوں منسٹر صاحب اس کے جوابات دیں تو بہتر ہوگا-

సా.6.20

CHAIRMAN: Lakshman garu, this is with respect to building regularisation. You ask only clarification.

డా. కె.లక్ష్మణ్ ః అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ మాత్రమే అడుగుతాను. బిల్‌లోని 16వ పేజిలో మంత్రిగారు '' 200 చ.మీ. కంటే ఎక్కువ విస్తీర్ణంలో వున్న ప్లాట్లపై ప్రజా ప్రయోజనములను ప్రభావితము చేయని లేక పబ్లిక్ కార్యకలాపములకు ఆటంకం కలిగించనట్టి అక్రమ నిర్మాణములను క్రమబద్ధీకరించుటకు 1992 ఫిబ్రవరి 12వ తేదీన జి.ఒ.ను తీసుకురావడం జరిగిందని '' అన్నారు. '' ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, ప్రజా ప్రయోజనాలను ప్రభావితం చేయకుండా '' అనే పదాలను వాడిన సందర్భంలో నేను మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను.

క్రమబద్ధీకరణ ఎప్పుడైతే చేస్తున్నామో, క్రమబద్ధీకరణ చేయక ముందు, మీరు ఎఫ్.ఎస్.ఐ. డిసైడ్ చేసినపుడు వాస్తవంగా అందులో మౌలికమైన సమస్యను అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఎఫ్.ఎస్.ఐ. 1:1.25 గా కాని, 1:1.5 గా కాని డిసైడ్ చేసినపుడు ఈ రోజు ఎవరైనా వయొలేట్ చేస్తున్నారంటే, అందులో ఎంతో ఇబ్బంది వుండడంవల్లనే మీరు నిర్ణయించిన ఎఫ్.ఎస్.ఐ. సరిపోకపోవడం వల్లనే వయొలేట్ చేస్తున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ప్రజలకు ఇబ్బంది లేకుండా రెగ్యులరైజ్ చేస్తామని అంటున్నారు. రెగ్యులరైజ్ చేసినపుడు, Why do not you relax FSI?

ఆ విధంగా కాకుండా, 1998 సంవత్సరం వరకూ కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని రెగ్యులరైజ్ చేస్తామని అంటున్నారు. అంటే 1998 నుంచి ఈ రోజు వరకూ కాని లేక భవిష్యత్తులో కాని, వయొలేషన్స్ వుండవనే ఆలోచన మీలో వున్నదా ? ఒకవేళ వయొలేషన్స్ వున్నట్లయితే, ఎప్పటిలోగా దీనిని సరిదిద్దే ప్రయత్నం చేస్తారు ? మునిసిపల్ కార్పొరేషన్స్‌లోని టౌన్ ప్లానింగ్ విభాగాలలో మాన్ పవర్‌ను ఏర్పాటు చేసి, రెగ్యులరైజ్ చేసే సిస్టమ్స్ ఏర్పాటు అయ్యే వరకూ ఈ బిల్లును మీరు అమలు చేయకుండా చూడవలసిన అవసరం వుంది. లేకపోతే దీని విషయంలో వివక్షత చూపించిన వారం అవుతాము. 1998 వరకు కటాఫ్ డేట్ పెట్టడంవల్ల అప్పటి నుంచి ఇప్పటి వరకూ అంటే 2003 వరకూ కాని, భవిష్యత్‌లో కాని, 60 నుంచి 70 శాతం వరకూ వయొలేషన్ చేసే అవకాశాలు వున్నాయి. ఆ విధంగా వయొలేట్ చేయకుండా వుండడానికి ఏదైనా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మంత్రిగారిని నేను కోరేది, రిక్రియేషన్ జోన్స్‌ను కూడా మీరు రెగ్యులరైజ్ చేయబోమని పొందుపరిచారు. కాని వాస్తవంగా మీరు పర్మిషన్స్ ఇచ్చిన ఉదంతాలు వున్నాయి. ఛేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్‌కు ఏ విధంగా ప్రభుత్వం అనుమతిని ఇస్తోంది ? దీనిని సరిదిద్దకుండా వయొలేట్ చేసిన వారిని మాత్రం రెగ్యులరైజ్ చేస్తామని అంటున్నారు. మౌలికంగా దీని మీద దృష్టి పెట్టాలి. గతంలో ముఖ్యమంత్రిగారు స్పష్టమైన హామీని ఇచ్చారు. 200 చ.మీ. వరకూ ల్యాండ్ వున్న వారికి ఎం.సి.హెచ్. అనుమతి అవసరం లేదు, లైసెన్స్డ్ ఆర్కిటెక్ట్ ద్వారా అనుమతి తీసుకుంటే సరిపోతుందని చెప్పారు. కాని వాస్తవంగా ఆచరణలో అమలు జరగడం లేదు.

అట్లాగే 1000 గజాల లోపు వున్న వారికి ఎన్.ఒ.సి. అవసరం లేదని ముఖ్యమంత్రి గారు గతంలో చెప్పారు. మంత్రిగారు దానిని హైదరాబాదులో అమలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీటిని అన్నిటినీ పూర్తిగా కూలంకషంగా అధ్యయనం చేసేందుకు గాను సెలక్ట్ కమిటీకి పంపిస్తే బాగుంటుంది. అందరి అభిప్రాయాలనూ సేకరించి, పూర్తిస్థాయిలో బిల్‌ను తీసుకువస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి.కృష్ణయాదవ్ : అధ్యక్షా, పేద, బలహీన వర్గాల వారి సమస్యలు తెలుసుకుని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన జి.ఒ.లు వేలిడ్ కావని ఎ.పి.హైకోర్టు జడ్జిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే రాష్ట్రంలో ప్రధానమైన మునిసిపాలిటీలలో కాని, కార్పొరేషన్లలలో కాని అక్రమంగా కట్టుకున్న సొంత భవనాలు కాని, గ్రూప్ హౌజింగ్ క్రింద కట్టుకున్న ఇళ్లు కాని చాలా వున్నాయనే విషయం మనకందరికీ తెలిసిందే. అదే విధంగా 1998 సంవత్సరాన్ని కటాఫ్ డేట్‌గా పెట్టడం కరెక్ట్ కాదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. అయితే ఈ రోజు వరకూ కూడా పర్మిషన్ లేకుండా ఇళ్లు కట్టుకున్న సందర్భాలు వున్నాయి. అవి ఎన్ని వున్నాయి అంటే మంత్రి గారికి తెలియదు. సంబంధిత శాఖ అధికారులకు కరెక్ట్‌గా తెలుస్తాయి. ఎక్కడ ఏ బిల్డింగ్ గ్రూప్ హౌజింగ్ క్రిందకు వస్తుంది, ఎక్కడ బిల్డింగ్ కడుతున్నారు అనేది సంబంధిత శాఖ అధికారుల దగ్గర ఇన్‌ఫర్మేషన్ వుంటుంది.

అయితే మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ యాక్ట్ ద్వారా ఇండిపెండెంట్‌గా ఇళ్లు కట్టుకున్న మధ్య తరగతి, పేద కుటుంబాల వారిని పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దానితోపాటుగా ఈ మధ్య ఇతర జిల్లాల నుంచి హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు మైగ్రేషన్ ఎక్కువగా వుంది. కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ ఒక ఇండస్ట్రీగా వున్నదనే విషయాన్ని ఈ రోజు చెప్పుకోవచ్చు. ఒక గ్రూప్ హౌజింగ్ కన్‌స్ట్రక్షన్ జరిగితే, అక్కడ వివిధ సందర్భాలలో, వివిధ శాఖలకు సంబంధించి, వివిధ పనులకు సంబంధించి, సుమారు 100 మందికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుంది. అయితే వాస్తవంగా రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

అయితే ఈ రోజు రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఎందుకు వస్తోంది అని ఒకసారి ఆలోచించాలి. పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన సోదర సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను కూడా కొంత ఏకీభవిస్తున్నాను. ఈ ఎన్.ఒ.సి.ని ఒకసారి చూస్తే, 'The MCH has no business to ask for NOC from the Collector and the ULC for construction.' అనేటటువంటి జడ్జ్‌మెంట్‌ను హైకోర్ట్ ఇచ్చింది. అదే విధంగా టి.ఎస్.ఎల్.ఆర్. గురించి ఇంద్రసేనారెడ్డిగారు చెప్పడం జరిగింది. అది ఎప్పుడో చేసిన సర్వే. ఆ రోజు చేసిన సర్వే రికార్డ్‌ను ఈ రోజు పరిస్థితులకు పరిగణనలోకి తీసుకుంటామంటే, అది ఆ రోజుకు సరిపోతుంది కాని, ఈ రోజుకు పరిస్థితులు మారాయి. ఓనర్ ఎవరో, టెనెంట్ ఎవరో తెలియకుండా వున్న పరిస్థితులు, గ్రూప్ హౌజింగ్ చేసుకున్న వారికి పర్మిషన్స్ దొరకకుండా ఇబ్బందులు ఎదురవుతున్నాయని మీరు ఆలోచించాలి. అదే విధంగా హుడా వారు ఒక రివైజ్డ్ మాస్టర్ ప్లాన్ తీసుకురాబోతున్నారు. ఈ యాక్ట్ మేజర్ పంచాయతీలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు వర్తిస్తుందని మీరు చెబుతున్నారు. హుడా రివైజ్డ్ మాస్టర్ ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది చెప్పాలి.

రెగ్యులరైజేషన్ చేసేటపుడు హుడా రివైజ్డ్ మాస్టర్ ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆలోచించాలి. అదే విధంగా నేను రెండు చిన్న ఎగ్జాంపుల్స్ చెప్పి ముగిస్తాను. గతంలో ముఖ్యమంత్రిగారు ఇదే హౌజ్‌లో పర్మిషన్‌కు అప్లయ్ చేసిన వారికి 30 రోజుల లోపల పర్మిషన్ ఇస్తారు, లేకపోతే It is deemed to be given. అని, ఎవరైతే లైసెన్స్డ్ ప్లానర్స్ వున్నారో, వారు సర్టిఫై చేస్తే, దానిని పర్మిషన్ ఇచ్చినట్లుగా పరిగణించాలని అన్నారు. మంత్రిగారు అధికారులతో రెవ్యూ చేయాలి. ఆ రోజు నుంచీ ఈ రోజు వరకూ ఎంతమంది అప్లికేషన్ పెట్టుకున్నారు, 30 రోజుల లోపల ఎంతమందికి పర్మిషన్ ఇచ్చారు, ఇవ్వకపోతే కారణాలు ఏమిటి అనేది చెప్పాలి.

అమీర్‌పేటలో 2 సంవత్సరాల నుంచీ పర్మిషన్ ఇవ్వకుండా తిప్పుకుంటుంటే, హైకోర్ట్‌కు వెళ్లి పర్మిషన్ తెచ్చుకుంటే, ఈ రోజు కాగితాలు ఇవ్వండి, పర్మిషన్ ఇస్తామని కార్పొరేషన్ వారు చెబుతున్నారు. క్రిందిస్థాయి అధికారులైన సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వున్నారు. వారి మీద బాధ్యత పెడుతున్నారా లేదా అనేది ఈ బిల్‌లో పొందుపరచాలి.

సా.6.30

ఈనాడు వారి పరిధిలో ఉన్న ఏ కన్‌స్ట్రక్షన్ జరిగినా, ఇల్లీగల్‌గాకానీ అన్‌ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్‌కానీ జరిగితే ఆ అధికారి మీద బాధ్యత పెట్టాలని తమ ద్వారా మంత్రిగారికి ఒక సూచనను తెలియచేస్తున్నాను. ఈ బిల్డింగ్ శాంక్షనింగ్ కమిటి ఏదయితే ఉందో అది గతంలో వారానికి ఒకసారి కూర్చునేది. ఈ మధ్య మూడు మాసాలకు ఒకసారి కూడా కూర్చోవడం లేదు. చీఫ్ సిటి ప్లానర్ ఉన్నారు. కార్పొరేషన్‌లోవారికి పవర్స్ ఏమీ లేదు. వారికి గతంలో అధికారాలు ఉండేవి. ఈనాడు వారిని పరిధిలోకి ఎందుకు తీసుకురావడం లేదు. సిటి ప్లానర్ ఉన్నారు. అసిస్టెంట్ సిటి ప్లానర్ ఉన్నారు. అన్ ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ ఎందుకు

జరుగుతున్నాయి. హెరాస్‌మెంట్‌వల్ల కొన్ని జరుగుతున్నాయి. డీసెంట్రలైజ్డ్ సిస్టం రావాలి. ఈ రోజు ఈ బిల్లు ద్వారా సామాన్య ప్రజానీకానికి ఏ రిలీఫ్ అడుగుతున్నారో, పెడుతున్నారో, గ్రూప్ హౌజింగ్‌కి ఎక్స్‌ట్రా ఫ్లోరింగ్ వేస్తే వారికి రెగ్యులరైజ్ చేయబోతున్నారా? ఈ రోజు బిల్డర్ ఎటో పోతున్నారు. మధ్య తరగతి, పేద వారు ఫ్లాట్ తీసుకొని ఉంటారు. వారికి రెగ్యులరైజ్ కాదు. రేపు డెమాలిష్ చేస్తామంటే డబ్బు వృథా అవుతుంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే సమగ్రంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చేముందు ఈ హుడా రివైజ్డ్ మాస్టర్ ప్లాన్‌ను పరిగణనలోకి తీసుకురావాలి. బిల్డర్ పర్మిషన్ కమిటి వారానికి ఒకసారి కూర్చునే విధంగా చెక్ లిస్ట్ ఇస్తే ఆల్‌మోస్ట్ పర్మిషన్ ఇచ్చినట్లే. ప్రస్తుతం ఆ విధానం ఉన్నా కూడా రెండు, మూడు మాసాలు ఆలస్యం జరుగుతోంది. ఆలస్యం జరగడానికి వీలు లేదు. కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించి సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్లానింగ్‌వారి పరిధిలో ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్ జరిగితే దానికి వారు బాధ్యులని చట్టంలో పొందుపరచవలసిందిగా సూచిస్తూ, తమరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః అధ్యక్షా, సాధారణంగా, ఏ చట్టమయినా, చట్టాన్ని అతిక్రమించిన పరిస్థితిలో అతిక్రమించిన వారిపై చర్యలు పటిష్టంగా ఉండడం కోసం ఏమయినా లూప్‌హోల్స్ ఉంటే వాటిని రెక్టిఫై చేయడానికి మనం కొత్తగా చట్టంలో అమెండ్‌మెంట్ తీసుకురావడం జరుగుతుంది. అయితే చిత్రమేమంటే, ఈబిల్లు ఎవరయితే చట్టాన్ని అతిక్రమించి, అనుమతి లేకుండా, అనుమతికి భిన్నంగా భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందో వారిని కాపాడడం కోసం ఉన్నట్లుంది. నిజంగా, న్యాయస్థానం పరిశీలించి ఈ విధమయిన అక్రమ భవన నిర్మాణాలు క్రమబద్ధీకరణ చేయడం సమంజసం కాదని చెప్పి తీర్పు చెప్పిన తరువాత ఆ న్యాయస్థానం తీర్పును గౌరవించాలి. ఆ విధంగా కాకుండా, దానిమీద రెవ్యూ పిటీషన్ వేసినా అది ఇంకా డిస్‌పోజ్ కాలేదు. దానికన్నా ముందు ఈ అక్రమ భవన నిర్మాణాలు ఎవరు చేశారని ఆ బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ క్రింద వేశారో వారిని కాపాడడం కోసం ఆర్డినెన్స్ తెచ్చారు. దాన్ని డీవియేషన్ చేసేదెవరు? నిజంగా 100, 200 మీటర్ల లోపల డీవియేషన్ ఈ పేదవారు చేస్తే వారిని ప్రొటెక్ట్ చేయమనండి. అభ్యంతరం లేదు. పెద్ద పెద్ద బిల్డర్స్ పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం చేసే వారు సెడ్ బ్యాక్‌కు కూడా పాల్పడకుండా డీవియేషన్ చేస్తే వారిని కాపాడడం కోసం చట్టాలు ఏమిటి? ఇంత జరుగుతూ ఉంటే టౌన్ ప్లానింగ్ అదికారులు ఏమి చేస్తున్నారు? వారి మీద బాధ్యత ఎందుకు పెట్టడం లేదు. సాధారణంగా మున్సిపల్ కార్పొరేషన్‌వారి పర్యవేక్షణలో ఈ భవన నిర్మాణాలు జరుగుతూ ఉంటాయి. ఇన్ని డీవియేషన్స్ ఉంటే ఆ అధికారులపై ఎందుకు చర్య తీసుకోవడం లేదు. ఆ విధమయిన చర్యలు తీసుకోవడానికి ఇందులో క్లాజ్ పెట్టమనండి. నిజంగా ఎక్కడయితే అనుమతి లేకుండా నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు చేస్తే, వారి కట్టడాలను రెగ్యులరైజ్ చేయాలనే ఆలోచన చేస్తూ ఉంటే, దానికి బాధ్యులయిన అధికారులపై చర్యలు చేపట్టడానికి అవకాశం కల్పించమనండి. చట్టాన్ని 200 మీటర్లకే పరిమితం చేయమంటున్నాము. ఈనాడు హైదరాబాదులో పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పార్కింగ్ స్థలం కూడా ఇవ్వడం లేదు. క్రింద చూపించిన స్థలాన్ని కూడా వారు ఉపయోగిస్తున్నారు. కాబట్టి రెగ్యులరైజేషన్ స్కీమ్ ఏదయితే ఉందో పెద్ద పెద్ద ధనవంతులకే ఉపయోగపడుతుంది. చట్టాన్ని అతిక్రమించే వారికి ఉపయోగపడుతుంది. దీనిని సెలెక్ట్ కమిటికి పంపించమనండి. దీనిని స్టడీ చేయడం జరుగుతుంది. చట్టాన్ని అతిక్రమించినవారితో సహకరించినట్లయితే టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్య తీసుకునే విధంగా ఉండాలి. రెస్పాన్సిబిలిటిని ఫిక్స్ చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని సెలెక్ట్ కమిటికి పంపించాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ యం.శివున్నాయుడుః అధ్యక్షా, దీనిని పునరాలోచించి కొన్ని సవరణలు చేసి పాస్ చేయాలని కోరుతూ ఈ ఆర్డినెన్స్ ద్వారా సంక్రమించిన అధికారానికి రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను. మా నియోజకవర్గంలో 1998 తరువాత రెగ్యులరైజేషన్ చేసి 58 సంవత్సరాలనుండి ప్రాపర్టీట్యాక్స్ కట్టి ఉంటున్నా వారికి ఏ రకమయిన నోటీస్ ఇవ్వకుండానే రోడ్ వైడెనింగ్ పేరుతో ఈ మధ్య 80 అడుగులు కొట్టడం జరిగింది. ఆ పట్టణం చూస్తే అక్కడ భూకంపం వచ్చిన పరిస్థితిగా ఉంది. కనీసం మా హక్కులు మాకు కాపాడతారా, నష్టపరిహారం ఇస్తారా అంటే, ఇది ఎన్‌క్రోచ్‌మెంట్ పేరుతో ప్రభుత్వం దౌర్జన్యంగా ఆర్డినెన్స్ ఉందని

కొట్టడం జరిగింది. ఎంత విచక్షణా రహితంగా చేశారంటే, ఆ మున్సిపాలిటీలో పందిరిదొడ్డి స్థలాన్ని ఒక వ్యాపారస్థుడు ప్రభుత్వం దగ్గర ఆక్షన్‌లో కొంటే దానిని కూడా ఎన్‌క్రోచ్‌మెంట్ పేరున రీవైడెనైజేషన్‌అని మొత్తం కొట్టడం జరిగింది. సిటికి బైపాస్ రోడ్డు ఉంది. 50 అడుగులు విస్తరించి ఉంది. వ్యాపారులు మా టౌన్ ప్రక్కన ఎంత మొరపెట్టుకున్నా చట్టం అవకాశం ఇచ్చిందని, విస్తరణా కార్యక్రమం చేస్తున్నామని దౌర్జన్యం చేసిన పరిస్థితి గుర్తు చేస్తూ ఇటువంటి పనులకు అవకాశం ఇవ్వకుండా ఈ చట్టాన్ని పునఃపరిశీలించి సరయిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్‌: రెగ్యులరైజేషన్ ఆఫ్ అన్ ఆథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ అంటున్నారు. మంత్రిగారు దయచేసి వినాలి. ఎవరయితే అసలే అనుమతి తీసుకోకుండా బిల్డింగ్ కడతారో వారికి మీరు అన్ని రకాలయిన సెస్ ఛార్జెస్, ఇంప్రూవ్‌మెంట్, డ్రైనేజ్ ఛార్జీలు వేస్తారు. కొందరు స్వల్ప డీవియేషన్ పెడతారు. ఒక బాల్కనీలో రూమ్‌ని వాస్తు ప్రకారంగా చిన్నది పెద్దగా చేస్తే వారి నుంచి డ్రైనేజ్ డెవలప్‌మెంట్ ఛార్జెస్ తీసుకుంటున్నారు. ఒకప్పుడు తీసుకుంటే అది తప్పు, దానిని వారికి రిఫండ్ చేస్తారా? ప్రతీ కరప్షన్‌కి హెరాస్‌మెంట్ పోవాలంటే ఈసిస్టంకి టైమ్ బౌండ్ ఫిక్స్ చేస్తే బాగుంటుంది. ఈ ఎన్.ఓ.సి., బిల్డింగ్ కమిటి అన్నీ టైమ్ ఫ్రేమ్ చేసి మినిస్టర్‌గారు డైరెక్షన్ ఇస్తే ప్రజలంతా బాగుంటారు. ఈ పట్టణం కుడా బాగు పడుతుంది.
సా.6.40

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్ సెలక్ట్ కమిటికి పంపాల్సిన అవసరం లేదు. నాగేందర్‌గారు మాట్లాడుతూ, రోడ్డు వైడెనింగ్‌లో పడితే ఎఫ్.ఎస్.ఐ. ఎక్స్‌ట్రా ఇస్తారా అని అడిగారు. తప్పకుండా ఇస్తాము. ఇతర వయిలేషన్స్‌కి మాత్రం ఇవ్వమని తెలియజేస్తున్నాను. 200 చదరపు మీటర్ల, ఇల్లు ఈ స్కీమ్‌లో అప్లయి చేస్తే పడగొట్టారని అన్నారు. 200 చదరపు గజాల ఇల్లుని అన్యాక్రాంతంగా పడగొట్టలేదు. ఇంద్రసేనారెడ్డి గారు కొన్ని విషయాలు చెప్పారు. నోట్ చేసుకొన్నాను. వీలైనంత వరకు రూల్స్‌ని సులభతరం చేయడానికి ఒక సబ్ కమిటిని వేశాము. గతంలో కూడా దీని విషయమై ప్రశ్న వేశారు. దానికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెపుతూ, దీనికి సింగల్ విండో పాలసీని పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇది చేసేప్పుడు అన్ని విషయాలను కన్సిడరేషన్‌లో తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

మున్సిపల్ పర్మిషన్ ఇచ్చే ముందు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ పెట్టారని కృష్ణయాదవ్‌గారు, తదితరులు చెప్పారు. నో అబ్జక్షన్ సర్టిఫికెట్ పెట్టకపోతే, ప్రభుత్వ భూములు, అర్బల్ ల్యాండ్ సీలింగ్ భూములను కూడా అప్లయి చేసుకొంటున్నారు. అందుకనే అది పెట్టాము. ఎన్.ఓ.సి. ని సులభతరం చేస్తాము. సింగల్ విండో సిస్టమ్‌ని తీసుకువచ్చినప్పుడు ఈ ఎన్.ఓ.సి. గురించి కూడా చర్చించి పరిగణలోకి తీసుకొంటాము.

(అంతరాయం )

సజ్జాద్ గారు కూడా ఇవే విషయాలు చెప్పారు. డా. లక్షణ్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వంద మీటర్ల స్థలానికి ఎమ్.సి.హెచ్ కి ప్లాన్ దాఖలు చేసే పని లేదని, స్ట్రయిట్ అవే కట్టుకోవచ్చని తెలియజేస్తున్నాను. గతంలోనే ఈ పర్మిషన్ ఇచ్చాము. సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, రెవ్యూ పిటీషన్ పెండింగ్‌లో ఉండగా బిల్ ఎందుకు తెచ్చారని అడిగారు. రెవ్యూ పిటీషన్ సమారు పది నెలల క్రితం జరిగింది. హైకోర్టులో హియరింగ్‌కి వచ్చింది. ఏ.జి. సలహామేరకే ఈ ఆర్డినెన్స్‌ని తీసుకురావడం జరిగింది. దాని వల్లే ఈ బిల్ తీసుకురావడం జరిగింది. ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయని సభ్యులు అడిగారు. మొత్తం 70233 ధరఖాస్తులు స్వీకరించాము. అందు 40,460 ధరఖాస్తులను ఆమోదించాము. 21,599 దర ఖాస్తులను తిరస్కరించాము. 21,513 పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి రూ.102.10 కోట్లు డబ్బు వచ్చింది.

(అంతరాయం)

కార్పోరేషన్, పట్టణాభివృద్ధి సంస్థ, మునిసిలాలిటీలు కలిపి కార్పోరేషన్స్‌వి 40,578. అమోదించినవి19,025, తిరస్కరించబడినవి 7,150, పెండింగ్ ఉన్నవి 14,009, కార్పోరేషన్ ద్వారా వచ్చిన డబ్బు 70.87 కోట్లు. పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా 23405 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అందు 1325 ధరఖాస్తులను ఆమోదించాము. 9556 తిరస్కరించాము. 322 పెండింగ్ ఉన్నాయి. డబ్బు వచ్చింది రూ.3.11కోట్లు. 110 మునిసిపాలిటీల్లో 30,110 అప్లికేషన్స్ వచ్చాయి. అందులో 19574 ఆమోదించాము. 13004 ధరఖాస్తులను తిరస్కరించాము. 6500 పెండింగ్ ఉన్నాయి. రూ.28.12 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం 78,398 ధరఖాస్తులు. 40,600ధరఖాస్తులను ఆమోదించాము. 21,559 ధరఖాస్తులను తిరస్కరించాము. 21,593 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రూ. 102.10 కోట్లు వచ్చాయి. ఈ బిల్‌ని సెలక్టు కమిటీకి పంపాల్సిన అవసరం లేదు. దినిని ఏకగ్రీవంగా అమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం )

SRI D.NAGENDER: It is not a good practice.

CHAIRMAN: I am not giving. మీరు ప్రొటెస్ట్ చేస్తామంటున్నారు చేయండి.

SRI D.NAGENDER: I am not going into the subject. నేను అడిగిన విషయాలకు సమాధానం రాలేదు. మా ప్రొటెస్ట్ ఏమిటో తెలియజేయాలి కదా. Are you satisfied with this answer? You tell me.

CHAIRMAN: I am satisfied.

SRI D.NAGENDER: Naturally. You have to. ఇది హైదరాబాద్ సిటీకి సంబంధించిన ముఖ్యమైన అంశం. You have to come to our rescue, Sir... చాలా వెనుకబడిన కుటుంబాలకు సంబంధించింది. ఇందులో ఫైనాన్షియల్ మ్యాటర్ ఇన్‌వాల్వ్ ఉంది. మీరు ఏదైతె రెగ్యులరైజేషన్ స్కీమ్ పెట్టి, కటాఫ్ డేట్ పెట్టినందు వల్ల, దాని తరువాత కట్టిన వారు చాలా ఇబ్బందులకు గురైనారు. ఎన్.ఓ.సి. విషయమై అడిగాము. కృష్ణయాదవ్ గారు కూడా అడిగారు. హుడా వారు రివైజ్డ్ మాస్టర్‌పాన్ తయారు చేశారు. హైదరాబాద్‌కి సంబంధించి మునిసిపల్ పార్కులు హుడా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. వాటిని కాపాడతారా? ఎన్.ఓ.సి. వంద మీటర్లు, రెండు వందల మీటర్లకి సంబంధించిన దీంట్లో ఎన్.ఓ.సి. అడగరాదని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో ఉన్న పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని మీరు ఎస్.ఓ.సి. ని అడగవద్దు. గవర్నమెంట్ ఇచ్చిన రెగ్యులరైజేషన్ స్కీమ్‌తో మిగతా వారంతా బెనిఫిట్ పొందారు. మంత్రి గారు ప్రజల ఇంట్రస్ట్‌ని పరిగణలోకి తీసుకొని చూడాలి. తోచిందే సమాధానంగా చెపుతుంటే ఎట్లా? We are not spectators here, Sir. అర్థం చేసుకోండి. దయచేసి దీన్ని సెలక్ట్ కమిటీకి పంపించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నేను మాట్లాడిన దానికి మంత్రి గారు వేరే సమాధానం చెపుతున్నారు. నేను ఎలక్షన్ కమిటికి పంపించమని అడగలేదు. సెలక్ట్ కమిటీకి పంపమని అడిగాను. వారు ఎలక్షన్ కమిటికి పంపాల్సిన అవసరం లేదని అన్నారు. సింగల్ విండో సిస్టమ్ విషయమై మమ్మల్ని పిలిచి మాట్లాడతామని అన్నారు. ఆ విధంగా ఫైనలైజ్ చేసేప్పుడు ఎమ్.ఎల్.ఏ. లను పిలిచి అధికారులతో ముఖాముఖి చర్చించి, మేము రెయిజ్ చేసిన పాయింట్స్ విషయమై, వారు చెప్పిన సమాధానాలకు కన్విన్స్ అయితే అప్పటికప్పుడే నిర్ణయాలు తీసుకొందాము. ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపు మీటింగ్ పెట్టండి.

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- నేను క్లియర్‌గా సెలక్ట్ కమిటికి అక్కర లేదని చెప్పాను. వారు ఎలక్షన్ కమిటీకి అని వక్రీకరిస్తున్నారు. ఒక సబ్ కమిటి వేశాము. సింగల్ విండో సిస్టమ్ గురించి లాస్ట్ ఇయర్ ఒక ప్రశ్న వేశారు. దానికి ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ సింగల్ విండో సిస్టమ్ తేబోతున్నామని చెప్పారు. ఈ విషయన్ని తప్పకుండా చర్చిస్తాము. నాగేందర్ గారు అడిగారు. 26,590 అప్లికేషన్స్ హైదరాబాలో వచ్చాయి. 7414 పరిష్కరించబడినవి. 3585 తిరస్కరించబడినవి. 11656 పెండింగ్ ఉన్నాయని తెలియజేస్తున్నాను.

సా.6.50

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Regularisation of the Unauthorised Constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Ordinance, 2003 (A.P.Ordinance No.1 of 2003) promulgated by the Governor on 22nd January, 2003."

(Pause)

The motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Regularisation of the Unauthorised Constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2, 3, 4 and 1, Enacting Formula and Long Title</u>**

CHAIRMAN: There are no amendments to Clauses 2, 3, 4 and 1, Enacting Formula and Long Title, which are before the House. The question is:

"That Clauses 2, 3, 4 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2, 3, 4 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V.MOHAN REDDY, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION: Sir, I beg to move:

"That the Andhra Pradesh Regularisation of the Unauthorised Constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Regularisation of the Unauthorised Constructions in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 22nd March, 2003.

(The House adjourned at 6.52 p.m. to meet again at 8.30 a.m. on Saturday, the 22nd March, 2003)